
# ఆంధ్ర జ్యోతి

7

17-4-98



కొత్త సీరియల్ ప్రారంభం!

# మగాడా! నీకో నమస్కారం!!

## - జి. రామలక్ష్మి

ప్రశాంతంగా నిర్మలంగా నీలి నీలి రంగులతో హాయిగొల్పుతున్న ఆకాశం వున్నట్టుండి నల్లని మబ్బులు కమ్మి చీకట్లను వెదజల్లింది.

చల్లని గాలి రయ్‌మని వీస్తోంది. మెల్లగా చిన్నచిన్నగా వానజల్లు సన్నగా పడడం ఆరంభమయ్యింది. గాలికి వానజల్లు లోపలికి నెట్టుకువస్తుంటే అద్దాలు క్లోజ్ చేసింది ప్రతిమ. ఫోర్డ్‌కారు చినుకులు పడుతూ తళతళా మెరిసే తారురోడ్డు మీద తాపీగా సాగిపోతోంది.

ఆ చల్లటిగాలి, వానతుంపర, మబ్బులు కమ్మిన ఆకాశం... ఎంతో ఆహ్లాదాన్ని కలిగించాయి ప్రతిమలో. అలా ప్రకృతి అందాలతో మురిసిపోతూ మైమరచిపోతున్న సమయంలో రోడ్ నెంబర్ టెన్, బంజారాహిల్స్‌లో ఓ గేటుముందు సడన్ బ్రేక్‌తో కారు ఆగింది.

కారు హారన్ విని గేటు తెరుచుకుంది. ప్రతిమ హుందాగా దిగి గేటు లోపలికి నడుస్తూ అటూ ఇటూ విలోకించసాగింది.

అందమైన పెద్ద భవంతి అది. ముందువైపు, చుట్టూతలా మంచి పచ్చనిగడ్డితో కప్పబడిన లాన్. ప్రహరీ చుట్టూ క్రోటన్స్- రకరకాల పూలకుండీలు, గేటుకి ఇరువైపులా అశోక వృక్షాలు. తోటా, ఇల్లూ కూడా చాలా అందంగా ముచ్చటగొల్పుతూ వున్నాయి.



పైన వరండాలో తనకోసమే ఎదురుచూస్తున్నట్టుగా నిల్చున్న నరస గబగబా మెట్లు దిగి వస్తూ– "రండి డాక్టర్‌గారు. మీకోసమే ఎదురుచూస్తున్నాను" అంది.

"మీరేనా ఫోన్ చేసింది" అంటూ ఆమెను అనుసరించింది ప్రతిమ.

"అవును. రండి, లోపలికి వెళదాం..." అంటూ ఆమెకు దారిచూపిస్తూ నడిచింది నరస.

డాక్టర్ ప్రతిమ– మంచి హస్తవాసిగా, సిద్ధహస్తురాలిగా, పెద్ద పేరు గడించిన గ్రేట్ డాక్టర్.

చూడడానికి సింపుల్‌గా వుంటుంది. నిగర్వి. మహా మొండిమనిషి– పట్టుదల, కోపం ఎక్కువ. ఎప్పుడూ లైట్‌కలర్ శారీసే కడ్తూ అదే మ్యాచింగ్ బ్లౌజ్‌తో సింప్లిసిటీగా వుంటుంది! చక్కటి ముడి, ఆ ముడిలో ఓ గులాబీ ఏసీ కలర్‌ది! స్మైలింగ్ ఫేస్! కలర్ తక్కువయినా, ఒబ్బిడితనం–హుందాతనం, హోదా అందాన్ని అమర్చాయి ఆమెలో.

నరసతో ఆమె పేషెంట్ వున్న బెడ్‌రూమ్‌ని చేరింది. పేషెంట్ పక్కనే అటు తిరిగి కూర్చున్న వ్యక్తి గుమ్మం దగ్గర అలికిడి విని వెనక్కి చూసి లేచి ఎదురొచ్చింది. ఒకరిని చూసి ఒకరు ఆశ్చర్యపోయారు.

"హాయ్ ప్రతిమా! నువ్వా?" అంది సౌందర్య.

"హాయ్ సౌందర్యా, నువ్వా" అంది ప్రతిమ.

"వాట్ ఎ సర్‌ప్రైజ్! ఎన్నేళ్ళ తర్వాత మన ఈ కలయిక" అంటూ అమాంతం కౌగిలించేసుకుంది సౌందర్య ప్రతిమని.

"ఇలా అయినా మనం కలుస్తామనుకోలేదు. నిజంగా సర్‌ప్రైజ్!" అంది ప్రతిమ ఆనందంగా.

నరసకి విషయం అర్థమైపోయింది– ఆ ఇద్దరూ చిన్ననాటి స్నేహితులని.

అందుకే తనూ ఆనందించింది వారిద్దరి కలయికా, ఆశ్చర్యం, ఆనందం చూసి!

"పద– ముందు, పేషెంట్‌ని చూసి ఆ తర్వాత కబుర్లేసుకుందాం..." అంది ప్రతిమ హుషారొచ్చి.

ప్రతిమ వచ్చి చెక్‌చేస్తూ– "ఏమయింది?" అడిగింది.



"ఉన్నట్టుండి సోఫాలో పక్కకి వాలిపోతూ నాకు ఏదో అవుతోంది, కాలూ చెయ్యి తిమ్మిరి పడుతున్నాయి అంటూ కుప్పలా పడిపోయారు. వెంటనే సరసకి డాక్టర్‌ని పిలిపించమ్మా అని చెప్పి నాన్నగారిని తీసుకొచ్చి ఇక్కడ పడుకోబెట్టాము" అంది సౌందర్య.

"ఐసీ..." అంటూ పరీక్షలు చేసి- మందులు రాసిచ్చి, ఇంజక్షన్ ఇచ్చింది.

పేషెంట్ కళ్ళు తెరచి చూసి నెమ్మదిగా, నీరసంగా "ఎవ్వక్కడో... చూసినట్టుంది" అన్నాడు.

"నేను నాన్నగారు, ప్రతిమని! సౌందర్యతో కలిసి ఇంటర్ వరకు మీ దగ్గరే చదువుకుంటూ, మీ ఇంట్లోనే తిరిగేదాన్ని కదా, గుర్తుపట్టలేదా? ఆ తర్వాత మీరు బిజినెస్ కోసం బెజవాడ వెళ్ళిపోయారు. అలా సౌందర్యా, నేనూ దూరం అయ్యాం" అంటూ గుర్తుచేస్తుంటే,

"ఆ..ఆ.. గుర్తుకొచ్చింది. అప్పట్లో నువ్వూ సౌందర్యతోపాటు నన్ను 'నాన్నగారూ' అని పిలిచేదానివి కదూ, నీకు తండ్రి లేని లోటు తీరిందంటూ..."

"అప్పుడే కాదు, ఇప్పుడూ నాన్నగారే నాకు...." అంది అతనికి దుప్పటి కప్పుతూ- నవ్వుతూ-

"డాక్టరివయ్యావా?" అడిగాడు.

"ఆ... అందుకే మళ్ళీ మిమ్మల్ని ఈ విధంగా అయినా కలుసుకోగలిగాను."

"నాకేమయింది? మళ్ళీ నేను లేచి తిరగగలనా?"

"మీకేం కాలేదు. నీరసంతో ఇలా అయ్యారు అంతే. ఓ వారం రోజుల్లో నా మీరు పూర్తిగా కోలుకుని లేచి తిరగగలరు. నాది హామీ... సరేనా? తర్వాత మాట్లాడుకోవచ్చు. మీకు రెస్టు అవసరం. పడుకోండి" అంది ప్రతిమ.



## పాడుతాం! తీయగా!!

"నీ పేరు వెలుగులోకి రావాలంటే ఓ పాట పాడు..' " 'చాలు'...అన్న బాణీని ఎంచుకున్న నానా పటేకర్ ఎస్. చంద్ర దర్శకత్వంలో నిర్మితమౌతున్న 'వాజూద్' చిత్రంలో ఖుషీ ఖుషీగా పాడాడు.తానేం తక్కువ తినలేదన్నట్టు అమీర్‌ఖాన్ ముఖేష్‌భట్ సినిమాలో వలాకీగా పాడిపారేశాడు.

తర్వాత సరస, సౌందర్యలతో కలిసి పక్కగదిలోకి వెళ్ళింది. అక్కడ కూర్చున్నారు ముగ్గురూ.

"ఏం జరిగిందే నాన్నగారికి"

"పెరాలిసిస్ స్ట్రోక్ వచ్చింది. ఇది మొదటిసారే కాబట్టి మరీ ఎక్కువగా ఎఫెక్ట్ ఇవ్వలేదు. ఓ వారంలో తగ్గిపోతుంది. ఏం భయపడాల్సిన పని లేదు."

"నాకెందుకు భయం? ఇంక నువ్వున్నావుగా. నాన్నగారిని చూసుకునేం దుకు!"

"వై నాట్? ష్యూర్!... డోంట్ వర్రీ... ఓ వారంలో తగ్గించేయనూ..."

"రోజూ వస్తారా డాక్టర్, తాతయ్యని చూడడానికి?" బాధగా అడిగింది సరస.

"డాక్టర్‌ని కాదు, ఆంటీని! మీ అమ్మా నేనూ ప్రాణస్నేహితులం..." అని నవ్వి-

"రోజూ వచ్చి చూస్తాను. ఇంజక్షన్స్ కూడా ఇవ్వాలి. ఈ మందులు తెప్పించి వెయ్యవే సౌందర్యా... త్వరగా క్యూర్ అవుతుంది" అంటూ ఇద్దరికీ నచ్చచెప్పింది.

సౌందర్య టీ తెప్పించింది ముగ్గురికీ. ముగ్గురూ వంట మనిషి టీలు అందించగా తీసుకుని తాగడం పూర్తిచేశారు.

"ఆ, ఇప్పుడు చెప్పవే, ఇన్నాళ్ళూ ఎక్కడున్నావు? ఏం చేశావు? డాక్టరమ్మగా ఎప్పుడయ్యావు? ఆ, అమ్మగారు బాగున్నారా? పెళ్ళయిందా? పిల్లలా?" అంటూంటే,

"ఏకింకా గుక్క తిప్పకోకుండా ప్రశ్నల వర్షం కురిపించే అలవాటు పోలేదన్నమాట..." నవ్వుతూ అంది ప్రతిమ.

"అది కాదే, చాలా ఏళ్ళకి కనిపించిన స్నేహితురాలి దగ్గర చాలా విషయాలే వుంటాయి కదా, అవి తెలుసుకోవాలన్న తపన వుండదా ఏం?" బుంగమూతి పెడ్తూ అంది సౌందర్య.

సౌందర్య నిజంగా సౌందర్యవతే! అందం ఆమె సొత్తు! తెల్లగా, పొడుగ్గా, వెడల్పాటి పొడుగైన వాలుజడతో, ఎర్రని సన్నని పెదాలు, దారడేప కళ్ళు, నునుపైన బుగ్గలు- నవ్వితే చిన్నగా సన్నగా బుగ్గలమీద సొట్టలు, మనిషి హుందాగా అనిపిస్తుంది, అప్పటికన్నా కాస్త ఇప్పుడు వళ్ళు చేసిందేమో పిల్లల తల్లిలా కాక- పిల్ల లాగానే వుంది అందం ఇంకా ఏమాత్రం చెదరక. బహుశా- అలాంటి అందం సంతరించని సరసకి నాన్న పోలిక కాబోలు- అనుకుని చిన్నగా నవ్వుతూ-

"ముందు నీ విషయాలు చెప్పవే..." అంది ప్రతిమ.

"ఏముందీ చెప్పడానికి? నాన్నగారి బిజినెస్ రీత్యా చదువు మానుకుని బెజవాడ వెళ్ళిపోవాల్సి వచ్చింది కదా! అక్కడ నాన్నగారు మంచి బిల్డర్‌గా డెవలప్ అయ్యారు. నాకా చదువు అబ్బలేదు. నీకూ తెలుసు కదా, పెద్దగా నాకు చదువుమీద ఇంట్రస్టు లేదని. ఆ తర్వాత- ఎలాగో డిగ్రీ మాత్రం పూర్తిచేశాను.

తర్వాత, ఈ పూర్వాశ్రమం మళ్ళీ! బిజినెస్‌లో బాగా రాణించారు నాన్న. గొప్ప బిల్డర్‌గా ఖ్యాతి, సంపాదన వచ్చాయి. ఈయనతో పోటీపడే మరో వ్యక్తి నన్ను ప్రేమించి పెళ్ళి చేసుకున్నారు" అంటుంటే మధ్యలో అందుకుని-

"నీ అందానికి అడవాళ్ళే మోహితులౌతారు. అలాంటిది నిన్ను ప్రేమించి వెంటబడి పెళ్ళి చేసుకోవడం అంటే ఇలాంటిది ఏదో జరుగుతుందని నేనెప్పుడో అనుకున్నాను- అయితే నీది ప్రేమ వివాహం అన్నమాట" అంటూ ఇంకా ఏదో అనబోతుంటే,

"అబ్బ- చెప్తోంటే మధ్యలో అనడం అలవాటు నీకూ ఇంకా పోలేదన్న మాట..." అని ఉడుక్కుని మళ్ళీ చెప్పసాగింది.

"తర్వాత- ఇద్దరిదీ ఒకే రకం వ్యాపారం కాబట్టి కలిసి చేసుకుని గ్రేట్ బిల్డర్స్ అనిపించుకున్నారు. సరస, వినయ్ మా పిల్లలు! వినయ్ నీలాగే డాక్టర్ కోర్సు చేస్తున్నాడు. సరస ఇంజనీరింగ్ కోర్సు మా నాన్నగారికి నారసత్యంగా చేస్తోంది. మొత్తానికి మాది హ్యాపీ హోమ్!" అని క్షణం ఆగి-

"కానీ, సడన్‌గా నాన్నగారికిలా రావడం ఈరోజు నాకు చాలా బాధనిపిస్తోంది" అంది.

"మనుషులన్నాక రోగాలు, రొష్టులు రావా ఏం? అది తగ్గిపోతుందిలే- బాధపడకు. ఏది ఏమైనా నీవు చెప్పిందంతా విన్నాక మీది హ్యాపీ హోమ్ అనే నమ్ముతున్నాను- చాలా సంతోషం, అవునూ మీ అబ్బాయి, మీవారు ఏరి?" అంటుండగా వినయ్ వచ్చాడు. అతన్ని ప్రతిమకి పరిచయం చేసింది సౌందర్య. వినయ్ నమస్కరించాడు. సరస టూకీగా అన్నయ్యకి గోపాలరావు తాతగారి విషయం చెప్పింది. అతను చూడడానికి ఆదుర్దాగా పక్కగదిలోకి వెళ్ళాడు-

"నీ సంగతి చెప్పనే లేదు?" అంది సౌందర్య.

"ముందు మందులు తెప్పించు ఎవరిచేతయినా..." మాట మారుస్తూ అంది ప్రతిమ.

"తెప్పిస్తా కానీ ముందు నీ సంగతి చెప్పు" పట్టుబట్టింది.

"చెప్పక తప్పదా?" అంటుండగా అంతలో గుమ్మంలో అలికిడి వినిపించి అటువైపుకి చూసింది ప్రతిమ. అంతే... నిర్ఘాంతపోయింది. నోట మాట రాలేదు- ముచ్చెమటలు కమ్మాయి ఒక్కసారిగా ఆ వ్యక్తిని చూడగానే!

అతనిదీ అదే పరిస్థితి! స్థాణువైపోయి చూడసాగాడు ఆమెవైపుకి- నోట మాట పెగల్లేదు-

"ఈయనే నా భర్త... అఖిల్..." సౌందర్య మాటలు ప్రతిమ చెవులకి సీలలా సోకాయి- ఆ క్షణాన ఆమెని మూగా, చెవుడూ ఆవరించాయి! కళ్ళు తిరిగినంత పనయ్యింది....

—సశేషం

# ఆంధ్రజ్యోతి

24.4.98 సచిత్రవార పత్రిక వెల: రూ.7/-



సీరియల్

రెండవ వారం

# మగాడా! నీకో నమస్కారం!!

-జి. రామలక్ష్మి

"ఏవండీ, ఈమె డాక్టర్ ప్రతిమ.....నా బెస్ట్ ఫ్రెండు - ఇంటర్ వరకు కలిసి చదువుకున్నాము - " ఆ మాటలు అతను వినిపించుకుని వినిపించుకోనట్లే ఉన్నాడు.

వారిద్దరినీ సౌందర్య గమనించలేకపోయినా సరస మాత్రం గమనించి -

"ఏమిటే ఒకరిని చూసి ఒకరు అలా నిలబడిపోయారు ఆశ్చర్యంగా! ఇదివరకే మీరు ఒకరికొకరు అమ్మలా తెలుసుకున్నవాళ్ళేనా ఏం?" అడిగింది నవ్వుతూ - ఇద్దరు ఉలిక్కిపడ్డారు ఇహ లోకంలోకి వచ్చారు. అఖిల్ చిన్నగా నవ్వాడు, ప్రతిమ మొఖం కందగడ్డగా మారిపోయింది. ఆవేశం కోపం కట్టలు తెంచుకుంది హృదయం నుంచి బయటకు రావాలని! కానీ, తనను తాను సంభాళించుకుని పైకి చిరునవ్వు నవ్వి "వస్తాను సౌందర్యా... నేనిచ్చిన మందులు తెప్పించి-" అంటూ ముందుకు నడిచింది. "అదేమిటే సడన్‌గా వెళ్ళిపోతున్నావు? మనం యింకా చాలా విషయాలు మాట్లాడుకోవాలి కదా..." అడిగింది వెంటే నడుస్తూ ఆశ్చర్యంగా.

"అక్కడ నర్సింగ్‌హోంలో చాలామంది పేషెంట్లు నా కోసం ఎదురు చూస్తుంటారు. నేను నిన్ను చూడగానే ఆనందంలో అన్నీ మర్చిపోయి ఇక్కడే కూర్చుండిపోయాను. విషయాలకేం, మళ్ళీ మాట్లాడుకోవచ్చు..." అంటూ రెండు నిమిషాల్లో వెళ్ళి కారు చేరింది. "లేవు వస్తావా?" అనుమానంగా అడిగింది సౌందర్య. "ఏదో సమయంలో వీలుచేసుకుని వచ్చి నాన్నగారికి ట్రీట్‌మెంట్ చేసి వెళ్తుంటాను ఈ వారం రోజులు, నువ్వేం కంగారు పడకు " అంటూ కార్లో కూర్చుంది. కారు స్టార్టయింది. ప్రతిమ సౌందర్యని చూసి చెయ్యి ఊపింది.

* * *

అఖిల్ వరండాలోంచి ఆ యిద్దరినీ చూస్తూ నిలబడ్డాడు

ఆరడుగుల ఒడ్డూ పొడుగూ ఉన్న ఓ మోస్తరి అందగాడు అఖిల్. మంచి బిల్డర్‌గా పికప్ అయి మామగారితో కలిసి వ్యాపారం చేసాక మరింత ఖ్యాతి సంపాదించుకుని కోట్లకు పడగెత్తాడు.

అతని అసలు ప్రాణం డబ్బు! మమత-అనురాగం-ప్రేమ-ఆదరణ-అపేక్షలు-అనుబంధాలు-ఇవన్నీ కూడ డబ్బు తర్వాతే అని నమ్మిన మనిషి! డబ్బుపిచ్చి, ఖ్యాతి, హోదా, పిపాసలు ఎక్కువ అతనికి.

సౌందర్య అతన్ని చేరి

"రా, అఖిల్..." అంది, అతని వాలకం చూసి, "బిజినెస్‌లో ఏమైనా గొడవలు వచ్చాయా" అనుకుంది మనసులో అనుమానంగా. ఇద్దరూ వెళ్ళి గోపాలరావు పక్కన చెరో కుర్చీలాక్కుని కూర్చున్నారు. సౌందర్య జరిగిందంతా చెప్పింది. వినయ్, సరసలు కూడ అక్కడే ఉన్నారు.

"ఈవిడ నీకెలా తెలుసు?" అడిగాడు సరసని. "నాకు తెలీటం ఏమిటి... తాతయ్యకి సీరియస్ అయితే అర్జంటుగా ఫోన్‌చేసి ఎవరో ఒకరు డాక్టర్ని పిలిపించాలని ప్రీతి నర్సింగ్ హోమ్‌కి ఫోన్‌చేస్తే. ఈవిడ అందుకుని విషయం విని వెంటనే బయలుదేరి వచ్చారు " అంటూంటే, మధ్యలో అందుకుని సౌందర్య

"వచ్చేవరకూ చూసేవరకు అది నా ఫ్రెండ్ అనీ నాకు తెలీదు. ఒకరినొకరూ చూసుకుని ఆశ్చర్యపోయాం" అంది సంతోషాన్ని వ్యక్తం చేస్తూ -

"డాక్టర్‌గా వచ్చి చూసెళ్ళిందా! పర్సనల్ విషయాలూ మాట్లాడిందా?"

"ఏం అలా అడుగుతున్నావు?" సౌందర్య కోపంగా అంది

"ఏంలేదు, మీరిద్దరు అంత తీరుబడిగా కూర్చుని మాట్లాడుకుంటూంటే, ఎంతసేపయిందో వచ్చి, ఎన్ని గంటలు కూర్చుందో అనీ ఎందుకంటే, చెప్పున్నావుగా మీరు చిన్ననాటి స్నేహితులని, నీకు పని లేకున్నా ఆవిడకి పేషెంట్లు, హాస్పిటల్, పర్సు, అవి ఉంటాయి కదా! అని, అడిగాను"

"ఏదీ, ట్రీట్‌మెంట్ చేసి వచ్చి కూర్చుని 'టీ' తాగాము. నా విషయాలు అడిగింది. చెప్పాను! తీరా, దాని విషయాలు నేనడిగి తెలుసుకునేలోగా మీరు వచ్చారు. ఆవిడ వెళ్ళిపోయింది పేషెంట్లు గుర్తుకు వచ్చి .. మిమ్మల్ని చూడగానే..."

"అంటే, నేనో పేషెంట్‌లా కనిపించానా ఆవిడ కంటికి?"

"ఏమే? తల్లిమాటకు అడ్డం వస్తూ వినయ్ అన్నాడు "ఏమిటినాన్నా ఇవతల తాతగారికి బాగోలేక బాధపడుతోంటే మీ, వాగ్వివాదం మధ్యలో, ఏం, ఆవిడ మీకు నచ్చలేదా? లేకా మీ స్టేటస్‌కి తగిన డాక్టర్ కాదా? అంటూంటే, మధ్యలో సరస అందుకుని "మా బాగా అడి

గావు" అంది. అఖిల్ కోపంగా చూసాడు ఆ యిద్దరిని.

"ఇంకాస్త అనుభవం ఉన్న స్పెషలిస్టు అయిన మరే పెద్ద డాక్టర్నయినా రప్పించలేకపో యారే అని అడుగుతున్నాను. ఇందులో నానా రకాల అర్థాలు, పెడర్థాలు, ఎక్కిరింపులు ఎందుకు? అన్నాడు చిరాగ్గా మొహం పెట్టి.

పేషెంటు విషయం ఆలోచించక, జాలిపడక, అర్థంపర్థం లేని కోపాలు చిరాకులు ఎందుకు ప్రద ర్శిస్తున్నాడో తండ్రికి ఎంత ఆలోచించినా అంతు చిక్కలేదు వినయ్‌కి. అఖిల్ అక్కడి నుంచి లేచి వెళ్ళిపోయాడు. సరసా, సౌందర్యలు అతను వెళ్తున్న వైపుకే చూస్తుండిపోయారు. అతని వింత మనస్తత్వానికి ఆశ్చర్యపోతూ—

* * *

ఇంటికి వచ్చిన ప్రతిమ హాస్పిటల్‌కి ఫోన్ చేసింది. ప్రీతి ఎత్తింది అక్కడ. కొద్దిగా



తలనెప్పి అనిపించి ఇంటికి వచ్చేసానని, ఈ పూట అమెనే పేషెంట్ల విషయం చూసుకొమ్మని చెప్పి ఫోన్ పెట్టేసింది.

వచ్చి మంచం మీద వాలింది అలసట అనిపించి మనసులో సంచలనం పుట్టి శారదా వచ్చింది కాఫీ కప్పు పట్టుకుని

"ఇది తాగమ్మా! వేడివేడిగా...తలనెప్పి కాస్త తగ్గుతుంది" అంది కప్పు అందిస్తూ...

ప్రతిమ కాదనకుండ తాగింది

"పడుకుంటావా?" అడిగింది తల్లి "ఊ" చెప్పింది "భోజనం?..." మళ్ళీ అడిగింది తల్లి "ఆకలిగా లేదు మంచినిద్ర పడితే ఉన్న అలసట తీరుతుంది " జవాబిచ్చింది ప్రతిమ

"అయితే లైటార్పి వెళ్ళనా?..'

"ఊ..."

శారదా లైటార్పి వెళ్ళింది తలుపు దగ్గరగా వేసింది వెళ్తూ....

శారదకి ప్రతిమ ఒక్కర్తే కూతురు. పంచ ప్రాణాలు అడ్డం ఒడ్డిమరీ పెంచుకుంది. ప్రతిమ కూతురు ప్రీతి అన్నా, తనకు ప్రాణం! ఆ యిద్దర్నీ రెండు కళ్ళలా చూసుకుంటుంది. ఇద్దరు డాక్టర్లే! ఎప్పుడూ బిజీగా ఉంటారు. అలిసిపోయి వస్తుంటారు. తనతో వాళ్ళకి ఓ మాటా పలుకు ఉండదు" అలా వంటరిగా తనకు అలవాటైపోయింది ఆయన పోయినప్పటి నుంచి. వచ్చి తను పడూం వాల్చింది ఓ మంచం మీదో"తన కళ్ళముందు తను బ్రతికుండగా ఆ మనవరాలి పెళ్ళి ఒక్కటే అయిపోతే చాలు" అనుకుంది మనసులో!

ప్రతిమకి నిద్ర రావటం లేదు. ఆలోచనలు ముసిరాయి మెదడునిండా.

తను పదవ తరగతి చదువుతూండగా తండ్రి పోయాడు. తండ్రి కాదు తనకి, అతనికి మీ అమ్మ "ఉంపుడుకత్తె" నీకు అతను "దంపుడు తండ్రి" అంటూ అందరు ఎగతాళి చేస్తోంటే ఆ రోజుల్లో తనెంతగా కుళ్ళికుని ఏడ్చేదో, అమ్మని వచ్చి నరానరి అడిగితే వాల్ని వాయించేది! అప్పుడు మరి తండ్రే తనని చేరదీసి ఓదార్చే వాడు! పోతూ పోతూ బోల్డంత ఆస్తి ఇచ్చాడు! అయితేనేం అమ్మకి తాళి ఇవ్వలేదట.

ఆ మాటే ఒకరోజు తను అడిగింది అమ్మని అప్పట్లో! "నీకు నాన్న తాళికట్టలేదా?" అంటూ "లేదు. అయినా, నీవు చిన్నపిల్లవు, అవన్నీ నీకెందుకు?" అంది అమ్మ కోపంగా. "అయితే తాళి లేకుండా నిన్ను నాన్న ఉంచుకోబట్టి నేను పుట్టానట కదా...మా ఫ్రెండ్సంతా అంటున్నారు" అంటూంటే, అమ్మ చావబాదింది. అలాంటి సమయంలో సౌందర్య నాన్నే నాన్నపోయాక, 'మున్నీ నా కూతురిలాంటి దానివే...సౌందర్య, మున్నీ నాకు ఒకటే" అంటూ చేరదీసారు ఆప్యాయంగా. పెద్దమాటలు అనకూడదు, వినకూడదు, మాట్లాడకూడదు, పెద్దల మనసు కష్టపెట్టకూడదు అని నీతులు చెప్తారు కూడా. అందుకే తను మారింది. అమ్మవల్ల ఆ నాటి మంచి గౌరవం పెంచుకుంది కూడా! అలా చేరదీసిన గోపాలరావుగారు కొన్నాళ్ళకు నాకు సౌందర్యతో సహా దూరమై మళ్ళీ ఇన్నాళ్ళకి కనిపించారు.

మరి ఇప్పుడు వైద్యానికి వెళ్ళటమా? మానటమా? వైద్యం, వృత్తిధర్మం, డాక్టర్‌గా తను అవలంభించాలి. కక్షలు కార్పణ్యాలు, పేషెంట్లకి డాక్టర్లకి మధ్య చోటుచేసుకోకూడదు!

ఐ డోంట్ కేర్!

ట్రీట్‌మెంట్ వరకు వస్తానని ఒప్పుకున్నాను కాబట్టి వెళ్ళి వచ్చెయ్యాలి! ఆ తర్వాత ఆ యింటితో, ఆ మనుషులతో, ఆ వాతావరణంతో తనకేం పని?

ఒకానొకప్పుడు తండ్రిలా తనని ఆదరించారు, ఎలాగూ ట్రీట్‌మెంట్ బాధ్యత,వహిస్తానన్న మాటా యిచ్చాను కాబట్టి, ఈ వారం మాట దక్కించుకోవటమే నయం." అనుకున్నాక 'కాస్త మనసు కుదుటపడింది.

కళ్ళముందు సౌందర్య మెదిలింది.

గతంలో తనతో ఆమె అన్నమాటలు కళ్ళముందు కదలాడాయి.

"ఒకే కంచంలో తింటున్నారు. ఒకే మంచంలో పడుకుంటున్నారు. ఒకే మొగుణ్ణి కట్టుకోరు కదా కొంపముంచి" అంటూ గోపాలరావుగారు మా యిద్దర్నీ ఆటపట్టిస్తూ అంటూంటే...

"ఏదైనా పంచుకోటంలో సిద్ధమే కాని, ఎంత ఫ్రెండయినే మాత్రం నా భర్తతో సగపాలు పంచుకుంటానంటే ఊరుకుంటావా? చంపెయ్యను, లేదా నేనే చచ్చిపోతాను, ఆ అంతేకానీ, అలాంటి పచ్చలేం ఉడకవు, నా భర్త నాకే సొంతం, దాని భర్త దానికే సొంతం," అంటూ అంతెత్తున గయ్యిన రాక్షసిలా ఎగిరిపడేది ఆ రోజుల్లోనే.తండ్రి మీదా, తన మీద! భర్తపట్ల అంత యిష్టం, వ్యామోహం, నమ్మకం దానికి అలాంటిది ఏమాత్రం అపకార పనులు జరిగినా, తెలిసినా అది తట్టుకోగలదా? సహించగలదా? దానికి ఎప్పటికీ ఏ విషయాలు తెలవకపోవటమే నయం. అందుకని తను ఆ యింటితో సంబంధం తుంచుకోటమే ఉత్తమం.

ఈ వారం రోజులు ఓ డాక్టర్‌గా పేషెంట్‌ని చూసి రావటం, తన ధర్మం, ఇచ్చిన మాట నిలబెట్టుకోటం తనకలవాటు. అందుకయినా వెళ్లాలి వెళ్లాల్సిందే.తప్పదు.


ఇలా నిర్ణయించుకున్నాక పూర్తిగా ,మనసు శాంతించి నిద్రలోకి జారుకుంది డాక్టర్ ప్రతిమ! ఎంత డాక్టరే అయినా తను ఓ మనిషే కదా, ఓ ఆడే కదా! తల్లి ఓ రకం జీవితం చూస్తే తను మరోరకం జీవితం అనుభవించింది. ఏ రకం అనుభవాలయినా ఆడది అనుభవించేది మగాడి వలననే కదా! అందుకే ఆమె చాలాసార్లు అనుకుంది చిన్నజీవితంలో పెద్దజీవితం అనుభవం పొంది "మగాడా! నీకో నమస్కారం 'నువూ' ఆడాళ్ళతో మాత్రం ఆటలాడకు" అనుకుంటూ.

* * *

ప్రతిమ తనకు వీలున్నప్పుడు టైము చూసుకుని సౌందర్య యింటికి వెళ్ళి, గోపాలరావుకి ట్రీట్‌మెంట్ చేసి వస్తోంది. మొదటిరోజు హుషారుగా ఆనందంగా కలివిడిగా ఉన్న ప్రతిమ మర్నాటి నుంచి ముభావంగా 'ఫార్మల్‌'గా నిజంగా ఓ పేషెంట్ యింటికి ఓ డాక్టరుగా వచ్చి వెళ్తాండటం, మాటలకి చేష్టలకి అప్పలు క్షణం కూడ తనతో సమయం కేటాయించకపోవటం సౌందర్యకి ఆశ్చర్యం బాధా అనిపించాయి. అఖిల్ ఇంట్లోనే ఉండటం, ప్రతిమ రాక కోసం ఎదురు చూస్తూ మాటలు కలపాలని ప్రయత్నించటం, ఆమె తనతోనే మాట్లాడి, తనకే చెప్పి వెళ్తాండటం కూడా సౌందర్యకి వింత అనిపించింది.

"ఎంతయినా డాక్టరుకదా! ఆమెలో గర్వం చోటు చేసుకుంది" అనుకుంది మనసులో.

ప్రతిమ ప్రవర్తన సౌందర్య బాధా పిల్లల ఆశ్చర్యం అంతా గమనిస్తూనే ఉన్నాడు అఖిల్.



ఆరోజు ఆఖరిరోజుగా ట్రీట్‌మెంట్ పూర్తి చేసింది ప్రతిమ. గోపాలరావు మామూలు మనిషి అయ్యాడు. మందులు రాసిచ్చింది "అవసరం ఉండదు ఉంటే కనక 'ప్రీతి నర్సింగ్‌హోమ్'లో ఉంటా, తీసుకురా" అంటూ వెళ్ళబోతోంటే, సౌందర్య వెనక రాబోయింది.

"వద్దులేవే...నేవెళ్తాను...మళ్ళీ ఇన్ని మెట్లు దిగటం, ఎక్కటం, ఎందుకు?" అంటూ తను కదిలింది. ఆమె కోరిక తనకి అర్థంకాక వరండా వరకు వచ్చి ఆగిపోయింది సౌందర్య.

ప్రతిమ కిందికి దిగివచ్చేసరికి అక్కడ అఖిల్ నిల్చి ఉన్నాడు.

ఈలోగా నరస విసయ్ కూడా వరండాలోకి వచ్చారు వీల్‌చైర్ తోసుకుంటూ గోపాలరావు వచ్చాడు వరండాలోకి.

"మరో నాలుగైదు రోజుల వరకు కాలిమీద ప్రెస్ పెట్టద్దు చైర్లోనే కాలక్షేపం చెయ్యమంది" ప్రతిమ అందుకని ఆయన ఆలా వచ్చారు.

"ప్రతిమ...నీకింకా నామీద కోపం పోలేదా?"

"మీరెవరసి నాకు మీమీద కోపం, అలక రావటా నికి?" అంటూ కదలబోయింది

"అదేమిటి ప్రతిమా? నీవు...నీవు..." అంటూంటే

"షటప్" అనేసి గబగబా వచ్చి కారెక్కింది. కారు స్టార్టయింది.

ఆ మాటలు స్పష్టంగా విన్న వాళ్ళందరికీ అఖిల్ పట్ల అసహ్యం, కోపం పెరిగాయి

ఇంతకీ వారిద్దరి మధ్య ఉన్న రిలేషన్ ఏమిటి? "లవ్వా? స్నేహమా? ఏమిటి? ఆ కోపాలు ఎందుకు? ఏం జరిగింది?

## సూటబుల్ పాత్రలు రావడంలేదు!



ఒకప్పుడు తెలుగు సినీ పరిశ్రమలో బిజీగా ఉన్న నటి ఇంద్రజ ఇప్పుడు వెనక బడి పోవడంతో ఈ విషయమై ఆమెను ప్రశ్నిస్తే 'నాకు సూటబుల్ పాత్రలు అంతగా రావడంలేదు. పాత్ర సృష్టికర్తలు తగిన పాత్ర ఇస్తే చేస్తాను' అంది. ఇండస్ట్రీలో గాడ్ ఫాదర్స్ అవసరమా అని అడిగితే "నాకు అటువంటి వారె వరూ లేరు, నేను అందరితో ఫ్రెండ్లీగా ఉంటాను" అంటోంది ఇంద్రజ.

ఆలోచనలో పడ్డారు ఒక్కొక్కరు...

* * *

ఆరోజు ఇంటికి వచ్చేసరికి 6 సంస్థవారు వచ్చి కూర్చుని ప్రతిమ రాకకోసం వెయిట్ చేస్తున్నారు. ఇంతలో ప్రతిమ వచ్చింది. వాళ్ళు లేచి నిలబడి విష్ చేసారు. ఆమె "కూర్చోండి" అంటూ తను వచ్చి కూర్చుంది ఎదురుగా వున్న సోఫాలో.

"చెప్పండి" అంది.

"మీకు సన్మానం చెయ్యాలని అనుకుంటున్నాం" అన్నారు.

"దేనికి? నేనేం ఘనకార్యం చేసానని?" అడిగింది

"మీరు గ్రేట్ ఎక్స్‌పర్ట్ డాక్టర్‌గా పేరుపొందారు మీ ఖ్యాతి, మీ పేరు, మీ హస్తవాసి, బీద ధనికా భేదం లేకుండా మీరు చూపుతున్న రోగులపట్ల సేవా విధానం, ఎంతో గౌరవనీయాలు, మేము ఏటా ఎవరో ఒకరిని సత్కరిస్తాం, ఒక్కో వృత్తి నుంచి ఈసారి మీ నుంచి మాకా భాగ్యం మీకు సత్కరించే అవకాశం మీకు మాకు కల్పించా ల్సిందిగా కోరుతున్నాం" అంటూ వత్తిడి చేసారు.

"పాపం వాళ్ళిచ్చి చాలా సేపయింది. ఈ ఒక్కసారికీ కాదనకు, మా అమ్మాయికి ఇలాం టివేం గిట్టవు వద్దను అని చెప్తాను అయినా వాళ్లు వరదా పడుతున్నారు; ఎప్పుడూ తనముందు నోరు తెరవని తల్లి కూడా తనకు వత్తాసెప్తూ వాళ్లకు వకాల్తా పలికేసరికి ప్రతిమ కాదనలేకపోయింది.

"సరే...మీ యిష్టం..." అంది.

మర్నాటి సాయంత్రమే ఆరు గంటలకు ప్రోగ్రాం అని చెప్తి వాళ్ళు వెళ్ళిపోయారు...

ప్రతిమ సోఫాలో వెనక్కివాలి రిలాక్సై కూర్చుంది కారిద లోపలికెళ్ళింది. కూరుచ్చి కిలకిటం లిట్టించుకోవటం యిష్టంలేక...

— సశేషం

# సిడ్నీలో ఉగాది వేడుకలు

ఆస్ట్రేలియాలో నానాటికీ తెలుగు ప్రభంజనం పెరుగుతోందనటానికి నిద ర్శనం ఇటీవల జరిగిన ఉగాది. వేడు కలు. 500కు పైగా తెలుగు కుటుం బాలు, కలిసిమెలిసి ప్రతి తెలుగు పండుగను శాస్త్రోక్తంగా ఇక్కడ నిర్వ హించడం ఒక విశేషం. ముగ్గురు తెలుగు వాళ్ళుంటే రెండు అసోసియే షన్లు ఉంటాయనే అపవాదును నిజం కాదని నిరూపించిన ఘనత "సిడ్నీ తెలుగు అసోసియేషన్"కే దక్కుతుంది. దాదాపు వెయ్యి మంది హాజరైన ఉగాది సంబరాల్లో ఆంధ్రప్రదేశ్ నుంచి మెజీ షియన్, హిప్నాటిస్టు ప్రొ.బి.వి. పట్టా భిరామ్ బృందం ప్రదర్శించిన కార్యక్ర మాలు ప్రత్యేక ఆకర్షణ అయ్యాయి. కార్యక్రమానికి వచ్చేసిన పిల్లలు, పెద్దలు అందరూ ఉగాది పండుగను ఆస్ట్రే లియాలో ఉన్నా ఆంధ్రాలో ఉన్నంత సంబరంగా జరుపుకున్నారు.




ఉగాది పచ్చడితో ప్రారంభమై దివా కర్ల వారి పంచాంగ శ్రవణం, శ్రీమతి పరిగొండ నరయూరావు స్వాగతం, తెలుగు అసోసియేషన్ అధ్యక్షులు పాన్నికంటి హరిబాబు అందించిన ఉగాది పురస్కారాలు, దుర్వాసుల మూర్తి, అచ్చినేని రామభద్రరావులు అత్యంత శ్రద్ధతో రూపొందించిన అక్షర లక్షల "వాహిని" ప్రత్యేక సంచిక విడు దలతో సమావేశం రమణీయంగా సాగింది. అనంతరం పట్టాభిరామ్ ప్రదర్శించిన మేజిక్, వైజ్ఞానిక హిప్నా టిజం కార్యక్రమాలు, లోహిత్‌కుమార్ చేసిన మిమిక్రీ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆరు గంటలపాటు జరిగిన ఈ కార్యక్రమం సిడ్నీ తెలు గువారికొక మరపురాని అనుభూతిగా మిగిలింది.

# ఆంధ్ర జ్యోతి

సచిత్ర వార పత్రిక

1-5-98

వెల రూ.7



★ సు'స్మిత' ప్రజ్ఞారాలు

★ ఎడం చేతి వాటం

★ బాలీవుడ్ మసాలా

★ మీదెలాంటి స్వభావం?

# మగాడా! నీకో నమస్కారం!!

– జి. రామలక్ష్మి

మర్నాడు సాయంత్రం –

– ప్రీతిని కాస్సేపు హాస్పిటల్ చూసుకుని ఇంటికి వెళ్లమని చెప్పి ప్రతిమ శారదతో కలిసి సన్మాన సభకు బయలుదేరింది.

అక్కడ అందంగా అలంకరించబడిన వేదిక, సభ్యులు, కార్యకర్తలు, ప్రతిమ రాకకోసం ఎదురు చూస్తున్నారు. ఆహ్వానితులతో సభ సందడిగా ఉంది.

సమయం సరిగ్గా ఆరు గంటలయింది.

సీలో కార్లో వచ్చింది ప్రతిమ. కారు దిగి ప్రతిమ హుందాగా నడిచి వస్తుంటే సెక్రటరీ ఎదురొచ్చి "వెల్ కమ్ మేడమ్" అంటూ ఆహ్వానించాడు.

ప్రతిమ నడిచింది అతనిని అనుసరిస్తూ.

శారదా వారి వెనకగా వస్తోంది.

ప్రతిమ వెనక్కి తిరిగి చూసి తల్లి వస్తోందో లేదో అని ఆగింది.

శారద వస్తూ వస్తూ ఆగటం చూసి –

"ఏం ఆగావు?" అన్నట్లుగా కళ్లతో పలకరించి 'రా' అన్నట్లుగా సైగ చేసి ముందుకు నడిచింది.

తనకు నమస్కరిస్తున్న ప్రతి ఒక్కరికీ ప్రతి నమస్కారం అందిస్తూ చిరునవ్వుతో వచ్చి తనకు కేటాయించిన చైర్లో కూర్చుంది. పక్కనే తల్లి శారద వచ్చి కూర్చుంది.

అక్కడి హంగు, ఆర్భాటం చూస్తే ఆమెకు కంగారు, ఆనందం, ఇవన్నీ తనకెందుకు తనేం చేసిందని ఏదో ఉంది కాబట్టి కాస్త ధారాళంగా డొనేషన్లు ఇచ్చింది. ఇస్తోంది. తను ఓ ప్రొఫెషనల్ డాక్టర్ కాబట్టి రోగులకు సేవ అందిస్తోంది. అది తన కర్తవ్యం, ధర్మం, వృత్తిధర్మం. దానికి సన్మానం ఆర్భాటమా? తనలో తానే ప్రశ్నించుకుంది. సిగ్గనిపించింది తనకి. ఎందుకో తను సన్మానానికి అర్హురాలినా? అన్న ఆలోచన రాగానే.

ఆలోచనకు అంతరాయం కలిగిస్తూ

"డాక్టరు ప్రతిమగారు మా ఆహ్వానాన్ని మన్నించి వచ్చినందుకు సంతోషిస్తూ కృతజ్ఞతలు అంద చేస్తూ ఆవిడను వేదికపైకి రావలసిందిగా సవినయంగా ఆహ్వానిస్తున్నాము" అంటూ సెక్రటరీ ఆహ్వాన పిలుపుతో ఆమె వేదిక చేరింది.

ఆమె సభకు నమస్కరించింది.

ఆమెకు పూలదండలతో, శాలువతో, మెమెంటోలతో పూలవర్షంతో ఘనంగా సత్కారం జరిపారు.

సభలో హర్షధ్వానాలు, కరతాళధ్వనులు మారుమోగిపోయాయి.

సెక్రటరీ మైకు ముందుకు వచ్చాడు.

మరు నిముషం సభలో నిశ్శబ్దత, సభకే గౌరవమిస్తూ చోటు చేసుకుంది.

సెక్రటరీ ఆహ్వాన ఉపన్యాసం, గౌరవాభినందనలు, ఒక ప్రవాహంగా సాగిపోయింది.

తర్వాత, "అధ్యక్ష ఉపన్యాసం ఇవ్వవలసిందిగా డాక్టరు ప్రతిమగారిని కోరుతున్నాము" అని అనగానే మెంబర్లు చప్పట్లు కొట్టారు.

మైకు అందుకుంది డాక్టరు ప్రతిమ.

ఆమె తన బాణీలో వారిని లీనంగావించి మరీ స్పీచ్ అందుకుంది.

"సభకు నమస్కారం! సెక్రటరీ శంకర్‌గారు సన్మానానికి నన్ను ఆహ్వానించినప్పుడు ఆనందంతో పాటు ఆశ్చర్యం, సంశయం నాకు కలిగాయి. నేను ఏం సాధించానని, నాకీ సన్మానం అని! అదే మాట వారిని అడిగినప్పుడు అలా అనుకోవటం మీ సంస్కారం. కానీ పేద ధనిక తారతమ్యం లేక రోగుల విషయంలో మీరు వహించే శ్రద్ధాసక్తులు నగరంలోనే ఓ ప్రముఖ డాక్టరుగా పేరు పొందిన మీకు ఈ సత్కారం ఏ మాత్రం? కాదనకండి! అంటూంటే కాదనలేక వచ్చినందుకు ఇంత మందికీ నా మీద అభిమానం, నమ్మకం, ఉన్న యోగం కలిగిందా? అన్న ఆలోచన మీ అందరి ఆదరాభిమానాలు ఇక్కడ చూశాక తెలిసింది. అందుకే ఆనందంగా ఉంది. మీ అందరినీ కల్సుకున్నందుకు! నా జీవితకాలం సేవా దృక్పథంలో కాలం గడుపుతానని మీ అందరికీ సేవలు అందిస్తానని సవినయంగా మనవి చేసుకుంటున్నాను" అంటూంటే మళ్లీ చప్పట్ల వర్షం కురిసింది.

ఆ తర్వాత కృతజ్ఞతలు అభినందనలు అందించి ఉపన్యాసం ముగించింది.

కార్యక్రమం ముగిసింది.

ఆమె తల్లితో పాటు వచ్చి కార్లో కూర్చుంది.

కారు స్టార్టయింది.

* * * * * *

రయ్యిన బంజారాహిల్స్ మీదనుంచి సాగిపోయింది సీలో కారు. అంతకంటే స్పీడుగా ప్రతిమ ఆలోచనలు దూసుకుపోయాయి గతంలోకి.

ఆ రోజు తనకి బాగా గుర్తుంది. అభిలాష్‌కి బిల్డర్స్ అసోసియేషన్స్ తరఫున ఆహ్వానం వచ్చింది. అతను ఎంత ఆనందించాడో ఆ రోజు! వాళ్లు అతనికి సన్మానం ఏర్పాటు చేశారు కూడా! ఒడ్డూ పొడుగులో మంచి ఏపుగా ఎద



దుగుల ఎత్తులో అందంగా హుందాగా మంచి పర్సనాలిటీతో కర్లీహెయిర్‌తో సొంపుగా అగుపించే కనుముక్కు తీరుతో చూడంగానే 'అందగాడే' అనిపించే అఖిల్ ఓ మాంచి బిల్డర్! కానీ పట్టుదల, కోపం, అహం, డబ్బు కాపీర్లం ఉన్న మనస్తత్వం!

ప్రతిమని ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు.

చదువుకున్నా అతని తెలివే అతని ఎదుగుదలకు బాగా తోడ్పడింది.

అపోజిషన్ తరువాత అవకాశం రాగానే అంతెత్తున గెంతేసాడు. అంటే తనకు గుర్తింపు వచ్చిందని బిల్డర్‌గా!!

ఆమెను ఎత్తుకుని గిరగిరా తిప్పాడు.

"నువ్వా వస్తున్నావ్ నాతో" అన్నాడు.

"నేను రాను మీరెళ్ళండి" అంది

"ఏం ఎందుకు?" ఆశ్చర్యంగా అడిగాడు.

"అంతగా నాకీ సన్మానాలు, స్టేజీలు, పార్టీలు సభలు అంటే ఇష్టం ఉండవు"

"జరిగేది నీకు కాదు కదా! నాకు కదా! వస్తే ఏం?"

"నేను రాను. నాకు చాల అవసరమైన పనులు ఉన్నాయి ఈ పూట మీరెళ్ళి రండి!" అంది.

"అంతేనా? కోపంగా అన్నాడు.

"ఆ అంతే" మామూలుగా చెప్పింది.

"అంటే నీకు గొప్పగాలేదా?"

"గొప్పగానే ఉంది. కానీ సత్కారాలు, సభలు, స్టేజీలు ఇవి నాకు వంటపట్టవు. ఇందాకే చెప్పానుగా" అంది.

"నేనే వెళ్ళాలి....అంతేగా........?రెట్టించాడు.

"ఊ........" నవ్వింది.

"సరే......వస్తాను......" అంటూ వెళ్ళబోయాడు.

"ఏమిటి అదే ధ్యాసలోనా?" ఆశ్చర్యపోతూ అడిగింది.

"ఏం బావుండలేదా?" అయినా ఇది నా తొలి ప్రయత్నంగా కట్టిన మొదటి బిల్డింగ్! యింకా యింకా చాలా చాలా కట్టాలి. గోపాలరావుగారికి ఈక్వల్‌గా అవ్వాలి. అందాకా ఇదీ ఓ సత్కారమేనా? ఓ అవార్డులాంటిది అంతే!' నవ్వాడు.

"ఆ ఆ కోటికి పడగెత్తాలని ఆకాశానికి నిచ్చెనలు వేసే కన్నా ఉన్న దాంట్లో తృప్తి పడదాం......"

"నో, నో అది నా ప్రిన్సిపుల్‌కే విరుద్ధం.....ఎప్పటికప్పుడు స్పెషాలిటీ, వెరైటీ, మార్పు, నా సిద్ధాంతం.... నీ సిద్ధాంతం నీకు ఎలాగో అదే సత్కారాల, సభల పట్ల నీ అయిష్టత అలాగే నా సిద్ధాంతం నాది. అది నీకు వేదాంతంగానే ఉండొచ్చు. విన్నావా?" అంటూ కదిలిపోయాడు హుషారుగా.

ఆరోజు రాత్రి బాగా పొద్దెక్కాక వచ్చాడు ఇంటికి. వస్తూనే తనతో అకారణంగా ఘర్షణ పడ్డాడు. తాగిన మైకంలో ఏం వాగుతున్నాడో తనకే తెలియాలి అనుకుంది తను. తనకి బాగా గుర్తు. ఆ ఘర్షణకి భయపడి పాప ప్రీతి బాగా ఏడవటం మొదలెట్టింది. అయినా అతను ఊరుకోక దాన్ని కసురుకుంటూ విసురుకుంటూ.

"ఎందుకేడుస్తావే పాడు పిల్లా?" అంటూ మరో రెండు తగిల్చాడు.

అతని మనసులో ఏముందో ఏమో చెప్పాపెట్టకుండా ఇంట్లో గొడవ లేవదీసాడు. అసలే తను పేషెంట్లు ఎక్కువై ఆరోజు బాగా అలసిపోయి వచ్చింది ఇంటికి. దానికి తగ్గట్లు ఈ బాగోతం! అదేమిటి అతనంటే

"నాది బాగోతంగానూ చోద్యంగానూ ఉందా నీకు?

అందుకేనా, ఫంక్షన్‌కి రాకపోతే?....అందరూ నీ గురించి అడిగారు, నీకు గర్వం, అహం అన్నారు. అందరూ జంటలుగా వచ్చారు ఫంక్షన్‌కి. నేనే, నేనే ఏకాకిగా వెళ్ళాను. పెళ్ళాంలేనట్లు, చచ్చిపోయినట్లు" అంటూంటే మధ్యలో అమ్మ అందుకుంది "అదేం మాటలు బాబూ" అంటూ

"నీ, నీకు, నీ కూతురికీ నీతి జాతీ లేదు. మంచి మర్యాద లేదు" అంటూ ఏవేవో ఆ తాగిన మైకంలో వాగుతూంటే ఏమీ చేయలేక, ఇక మేమే లోపలికెళ్ళిపోయాము. ప్రీతిని తీసుకుని ఇవన్నీ నాకు గుర్తులేవా? తాగకముందు మనిషిలోని దాపరికం, అబద్ధపు బూటా పొగడ్తలు కన్నింగ్‌నెస్ ఆలోచనలు - అవేం ఉన్నా, అసలు నిజాలు తాగిన మనిషిలోంచి భలే బయటపడతాయి అనుకుంది. మనసులో తను ఆ క్షణాన, తెల్లారి ప్రీతికి బాగా జ్వరం తగిలింది.

భయపడిందిలే చాలా రోజులు తగ్గనేలేదు జ్వరం. పైగా అమ్మవారు పోసింది వంటినిండా.

ప్రతిక్షణం క్షోభగా, బాధగా ఎలాగడిపేం, పిల్లని వళ్ళో అమ్మో, తనో పెట్టుకుంటూ ఎలా రాత్రింబగళ్లు కాపారో, పాప పరిస్థితి తల్లిగాకాక ఓ డాక్టరుగా తనెంత కంగారుపడిందో తనింకా మర్చిపోలేదు.

అయినా అతను ఊరెళ్ళిపోయాడు, వెళ్తూ -

" ఓ వారంలో వస్తాను. నేనున్నా లేకున్నా మీకు ఒకటేగా......కానీయండి" అంటే

"అదేం మాటలండీ, పిల్లకి తండ్రి అలనా పాలనా కూడా ముఖ్యంకాదా? ఇద్దరం బిజీ అవటం మూలంగానే దానికి రక్షణ కరువైంది.

అయితే ఇంట్లోనే ప్రాక్టీస్ పెట్టుకో" ప్రీతి నర్సింగ్ హోం ఎందుకు!?" అంటూ వెళ్ళిపోయాడు.

తన కళ్ళ నీళ్ళు జలజలా రాలాయి. ఆ మాటలకి కారు బ్రేక్ పడింది. అయినా ప్రతిమ ఆలోచనల నుంచి ఇవతలకు రాలేకపోయింది. అది చూసి

"అమ్మగారు ఇల్లు వచ్చింది" డ్రైవరు చెప్పాడు.

ప్రతిమ తేరుకుని కారు దిగింది.

అప్పటికే కారు దిగి వెళ్ళిన శారద కాలింగ్ బెల్ నొక్కింది.

ప్రీతి తలుపు తీసింది.

శారద కూతురు ప్రతిమ, ప్రతిమ కూతురు ప్రీతి. మూడు తరాలు ఒకే యింట్లో ఉన్నాయి!

## రవళి దర్శకత్వం!



అభిరుచి వున్న నిర్మాత దొరకాలే గాని నా దగ్గర స్క్రిప్ట్ రెడీగా వున్నది, డైరెక్షన్ చేయడానికి కూడా నేను రెడీ! అంటోంది పెరటి జాంపండులా మెరిసి పోతున్న రవళి. మీ చిత్రంలో హీరోయిన్ వుండదట కదా? అని ప్రశ్నించగా, 'ఎంతమాట? ఎంతటి సూపర్‌స్టార్‌కైనా హీరోయిన్ వుండాలండీ! హీరోయిన్ వుంటేనే హీరోకి హుషారు!, ఆనందమూనూ!' అంది చిరునవ్వులొలకబోస్తూ!ఆ చిత్రం ద్వారా మీరిచ్చే సందేశమేమిటి? అని అడగ్గా 'ఎలాంటి సందేశమూ ఇవ్వకూడదనేదే నా అభిప్రాయం, మీకేమైనా సందేహాలున్నాయా?'అంటూ గడుసుగా సమాధానమిచ్చింది మా'లావు'రవళి.



# అయ్యారే అద్భుతం!



అది ఒక అద్భుతం. అపూర్వం. అసి తర సాధ్యం. ఒక సినిమా షూటింగ్ కోసం 108 అడుగుల ఎత్తు గల స్మారక స్థూపాన్ని నిర్మించడం నిజంగా సంచలనం. రాయలసీమ ఎర్రమారీదుగా పేదల గుండెల్లో నిలిచిపోయిన అమరజీవి పరిటాల శ్రీరాములు స్మార్తితో ఆయన కుమారుడు పరిటాల రవీంద్ర 'శ్రీరాములయ్య' టైటిల్‌తో ఒక చిత్రాన్ని నిర్మిస్తున్న విషయం విదితమే. ఈ చిత్రం కోసం అనంతపురం జిల్లా వెంకటాపురం సమీపాన 1 08 అడుగుల ఎత్తున స్మారక స్థూపాన్ని నిర్మించారు. వేలాది మంది జనం మధ్య హెలికాప్టర్ నుంచి పుష్పాల వర్షం కురిపించే దృశ్యాలు కొన్నింటిని చిత్రీకరించారు.

స్రీతి అందాల భరిణె! ప్రతిమకి గారాల పట్టి! ఎఫ్.ఆర్.సి.యస్ ఫారిన్‌లో చేసి వచ్చింది. మిస్ ఆంధ్రా అనిపించుకుంది. అపోలో హాస్పటల్‌లో మెడికల్ ఆఫీసర్‌గా చేరింది. తన పేరున తల్లి కట్టించిన 'స్రీతి నర్సింగ్ హోం'కి సాయంత్రం పూట వెళ్లి వస్తూంటుంది తల్లికి తోడుగా. అక్కడ డ్యూటీ అయిపోగానే! తల్లి అడుగుజాడల్లో నడవటం ఆమె ప్రిన్సిపుల్స్‌ని పాటించటం స్రీతికి అలవాటు–యిష్టంకూడా!

"ప్రోగ్రామ్ బాగా జరిగిందా?" అడిగింది స్రీతి.

"ఆ......." తలూపింది ప్రతిమ.

శారద వచ్చి సోఫాలో వాలిపోయింది నీరసంగా.

స్రీతి వెళ్లి టీ పట్టుకొచ్చింది ముగ్గురికీ.

తాగటం పూర్తి కాకుండానే ఫోన్ రింగయింది.

ఎవరు ఎత్తలేదు సరికదా! ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.

ప్రతిమ ముఖం కందగడ్డలా ఎర్రగా మారిపోయింది.

ఆ ఫోన్ రావటంతో ఆమె అలా మారటం స్రీతికి, శారదకి ఇద్దరికీ తెలుసు.

"నీ గురించే నా భయం..." ప్రతిమ అంది బాధగా.

"నేనెప్పటికీ నీ కూతుర్నే అనుమానం మానుకో" హెచ్చరించింది. స్రీతి. శారద మాత్రం బాధపడింది. ఆ యిద్దరి అనుమానాలకీ అపోహలకీ అంతులేదా అనుకుంటూ – ఏమిటో వీళ్లిద్దరినీ చూస్తే మతిపోతోంది. అతి ప్రేమలు అభిమానాలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. వీళ్లలో..... అవి విడిపోయేదెప్పుడో, వాళ్లిద్దరికీ మనశ్శాంతి కలిగేదెప్పటికో! ఈ బాధలు చూడటానికే దేవుడు నన్నింకా బ్రతికించాడేమో, లేదంటే ఆరోజు జరిగిన యాక్సిడెంట్‌లోనే పోయి ఉండేది కదా! పోయినా నా ప్రాణం ఏ బాదరబందీలేక......అనుకుంటూండగా ఆమె కళ్ల ముందు ఆ సంఘటనలే మెదిలాయి శారదకి.

ఆరోజు తనకి బాగా గుర్తుంది.....

గుడికని వెళ్లి తిరిగి వస్తూండగా, కారు యాక్సిడెంట్ అయింది. బాగా గాయాలు తగిలాయి తలకి. సమయానికి ప్రతిమ ఊరెళ్లింది. స్రీతి విదేశాల్లో ఉంది. అప్పుడు తనని రక్షించింది ఆ జంటే కదా!

"అమ్మా! ఏం పర్వాలేదు. తలకి బాగా గాయం తగిలింది. రక్తం కారుతోంది ఎక్కువగా. త్వరగా హాస్పటల్‌కి పోదాం పదండి......" అని ఆయన అంటూంటే.

"మీరెవరు?" అడిగింది తను.

"నన్ను ప్రసాదరావుగారంటారు......ఈవిడ నా భార్య. మేమూ గుడికే వచ్చాము. మీ కారు వెనకే మా కారు వస్తోంది. అందుకే ఈ మాత్రం సహాయం చేయటానికయినా మాకు అవకాశం దొరికింది, " రండి" అంటూ వాళ్లు నన్ను చేరదీసి, డాక్టరుకి చూపించి కాపాడకపోతే పారిపోయిన డ్రైవరు ఎలాగో పారిపోయాడు, నేను అక్కడిక్కడే రక్తంపోయి చచ్చిపోయేదాన్ని, పీడా పోయిఉండేది అయినా వాళ్లెవరో తనెందుకు సేవలు చేసి బ్రతికించాలి' ' అనుకుంది కసిగా. అందరి ఆలోచనలకు బ్రేక్ వేస్తూ మళ్లీ ఫోన్ రింగయింది.

ఒకరి మొహాలు ఒకరు చూసుకున్నారు.

ఎవరూ ఎత్తలేదు.

అలాగే నాన్‌స్టాప్‌గా రింగవుతోంటే శారద వెళ్లి తీయబోయింది.

"అమ్మా!......" అంటూ అరిచింది ప్రతిమ.

"తనను నర్, ఆ ఫోన్‌లో వ్యక్తితో మాట్లాడని వృద్ధు అమ్మా, మరి అమ్మమ్మ ఏం పాపం చేసింది అమ్మమ్మ మీద ఏమిటీ సందేహం, అనుమానం?" అనుకుంది స్రీతి. ఇక్కడ తల్లి స్వభావమేమిటో తనకి అస్సలు అర్థం అవదు.

రింగవుతున్న ఫోన్ని తల్లి హెచ్చరిక మీదట తను ఎత్తింది రిసీవర్‌ని.

"హలో___" అవతలి గొంతు వింది పెట్టేసింది.

"ఎక్కడినుంచి?"

"అక్కడినుంచే!"

"అయితే రిసీవర్ కింద పెట్టేయ్!" అంది

స్రీతి రిసీవర్ కింద పెట్టి వచ్చి తల్లి పక్కన కూర్చుంది.

ప్రతిమ సోఫాలో వెనక్కి వాలి ఒక్కసారి గట్టిగా ఊపిరి పీల్చుకుంది.

మళ్లీ అడిగింది.

"నువ్వక్కడికి వెళ్లావా?"


"లేదు"


"నువ్వు వచ్చిన సంగతి ఎలా తెలుసు?"

"ఏమో!"

"నువ్వు వచ్చి వారం అయింది......నేను లేనప్పుడు ఎన్నిసార్లు వచ్చాయి ఫోన్లు ఈ వారంలో నీకు?"

—సశేషం




ఆంధ్రజ్యోతి
8.5.98
వెల: రూ. 7/-
సచిత్ర వారపత్రిక
జగత్ ఖిలాడీ 'జడేజా'
పాచికలకు డబ్బులు రాలే
ప్రపంచం
VERSACE
JEANS COUTURE

సీరియల్

4వ వారం

# మగాడా! నీకో నమస్కారం!!

-జి.రామలక్ష్మి

"ఈరోజే మీరు వెళ్లాక నాలుగుసార్లు ఫోన్ వస్తే నేనే ఇంక ఏం చేయాలో తోచక మీ దగ్గరకు వచ్చేయాలనుకున్నాను"

"భయంవేసా?"

"కాదు"

"మరి"

"నేనేం తప్పు చెయ్యకున్నా నీవు తిడతావని, అనుమానిస్తావని........"

"నీవు సరాసరి ఫోన్ కాల్ విని అక్కడికి వెళ్లి పోయేటగవట్టు ఇంటి దగ్గరకు వచ్చి ఉండవచ్చునేమో

నో! మమ్మీ నో! నేనెప్పుడూ నిన్ను చీట్ చెయ్యను"

"ప్రామిస్"

"యస్ మమ్మీ యస్....." అంది.

"ఏమిటే దాక్టర్లా కోర్టులో ముద్దాయిలా నిల బెట్టి ప్రశ్నల వర్షం కురిపిస్తున్నావు? అదేమయినా ముద్దాయా? నీవేమయినా లాయర్వా? ఇద్దరూ డాక్టర్లే కానీ, అనుమానాలతో వేళ్లాడుతున్నారు" అని శారద అంటూంటే

"అమ్మో! ఈ విషయంలో నీ జోక్యం అనవసరం" అంది ప్రతిమ సీరియస్‌గా.

"పట్టుదలలు ఒక్కొక్కసారి పనికి రావు. మన శ్రాంతిని ఇవ్వవు" అంది శారద.

"ఇది పట్టుదలే కాదు,కసి కూడా......"

"ఎవరిమీద?"

"తెలియదా?" అంటూ రిసీవర్ మళ్లీ పెట్టేస్తుంది.

"........"

"వేరు విషయమేమీకు........" అని తల్లిని హెచ్చరించింది.

"ఏమంటున్నారు?" అడుగుతుంది ప్రీతి.

"పెళ్లి గురించి"

"నీవేమంటున్నావు?"

"......"

"చేసుకోవాలనుందా? చేయించుకోవాలనుందా?"

"......"

"ఏం మాట్లాడవు?"

"నాకు పెళ్లంటే ఇష్టంలేదని నీకు తెలీదా?"

"నాకు తెలుసు! ఆమాట అక్కడ చెప్పలేకపోతున్నావంటే తెలిదం లేదు"

"అక్కడి అవస్థ, బాధ చూడలేక ఎదిరించలేక"

"అందుకని నా కిష్టంలేని కనెక్షన్ మెయిన్ టైన్ చేస్తూ వస్తేటపిస్తున్నావా? నాకు మనశ్శాంతి లేకుండా చేస్తున్నావా?"

"ఇప్పుడేం చేసిందని నీ కోపం, నీవు దాని పెళ్లి ఊసే ఎత్తవు......" అంటూంటే మాట మధ్యలోనే అందుకుని -

"దానికి పెళ్లి కావాలంటే నేనే మంచి వరుణ్ణి చూసి తెస్తాను, చేస్తాను, అంతేకానీ దాని విష యంలో ఎవరి జోక్యం అనవసరం" అంది ప్రతిమ.

"మరోసారి ఈ యింట్లో నా పర్సనల్ విష యాయం కానీ, పెళ్లి ప్రస్తావన కానీ వచ్చిందంటే నేనూరుకోను" అంటూ ప్రీతి విసాగ్గా లోపలికి వెళ్లిపోయింది.

ఇంక ఈసారి ఫోన్ వస్తే తనే ఘాటుగా సమాధానం చెప్పేయాలనుకుంది ప్రతిమ.

"భోజనం చేద్దుగాని రా........" అంది శారద.

"వద్దు. నాకు ఆకలిగా లేదు. మమ్మీ, ప్రీతీ తినండి"

"నీ పట్టుదల నీకేగానీ నామాటయినా కొంచెం వినిపించుకోవు కదా!"

"ఆ విషయంలో వినను. కాంప్రమైజ్ అవను"

"సరే నీ ఇష్టం"......" అంటూ నిట్టూర్చి శారద లోపలికెళ్లిపోయింది.

మళ్లీ ఫోన్ రింగవుతుంది. అది విని శారద వెనక్కి వచ్చినా కూతుర్ని చూసి ఆగిపోయింది ఫోన్ వంక చూస్తుంది ప్రతిమ కసిగా.

రిసీవర్ అందుకుంది.

"మరోసారి ఈ యింటికి ఫోన్ చేయొద్దు ...బీ 'కేర్‌ఫుల్'..."

"నేనమ్మా.....కాంతాన్ని....."

"కాంతం మవ్వా?........"

"అవునమ్మా.......ఏదో చిరాకులో ఉన్నట్టున్నారు ఇందాకట్నించి ఫోన్ చేస్తున్నా ఎంగేజ్ వస్తోంది' అంటూ ఆమె అంటూంటే ప్రతిమ నాలిక్కరుచు కుంది.

"అదే హాస్పిటల్, పేషంట్స్, అర్జెంట్ కాల్స్ ఈ



విషయమే మర్చిపోతూ ఈ మధ్య బాగా టెంప్ట యిపోతూ ఇలా ప్రవర్తించటం, మాట్లాడటం, డిస్ మూడ్‌లో ఉండటం, ఇలా రిసీవర్ తీసి కింద పెట్టేస్తూండటం వ్హాట్ హాప్పెన్స్ తనకేం. జరిగింది, తనెందుకిలా అయిపోతోంది? ఆ ఫోనంటే తనెందుకు ఇలా డీలా పడిపోతోంది, ప్రీతి తనకి దూరం అవుతుందన్న భయామా? బెంగా? తన పిచ్చిగానీ, అదేమన్నా చిన్న పిల్లా? డాక్టర్ చది వింది. ఫారిన్ వెళ్లింది. అప్పుడులేని భయం, బెంగ ఇప్పుడెందుకు? ఏమో తనకేం తెలీటంలేదు.......ఇది నర్వస్‌నెస్సా? వీక్‌నెస్సా? హిస్టీరికల్లా"? . ఇలా మథనపడిపోయింది ఫోన్ చేతిలో ఉండుకునే.

అంటే అవతలి గొంతు మాట కూడా వినలేని, వినిపించుకోలేని పరిస్థితా. తనది? అనుకుంటూ

"హలో!" అంది.

"ఆ........"

"చెప్ప కాంతం......"

"జయ పెనిమిటి వచ్చాడమ్మా!.......తాగివచ్చాడు బాగా గోలచేసాడు........"

"అలాగా! అతనికి ఆమె ఇక్కడున్నట్లు ఎలా తెలిసింది?"

"దేబ్బ తగిలి కట్టుకట్టించుకోవడానికి వచ్చాడు మధ్యాహ్నం మీరిల్లొకి. నర్సుగా ఉన్నది తన భార్యే అని తెలిసి "రాపోదాం" అంటూ గొడవ చేసాడు.

"మన వాచ్‌మెన్ లేడా?"

"ఉన్నాడు అతనే ఇతన్ని వాళ్లుతన్ని పంపేసాడు. అది పగబట్టి ఇందాకా తాగివచ్చి ఆమెని కొట్టి అల్లరి చేసాడు"

"అలాగా! ఇప్పుడెక్కడున్నాడు?"

"ఇక్కడే......మత్తులో తొంగున్నాడు"

"అయితే నేను వస్తున్నా, కంగారు పడకండి........ ఎవరైనా కొత్త పేషంట్లు వచ్చారా?"

"లేదు"

"సరే నే వస్తున్నా ఓ అరగంటలో......" అంటూ రిసీవర్ పెట్టేసింది.

ప్రీతి బయటికి వచ్చింది.

ప్రతిమ బయలుదేరబోయింది. టైమ్ చూసు కుంది. "పదిన్నరా అప్పుడే" అనుకుంది మనసులో.

"నేను రానా అమ్మా!" అడిగింది ప్రీతి.

"వద్దులే.......బాగా అలిసిపోయి ఉన్నావు పడుకో.......నేనీ పూటకి అక్కడే ఉండిపోతాను....." అంటూ బయటికి వచ్చి కారు తీసింది.

"డ్రైవర్‌ని ఉండమనవలసింది తోడుగా....." అంది శారద బయటకు వచ్చి.

"నేను వెళ్లాల్సి వస్తుందని వాకే తెలీదు. ఇక అతన్నేం ఉండమంటాము? అయినా నాకేం వర్రీ లేదు. డ్రైవింగ్ వచ్చుకదా!" అంటూ కారు స్టార్ట్ చేసింది. కారు గేటు దాటింది. రోడ్డు మీదకు రాగానే స్పీడందుకుంది. కారు అటు వెళ్లంగానే శారదా, ప్రీతి లోపలికి వచ్చారు. తలుపులు మూస్తూ -

"వెళ్లి యింక ఏం ఆలోచించకా పడుకోమ్మా" అంది శారద.





## రజనీకాంత్ దర్శకత్వం!

తమిళ సూపర్‌స్టార్ రజనీకాంత్ దర్శకత్వం వహించనున్నారన్న వార్త సంచలనం కలిగించింది. ఆయన అభిమానుల్లో ఆనందం నింపింది. ఈ చిత్రంలో ఆయన కాలు చెప్ప లలిగిన నిరుద్యోగిగా ప్రధాన పాత్ర పోషిస్తారు. ఈ అమాయక నిరుద్యోగే అనేక విప్లవకారునిగా మారి వ్యవస్థపై తిరుగుబాటు చేస్తారు. ఇంత కాలం దర్శకత్వానికి దూరంగా వున్న రజనీకాంత్ కమలహాసన్ దర్శకునిగా సక్సెస్ కావడంతో ఆ స్ఫూర్తితో దర్శకత్వం వహించడానికి పూనుకున్నారు. ఈ చిత్రంలో క్రేజీ స్టార్ సిమ్రాన్ హీరోయిన్‌గా నటించనున్నది. ఇళయరాజా సంగీత దర్శకత్వం వహిస్తారు.

ప్రీతి "అలాగే" అంటూ బెడ్ రూమ్ చేరింది. లైట్లు ఆఫ్ చేసింది.

* * * * * * *

"ప్రీతి నర్సింగ్ హోం" ముందు కారు ఆపింది ప్రతిమ. వాచ్‌మెన్ సెల్యూట్ చేసాడు. ఆమె గేటు లోపలికి కారు రానిచ్చి ఓ పక్కగా పార్కు చేసింది.

ఆమె లోపలికి నడిచింది. గబగబా పెద్దపెద్ద అంగలు వేస్తూ.

వెనకే వాచ్‌మెన్ అనుసరించాడు.

ప్రతిమ అక్కడున్న పేషెంట్ల బెడ్ వద్దకు ఒక్కో బెడ్ వద్దకు వెళ్లి పలకరించింది. అంగాగా ఎవరి బాధలు వారు చెప్తున్నారు.

"అంటే ఈ పూట మీ ఎవరికీ మందులు అందలేదా?" అంటూ పక్కనే ఉన్న కాంతాన్ని చూస్తూ.

"ఏమయింది మీ అందరికీ ఈరోజు......నేనొక్క రోజు పని ఉండి బయటికెళ్తే బాధ్యతారహితంగా పేషెంట్లని పట్టించుకోలేదా? హాయిగా కునుకు తీసారా?" అడిగింది.

"అదికాదు డాక్టరమ్మా......ఇందాకా నేను ఫోన్‌లో చెప్తానుగా, అతను వచ్చి గలాటా చేసే సరికి - జయ ఏడుపు లంకించుకుంది. మంటలు మండే శరీరం బాధతో మందుల మాటే మర్చిపోయింది.

"మరి మీరో?"

"నాకు ఎవరికేం మందులో తెలీదు గదమ్మా... రోజూ జయ ఇస్తుంటే నేను వెళ్లి అగ్గిచేత తినిపించేదాన్ని"

"సరేలే పోరి జయ ఏది?"

"ఎనక మెట్లకాడ ఉంది"

"ఇంకా ఏడుస్తోందా?"

"అవునమ్మా....."

"వాడెక్కడ......"

"అదిగో, ఆ బల్లమీద తొంగున్నాడు"

"వాచ్ మేన్, మత్యేం చేస్తున్నావు? అతనొచ్చి గొడవ చేస్తూంటే?" కోపంగా అంది.

"నేనూ ఆడిని మక్కెలిరగ తన్నా......"

"గొప్పపని చేసావ్! ఇదంతా పేషెంట్లకు న్యూసెన్సు కాదా? పోలీస్ రిపోర్ట్ ఇవ్వవలసింది" అంది.

"అమ్మో మీరు లేకుండా నేమెట్టా చేస్తానమ్మా గంతపని?" వాచ్ మెన్ చేతులు కట్టుకుని అన్నాడు.

"సరే, జయని ఇలా పిలుచుకురండి" అనగానే కాంతం వెళ్లి ఆమెని పిలిచింది.

"డాక్టరమ్మా వచ్చింది. నిన్ను పిలుచుకు రమ్మంది. లే ఏడవమాకు......అంతా ఆ తల్లే చూస్కుంటాది! నీవేం ఫికరుచెయ్యకు" అంటూ ఆమెని లేపింది, కింద కూర్చుంటే.

జయ కళ్లు తుడుచుకుంటి మెల్లగా వచ్చింది. ప్రతిమ దగ్గరకు.

ప్రతిమ జయన్ని చూసి ఆశ్చర్యపోయింది. చెంపలు బుగ్గలు వాచిపోయి, కళ్లు ఎర్రబడి వికారంగా తయారయింది ఆమె.

"కొట్టాడా?"

"ఊ....." ఆమె మళ్లీ ఏడుపు లంకించింది.

"వాడు మనిషా, పశువా, ఆడదాని మీద పడి ఇలా కొట్టి బాధించటానికి మూర్ఖుడు ...." అంటూంటే కాంతం ఆమెకి ఇంకా ఎక్కడెక్కడ వాతలు తేలాయో చూపించింది. రవికా, చీరా విప్పగా తొలగించి, " అరె! తట్లు తేరిపోయేలా కొడుతుంటే మీరంతా ఏం చేస్తున్నట్లు వినోదం చూస్తున్నారా? పైగా పేషంట్లకి ఎంత ఇబ్బంది కలిగి ఉంటుంది. ఛీ..ఛీ...." అంటూ " అతన్ని లేపండి" అంది.

వాచ్‌మెన్ వెళ్లి వీరయ్యని లేపాడు.

అతడు ఇంకా మత్తులోనే ఉన్నాడు.

అయినా లేచి వచ్చాడు -

"డాక్టరమ్మని నువ్వేనా?" అడిగాడు పైగా దులా బుగా.

"ఆ నేనే......ఏం?"

"అయితే రేపటి నంది నా పెళ్లాం నీకాడ

నవచెయ్యరు. నే తీసుకెళ్తుందా....." అన్నాడు సీనయ్య.

"ఆమె వస్తానందా?"

"అది వస్తేదేంటి......మళ్లీ ఉరుకుతా.......దా నన్ను" అంటూ జయ దగ్గరకు రాబోతుంటే జయ భయంగా ప్రతిమ వెనక్కి నక్కి -

"డాక్టరమ్మా! నన్ను కాపాడు ఆ రాక్షసుడి బారి నుంచి......" అంది.

"వార్డ్‌మేన్ వీడిని బయటకు తరుము....."

"ఏయ్ ముసలాడా నా మీద చెయ్యి వేసావో చంపేస్తా! " అంటూ ప్రతిమ వెనక్కి వచ్చి

"ఏయ్ రావా నాతో, ఈడ ఎవడ్ని ఉంచుకున్నావేంటి? " అంటూ ఇంకా ఏదో అనబోతూంటే

"మిస్టర్.....ఏంటి ఇక్కడ గొడవ, ఆమె రానంటోంది. వినపడట్లేదా? మర్యాదగా పోతావా పోలీసులని పిలవమంటావా?"

"నా పెళ్లాం నాతో వస్తే ఈడ నాకేం పని? పోరా గివ్వరు! అందాకా పోనంటే పోను -

"ఆమె రాదు"

"చంపేస్తా" అంటూ రెచ్చిపోతూంటే ప్రతిమ యింక లాభం లేదనుకుని పోలీసులకు ఫోన్ చేసింది.

మరికాస్సేపట్లో పోలీసు జీపు వచ్చింది, ఆమె తనని బెదిరిస్తోందనుకున్నాడు. కానీ నిజంగా పోలీస్ జీపు వచ్చేసరికి ఆశ్చర్యపోయి ఇంగువిని పారిపోబోయాడు. కానీ వాళ్లే అతన్ని పట్టుకున్నారు.

"డోంట్ మూవ్" అంటూ పిస్టోల్ గురిపెట్టి"

ప్రతిమ పోలీసులకి జరిగింది చెప్తే, వాడి వొళ్లు పాచ్ చెయ్యండి కాస్త! ఆడదంటే అలుసుగా, లోకువగా ప్రవర్తిస్తూ మాట్లాడుతున్నాడు ఇష్టంవచ్చినట్లు కనీసం ఇది హాస్పిటల్ అన్న ఇంగిత జ్ఞానం అయినా లేదు ఆ పశువులో" అంది ఆవేశంగా.

అతన్ని జీపులోకెక్కించి ప్రతిమకి విష్ చేసి వెళ్లిపోయారు పోలీసులు.

జయ జీపు వెళ్తున్న వైపే చూస్తోంది ఏడుస్తూ. ఆ ఏడుపు ఎందుకోసం? ఎవరికోసం

భర్త వేషంలో ఉన్న ఓ పశువు పోలీసులకి చిక్కాడనా? తనని పోషించాడనా? అలవా, పాలవా చూసాడనా? ఎందుకు - ఎందుకు ఈ ఏడుపు

మగాడి చేతిలో ఆడది అనాదిగా నలిగిపోతోంది.

కృంగిపోతోంది.

కృశించిపోతోంది.

వయువంచనకు గురవుతోంది.

దిక్కులేని పక్షిలా మిగిలిపోతోంది.

ఎందుకు? ఎందుకు?

అది మగవాడి అహం, పొగరు, స్వభావం వలన!

ఏ మగాడి చేతిలో ఏ ఆడది సుఖ పడింది కనక?

ఏడువనడి ఆడదాని జన్మ హక్కా? లేక మగాడు



**ఇద్దరు హీరోల ప్రాధాన్యంలో తేడా లేదు!**

'తాజ్ మహల్'తో వుంజాకొని 'పెళ్లిసందడి'తో హీరోగా నిలదొక్కుకున్న హీరో శ్రీకాంత్ 'ఇద్దరు హీరోల చిత్రాలలో చేయడానికి నాకే మాత్రం అభ్యంతరం లేదు' అన్నారు. 'సినిమాలో సబ్జెక్టును బట్టి ఎవరి ప్రాధాన్యం వారికి వుంటుంది, ఇందులో ఎవరు ఎక్కువ?, ఎవరు తక్కువ? అన్నది వుండదు' అని ఆయన తన విశాల హృదయాన్ని చాటుకున్నారు

పెళ్లిసందడి నా సినీ జీవితాన్నే మార్చేసిందని ప్రకటించిన శ్రీకాంత్ ఇప్పుడు అదే రాఘవేంద్ర మూవీ కార్పొరేషన్ నిర్మించనున్న మరో చిత్రానికి హీరోగా ఎంపికయ్యారు.

రాసిన మరుటి గీతా? ఎందుకంటే, ఆ మరుటి గీతలు రాతలు రాసేదీ, ఓ మగవాడే అయిన బ్రహ్మదేవుడే కదా! హు.......మనసు ఆవేశంగా పదాలను ఎక్కుపెట్టి బయటకు గురి చేస్తుంటే తను ఆ మాటలు పైకే అంటోందా?లేక లోపల్లోపలే గొణుక్కుంటూందా? అన్న విషయం కూడా తెలుసుకోలేని పరిస్థితిలో పడిపోయి ఆవేశంతో ఊగిపోతూ పైకే అనేస్తుంటే ఆశ్చర్యంగా భయంగా చూసారు అంతా! ఎందుకంటే శాంత స్వరూపిణి అమృత వర్షిణి" అయిన డాక్టరమ్మలో నిగూఢమే కానీ, ఆవేశం, కోపం ఎవరూ ఎప్పుడూ చూడలేదు. ఈ మధ్యనే కాస్త ఆమెలో అవి వాళ్లకి కనిపిస్తున్నాయి. అందుకే భయపడిపోయారు అంతా.

కాంతం మంచినీళ్లు అందించింది.

ప్రతిమ కాదనకుండా తాగింది.

అందరూ ఎక్కడి వాళ్ళక్కడికి జరిగిపోయారు. వారివారి పేషెంట్లు ఉన్న మంచాల దగ్గరికి!

ప్రతిమ తన రూములోకి వచ్చింది.

తనకి కేటాయించుకున్న బెడ్డు మీదకి వాలిపోయింది.

కాంతం వచ్చి కాళ్లు పట్టబోయింది.

జయ మంచం దగ్గరగా వచ్చి కూర్చుంది

"ఒళ్లు బాగా నెప్పులుగా ఉన్నాయా?" అడిగింది ప్రతిమ.

"అవునమ్మా!" చెప్పింది జయ.

"ఇంజక్షన్ యిచ్చి టాబ్లెట్స్ అవి వేసుకుని పడుకో! ఏమీ ఆలోచించకు"

"సరేనమ్మా!......"

"అతని సంగతేం ఆలోచించకు" హెచ్చరించింది.

"ఆలోచించట్లేదమ్మా......" చెప్పింది జయ.

"మరెందుకేడ్చావు. జీపు వెళ్తోంటే? "కోపంగా అంది ప్రతిమ.

" వెళ్లి అడ్డ-ఠస్సులు తినివచ్చి, ఆ కసితో మళ్లీ వస్తాడుకుంటాదేమోనన్న భయం వేస్తోందమ్మా....."

"నీకా భయం ఉండదు. నేను చూసుకుంటాను. పోలీసులచేత నీ జోలికి రాకుండా గట్టి వార్నింగూ , ఓ కోటా యిప్పించేస్తాను. సరేనా!

"సరేనమ్మా.....కానీ, కానీ" అంటూంటే

"ఆ చెప్పు ఏంటి కానీకానీ అంటూ ఆ నసుగుడు" కిట్టిస్తూ అడిగింది.

"అతని అడ కొట్టకుండా చూడండమ్మా"


"ఏ కొట్టే ఏం? నీ సంగతి అలా వాడు ఆలోచించాడా? లేదే! ఒళ్లు చితక్కొట్టాడు. రక్తాలు కారేలా బాదాడు. వాడికి లేని జాలి నీకెందుకు? మొగుడనా? అదే, అదే మన ఆడవాళ్ల వీక్ నెస్.

ఇవే వాళ్లకు స్వేచ్ఛని, హక్కులని, పొగరుని కల్పించే కవచాలు! ముందు మనం మారాలి. మనలో చైతన్యం రావాలి. అప్పుడే కానీ వాళ్ల అరాచకాలు ఆపలేము" అంటూ ప్రసంగము చెప్తుపోతుంటే జయకి, కాంతానికి నోట మాట రాలేదు!

" నా మాటలు, చేష్టలు, నా ఆవేశం మీకు వింతగా అనిపించవచ్చు కదా! కానీ జయ ఒక్కసారి ఆలోచించు, ఆరోజు నీవు ఎలాంటి పరిస్థితిలో నాకు ఎదురయ్యావో? ఏ స్థితిలో నా దగ్గరకు వచ్చావో? గతం పీడ కలలాంటిదే అయినా మర్చిపోకూడదు. ఎందుకంటే గతం అనేది అనుభవం లాంటిది. సాక్షి లాంటిది. హెచ్చరిక లాంటిది. చేసిన తప్పులే మళ్లీ మళ్లీ చెయ్యకుండా గతమే హెచ్చరించగలదు. ఏ వ్యక్తినైనా రొచ్చులోంచి కాపాడగలిగేది గత స్మృతులే! మంచి వయితే మధుర స్మృతులుగాను, చెడ్డవయితే మరో సారి ఊబిలోకి దిగకు అనే హెచ్చరించే స్మృతిగానూ మిగులుతాయి" అంటూ ఇంజక్షన్ తీసుకువచ్చి జయకి ఇచ్చింది. కాంతం నీళ్లుతెచ్చింది ప్రతిమ టాబ్లెట్స్ ఆ నీళ్ల గ్లాసు అందించింది.

"ఇది వేసుకో! నిన్ను నా సిస్టర్‌లా చూసుకుంటున్నాను. మగ వాళ్ల చేతిలో బలైపోతున్న ఆడవాళ్లను చూస్తే నాకు ఉద్రేకం, ఆవేశం, పగ వచ్చేస్తాయి. అవి నేను తట్టుకోలేను. కంట్రోల్ చేసుకోలేను. వాడి వలన నాశనం అయి రోడ్డున పడ్డ నిన్ను మళ్లీ ఆతహొచ్చి రచ్చకీడ్చటం చూడలేక ఆవేశం వచ్చేసింది "

— సశేషం


ఆంధ్ర జ్యోతి
సచిత్ర వార పత్రిక
15.5.98
వెల: రూ.7/-
★ మాస్టర్ బ్లాస్టర్ టెండూల్కర్
★ స్నేహానికన్న మిన్న లోకాన లేదు

# మగాడా! నీకో నమస్కారం!!

- జి. రామలక్ష్మి

"కాంతం నీవు కూడా వెళ్లి పడుకో. చాలా పొద్దుపోయింది. అలాగే ఒక్కసారి అందరి బెడ్‌ల దగ్గరకు వెళ్లి చూసి లైట్లార్పి మరీ వెళ్లి పడుకో" అంది ప్రతిమ.

* * * * * *

కాలేజ్ అవర్స్ పూర్తయి - అందరితోపాటు వరవ బయటికి వచ్చింది.

ఆమె వెనకే కార్తీక్ వస్తూంటాడు.

వరవ వెనక్కి చూడకుండా గేటు వరకూ వచ్చేసి అటూ ఇటూ చూస్తుంటుంది కార్తీక్ కోసం –

"ఏయ్ వరవా ఇక్కడా......" అంటూ పిలుస్తాడే కాని అది పిలుపులా ఉండదు అరుపులా ఉంటుంది.

"ఏంటా అరుపులు? అప్పుడూ, రోజూ నా కన్నా ముందే వచ్చి గేటు దగ్గరే కాపలా కాసే వాడివి, ఇప్పుడేంటి లేటు?" అంది అతనితో పాటే నడుస్తూ గేటు దాటి.

"ఏం లేదోయ్! గాసిప్స్ ... మర్చిపోయిన దాన్ని మళ్లీ తెచ్చుకోవాలిగా అందుకే మళ్లీ వెళ్లాను క్లాసు రూములోకి" అంటూంటే

"అమ్మ బాబోయ్ నిన్ను ప్రేమించి చాలా తప్పు పనే చేస్తున్నట్లున్నాను"

"ఎందుకు? ఎందుకు డియర్"

"నాకెంత లేవు నువ్వు యిలా ఎక్కడో అక్కడ మర్చిపోతే"

"అంటే?"

"ఎక్సర్‌సైజ్‌లోనో, హనీమూన్‌లోనో, విదేశాల్లోనో ఎక్కడో అక్కడికి నీతో వస్తానా! నీరా మర్చిపోయి నన్ను అక్కడే వదిలి వెళ్లిపోతే ఎలా బాబోయ్....."

"నాకా భయం లేదు. నీవు ...చెయ్యగలవు"

"అంటే మర్చిపోతానంటావు. అంతేకానీ, నీకెందుకా భయం వేసెక్కడా నిన్ను వదలను. మర్చిపోనుగా అని మాత్రం ప్రామిస్ చెయ్యలేనన్నమాట" అంటూంటే కార్తీక్ పకపకా నవ్వేస్తూ

"అబ్బ ఈ కల్లకోడు మరవు నంగనాచి పాతపాటుగా నీకు చెప్తే ఇంత సంశయం అనుమానం నీకు కలిగించావన్నమాట! ....ఓకే, ఓకే, ప్రామిస్ నిన్ను నేను కట్టుకున్నాక ఎప్పుడూ విడిచి పెట్టను. వదలను. ఎక్కడా మర్చిపోయి వచ్చేయను సరేనా?" అంటూ ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని నడుస్తూ పార్కు చేసిన కారు దగ్గరకు వచ్చాడు. ఆమె కారెక్కి కూర్చుంది. అతను ప్రక్కన కూర్చున్నాడు.

ఇద్దరూ రోజూ అలా కలుసుకోవటం, కాస్సేపు మాట్లాడుకోవటం, ఆ తర్వాత అతను డ్రైవ్ చేయడం, ఆమె తన కారులో సొంత డ్రైవింగ్‌లో డ్రై చెప్పేసి బయలుదేరటం వాళ్లకు అలవాటు.

ఎప్పుడైనా పార్కులకో, సినిమాలకో తిరుగుతూ చేస్తూంటారే కానీ, తరచుగా వెళ్లి సమయం పాడు చేసుకోరు.

వరవ, కార్తీక్‌లు చాలా విచిత్రంగా ప్రేమికులయ్యారు.

ఆ రోజు వరవ కాలేజీలో మొదటిసారిగా అడుగు పెట్టింది.

అందంగా స్మార్ట్‌గా స్వీటీగా బొమ్మలా వుండే వరవ ఇంజనీరింగ్ కోర్సులో చేరి ఆగమనం చేయగానే అక్కడి సీనియర్స్‌కి ర్యాగింగ్ పేరిట ఆమెతో పట్టువట్టాలని అనిపించింది. యింకా తనకి ఫ్రెండ్స్ కుదరలేదు ఎవరూ. అందుకే ఒంటరిగా వస్తోంది. అది చూసిన ఆ సీనియర్స్‌కి అందంతోపాటు ఆమె ఒంటరితనము అవకాశంగా దొరికి –

"ఏయ్ నాటీ ...ర్యాగింగ్ పేరిట విక్టిమ్ చెయ్యం కానీ – ఒక చక్కటి పాట పాడుతూ, డాన్స్ చెయ్యాల్సి వస్తుంది, రా" అంటూ చుట్టూ గుమిగూడారు.

ఆమె తనకు పాటలు – డాన్సులు రావంది.

అలా కుదరదు పాటైనా కాపీ లడిచేనావి వరలము అన్నారు.

ఆమె దాదాపుగా ఏడుపు మొహం పెట్టింది.

'సరే, పదిహేను మా అరుగురికీ తలో కిస్ ఇచ్చి వెళ్లిపో మరి' అంటూ వేధించారు.

'ఛీ పాడు – నా కలాంటివి అలవాటు లేదు' అంది.

'ఏది చెయ్యకపోతే ఎలా పాపా?' అంటూ

'...., ఈ పాపా ఇప్పుడు ఎవరికీ ఏం చెయ్యదు' అంటూ అది లాక్కున్నారు.

ఆమె గుండెలకి చేతులు హత్తుకుని పుస్తకాలు అడ్డంగా పెట్టుకొని ఏడుపు అందుకుంది – అంతకు ముందు గర్ల్స్ కాలేజీలో చదివింది – తనేం ర్యాగింగ్‌లు – ప్రాబ్లమ్స్ కలుగలేదు.

కో-ఎడ్యుకేషన్ ర్యాగింగ్ ఇదే మొదటిసారి. అందులో కాలేజీ కొత్త. ఫ్రెండ్స్ లేరు యింకా ఎవరు? ఈలోగా ఈ అల్లరిమూక.



ఏం చేయాలో తోచలేదు.

ఏడుపొక్కటే శరణ్యమయ్యింది.

ఆమె ఏడుస్తుంటే అందరు వినోదంగా గంతు లేస్తూ ఆమెని చుట్టుముట్టి అల్లరి కామెంట్సు వినరపాగారు. అప్పుడే వచ్చాడు బైకు మీద కార్తీక్.

అక్కడ జరిగే గలాటా ఏమిటో తెలీకున్నా - తెలుసుకోవాలన్న ఉబలాటంతో అక్కడికి చేరాడు.

చూసాడు - జూనియర్‌ని సీనియర్స్ అల్లరిపె డుతున్నారు.

అందులో ఆడపిల్లని - పావడా గుంజాకుని మరీ!

'ఒరేయ్! పాపం ఆడపిల్ల, కొత్తగా చేరింది కాలేజీ - వదిలేయండిరా... ఏడుస్తోందిరా మీ అల్లరి వేషాలకి మీ అక్కకో, మీ చెల్లెలికో ఇలా జరిగితే మీరెలా బాధపడతారు, అలాంటిదే కాదా ఈ అమ్మాయి కూడా' అంటూంటే అందరు పకిలినా గట్టిగా గెలిచేస్తూ నవ్వుతూ,

'అర్థమయిపోయిందిరా, అంటే అర్థమయిపో యిందీ. ఈ అందాల రాశిని మాకు చెల్లెలి వరస, అక్క వరస, సిస్టర్ సెంటిమెంటితో అంటగట్టి మన్ను లైఫ్‌లోకి ప్రవేశించి సైఫన్ చేసేసుకుందా మనా...' అంటూ కార్తీక్‌ని ఎగతాళి చేయటమే కాక, ఆమెని అతని మీదకు తోసారు. ఆమె స్టిప్ప యింది. వెళ్ళి అతని చేతుల్లో పడింది. అతను ఆమె కిందపడకుండా గట్టిగా ఒడిసి పట్టుకున్నాడు.

కొద్దిసేపు అలా కౌగిలిలో బిగుసుపోయిన వారి ద్దరు చాలా సేపటి వరకు ఆ అరిరిలు, వేడి పెగలు, వేడి నిట్టూర్పులు తాకిడికి తట్టుకోలేక పోయారు. ఎంత కాకున్నా వయసు తీరు అదేకదా!

అందరి క్లాప్స్ - అల్లరి - హేళనలతో, ఇద్దరు ఎడంగా జరిగారు.

కార్తీక్ ఆమె పావడాని ఒక స్టూడెంట్ చేతి నుంచి లాక్కున్నాడు - ఆమెకిచ్చాడు. ఆమె అది సవరించుకుని థాంక్స్ చెప్పింది. అంతలో అటుగా ప్రిన్సిపాల్ రావటంతో, ఎక్కడి వారక్కడ చెల్లాచెదురై పోయారు. కార్తీక్ సరసని క్లాస్ రూమ్ వరకు వచ్చి దింపి, తన క్లాస్ రూమ్ ఎక్కడుందో కూడా చూపించాడు. 'అవసరమైతే వచ్చి కలవ మని', అంతేకాకుండా ఆ రోజు నుంచి కలిసి వెళ్ళటం, కలిసి రావటం అలవాటయింది ఇద్దరికీ. ఆమెకి ఫ్రెండ్స్ ఏర్పడ్డారు. కొత్తదనం పోయింది. కాలేజీ వాతావరణం అలవాటయింది. అంతకంటే బాగా అతనితోనే రాకపోకలు బాగా అలవాటయి ఒక్క రోజు ఒక్క పూట అతన్ని కలవకుండా, మాట్లాడకుండా, చూడకుండా ఉండలేని స్థితి వచ్చింది.

క్రమేపీ ఇద్దరిలో చనువు, అఫెక్షన్, ప్రేమ పెరిగి అవి చదువుకి ఆటంకం రాని లెవెల్‌ని మెయిన్‌టైన్ చేస్తున్నాయి. మొత్తానికి కార్తీక్ ఫైనల్ ఇయర్‌కి ఆమె థర్డ్ ఇయర్‌కు చేరుకున్నారు. కానీ ఇంటికెళ్ళాలంటే ఒక్కొక్కసారి తనకి భయంగా వుంటుంది. తనని తాతగారు ఒకటి రెండు



**విడాకులు**

కొంతకాలం హిందీ సినిమాల్లో బి గ్రేడ్ హీరోయిన్‌గా మంచి పేరు సంపాదించుకున్న ఫరా తన భర్త వింధూతో తెగతెంపులు చేసుకుంది. ఒక మాఫియా నాయకుడితో ప్రేమ వ్యవహారం కారణంగానే ఆమె విడా కులు తీసుకుంటోందని సినీ పత్రికలు రాశాయి. ఫరా ఈ వార్తను ఖండిం చింది. నేను మా ఆయన్నుంచి విడిపో వడానికి మరొక మగవాడు కారణం కాదు అంది.

పార్కు కార్లో వెళ్తాండటం కార్తీక్‌తో, సినిమాల్లో, పార్కుల్లో కలిసి తిండడం చూశారు. అందుకే కాలోలు ఓ. ఫారిన్ సంబంధం ఒకటి చెప్పి నిశ్చయం చేసుకుందాం అంటూ పంపుకు తింటున్నారు. అమ్మనీ, నాన్ననీ, అమ్మ 'అది ఇంకా చదువుకుం టోంది కదా నాన్నా, చదువు పూర్తవనీ ... ఇప్పుడే దానికి పెళ్ళి ఆలోచన ఏమిటి?' అంటూ కసురు కుంటోంది. నాన్న మాత్రం అదోలా వుంటున్నారు ఈ మధ్య. తత్తరపాటుగానో, ఉలిక్కిపడుతూనో, ఏదో ఆలోచిస్తూ అన్నమాటం 'ముందు దాని పెళ్ళి కాదు ముఖ్యం. నాకు ఇంకా వేరే బాధ్య తలు వున్నాయి. అవి చూసుకుంటేనే కానీ ఎవరి పెళ్ళి విషయం ఆలోచించను. అయినా ఇంకా దానికి ఏం వయసు మించిపోయిందని, చదువన్నా పూర్తి కాలేదు' అంటూ విరుచుకుపడుతున్నారు ఈ మధ్య తాతగారి మీద. అన్నయ్య ఎటూ మాట్లాడడు.

ఈ భాగోతం ఈ మధ్య నిత్యం ఉంటోంది. అందుకే ఇంటికెళ్ళాలంటే ఆసక్తి వుండటం లేదు. భయం విరక్తిగా వుంటోంది తనకి. హాయిగా కాలేజీ అవర్స్, కార్తీక్‌తో కబుర్లు, ఇవన్నీ తన మన సుకి హాయినిస్తున్నాయి. ఆలోచిస్తుండగా

ఇంటి గేటు వచ్చింది. కారు లోపలికి పోనిచ్చింది.

కారు పోర్టికోలో వుంచి, లోపలికి నడిచింది. ఎదురొచ్చిన గోపాలరావు

'అమ్మా, ఈ రోజు ఇంత ఆలస్యమయ్యిందేం?'.

'స్పెషల్ క్లాసులు కండక్ట్ చేశారు...'

'అలాగా...' అంటూండగా సౌందర్య వచ్చి,

'త్వరగా తయారవ్వు. షాపింగ్‌కి వెళదాము'

'ఎందుకూ?'

'నీ బర్త్‌డే కదా నన్నెప్పుడో మాంచి డ్రెస్ తీసు కుందువు గాని' అంటూంటే

'ఏంటమ్మా నేనేమయినా ఇంకా చిన్న పిల్లనా? బర్త్‌డేలు, పార్టీలు, కొత్త బట్టలు కొనుక్కోవాలు చేయటానికి. మరో సంవత్సరం పోతే తాతగా రిలా ఇంజనీర్‌నవుతాను. అంతేకదా తాతగారూ...' అంటూ గారంగా అంటూంటే

'మరి చిన్న పిల్లలా ఈ గారాలేమిటి?'

'ఛల్లికి రాణి అయినా తల్లికి కూతురే కదా. మీ అందరి ముందూ నేనెప్పుడూ చిన్నదాన్నే...'

'ఆ సంగతి మీ తాతగారికి తెలీటం లేదేమో, నీ పెళ్ళి కోసం కంగారు పడుతున్నారు' సౌందర్య వ్యంగ్యంగా అంది.

'విషయాలు తెలిస్తే మీకూ కంగారు వుడు తుంది. నేను ఇంకా తాంబూలాలే అంటున్నాను. మీరు ఏకంగా పెళ్ళే చేసేసి ఆ తరువాతే ఆ సంగ తిందేదో చదువుకోమంటారు...' అంటూ ఆయన గొణుక్కుంటున్నట్టే అన్నా అది దగ్గరగా ఉన్న వరసకి వినిపించిందే కానీ దూరంగా వున్న సౌంద ర్యకి వినిపించక, అర్థంకాక, ఏమిటా అన్నట్టుగా అయన్ని చూస్తూ

'ఏంటంటున్నారు నాన్నా?' అంది.

'ఏం లేదు' అంటూ ఆయన వెళ్ళిపోయారు.

'ఏమిటో ఈ ఇంటి వాతావరణమే ఈ మధ్య కాలంలో ఎంతగా మారిపోయింది' అనుకుంటూ సౌందర్య లోపలికి వెళ్ళింది.

తాతగారి మాటలు అర్థం అయినా, కాక 'కొంప ముంచి ఇందాక కార్తీక్‌నీ తననీ చూశారా రోడ్డు మీద కారు దగ్గరే నిలబడి చాలాసేపు మాట్లా డుకున్నది' అనుకుంది.

* * *

- సౌందర్య అఖిల్ గదిలోకి వచ్చింది. అతను ఏదో విషయంలో చాలా తీవ్రంగా ఆలోచించటం ఆమె గమనించకపోలేదు. అలాంటప్పుడు పలకరిస్తే తిడతాడు కూడా. ఆ సంగతి ఆమెకు బాగా తెలుసు! అయినా,

'అఖిల్... ఏమాలోచిస్తున్నావు అన్నమానం?'

అతని నుంచి సమాధానం లేదు.

'ఏమాలోచిస్తున్నావో నాకు చెప్పకూడదా?' అడి గింది మళ్ళీ పట్టిడి చేస్తూ.

'ఏం లేదు. ఆలోచనా, నాకా? అదే వుంటే కవిని ఎంతో బాగుండేది!'

'ఏ విషయంలో?'

ఏ విషయంలోనయినా...'

'అంటే, తిరస్కారాన్ని భరించలేక పోతున్నావా?'

'....' మౌనం.

'బాధపడుతున్నావా? సిగ్గు పడుతున్నావా? అవమానంగా ఫీలవుతున్నావా?

'ఆక్షేపిస్తున్నావా?' అనుమానంగా అడిగాడతను.

'ఆక్షేపణ దేనికి? మీరు మగమహారాజులు.. ఏ విషయానికయినా సమర్థులు. అవునంటే దగ్గరకు, కాదంటే దూరానికి విసిరేయగల సామర్థ్యం కలవారు.

'అంటే?'

తల్చుకుంటే బిల్డింగ్‌లు 'కట్టగలరు', కాదంటే కూల 'గొట్టగలరు..'

'నీకు నేను నీచంగా కనిపిస్తున్నానా?'

'అని నేనన్నానా?'

'ప్రతి మనిషి ఎప్పుడో అప్పుడు ఏదో ఒక తప్పు చేయక మానడు'.

'అది తెలిసో తెలియకో అయితే పర్వాలేదు. కానీ తెలిసే కావాలనే చేస్తే... క్షమార్హత వుంటుందా?

'అలా అని జీవితాంతం చిత్రవధ, నరకం, సూటిపోటి మాటలు, అవమానాలు, ఈసడింపులు, తిరస్కారాలు భరించాలా?

'తప్పదు మరి, ఎంత తప్పు అంతే శిక్ష అనుభవించాల్సిందే...'

'అయిన మనుషులు కూడా శిక్ష విధించాలా?'

'కాని మనుషులయితే కాస్తయినా కనికరం చూపిస్తారేమో కాని అయిన వాళ్ళు కనికరం, దయ చూపరు సరికదా - కక్షతో కార్కశ్యం లేక 'జీవితం నరకం చేస్తారు'.

'ఆ సంఘటన నీకు చాలా కోపం మిగిల్చింది కదూ?'

'అసహ్యం కూడా!'

'కర్తవ్యం, బాధ్యత గుర్తు చేసింది నాకా సంఘటనే. కనువిప్పు, బుద్ధి కలిగించింది కూడా ఆ సంఘటనే...'

'అందుకని మర్చిపోలేక పోతున్నారా?' కసిగా అంది.

'బాధ్యతలు స్వీకరించి ఆచరణ జరపగలిగితే కొంతవరకు మనసు శాంతిస్తుంది.'

'మనసు లేని మనిషి, ప్రాణంలేని మనిషితో సమానం. ఇక మీరు మారరు' అంటూ ఆమె వెళ్ళిపోతూంటే అఖిల్ ఆ సమయం కోసమే చూస్తున్నట్టుగా ఆమె వెళ్ళగానే ఫోన్ అందుకున్నాడు. అటూ ఇటూ ఒకసారి చూసి, ఎవరూ లేరక్కడ అన్న నిర్ణయంతో....

* * *

అఖిల్ డయల్ చేశాడు ఓ నెంబర్‌కి.

కానీ ఎంగేజ్ వచ్చింది.

మళ్ళీ మళ్ళీ డయల్ చేస్తూనే వున్నాడు. ఎలాగయినా సరే ఈరోజు ఏ సంగతీ తేల్చేయాలి. తేల్చేసుకోవాలని గట్టి పట్టుదలతో - కానీ, ఎంత సేపలా ట్రై చేసినా ఎంగేజ్ రావటంతో.

'ఏ ఏ సారు నెంబరు. ఎంత ట్రై చేసినా దొరికి చావదు సరికదా, ఎంగేజ్ ఎంగేజ్...' విసుక్కున్నాడు.



**విరాగైన క్రికెటర్**

రిటైరైన తర్వాత, ఆటలో మంచి పేరు వచ్చాక మన క్రికెటర్లు సినిమాల్లో యాక్టింగ్ మీద, సినిమా హీరోయిన్ల మీద ఆసక్తి చూపించడం ఆనవాయితీయే. అయితే మాజీ టెస్ట్ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ ఇందుకు భిన్నంగా సినీ విరాగిగా మారబోతున్నాడు. మోహనీష్, ఏక్తా అనే భార్యాభర్తలైన నటీ నటులను ఈ సినిమాకు బుక్ చేసుకున్నారు.

అంతలో గోపాలరావు వచ్చాడు.

'అఖిల్ ఇంకా పడుకోలేదా?'

'లేదు.'

'అసలే నీకీమధ్యన ఒంట్లో బావుండటం లేదు. హాయిగా ఏమీ ఆలోచించక రెస్టు తీసుకో' అంటూ లైట్లు ఆఫ్ చేస్తూ.

'మనసు బాగోనప్పుడు ఎక్కువగా ఆలోచించగూడదు. ఎవరితో ఏ టాపిక్‌లూ ఎత్తనూ కూడదు. పొందర్య అలిగి వచ్చిందంటే ఇద్దరి మధ్యా మళ్ళీ సంఘర్షణ రేకెత్తించవచ్చు మాట... ప్రస్తుతంలో అప్రస్తుతం అనవసరం... జరగని వాటికీ, అయిపోయిన దానికీ బాధపడేకన్నా - జరగవలసిందీ, అవవలసిందీ, చూడాలి, ఆలోచించాలి. మనం ఒకసారి కాదనుకున్నాక, పారేసుకున్నాక, ఏదీ మనకు దక్కదు - మనది కాదు! జరిగిన దానికి బాధపడుతూ కూర్చుని, అందరినీ బాధపెడుతూ కన్నా, మనసుకి నచ్చచెప్పుకోవటం మన వారు అనే వారితో కలిసిపోవటం నేర్చుకోవాలి. మనిషి ఎప్పుడూ తనకై ప్రాకులాడే వారితోనే సుఖంగా జీవించగలుగుతాడే కానీ, ఈసడించుకునే వారితో ఏనాటికయినా ఆనందం సంపాదించలేడు. అన్ని విషయాల్లో నన్ను మించిన తెలివున్న వాడివి. తరాలు గడుస్తున్నా తరగని ఆస్తి మనది. రత్నాల్లాంటి పిల్లలు. ఒకరు ఇంజనీర్ మన వారసులు, ఒకరు డాక్టర్ బంగారంలాంటి కొడుకు. ప్రేమా ఆప్యాయత తన సర్వస్వం నీదేగా భావించే భార్య. ఇవన్నీ నీకు దేవుడిచ్చిన వరాలనుకుని. కొండంత అండగా మామగార్ని చేసుకున్నాను ఇంతకన్నా నీకేం కావాలి ఈ జీవితానికి' అంటూ ఓ చిన్నపాటి లెక్చర్ ఇస్తుంటే, 'నేను నాకు ఏ లోటుందని కాని, బాధపడుతున్నానని కానీ చెప్పానా?' అడిగాడు కాస్త చిరాగ్గా మొహం పెట్టి.

'లేదనుకో - నీ బాధ నీ అవమానం, నీ ఆలోచనా, మాకు తెలియంది కాదుకదా.'

'అందుకని?'

'మాకు తోచింది చెప్తున్నాం - అమ్మాయి కానీ నేను కానీ, - అయినా, వంద రూపాయల్లో ఒక రూపాయి పోయిందే అని బాధపడే కన్నా ఈ తొమ్మిది రూపాయలతోనైనా హాయిగా ఆనందంగా గడుపుదాం అని ఆలోచిస్తే మనిషికి ఏ సమస్యా - అశాంతి ఉండదు.

'ఆఫ్‌కోర్స్ డబ్బయితే.'

'డబ్బు విషయంలోనే కాదు. ఒక్కొక్కసారి మనం కాదనుకుంటాం, ఒక్కోసారి మనని కాదనుకునేది వుంటుంది... అంతటితో జీవితం లేదనుకోవటం మూర్ఖత్వం కదా. కాబట్టి గతంగతః అనుకుని ఫ్యూచర్ గురించి ఆలోచించు...

కూతురు పెళ్ళీడు కొచ్చింది. కొడుకు ప్రాక్టీసు పెట్టాడు. ఈ ఇద్దరికీ సంబంధాలు చూడాలి, పెళ్ళిళ్ళు జరిపించాలి. వారి వారి జీవితాలు సెటిల్ చెయ్యాల్సిన బాధ్యత నీపై వుంది' మాటలకు అడ్డు వస్తూ అఖిల్ కోపంగా 'బాధ్యతల సంగతి నాకు బాగా తెలుసు.. అయినా ఇంకా తొందరేం లేదు వాళ్ళ పెళ్ళిళ్ళకు' అంటూంటే - 'అని కూర్చోక ఒక్కసారి నరసు ఏం చేస్తోందో బయట చూడు - నీకే తెలుస్తుంది. పెళ్ళికి నీకు తొందరలేకున్నా దానికి ఎంత తొందరగా వుందో!' అన్నాడు గోపాలరావు ఇక తన మనసులోని మాట రహస్యం ఆపుకోలేక.


అయన [illegible] చూశాడు. నరస ఆ కార్తీక్‌తో తిరుగుతూండటం, చనువుగా ప్రవర్తిస్తూండటం, ఒకసారి కార్లలోను, ఒకసారి అతని బైకు వెనకాలా క్లోజ్‌గా మూవ్ అవుతూ సందేలు, పార్టీలు అయినా స్పెషల్ క్లాసులు ఉన్నాయంటూ చీరా బయటికి వెళ్ళి చేసేది బాయ్ ఫ్రెండ్‌తో తిరుగుళ్ళు అని అతను గ్రహించాడు. ఒకటి రెండు సార్లు అతని 'మన స్టేటస్ కాని వాడితో నీకు ఆ తిరుగుళ్ళు ఏమిటి? నీకు చదువు అవంగానే అమెరికా సంబంధం వ్యక్తితో పెళ్ళి జరిపిస్తాను' అంటూ వార్నింగ్ ఇచ్చాడు కూడా. ఆ సంగతి తల్లిదండ్రీ దగ్గరే ఎత్తేవాడు కానీ, వాళ్ళల్లోనే వ్యక్తులు ఏర్పడి, ఇంట్లో గొడవలుగా కాలం గడుస్తోంది మనశ్శాంతి పాత్తులు లేక.

—సశేషం

22 మే, '1998
వెల: రూ. 7/-

# ఆంధ్రజ్యోతి

సచిత్ర వారపత్రిక



★ కొత్త శీర్షిక
'జ్ఞానదంతం'
★ శృంగార [illegible]ంలోంచి
ఓంకార జపంలోకి మడోనా

# మగాడా! నీకో నమస్కారం!!

-జి.రామలక్ష్మి

**ఈ** కొత్త విషయం కూడా తలెత్తి మరింత అశాంతి ఇంట్లో నెలకొల్పడం అతనికి ఇష్టంలేకే తాతగారిగా ఆమెకి ముందు తను హెచ్చరించాడు. అంతెందుకూ, ఆ రోజు కూడా తను వాళ్ళని చూశాడు. కారు పార్కింగ్ దగ్గర చనువుగా ఒకరి చేతులు ఒకరు ఒత్తుకోవటం, అందువలన ఆపుకోలేక అల్లుడి - అమ్మాయి ధోరణి చూసి అసలు రహస్యం కక్కేస్తాడు.

అయినా సరిత కూడా కాలేజీ బస్‌లోను, కాలేజీ అవర్స్‌లోనూ ఎప్పుడూ టైమ్ పాడు చేసుకోలేదు. ఓ పద్ధతిగానే వుంది. హాలిడే రోజునే ఎక్స్‌ట్రా క్లాసులంటూ వెళ్ళి కాస్త అతనితో చనువుగా తిరుగుతోంది. పద్ధతిలో ఆమెలోపం అతనికి కనిపించకున్నా, పేరు కన్నా లోక్లాసుగా కనిపిస్తున్న అతనితో ఆమె లవ్ ఎఫైర్ ఓ కోటీశ్వరుడిగా తనకి నచ్చలేదు.

అందుకే ఆ రోజు పురాణం విప్పాడు అల్లుడి ముందు. అది విన్న అఖిల్‌కి నెత్తిమీద మరో పిడుగు పడినట్టయింది.

'మీరన్నది నిజమేనా?' అడిగాడు కంగారుగా.

'అవును' మీసం మెలితిప్పుకుంటూ చెప్పాడు గోపాలరావు. అల్లుడికిచ్చిన కిక్ పని చేసిందనుకుంటూ ఆనందిస్తూ 'చూశారా? ఊహించుకుంటున్నారా?' మామ గారిని అడిగాడు అనుమానంగా మళ్ళీ.

'ఊహ కాదు, నా కళ్ళారా చాలాసార్లు చూశాను.'

'మరిన్నాళ్ళు నాకెందుకు చెప్పలేదు.'

'సమయంకోసం ఎదురు చూశాను.'

'ఇది మాత్రం సమయం అనుకున్నారా? ఓ పక్కన , మనాదా బాగోలేదు. చికాకుగా ఉన్నాను. పైగా ఇప్పుడు టైము పది దాటింది... సరిత పడుకుంది లేపి అడుగుదామన్నా.. మరి అటూ ఇటూ తేల్చుకోలేక ఈ సమస్యతో, ఆలోచనతో నాకు నిద్రపడుతుందనే ఇది సమయం అనుకుని నా కూతురు ఎవరితోనో తిరుగుతోందని చెప్తారా?' మండిపడుతూ అన్నాడు అఖిల్.

'కానీ తప్పలేదు. ఓ విషయం చెప్పాలంటే సందర్భం రావాలి... సమయం కన్నా సందర్భం ముఖ్యం. నీవు మరవనడే విషయం కన్నా ఇది ఎంత ముఖ్యమైనదో, తెలియచేయటానికే చెప్పవలసి వచ్చింది. ఆ తరువాత నీ ఇష్టం' అంటూ ఆయన వెళ్ళిపోయారు. ఇంకా అక్కడ వుండటం, మాటలు పెంచుకోవటం ఇష్టంలేక.

అఖిల్ మామగారి వైపే కోపంగా చూస్తూ సిగరెట్ వెలిగించి మంచం మీద వాలాడు. ఆలోచనలో పడ్డాడు.

* * *

ప్రీతి మెడికల్ ఆఫీసర్‌గా అపోలోలో చేరింది. అక్కడ డ్యూటీ అవర్స్ అయిపోగానే నర్సింగ్ హోంలో తల్లికి సాయంగా ఉంటోంది. ప్రతిమ పేరుకే హాస్పటల్‌లో వుంటున్నా రోగుల వైద్య విషయాలన్నీ ప్రీతే చూసుకుంటోంది. హస్తవాసిలో తల్లిని మించిన చేయి అనిపించుకుంటోంది.

ప్రతిమకు ఇప్పుడు ఎంతో హాయిగా, ఆనందంగా ఉంటోంది. వైద్యంలో, ఓర్పులో, నేర్పులో తన కూతురు తనని మించిపోయిందని రోగులంతా కూడా 'ప్రీతి డాక్టరమ్మ లేరా, ఎప్పుడు వస్తారు. మాకు ఆవిడ వైద్యమే కావాలి. ఇంజక్షన్ ఇచ్చినా చీమకుట్టినట్టయినా ఉండదు మాకు. మందు గోలీలు వేస్తే అమృత గుళికల్లా మింగేస్తున్నాము' అంటూంటే ప్రతిమకు ఆనందభాష్పాలు ధారగా కారిన సంఘటనలు, సమయాలు, సందర్భాలు ఎన్నో ఎన్నెన్నో!

ప్రీతి కూడా సహాయంగా అందుకున్న తరువాత ప్రతిమ హాస్పిటల్‌ని కాస్త పెద్దదిగా చేసింది. రూములు కట్టించింది. మంచాల సంఖ్య, వసతులు కల్పించింది. మరో ఇద్దరు నర్సులని, మరో ఇద్దరు ఆయమ్మలని, ఇద్దరు పని కుర్రాళ్ళని పెట్టింది. రెండవ ఆపరేషన్ థియేటర్ను కూడా కట్టించింది.

నీట్‌గా, అందంగా, దేదీప్యమానంగా, అన్ని వసతులతో తక్కువ ఫీజులతోనే మంచి హస్తవాసి కలిగిన ఇద్దరు డాక్టరమ్మలు తమకు అందుబాటులో వుండటంతో, ఎక్కువ మంది పేషెంట్లు అక్కడికే రావటం ఆరంభించారు. హాస్పటల్‌కీ, నర్సింగ్‌కీ, డాక్టరమ్మలకీ మంచి పేరు - మొగలిపూల సువాసనలుగా, సుగంధ ద్రవ్యాల ఘుమారింపుగా అన్ని ప్రాంతాలకు విరాజిల్లింది. ఎక్కువగా డే టైమ్ ప్రతిమ, నైట్ టైము ప్రీతి కవర్ చేస్తున్నారు హాస్పటల్‌ని డ్యూటీల వారీగా. కానీ పగలు మరో హాస్పటల్‌లో ఆమె ఆఫీసర్ అవటం మూలంగా సొంత నర్సింగ్ హోంకి రాని డ్యూటీ తప్ప డే



డ్యూటీకి వెళ్ళి రావటం లేదు. అదీకాక రాత్రి కూడా నర్సింగ్ హోంలో డ్యూటీ చేయటం వల్ల బాగా అలిసిపోతోంది. అది చూసి తల్లిగా ప్రతిమ సహించలేక పోతోంది. ఆమె అంత చూసి హాస్పటల్ని, మందాలని, రోగులని పెంచింది. ఒక్కర్తే రెండు పూటలా డ్యూటీ చేయటం కష్టం. అలా అని ప్రీతిని ఇబ్బంది పెట్టడం బాధగా వుంటోంది.

ఆమె ఆఫీసు నుంచి రాగానే అదే మాట అంది ప్రతిమ. కానీ ప్రీతి నవ్వి,

'మన చదువు, మన ధ్యేయం, మన సేవలు, అసలు మనమున్నదే వైద్య సేవకోసం. అలాంటప్పుడు మనకి నియమ నిబంధనలు, టైములు, రెస్టులు, ఇష్టాయిష్టాలు అంటూ కూర్చుంటే ఎలా అమ్మా?...' అంది.

'అది కాదమ్మా నీవు బాగా అలిసిపోతున్నావు'.

'అందుకని?'

'ఇక్కడి డ్యూటీయే చూసుకుంటూ అక్కడ జాబ్ వదిలెయ్యి. నీకెందుకు ఇంత టెన్షన్లు, హైరానాలు, మన ఆదాయమే మనకెక్కువ. లేదంటే'.

'ఆ లేదంటే?' నవ్వుతూ అడిగింది ప్రీతి తల్లిప్రేమకు తల్లడిల్లిపోతూ.

'మరో డాక్టర్ని అపాయింట్ చేస్తాను. నీవు ఇంటికి వచ్చి రెస్టు తీసుకుందువు గాని..' అంటూంటే ప్రీతి.

'సరే ఆలోచిద్దాం... But, I don't want to leave that job....' అంది ఖచ్చితంగా. అక్కడికి ఆ టాపిక్ కట్ చేస్తూ పేషెంట్ రూమ్ వైపుకు నడుస్తూ దరిదాపు రాత్రి ఇంటికి వచ్చే సరికి పదకొండు దాటింది. మళ్ళీ ఫోన్ రింగయింది రోజూలాగే!

ప్రీతి ఎత్తింది అలసటగా.

'హలో...' అంది.

'హలో...' అవతలి కంఠం వినిపించింది.

ఫోన్ పెట్టేసింది విరాగ్గా.

మళ్ళీ రింగయింది.

అప్పుడే వచ్చిన శారద ఎత్తింది.

'హలో.... ' అవతలి కంఠం విని కంగారు పడింది. రెస్పాన్స్ ఇవ్వాలా వద్దా అని ఆలోచిస్తూ ప్రీతికేసి చూసింది. అంతలో ప్రతిమ రావటం చూసి.

'అమ్మా...' అంది.

శారద గబుక్కున ఫోన్ పెట్టేసింది.

అయినా అది గమనించనే గమనించింది ప్రతిమ తన తల్లిని, తన కూతురిని చూసింది.

'ఎక్కడి నుంచి ఫోన్?' అడిగింది.

'అక్కడి నుంచే...' చెప్పింది తల్లి శారద.

'ఏం మాట్లాడవు?'

'నేనెందుకు మాట్లాడుతా... నేను కానీ, ప్రీతి కానీ గొంతు విని పెట్టేశాం, ఈ లోగా నువ్వే వచ్చావ్... అయినా ' అంటూ ఏదో ఇంకా అనబోతుంటే-

'ఏం మాట్లాడద్దు. బాగా అలసటగా ఉన్నాను' అని తల్లిని హెచ్చరించింది.

'ప్రీతి నువ్వో ప్రొఫెషనల్వి... అది గుర్తుంచుకో చాలు అనుమానమూ ఏ విషయాన్ని పదే పదే చెప్పించుకోవటం సభ్యత, సంస్కారం అనిపించుకోదు.'

'నీకు మాటిస్తా... అది తప్పను, దట్సాల్...'

ప్రీతి లేచి వెళ్ళి పడుకుంది.

శారద ప్రతిమను కోపంగా చూసింది. ఆ కోపంలోని అర్థం, ఆ చూపులోని హెచ్చరిక తనకు తెలుసు - అందుకే పట్టించుకోక వెళ్ళి తన గదిలో తనూ పడుకుంది. కూతురి మీద అనుమానమో, అభిమానమో తెలీదు కానీ, తనతోపాటు రాత్రిళ్ళు ఇంటికి తీసుకు వచ్చేస్తూ పడుకోబెడుతోంది ప్రతిమ. అలా చేయటంలో గల కారణం తనని ఎంతగా బాధపెడుతోందో తనకే తెలుసు.

* * *

అఖిల్ రెండు మూడు రోజులు ఆగి కానీ, కూతురి దగ్గర తనకు తెలిసిన విషయం ఎత్తదల్చుకోలేదు. మెల్లగా ఆ రోజు ఆమె కాలేజీకి వెళ్తున్నప్పుడు పిలిచి అడిగాడు.

'కాలేజీకేనా?

'అవును - కొత్తగా అడుగుతున్నావేంటి నాన్నా ఈ రోజు?' ఆశ్చర్యంగా అంది సరస.

'కొత్త కొత్త విషయాలు తెలుస్తేనూ, అది ఎంత వరకు నిజమో తెలుసుకోవాలి కదా! అందుకని అడుగుతున్నాను. కాలేజీకేనా లేక మరెక్కడికైను నావా అని...'

'అంటే?'

'అర్థం కాలేదా, నటిస్తున్నావా? నన్నే చెప్పమంటావా' అంటూంటే

ఇంతలో సౌందర్య వచ్చింది.

'ఏం జరిగింది?' అంటూ

'ఏం లేదు - నా కూతురు ఏదో నిర్వాకం చేస్తోంది. మర్యాదగా చెప్తుందేమో అని అడుగుతున్నాను. కానీ, అది చాలా తెలివిగా తనకేం తెలనట్టుగా మాట్లాడుతోంది.

'ఓహో అలాంటి తెలివా? అయితే అది నా కూతురు కాదు. గుణాలు, బుద్ధులు, దాపరికాలు, రహస్యాలు, అతి తెలివి తేటలు ఇవన్నీ సంతరించుకున్నాయంటే మీ కూతురే అది. ఇందులో తప్పేం వుంది. అబ్బకు తగ్గ కూతురే అనిపించుకుంది. ఇంతకీ ఏం జరిగింది, ఏం చేసింది. అది చెప్పకుంటేనేం - మీకు తెలుసుగా చెప్పండి.'

'కాలేజీలో ఎవర్నో ప్రేమించిందట, తిరుగుతోందట'.

'అయితే తప్పా?'

'అతను మన స్టేటస్కి తగ్గవాడు కాదుట-'

'ప్రేమించేటప్పుడు ఎవరికీ ఏ స్టేటస్లు ఉండవు, అవి చూసుకుని ప్రేమించరు. కొందరు ప్రేమించాక, పెళ్ళి చేసుకున్నాక స్టేటస్లు పెంచుకుంటారు' అంటూ నిష్ఠూరంగా మాట్లాడి-

'ఏం సరసా, మీ నాన్న అంటున్నది నిజమేనా?'

'దాన్ని కాదు అడిగేది - నన్నడగండి నేను చెప్తాను- నేను కళ్ళారా చూసే అల్లుడికి చెప్తాను. తొందరపడకుండా జాగ్రత్త పడమని -' అంటూ వచ్చి మధ్యలో మాటలు పూర్తి చేశారు గోపాలరావు.

సరస తాత గారిని కోపంగా చూసింది.

అయినా ఆయన అదేం పట్టించుకోక,

'ఈ రోజు కాకున్నా రేపయినా ఈ విషయాలు బయటికి వచ్చేలోగా - ఎస్ ఆర్ కో అన్నని తెలిస్తేనే కదా తేలిపోయేది -' అంటూ వచ్చి సోఫాలో చతికిలబడ్డాడు ఆయన. ఇంక మీ ఇష్టం. విషయాలనయితే బయట పెట్టగలిగా. ఆపైన మీరు ఏం చేసుకుంటారో మీ ఇష్టం అన్నట్టుగా.






'సరసే అతనెవరు?' అడిగాడు అఖిల్.
'కార్తీక్!' చెప్పింది.
'ఏం చేస్తున్నాడు?'
'ఇంజనీరింగ్ ఫైనల్ - నా సీనియర్ - చాలా మంచివాడు, అందగాడు.'
'ఐశ్వర్య వంతుడా?'
'కాదు..'
'మరి?'
'నార్మల్'
'అంటే మనకన్నా లోలో స్టేటస్..'
'ఎస్'
'అయినా ప్రేమించావా?'
'ఎస్'
'ఏం చేద్దామనుకుంటున్నారు?'
'పెళ్ళి చేసుకుందామనుకుంటున్నాము.'
'పెద్దల నెదిరించా?'
'కాదు, ఒప్పించి..'
'అతని పెద్ద లెవరు? ఏం చేస్తుంటారు? వాళ్ళకు ఈ సంగతి తెలుసా?'
'తెలీదు..'
'కార్తీక్‌ని చూపిస్తావా?'
'మీరు సరే అంటే మనింటికి సాయంత్రమే తీసుకు వస్తాను - ఆనందంగా చెప్పింది.
'నేను 'సరే', అంటున్నది అతనితో మాట్లాడటా నికి - అతన్ని చూడటానికి, అతని విషయాలు తెలుసుకోటానికి, ఆ తరువాతే కానీ ఏ నిర్ణయం చెప్పలేను -' కఠినంగా ఉంది అఖిల్ గొంతుక - మాటల తీరు-
అందుకే సౌందర్య మధ్యలో ఏమీ మాట్లాడలేదు -
'సరే, ఈ రోజు సాయంత్రం ఆరు గంటల కల్లా కార్తీక్‌ని రమ్మని చెప్తాను. ఒక కండీషన్ మీద..
'ఏమిటది?'
'ఎస్ అన్నది మొహం మీద చెప్పినా, నో అన్నది మాత్రం అతని మొహం మీదనే అనేయొద్దు - తిట్టద్దు, సీరియస్‌గా తక్కువ చేస్తూ మాట్లాడద్దు - స్టేటస్‌ల టాపిక్ ఎత్తమా వద్దు - అలా అయితేనే రమ్మంటాను.
'లేదంటే -?'
'మీకు పరిచయమే చేయను - చదువు పూర్తయి - ఉద్యోగంలో సెటిలయ్యాక, మేమే మాకు సెటిల్ మెంట్. మాకు మేమే తీసుకుంటాము' అంటూంటే.
'ఎంత ధైర్యం నీకు? అంతదాకా వచ్చిందన్న మాట ఆ పేద వాడితో ప్రేమాయణం!' అని మనసులో అనుకున్నా పైకి మాత్రం -
'సాయంత్రం అన్నా పిలుంటే అతని పెద్దలతో సహా రమ్మనావని చెప్ప-'
'ఎందుకూ?'
'ఎందుకేమిటి, మాట్లాడటానికి!'
'అతనొక్కడే చాలదా?'
'పెద్దలు కూడా వుంటే ఇంకా మంచిది! విష యాలు క్లియర్‌గా మాట్లాడి సరిని ఫిక్స్ చేసు కోవచ్చు' అన్నాడు. అఖిల్ మాటలు నిర్ణయాలు అతని ధోరణి తండ్రికి, భార్యకి కూడా అర్థం కాలేదు. ఇంత తొందరగా ఇతను ట్రాక్‌లోకి వచ్చేశాడా అనుకున్నారు ఒకరి మొహాలు ఒకరు అర్థంకాక చూసుకుంటూ -
సరస ఆనందంగా
'సరే. సాయంత్రం రప్పించే బాధ్యత నాది -' అంటూ ఆనందంగా కదిలిపోయింది.
సౌందర్య, గోపాలరావు ఒకేసారి - ఆశ్చర్యంగా 'కార్తీక్‌తో సరస పెళ్ళి మీకిష్టమా?' అన్నారు.
సమాధానం ఇవ్వని అఖిల్ సరస వెళ్ళిన వైపుకే అదోలా చూశాడు - ఆ చూపులోని అర్థం ఏమిటో?

* * *

మెల్లగా గోపాలరావు అఖిల్ దగ్గరకు వచ్చాడు.
"అఖిల్........"
"ఆ........"
"సరస కార్తీక్‌ని చేసుకోవటం నీ కిష్టమేనా?"
"ఏం"
"అదికాదు. అంతస్తుల తారతమ్యం తెలిసే రమ్మన్నావా?"
"అవును........"
"ఒకే కాలేజీ, ఒకే చదువు అయినప్పటికీ, హోదాలు, అంతస్తులు - ఆస్తుల విషయంలో వ్యత్యాసం చేలా ఉంది. అది నీకు నచ్చదు కదా!..... మరి ఈ పెళ్ళికి అంగీకరించటంలో అర్థమేమిటో మాకేం అర్థం కావటంలేదు" అంటూ నాన్చి నాన్చి అంటున్న మామగారి మాటలకి అఖిల్ అదోలా నవ్వుతూ -
"అలా నా మనసు, నా ప్రవర్తన ఎవరికీ ఎప్ప టికీ అర్థం కాకపోవటమే నా స్పెషాలిటీ........" అంటూంటే
"ఏమిటి అఖిల్ నీ ఉద్దేశ్యం, నీ నిర్ణయం, అర్థం కాక నాన్నా నేనూ తలబద్దలు కొట్టుకుంటూంటే నీ జోక్స్ ఏమిటి - ఆ నవ్వేమిటి?" కాస్త కోపంగానే అంది సౌందర్య.
"చూడండి, అది నా కూతురు. దానికి ఎటు వంటి సంబంధం కుదర్చాలో నాకు తెలుసు...... నేను చేయబోయేది నేను చూడండే కానీ, నా నోటినుంచి చెప్పను - ఎందుకంటే - ఏం చేస్తానో , ఏం చెయ్యబోతున్నానో నాకే తెలవదు కనుక! కంగారెందుకు వెయిట్ అండ్ సీ........" అంటూ అక్కడి నుంచి కదిలిపోయాడు. ఇక అక్కడే వుండి ఆ టాపిక్ రైజ్ చెయ్యటం యిష్టంలేక - అతను వెళ్తున్న వైపుకే గోపాలరావు చూస్తూ
"అమ్మాయి, నేనందుకే చెప్తాను. ఆ అమె రికా అబ్బాయి మనకి సరిగ్గా సరిపోతాడని - కుదిర్చి ఉంచితే సంబంధం సరస మన చేతుల్లో ఉంటుందని, నీవు విన్నావా? అది కాస్తా ఎవడినో అనామకుడ్ని ప్రేమించి కూర్చుంది. తండ్రి దానికి వకల్తా పలుకుతున్నాడు. ఇప్పుడేం చేయగలం? ఏం చేస్తాం?" అన్నాడు కూతురుతో.
"మీరేం కంగారు పడకండి! అసలే ఈయనకి డబ్బు హోదా పిచ్చి ఎక్కువ! అలాంటిది అతనిని రమ్మన్నంత మాత్రాన ఒప్పుకుంటారన్న నమ్మకం ఏమిటి?"
"ఒప్పుకోడన్న నమ్మకం ఏమిటి?" అడిగాడు కోపంగా.
"ఏం జరగబోతోందో నేది చూద్దాం. అందాక మన బుర్రలు పాడు చేసుకోవటం ఎందుకు?

— సశేషం







29 మే, 1998
వెల: రూ.7-
ఆంధ్ర జ్యోతి
సచిత్రవారపత్రిక
★ కె. రామలక్ష్మి
కొత్త సీరియల్ ప్రారంభం
★ తలత్ మహమూద్

సీరియల్

# మగాడా! నీకో నమస్కారం!!

-జి. రామలక్ష్మి

మొన్నటి సంఘటన ఇంకా మర్చిపోలేక పోతున్నాను. దానికితోడు మూలిగే నక్కమీద తాటిపండులా ఇదొక సమస్యా? అంటూ ఆమె బాధపడింది. అది గోపాలరావు చూడలేకపోయాడు.

"అతను మారాడు–బాగా మారాడు–కానీ ఎటూ అన్నదే తెలుసుకోవడం కష్టంగావుంది. అతని మనసు, ప్రవర్తన, తీరు, మొదటినుంచి అర్థం కానివిగా వుంటాయి. ఇన్నేళ్ళ అతని సాహచర్యంతో నాకేమాత్రం అర్థం కాలేదు. అతని మనోలాలాలు' అంటూ గోపాలరావు ఆలోచిస్తూ వుంటుంటే–

'ఆ.. ఏముంది..అంతుపట్టకపోవడానికి! ఆయనో డబ్బుమనిషి–ప్రేమ, జాలి, దయ, లేని స్వార్థం నిండిన మనిషి'.

'ఆ.. అలా అనుకుంటే సరిపోయిందా? నిజానికి అవి అతని గుణాలే అయితే–అంతస్తు కాని వాడిని, ప్రేమకు అర్హత లేని వాడిని అల్లుడిగా చేసుకోవడానికి ముందుకు వస్తాడా?'

'అవును అదీ పాయింటే' కూతురు అంది సాగదీస్తూ.

'అవునా.. అంటే ఇతనో శాడిజం టైపా?'

'నో.. Not a sadist..'

"మరి..."

"డబ్బు మనిషి. కేవలం డబ్బు మనిషి.' ఆవేశంగా అంది. అందుకు కారణం ఆమెకు గతం గుర్తుకు వచ్చింది. ఓ క్షణం పాటు–

'కూల్ డౌన్ బేబీ.. కూల్‌డౌన్.. పోనీలే. ప్రస్తుతం అతని విషయాలు అప్రస్తుతంగా వదిలేద్దాం'

కూతురు చెప్పిపోవడం, ఆవేశపడడం అతను చూడలేక ఆమెని కూల్ చేస్తుంటే, ఆమె అరుపు విని అప్పటికే అక్కడికి వచ్చిన అఖిల్ కోపంగా చూసాడు.

** ** **

ఆరోజు కాలేజీలో ఫుల్‌అవర్స్ క్లాసెస్ సీరియస్‌గా జరుగుతున్నాయి.

సరళ మనిషిగా అక్కడ కూర్చుందే కానీ, మనసు అక్కడ లేదు–

ఎప్పుడెప్పుడు కాలేజీ అవుతుందా, కార్తీక్‌ని కలుసుకుందామా, అతనికి తండ్రి ఆహ్వానం చెప్తామా అనే వుంది! ఆమె కంగారూ, టెన్షన్ గమనించిన లత, మాధవి–'దేని గురించే అలా టెన్షన్ ఫీలవుతున్నావు? ఏమయింది?' అడిగింది లత.

'ఏం లేదే..' చెప్పింది సరళ.

'ఏం కాదోక్. ఏదో వుంది అమ్మాయిగారి కంగారులో, చెప్పవా" అంది మాధవి.

'అబ్బే, ఏం లేదంటున్నానా!'

'మాకు తెలుసు– ఆ కార్తీక్ గురించే కదా' అడిగారు.

'ఊ..'

'అతను.. అతను, ఈరోజు రాలేదు కాలేజీకి' అంది లత.

'నీకెలా తెలుసు?' ఆశ్చర్యపోతూ అడిగింది సరళ.

'ఉదయం అతని ఫ్రెండ్ రఘువార్ చెప్పాడు– కార్తీక్‌కి బాగా జ్వరం వచ్చిందట. నీవు కనిపిస్తే చెప్పమని అతనితో కబురంపాడు.

'అరె, ఇందాకట్నుంచి ఈ మాట చెప్పవే?' విసుగ్గా అడిగింది లతని.

'నువ్వు అతని గురించి మాకు చెప్తావా?, అది నావా?' మాధవి అంది కోపం నటిస్తూ.

సరళ, మాధవి, లత, బెస్ట్‌ఫ్రెండ్స్ కాలేజీలో ముగ్గురిమధ్య ఏ దాపరికాలూ వుండవు. ఎవరికి ఏ విషయం వున్నా ముగ్గురూ చర్చించుకుంటారు. ఒకరి సమస్య ఒకరిగా తీసుకుంటారు.

లత మాధవి కనిపెట్టారు. ఎప్పుడూ సరదాగా జోకులేస్తూ నవ్విస్తూ వాగే సరళ గప్‌చిప్‌గా వుండటంతోనే వారికి అనుమానం కలిగింది. ఆమె ఏదో విషయంలో ఎంతో దీర్ఘంగా ఆలోచిస్తేనే తప్ప అలా మౌనంగా వుండదు. ఒక్కొక్కసారి తన ఆలోచన ఎవరితోనూ పంచుకోదు. అలా తనలో తానే మదనపడుతుంటుంది.

అవర్స్ పూర్తవగానే ముగ్గురూ బయటకొచ్చారు.

సరళ రఘువార్ కోసం వెదికింది.

అతను కనిపించలేదు.

'అతనెందుకే ఇప్పుడు నీకు? నే చెప్పింది నీకు నమ్మకం లేదా?' అడిగింది లత.

'అది కాదే. అతనిని అడిగి కార్తీక్ అడ్రస్ తీసుకుని వాళ్ళింటికి వెళ్ళి అతనిని చూసి వద్దామని'

'అంతేనా, లేక ప్రేమకోసమై వలలో పడిన పాపం పసిపిల్ల.. అయ్యో పాపం పసిపిల్ల' అంటూ పాడి ఏడిపించింది మాధవి.

'అబ్బ.. ఊరుకోవే. నీ జోకులూ నువ్వూను ఆరోజు మా డాడీ అతనిని అసలు మాయింటికి తీసుకురమ్మన్నారు'

'ఎందుకు? చీవాట్లేయడానికా!' కంగారుగా అడిగింది లత.

'ఆయన చివాట్లేయడానికి రమ్మన్నా నేను వా లవర్‌ని పిలుచుకువెళతానా ఏం? అదేం కాదు..'

'మరి?'

'పెళ్ళి మాటలు మాట్లాడడానికి'

'అని నువ్వు అనుకుంటున్నావా తల్లి.. మీ నాన్న అసలే డబ్బు మనిషి అని నువ్వే మాకు



చాలాసార్లు చెప్పావు. పైగా మీతాత నీకు మరో అమెరికా సంబంధం చూసి వుంచారని కూడా నీవే అన్నావు. దాన్ని బట్టి చూస్తే..'

'ఆ చూస్తే'

'ఏముంది, యింకా మీ చదువులైనా పూర్తికానిదే పెళ్ళిమాటలకి రమ్మన్నారంటే, అదీ గొప్పింటి ఆలోచనాపరులు, పేదింటి అనాథుడిని రమ్మని ఆహ్వానించారంటే ఇందులో ఏదో తిరకాసు వుంటుంది. ఆలోచించుకో' హెచ్చరించింది మాధవి.

లత కూడా ఆమె మాటలకు వంతకలుపుతూ- 'అవునే సరసా. ఒకసారి ఆలోచించుకుని మరీ కార్తీక్‌ని మీ ఇంటికి తీసుకెళ్ళు. లేదంటే ఈ పెద్దలు ప్రేమకు విరుద్ధులు-ప్రేమ జంటలని విడదీయడమే కాని అర్థం చేసుకోరు. తీరా కార్తీక్ వచ్చాక గూండాలని పెట్టి వాళ్ళు తన్నిస్తే సినిమా మోడల్‌లో, అప్పుడు అతని గతేమిటి' అంది మాధవి అంటే-

'సినిమా మోడల్‌లో కొట్టించవచ్చు కానీ, సినిమా హీరోలా నలుగుర్ని ఒడిసి బయటపడడం, నిన్ను లాక్కుపోవడం సినిమాలోలా జరగదు కదా. ఇది సినిమా కాని బాహ్యప్రపంచం. అందుకే సరసా ఆలోచించి కానీ అసలు అతనిని చూపించకు-పరిచయం చేయకు' అంటూ లత అంది.

అంతా విని పకపకా నవ్వుతూ వెక్కిరింపుగా హేళనగా,గర్వంగా మొహం పెట్టి 'మీరు నా ఫ్రెండ్‌గా నాకు సలహానిస్తున్నారు-ఉపాయాలు చెబుతున్నారు. అంతవరకూ ఓ.కే. కానీ ఇలా పిరికితనం మారిపోయడం మాత్రం నాట్ ఓ.కే. ప్రేమకు విజయం తప్పదు-ప్రేమ గెలుస్తుంది-పెద్దలు కాదన్నా పారిపోయి పెళ్ళి చేసుకుంటాం. బట్ విడిపోము. థాంక్స్' అంది.

'హారిన్నా, ఏం ధైర్యమే. నీకు! ప్రేమకు ఈమాత్రం తెగింపు వుండాలి.. బెస్ట్ యూకెన్ ప్రొసీడ్..' అంటూ లత అంది.

'బట్..' అంటూ ఆగింది మాధవి.

'ఏంటే సంశయం?' అడిగింది సరస.

'అతనికి నీకున్నంత ధైర్యం సాహసం వున్నాయా? పెద్దలు కాదన్నా ఎదిరించగలడా? నిన్ను చేసుకోగలడా? అమ్మకూడో, దాన్ని కూడో-అవునే! మీ పెద్దలకి-ధనబలానికి, కండబలానికి భయపడితే?'

'నెవర్.. నెవర్, అతగాడు అలా చెయ్యడు. పిరికివాడు కాదు'

'అంతా మంచిగా జరిగితే ప్రేమకథలెందుకి విషాదకథలుగా మన ముందు నిలుస్తాయి' అంది మాధవి.

'ప్లీజ్.. ప్లీజ్ నన్ను డిసప్పాయింట్ చేయద్దు. నాలో పిరికితనం భయం కంగారు పెంచద్దు'

'అవి. నీలో రాకూడదనేదే నిన్ను మేము రెచ్చగొడుతున్నాం' అంటూ లత నచ్చచెప్పింది సరసకి మళ్ళీ.

సరస 'వెళ్దామా మరి, చాలాసేపు మాట్లాడుకున్నాం. ఇంట్లో వాళ్ళు నాకోసం ఎదురుచూస్తుంటారు' అంది ముగ్గురూ బయటకొచ్చారు.

సరస కారు స్టార్టు చేసింది.

లత, మాధవి తమ బైకులు స్టార్టు చేశారు.

ముగ్గురూ మూడు దారుల్లో పయనం సాగించారు. తమ బైకుల-కారు వాహనాల మీద సరస కారుని చాలా వేగంగా పోనిచ్చింది. ఆలోచనలతో, కంగారుతో, సంశయంతో ఇంటికి వెళ్ళి ఇప్పుడు తనేం చెప్పాలి అన్న సందిగ్ధతతో కారు ఎంత స్పీడుతో పోతోందో కూడా గమనించలేదు.

• • •

వేగంగా పోతున్నా కారుకి సడన్ బ్రేకులు పడక అలా దయ్యం సాగిపోతుంది. ఒక టర్నింగ్ పాయింట్ వచ్చే సరికి స్పీడ్ బ్రేక్ పడక, సరాసరి కారువచ్చి అదుపుతప్పి చెట్టుకు గుద్దుకుంది. ముందువైపున్న కారు గ్లాసెస్ అన్నీ బద్దలైనాయి. సరస తలకి బాగా గాయమై స్పృహతప్పి పడింది.

అప్పుడే అటుగా ఒక కారు వచ్చింది. అందులో శేఖర్, అరుణ వున్నారు. యాక్సిడెంట్ చూసి కారు ఆపారు. కిందికి దిగివచ్చి అక్కడ స్పృహలేక పడున్న సరసని చూసి..

'అయ్యోపాపం అమ్మాయి.. ఎవరి పిల్లో పాపం, దెబ్బలు తగిలి స్పృహ కోల్పోయింది' అనుకున్నారు. అరుణకి జాలేసి 'ఇంకా చూస్తారేమిటండీ. పాపం ఎవరో అయినింటి పిల్లలా వుంది. హాస్పిటల్‌కి తీసుకెళ్దాం. పదండి' అంది అరుణ.

'సరే పదా..' అంటూ ఆ దారిన వస్తున్న మరో ఇద్దరి సాయంతో ఆమెని తమ కారులోకి ఎక్కించి హాస్పిటల్‌కి తీసుకెళ్ళారు. అక్కడ డాక్టరు, మరో కరమ, మాట్లాడుకుంటున్నారు-శేఖర్‌ని, అక్కడి డాక్టర్-ముందు పేషెంట్‌ని చూడకుండానే-

'యాక్సిడెంట్ కేసంటే పోలీసు డిపార్ట్‌మెంట్‌కి సంబంధించినది. ఈ పోలీసుల గొడవలు మాకు వద్దు. ఈమెని సరాసరి గవర్నమెంట్ హాస్పిటల్‌కి తీసుకెళ్ళండి' అన్నాడు. 'తలకు గాయం తగిలి బాగా రక్తం పోతోంది. ఒక కాలు పనిచేయడం లేదు. వాచిపోయి వుంది కాలు. ఒక విధంగా పేషెంట్ సీరియస్ పొజిషన్‌లో వుంది. ఇప్పుడు ఒకచోట నుండి మరోచోటికి తిప్పాలంటే మేమూ దారిన పోయే వాళ్ళమే కానీ, ఆమెకు అయిన వాళ్ళంకాదు. కర్టసీతో తీసుకొచ్చాం. పోలీసుకేసు అవుతుందని మీరు తప్పించుకుంటే ఎలా?' అంటూ కాస్త కోపంగానే క్లాస్ తీసుకున్నాడు శేఖర్. అదివిన్న డాక్టర్ ఫ్రెండ్ విషయంకి వచ్చచెప్పాడు.

'సరే, పొజిషన్ చూసి చెప్తా పేషెంట్‌ని' అంటూ వచ్చి స్ట్రెచర్ మీద పడుకోపెట్ట తీసుకొచ్చిన పేషెంట్‌ని చూశాడు. వివరము ఆశ్చర్యపోయాడు! క్షణం పాటు నోటమాటరాలేదు. ఆ తర్వాత 'సరసా నువ్వమ్మా. ఏం జరిగింది చెల్లి' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుంటూ గబగబ ఆమెకు వైద్య ఏర్పాట్లు చూసాడతను. డాక్టర్ ఆమె తలకు కట్టు కట్టాడు. ఆమె కాలు ఫ్రాక్చర్ అయిందంటూ బ్యాండేజ్ కట్టాడు. ఆమెకు ఆ బాధలు తెలి



## కీరవాణి కి నేషనల్ అవార్డు

సీతారామయ్యగారి మనవరాలు, క్షణక్షణం, అల్లరి ప్రియుడు, పెళ్లి సందడి వంటి హిట్ సినిమాలకు మంచి సంగీతం ఇవ్వడం తో మంచిపేరు తెచ్చుకున్న కీరవాణి అన్నమయ్య చిత్రానికి చక్కని సంగీతం అందించినందుకు గాను 97 జాతీయ అవార్డు పొందారు. ఈ యేడు జాతీయ అవార్డు వచ్చిన ఏకైక తెలుగు సినిమా అన్నమయ్య కావడం విశేషం. ఎన్నో జనరంజక పాటలకు ట్యూన్ కట్టిన కీరవాణికి నేషనల్ అవార్డు రావడం తెలుగు వారికి ఆనందదాయకం.

## ప్రాణభయం

గుల్షన్ కుమార్ మర్డర్ తో బాలీవుడ్ లో మొదలైన భీతావహ వాతావరణం ఇంకా సర్దుకోలేదు. చాలామంది తారలకు బెదిరింపు లేఖలు, కాల్స్ వచ్చాయి. తాజాగా ఇటువంటి తారల జాబితా లో చేరింది గోవిందా. అతనికి ఈ మధ్య ఎవరో ఫోన్ చేసి బెదిరించడంతో నలుగురు పోలీసులను ప్రత్యేకంగా వెంటేసుకుని తిరుగుతున్నారు. ఇంతకు ముందు జనం తనను మీరు బాగున్నారా అని అడిగే వారట ఇప్పుడు బతికున్నారా అని అడుగుతున్నారని గోవిందా చెప్తున్నారు.





## రచయిత్రి పరిచయం

శ్రీమతి జి. రామలక్ష్మి పుట్టినది కాకినాడలో. పెరిగింది, చదివింది, స్థిరపడింది హైదరాబాద్‌లో. 1975 నుంచి రచనలు ఆరంభించి పలు వార, పక్ష, మాస పత్రికలకు వ్యాసాలు, కథలు, సీరియల్స్ అందించి, ఎన్నో సాహిత్య రచనలకు బహుమతులు అందుకున్నారు. జీవితాన్ని సాహిత్యసేవకే అంకితం చేయాలనుకున్న శ్రీమతి రామలక్ష్మి ఎం.ఏ. పట్టభద్రురాలు. 'మనోరంజని' వారి 'సాహిత్య రత్న' అవార్డు, 'చిల్డ్రన్స్ ఫిలింస్' వారి 'ఆల్ రౌండర్'(సాహిత్యంలో) అవార్డులను ఇటీవల అందుకున్నారు.

కుండా కొంచెం కొంచెం స్పృహ వస్తుందనగా మత్తు ఇంజక్షన్ ఇచ్చాడు. ఇదంతా వాళ్ళు అక్కడే వుండి చూస్తున్నారు. 'మేం వస్తాం డాక్టర్..' అన్నాడు శేఖర్.

'మానవత్వాన్ని మనుష్యుల్ని చూసి నేర్చుకోవాలి. మీరే కనుక చూసీ చూడక మనకెందుకులే అనుకుని వెళ్ళిపోతే-నా చెల్లెలు గతి ఏమయి వుండేదో. కాలు కూడా ఫ్రాక్చర్ అయింది. ఎనీవే థ్యాంక్స్‌టు లోత్ ఆఫ్ యూ' అన్నాడు (డాక్టర్‌కాబోయే) వినయ్.

'మధ్యలో వచ్చి చూసెడుతుంటే మీకేం అభ్యంతరం లేదు కదా.. ఎందుకంటే మాకు పిల్లలు లేరు. అనుకోకుండా ఈమెను చూసేసరికి మాలో ఆ ఆనందం, అనుభూతి, ఒకరకమైన గగుర్పాటు, వాత్సల్యం కలిగాయి' అంటూ కళ్ళ నీళ్ళు తుడుచుకున్నాడు శేఖర్.

డాక్టర్ 'ఫర్వాలేదు. వచ్చి చూడండి' అన్నాడు వినయ్‌కేసి చూస్తూ.

'నో, నో. అలాంటిదేం లేదు. మీరు ఆమెకి ప్రాణదాతలు. సరైన సమయంలో హాస్పిటల్‌కు చేర్చారు. ఆమెకు మత్తు ఇంజక్షన్ ఇచ్చాము కావాలనే.. ఎందుకంటే అది చిన్న తలనెప్పిని సయితం తట్టుకోలేని సున్నిత స్వభావురాలు' అన్నాడు చెల్లెలి వంక జాలిగా బాధగా చూస్తూ..

'అయితే రేపు వచ్చి పలకరిస్తాం.. ఓ.కె డాక్టర్..' అన్నాడు శేఖర్ వినయ్‌వంక చూస్తూ.

'వస్తాం డాక్టర్..' అంది అరుణ.

ఇద్దరూ బయటకు నడిచారు.

వినయ్ ఓ క్షణం పాటు అలా వారివే చూస్తుండిపోయాడు. మంచితనం ఇచ్చినా పిల్లల్ని ఇవ్వలేని భగవంతుడిని మనసులోనే తిట్టుకుంటూ.

తర్వాత ఇంటికి ఫోన్ చేశాడు.

అవతలినుంచి గోపాలరావు ఎత్తాడు.

'అమ్మా, మీరు, నాన్న అర్జంటుగా హాస్పిటల్‌కు రండి!' అన్నాడు అసలు విషయం దాచి అడ్రస్ చెప్పి-

'ఏం, ఎందుకు?' అవతలి గొంతు.

'వచ్చాక చెబుతాను..'

'అసలే పొద్దునవనగా వెళ్ళిన సరస ఇంకా ఇంటికి రాలేదని అమ్మానాన్న కంగారుపడుతున్నారు. అది వచ్చాక వస్తాములే..' అంటుంటే.

'కంగారు పడవలసిన పనేం లేదు. సరస ఇక్కడే వుంది. వెంటనే బయలుదేరి ముగ్గురూ రండి!' అంటూ ఫోను పెట్టేశాడు మరోసారి హాస్పిటల్ పేరు చెప్పి.

'ఎందుకు రమ్మంటున్నాడో. ఏవిషయం చెప్పడూ. సరస అక్కడే వుందంటున్నాడు. ఏం జరిగింది?' అనుకుంటూ గోపాలరావు వినయ్ ఫోన్ చేసిన విషయం,'సరస అక్కడే వుందట. కంగారు పడక్కర్లా-. పెళ్ళికొడుకు రానంటున్నాడేమో. అందుకే అది అన్నగార్ని చేరినట్టుంది' అంటూ చెప్పి బయటకొచ్చాడు. ఆ తర్వాతే-అఖిల్ సౌందర్యలు కూడా అతనిని అనుసరించారు. ముగ్గురూ కలిసి హాస్పిటల్‌కు బయలుదేరారు. అఖిల్ ఆదుర్దాతో కారు స్పీడు అందుకుంటుంటే, గోపాలరావు, సౌందర్య హెచ్చరిస్తున్నారు.

'అంత స్పీడు ఎందుకు? పది నిమిషాల్లో వెళ్ళేది పావుగంటకి చేరతాం అంతేకదా!' అంటూ

మొత్తానికి కారు హాస్పిటల్ ఆవరణకి చేరింది. ముగ్గురూ దిగి ఎంట్రన్స్‌వైపుకు నడుస్తున్నారు. వాళ్ళకు ఎదురొచ్చాడు వినయ్! సహజంగా ఖాళీ సమయంలో వినయ్ అక్కడే వుంటాడు! 'సరస ఏదీ' అడిగింది తల్లి.

'లోపలుంది-రండి' అంటూ నడిచాడు ఆమె వున్న రూమ్‌వైపుకి.

'ఇక్కడేం చేస్తోంది అది? అవతల అది రాలేదని మేము ఎంతో కంగారు పడిచస్తుంటే' అంటున్న తండ్రి మాటలకు అతను జవాబివ్వకుండా సరాసరి ఆమె పడుకున్న బెడ్ దగ్గరకు తీసుకెళ్లాడు.

అక్కడ ఆమెని ఆ స్థితిలో చూసి ముగ్గురూ బోరుమన్నారు.

'ఏం జరిగిందిరా?' అంటూ ఏడుస్తూ అడిగింది తల్లి.

'యాక్సిడెంట్ జరిగిందట. కాలేజీ నుంచి వస్తోంటే, ఇంకా నయం. సమయానికి నేను ఇక్కడే వున్నాను. మా వాడితో కబుర్లు చెబుతూ రోజూలాగే! ఈలోగా పాపం ఎవరో దంపతులు చూసి తీసుకొచ్చారు. తీరా చూస్తే సరస!' అన్నాడు బాధగా వినయ్.

'ఎవరు వాళ్ళ'

'ఏమో తెలీదు'

'పేరు, ఊరు, అడగక పోయావా? థాంక్సయినా చెప్పావా?' గోపాలరావు అన్నాడు.

'ఆ.. అదేం అడగలేదు. మైండ్ పనిచేయలేదు. కానీ వాళ్ళే మళ్ళీ వస్తామన్నారు చూడడానికి' అన్నాడు. మళ్ళీ 'ఏం కంగారు లేదు. తలకి గాయం తగ్గిపోతుంది. కానీ కాలే ఫ్రాక్చర్ అయింది. కాస్త తగ్గి నడవాలంటే టైం పడుతుంది. మత్తు ఇంజక్షన్ ఇచ్చారు. పొద్దున్న వరకు మంచినిద్రా, కాస్త నెప్పులు నయమవుతాయని' అన్నాడు.

సౌందర్య సరసపక్కనే కూర్చుని తలను మెల్లగా రాస్తూ ఏడుస్తోంది.


'పొద్దున్న మంచిగా వెళ్ళావు. నిన్ను ఇప్పుడు ఈ స్థితిలో చూస్తున్నాను. ఏం ఖర్మ చేశానో'

'అమ్మా.. దానికి మెలకువ వస్తే చాలా బాధ పడుతుంది. ఆ నెప్పులతో.. ప్లీజ్ దాన్ని టచ్ చెయ్యకు. నిద్రపోనీ. నిద్రలో కాస్త సర్దుకుంటాయి ఆ బాధలు' వినయ్ హెచ్చరించాడు తల్లిని.

అఖిల్ అలా చూస్తూ కూర్చున్నాడు బాధగా.

గోపాలరావుకి నోట మాట రావడం లేదు. అలాగే దుఃఖం దిగమింగుకుంటున్నాడు. తనలో తాను బాధతో!

— సశేషం


ఆంధ్రజ్యోతి
5 జూన్ '98
వెల: రూ. 7-
సచిత్రవారపత్రిక
★ గుమ్మడి రవీంద్రనాథ్
కొత్త సీరియల్ ప్రారంభం
విస్మృతి విలాసం
★ నేటి అవసరం
వికెట్లు కూల్చే స్పిన్నర్
★ విజయాల కింగ్

సీరియల్

8వ వారం

# మగాడా! నీకో నమస్కారం!!

## -జి.రామలక్ష్మి

తెల్లవార్లు ఎవరికి వారే మెలకువగానే ఉన్నారు నిద్రపట్టక. ఏ క్షణాన సరసకి మెలకువ వస్తుందోనని -వినయ్ నచ్చచెప్పాడు వాళ్ళకి ఎన్నోవిధాల.

"నేను చెల్లెల్ని చూసుకుంటాను. మీరెళ్ళి యింటిదగ్గర రెస్టుతీసుకోండి–తాతగారికీ, నాన్నకీ, అసలే ఆరోగ్యం మంచిదికాదు. దానికి తగ్గట్లు ఈ చలిలో నిద్రలేకుండా గడపటం ఆరోగ్యరీత్యా అంత మంచిదికాదు" అంటూ, కానీ, వెళ్ళనన్నారు వాళ్ళు.

అక్కడే పక్కన ఉండే మంచంమీద, బల్లల మీద చతికిలపడి కూర్చున్నారు. తెల్లవార్లూ సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తూనే వున్నారు డాక్టరు! బాగా బ్లడ్ పోవటంతో ఆమెకి నీరసం రాకుండా.

ఎలాగో అతికష్టంతో తెల్లవారిందనిపించింది ఒక్కొక్కరికీ ఆ ఘడియల్లో!

ఏడూ–ఎనిమిది గంటల సమయంలో సరసకి మెలకువ వచ్చింది. కళ్ళు తెరచి చూసింది. చుట్టూ–తాత, తండ్రి, అన్నయ్య, తల్లి ఉండటం చూసి–తన కదలలేని పరిస్థితిని చూసుకుని–

"నాకేమయింది? నేనెక్కడున్నాను? మీరంతా నాచుట్టూ మూగారెందుకు?" అంది, కాస్త మగతగా ఉంది, అన్నయ్య మెల్లగా అన్నీ చెప్తే–

"ఏం కంగారులేదు, త్వరగా తగ్గిపోతుందిలే..." అన్నాడు నచ్చజెప్తూ–

తల్లి ఆపేక్షగా తల రాసింది కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ–

"యింకానయం, ఆ దేవుడి దయవల్ల బ్రతికిబయటపడింది" అంటూ–

సరస అటూ ఇటూ కదలలేకపోయింది. తల భారంగా ఉంది. అందర్నీ చూస్తోంది. ఆమెకి మాట్లాడాలని వున్నా మాట్లాడితే తల అదురుతూ నెప్పనిపిస్తూ మాట్లాడకుండా గుడ్లనిండా నీరెట్టుకుంది.

"అమ్మా..." అంటూ మూలుగుతూ–

"ఏం పర్వాలేదు. కాస్త ఓపికపట్టి ఓర్చుకో... కాలు కదపకు" అన్నయ్య హెచ్చరించాడు చెల్లిని బుజ్జగిస్తూ–

"అమ్మా సరసా–ఎంతపని చేసుకువచ్చావే కాలేజీకి వెళ్ళివస్తూ" గోపాలరావు అన్నాడు.

"డాక్టరుగారూ పలకరించకండి–రెస్టు తీసుకుంటే త్వరగా నయమవుతుంది" అఖిల్ అన్నాడు.

పదీ పదకొండు గంటల వరకు అక్కడే కూర్చున్నారు వాళ్ళు. వినయ్ అన్నాడు వాళ్ళతో,

"నేను చూసుకుంటాను చెల్లిని....మీరింక వెళ్ళండి. స్నానం ముగించి భోజనాలు చేసి కాస్త రెస్టు తీసుకుని సాయంత్రానికి రండి.." అన్నాడు. డాక్టర్ అదేమాట చెప్పాడు వాళ్ళకి–

"మరి నువ్వో?" అడిగాడు తండ్రి

"పర్వాలేదు, నేనిక్కడే ఉంటాను ఏదోఒకటి తింటాను. తెల్లాయికేం అక్కర్లేదు–సెలైన్ ఎక్కిస్తున్నారుకదా! ఆహారం ఇవ్వకూడదు ఇప్పుడేమీ..." అంటూ వాళ్ళని బలవంతపెట్టి మరీ యింటికి పంపాడు.

వాళ్ళ కారు అటు వెళ్ళంగానే, వినయ్ వెనక్కి తిరిగి రాబోతుంటే, మరో కారు వచ్చి ఆగింది–అనుకోకుండా వినయ్ అటుచూసాడు, శేఖర్, అరుణలు దిగారు అందులోంచి. దిగుతూనే వినయ్‌ని చూసి–నవ్వుతూ–

"గుడ్‌మార్నింగ్ వినయ్! పేషెంట్, సారీ మీ చెల్లెలు ఎలా ఉంది ఇప్పుడు?" అడుగుతూ అతన్ని అనుసరించారు ఇద్దరూ–

"మెలకువ వచ్చిందా తనకి?" అరుణ అడిగింది.

"ఆ, మెలకువ వచ్చింది. Now she is o.k.....but pains ఉంటాయికదా! సలుపుతోంది వాటికి తట్టుకోలేక" అంటూ వాళ్ళతో సహా సరస మంచం వరకూ వచ్చాడు– సరస వాళ్ళని చూస్తోంది– వాళ్ళెవరో ఆమెకి తెలియదుకదా–వినయ్ చెప్పాడు జరిగిందంతా– ఆమె కృతజ్ఞతగా చూసింది వారి వైపు–

"పర్వాలేదులేమ్మా. నువ్వు మా అమ్మాయిలాంటి దానివి...." అంది అరుణ

"ఎలా ఉందమ్మా ఇప్పుడు?" అడిగాడు శేఖర్.

"పర్వాలేదు అంకుల్" అంది బాధలోనే నవ్వు తెచ్చుకుంటూ. వాళ్ళు మరో పదినిమిషాలు మాత్రమే కూర్చుని లేచారు "వస్తాం వినయ్" అంటూ–తాము తెచ్చిన ఫ్రూట్స్, కొబ్బరి బొండాలు అక్కడే ఓ బల్లమీద ఉంచుతూ–

"ఇవన్నీ ఎందుకండీ? మేము లేమా చూసుకో



టానికి?" వినయ్ అన్నాడు-

"ఆఫ్‌కోర్స్-మీరు లేరని కాదు, పేషెంట్ దగ్గ రికి వట్టిచేతులతో పోకూడదు-అందునా వరసని మా అమ్మాయిలా అనుకున్నామని కూడా మీకు చెప్తాంకదా" అంటూ నవ్వాడు శేఖర్- అరుణ "వెళ్దామా" అడిగింది శేఖర్ని

"వస్తామమ్మా...జాగ్రత్తగా ఉంటే ఈ బాధలు వచ్చేవి కావుకదా" అంటూ నవ్వి శేఖర్ కదిలాడు-

వెనకే అరుణ కూడా వెళ్ళింది. వెళ్తా వెళ్తా తలుపు దగ్గరగా వెళ్ళంగానే అరుణ తనవైపే చూస్తున్న వరసకి టాటా చెప్పింది నవ్వుతూ-తర్వాత, వాళ్ళ కారు అటు వెళ్ళింది. అప్పుడు గుర్తుకువచ్చింది వినయ్‌కి దాతగారు అన్నమాటలు-

"పేరు-ఊరు- వాళ్ళెవరో-ఎక్కడినుంచి వచ్చారో కనుక్కున్నావా" అన్న మాటలు!"

"అరెరే!...." అనుకున్నాడు తన మతిమరుపుకి-తిట్టుకుని తలమీద ఒక్కటేసుకుంటూ.

* * * *

వరస-కాలేజీకి ఎందుకు రాలేదో, ఒకవేళ కార్తీక్ అడ్రస్ తెలుసుకుని అక్కడికి వెళ్ళిందా, కార్తీక్‌ని కలిసిందా, ఇంటికి తీసుకువెళ్ళిందా, అక్కడేం జరిగి ఉంటుంది-అందుకా కాలేజీకి వంగవాసం పెట్టిందా ఈరోజు-ఇలా అనుకుంటూ ఆలోచిం చిన స్నేహితురాళ్ళిద్దరూ ఓ నిర్ణయానికొచ్చి-వరస యింటికి ఫోన్ చేశారు-వరస తండ్రి ఎత్తారు-

"వరస రాలేదేం అంకుల్ ఈరోజు?" అవతలి నుంచి లత అడిగింది-

జరిగింది చెప్పడమే కాక, ఇప్పుడు వరస ఎక్క డున్నదీ కూడా చెప్పారు. ఆ వార్త విని షాక్ తిన్న లత-విషయం మాధవికి చెప్పింది-ఇద్దరూ కంగారుగా గేటు ఇవతలకు వస్తుంటే రఘునాథ్ ఎదురొచ్చాడు.

"ఏంటీ, ఈరోజు త్రిమూర్తుల్లో ఒకరు మిస్స య్యారు, మీరెక్కడికో వెళ్తున్నారు? క్లాసులు లేవా? లేక క్లాసులు దుమ్మాకొట్టి ఉడాయించేస్తున్నారా?" అంటూ నవ్వుతూ గేలిచేస్తూ ప్రశ్నలవర్షం కురిపిస్తుంటే, మాధవి కోపంగా

"నీ ప్రశ్నల వర్షం ఆపుతావా?" అంది-

"అమ్మో అమ్మాయిగారికింత కోపం వచ్చిందా? నేనిప్పుడేం అన్నానని" అంటుంటే

"రఘునాథ్, జోకులు వేసుకునే సమయం కాదిది. అవతల మేము అర్జంటుగా హాస్పటల్‌కి వెళ్ళాలి?" అంటూ లత జరిగింది చెప్పి-హాస్పటల్ పేరు చెప్పి,

"ఈ వార్త కార్తీక్‌కి అందించు....మేము ముందు వెళ్తున్నాం, నీవు అతను అక్కడికి వచ్చేయండి" అంది కంగారుపడిపోతే-

"అరెరే, అలాగా,....ఎంతపని జరిగింది. మీరు వెళ్తుండండి. నేను ఇప్పుడే కార్తీక్ యింటికి వెళ్ళి ఈ సంగతి చెప్పి అతన్ని అక్కడికి తీసుకువస్తాను-ప్రియుడ్ని చూసిన ఆనందంలో-కొంతెమయినా బాధతగ్గించుకుంటుంది వరస" అంటూ అతను బైకు స్టార్ట్‌చేసి రయ్యిన దూసుకుపోయాడు రోడ్డు మీదకు-

లత-మాధవి తమ బైకులమీద స్టార్టయ్యారు వెన్వెంటనే. జరిగినది విన్నాక తమకీ బుద్ధివచ్చి-మెల్లగా బైకులను పోనిచ్చారు మనసులో వరసని చూడాలన్న కంగారు, టెన్షన్ ఉన్నా...

మరి కాస్సేపటికి హాస్పటల్ చేరారు-లతనీ మాధవినీ చూసేసరికి వరసకి ఏడుపువచ్చింది-వాళ్ళు ఆమెని ఆప్యాయంగా పలకరించారు. ఓదార్చారు. త్వరగా తగ్గిపోతాయిలే ఈ దెబ్బలు అంటూ నచ్చచెప్పారు. మాధవి ఊరికే మాట్లాడిస్తుంటే లత ఆమెని హెచ్చరించింది.

"వద్దే-దాన్ని ఎక్కువగా మాట్లాడనీయద్దు-కాస్త రెస్టు తీసుకోనీ, మనం అలా వెళ్ళి కూర్చుందాం, ఈలోగా వాళ్ళూ వస్తారు!" అంటూంటే

"ఎవరే?" అడిగింది వరస-

"చూస్తావుగా...కంగారెందుకు? అందాకా రెస్టు తీసుకో" అంటూ లత అంటూంటే-

"కార్తీక్ విషయం ఏమయినా తెలిసిందా? జ్వరం తగ్గిందా? కాలేజీకి వచ్చాడా? కనిపించాడా? అత నికీ ఈ విషయం తెలిసిందా?" అంటూ వరస నీరసంగా మాట్లాడుతుంటే వినయ్ నవ్వి-

"ఏమండీ లతగారూ, మా చెల్లెలికి యాక్సిడెంట యింది దాని కేర్‌లెస్ వల్ల...అందరూ చూడటానికి రండి అంటూ ఓ బ్యానర్ తయారుచేసి మీ కాలేజీ గేట్‌కి అటూ ఇటూ తగల్చలేకపోయారా?" అన్నాడు- అతని మాటలకి లత, మాధవికే కాక, వరసకీ నవ్వు వచ్చింది.

"పో అన్నయ్యా..." అంది బాధగా తలరాసుకుంటూ,

"ఆమె చెప్పమంటున్నదీ-చెప్పలేదా, అని అడిగేది ఎవరికో కాదు వినయ్‌గారూ...." అంటూ మాధవి ఏదో చెప్పబోతోంటే వరస కళ్ళెర్రచేసింది-

"వద్దు చెప్పద్దు.." అన్నట్టుగా-మాధవి ఊరుకుంది వినయ్‌కి ఏం అర్థంకాక, అటూ ఇటూ చూసాడు, వాళ్ళనీ వాళ్ళ పోజులని చూస్తూ తనలోతానే నవ్వుకున్నాడు!

మరి కాసేపట్లో రఘునాథ్ వచ్చాడు కార్తీక్‌తో కలసి-వస్తూనే కార్తీక్ కంగారుగా-


"ఎలావుంది వరసా? అసలిలా జరిగింది ఇంత ఘోరం-అయినా జాగ్రత్తగా నడపవు కారుని, కూర్చున్నావంటే చాలు స్పీడందుకుంటావు పెద్ద మగరాయుడిలాగ....." అన్నాడు, చుట్టూ ఉన్న జనాన్ని కూడా చూడకుండా పట్టించుకోకుండా-

వినయ్ అతని మాటలు విని షాక్ తిన్నాడు.

ఎందుకంటే-ఓ మనిషి మీద ఓ మనిషికి ఎంతో అథారిటీ ఉంటేనే కానీ అలా హొరవగా మాట్లాడ లేరు. ఆ అథారిటీ ఎవ్వరుంటుంది? తల్లో-తండ్రో, అన్నో-తమ్ముడో, భర్తో-ప్రేమికుడో, అయితే తప్ప అలా మాట్లాడలేరు. మరి వస్తూనే ఇతను ఇంత కంగారుగా బాధపడిపోతూ గదమాయిస్తూ మరీ మాట్లాడుతున్నాడంటే..." అమ్మ-వరసా, అమా యకంగా ఉంటూ ఎంతపనిచేసావ్? ప్రేమలో పడ్డావన్నమాట!" అని మనసులో అనుకున్నాడు-

"ఎలాఉంది వరసగారూ? ఈ సంగతి చెప్పగానే 103 టెంపరేచర్‌తో బాధపడ్తూ కూడా కార్తీక్ షాక్‌తిని క్షణం ఆలస్యం చేయకుండా పరుగుతో వచ్చాడు..." అంటూ కార్తీక్ భుజంమీద తడుతూ అన్నాడు రఘునాథ్-





# శృంగారం గురించి మాట్లాడితే తప్పేందంటా?



గ్లామర్‌తారగా యువత రాష్ట్ర ఉర్రూతలూగించిన ఇంద్రజ శృంగారం గురించి మాట్లాడితే తప్పేముందని ప్రశ్నిస్తోంది. జీవితంలో ఆహారం తర్వాత శృంగారం అనేది అత్యంత ప్రధానమైనది. అటువంటి దాని గురించి మాట్లాడుకోవడానికి కొందరు సిగ్గుపడతారని ఆశ్చర్యాన్ని వ్యక్తపరుస్తోంది ఇంద్రజ. స్కూళ్లల్లో సెక్స్ ఎడ్యుకేషన్ వుండాలని గట్టిగా కోరుతున్న రోజులివి. శృంగారానికి హద్దులనే వారిలో నేను మొదట వుంటాను. కానీ మాట్లాడటానికి శృంగారం టాపిక్ కారాదంటే నాకు భలే ఆశ్చర్యం వేస్తుందని అంటోంది ఇంద్రజ. అయితే సంప్రదాయ పరదా మాటునే శృంగారం వుండాలని కోరుకుంటుంది.

నరస నవ్వింది సమాధానంగా-

ఆమెకి మాట్లాడాలని ఉన్నా మాట్లాడలేకపోతోంది. డాక్టర్ వచ్చాడు-ఆమెకి ఇంజక్షన్ యిచ్చి రెస్ట్ తీసుకోమని చెప్పి వెళ్ళాడు-

నరస మెల్లగా "కార్తీక్ ఇతను మా అన్నయ్య" అంది, నీరసంగా కార్తీక్ వినయ్‌కి షేకెండ్ యిచ్చినా ఆశ్చర్యం నుంచి, కంగారు నుంచి తేరుకోలేకపోయాడు-

* * * *

ఒక్క క్షణం ఆలోచించాడు. తనేమయినా త్వరపడి కంగారుపడి నరసతో అనవసరంగా మాట్లాడానా? బయటపడ్డానా? అని

తను అన్న మాటలు మళ్ళీ మళ్ళీ నెమరు వేసుకున్నాడు. అతనికి తన మాటలలో తప్పు కనిపించలేదు. ఆవేదన తప్ప-

చిరునవ్వు నవ్వి -

"నేను, రఘు, మీ చెల్లెలి సీనియర్స్‌ము..... కాలేజీలో పరిచయం, మంచి స్నేహం, అంతే, అంతే....." అంటూ తనకు తానే సంజాయిషీ చెప్పుకుంటున్నట్లుగా అంటూంటే వినయ్ నవ్వి -

"నాకంతా అర్థమయింది. మీరేం కంగారుపడక్కర్లేదు. మీరు ఫ్రెండ్స్ కాదు. లవర్స్ కూడా అని! ఎలా అంటారా, రఘు పలకరింపుకి మీ పరామర్శకీ తేడా లేదా.....సో ఐ నో వాట్ ఈజ్ వాట్...డోంట్ వర్రీ ఇదంతా మామూలే.....మా చెల్లాయికి ఏది యిష్టమో అదే నాకూ యిష్టం ప్రియం - యూ కెన్ ప్రొసీడ్ బెస్టాఫ్ లక్... ...." అంటూంటే నరసకి నోటమాట పెగల్లేదు. కార్తీక్‌కి ఆశ్చర్యం వేసింది.

లత, మాధవి, రఘు వాళ్ళిద్దరినీ విష్ చేశారు.

"ఇంకేం నరసా, కార్తీక్...కంగ్రాట్స్ .......ఒక వైపు నుంచి అసలైన క్యాండేట్ నుంచి గ్రీన్ సిగ్నల్ సపోర్ట్ వచ్చేసింది. మిగతాది అయనే చూసుకుంటాడు. పెద్దలను ఎలా ఒప్పించాలో అది" అన్నాడు రఘువాళ్ ఆనందంగా వినయ్‌కి షేక్ హ్యాండ్ యిచ్చిమరీ.

నరస కళ్లలో ఆనందం, తృప్తి కనిపించింది వినయ్‌కి. ఆప్యాయంగా చెల్లెలి తల నిమిరాడు. అంతలో డాక్టరు నుంచి అతనికి కబురు వచ్చింది.

వినయ్ కిరణ్ రూమ్‌లోకి వచ్చాడు.

"ఒకేయ్ వినయ్. మీ చెల్లెలికి దెబ్బ కావాలిరా....ఆమెని ఊరికే మాట్లాడనిస్తూ డిస్టర్బ్ చేస్తే నొప్పులు తగ్గవు. అందుకే నవ్వి మత్తు ఇంజెక్షన్ ఇచ్చి వచ్చాను ఇప్పుడు - అయినా ఆమెకి కునుకు రావటంలేదు. ఆశ్చర్యంగా ఉంది......"

అంటూంటే వినయ్ నవ్వి

"ఫ్రెండ్ కదా! సంగతి వినంగానే పరామర్శకి రారా ఏం? అదీకాకుండా, కొంత గాయాల మీద ధ్యాస తగ్గి, ఆలోచన వేళ్ల మీద మళ్ళుతుందనే నేను ఊరుకున్నా. అయినా ఆమెని రెస్టు తీసుకోమని, నేను వాళ్లని బయటికి తీసుకెళ్తాను, సరేనా?"అన్నాడు.

"ఒకే...నేను చెప్పేది తన కోసమేరా....."

"డోంట్ వర్రీ.....యింక డిస్టర్బెన్స్ రాకుండా చూస్తాగా" అంటూ బయటికి నడిచాడు.

వినయ్, కిరణ్‌లు బెస్ట్ ఫ్రెండ్స్ - ప్రీతి క్లాస్‌మేట్ కిరణ్ - వినయ్ ప్రీతికి జూనియర్ -పైగా కావల్సిన మనిషి, ఆ విధంగా సీనియర్స్ జూనియర్స్‌కి పరిచయం, మంచి స్నేహం, అభిమానం కలిసింది.

డిస్పెన్సరీలు ఎవరికి వారు పెట్టుకున్నాటు, బిజీ అయి, ఎవరి హడావిడిలో వారుంటున్నారు కిరణ్, ప్రీతిలు.

వినయ్ మాత్రం ఎక్కువ సమయం తనకు ఖాళీగా ఉన్నప్పుడల్లా కిరణ్ దగ్గరకే వచ్చి, అతనికి సహకరించటమే కాక ప్రాక్టికల్‌గా కూడా తను ఓ కాబోయే డాక్టరుగా ప్రాక్టీసు ఉంటుందని, మందులు, రోగుల విషయంలో కలగ చేసుకుంటుంటాడు.

అతనికి తన డాక్టరేట్ చదువు పూర్తయ్యాక - జనరల్ హాస్పటల్ ఓపెన్ చేసి, డబ్బు సంపాదన కోసమే కాక, రోగుల సేవలో ఉచిత వైద్యం అందించాలన్న కోరిక చాలా బలంగా ఉంది. అందువల్ల ముందుగానే ప్రాక్టికల్ వర్క్‌ని కిరణ్ దగ్గర నేర్చుకుంటూ ఇక్కడే ఉంటూంటాడు.

ఒకందుకు అలా ఉండటం, అతని ఆశయం మంచి దయినందుకేనేమో నరసని వాళ్లెవరో తెలీకుండానే చేర్చాల్సిన చోటుకే చేర్చారు. ఇక్కడ తను లేకున్నా కిరణ్‌కి ఈమె తన చెల్లెలని తెలవదాయె! అంతా యాదృచ్ఛికంగా జరిగి పోయింది. థ్యాంక్స్ టు దట్ హోల్డ్ కవర్......" అని అనుకుంటూ.

కార్తీక్ వాళ్లు ఎదురొస్తే - ఆశ్చర్యంగా,

"ఏం వచ్చేస్తున్నారేం? చెల్లాయిని వదిలేసి?" అడిగాడు.

"ఆమె నిద్దరలో ఉంది. మత్తు ఇంజెక్షన్ యిచ్చినట్లున్నారు, మాట్లాడుతూ మాట్లాడుతూ నిద్రపోయింది....." అన్నాడు కార్తీక్.

"సరేలెండి, రండి, అక్కడ కూర్చుందాం? లత గారు మీరూ రండి" అన్నాడు.

అంతా అక్కడ ఉన్న ఓ క్యాంటీన్‌ని చేరారు. వినయ్ వాళ్లు వద్దంటున్నా వినకుండా అందరికీ తలో టీ యిప్పించాడు.

కాసేపు ఉండి వాళ్లు వెళ్లిపోయారు.

వినయ్ లోపలికొచ్చాడు. వస్తుంటే నర్సు ఎదురొచ్చి -

"సార్ మీకు ఫోన్" అంది. వినయ్ ఫోన్ అందుకున్నాడు.

"వినయ్ చెల్లెలికెలా ఉంది?" తండ్రి అడిగాడు.

"నిద్రపోతోంది"

"మేం వస్తున్నాం. మీ అమ్మ గోల చేస్తోంది. అది అక్కడ అలా బాధగా ఉంటే తీరిగ్గా మనం ఇంట్లో కూర్చుందామా అంటూ, అందుకే బయలు దేరుతున్నాం".

"మీయిష్టం, కానీ నరస యిప్పుడు మాట్లాడలేదు. పడుకుంది. నేను కూడా ఇక్కడ క్యాంటీన్‌లో ఏదో ఒకటి తిని దాని దగ్గరే కాపలాగా ఉంటాను. మీరు కాస్త ఆగి రావచ్చుగా" అంటూంటే ఫోన్ తల్లి అవతలి నుంచి లాక్కుని

"అలా అనకు వినయ్, మీ నాన్న రావటానికి అసలు బద్ధకిస్తారు. ఆయన వచ్చినా రాకున్నా నేను వస్తున్నా" అంటూ పెట్టేసింది రిసీవర్‌ని.

మరో అరగంటలో ముగ్గురూ ప్రత్యక్షమయ్యారు.

తల్లి తెచ్చిన క్యారేజ్ చూసి,

"ఇదేంటమ్మా?" అడిగాడు వినయ్.

"నీకిరా క్యారేజ్ తెచ్చా.....ఇక్కడ అవీ ఇవీ తిని గడపాల్సిన ఖర్మ నీకేంటి? అందుకని భోజనం పట్టుకొచ్చా -" అంటూ వినయ్ వద్దన్నా వినకుండా పెట్టింది.

— సశేషం


ఆంధ్రజ్యోతి
12,జూన్'98
వెల.రూ.7
సచిత్ర వారపత్రిక
★ యువ క్రికెటర్ల రాకతో నవచైతన్యం
★ తారలు - కారులు
★ మంచి క్యాష్ ఎంచుకోండి
★ మీదైన జీవనశైలిని అలవరుచుకోండి

# మగాడా! నీకో నమస్కారం!!

- జి.రామలక్ష్మి

అతను తినడం పూర్తి చేసాడు.

తర్వాత ఎవరెవరో తెలిసిన వాళ్లంతా వస్తూ సరసని చూసి పలకరించి వెళ్తున్నారు.

కాస్త చీకటి పడే వరకూ అఖిల్ ఉండి వెళ్లాడు. సౌందర్య, గోపాలరావు అక్కడే ఉండిపోయారు.

అఖిల్ ఎక్కడా ఉండడు, ఉండలేడు. అతనికి ఏ విషయంలోనూ ఓర్పు, రాజీపడటం, అడ్జస్ట్ అవటం అలవాటు లేదు. ఏమనిషినీ నమ్మడు.

ఎవరి మీద గురి కుదరదు. తన కళ్ల ముందు ఎప్పుడు ధనరాశులే కనిపిస్తుంటాయి. అవి ఎవరిని చూస్తున్నా దోచుకుపోటానికో , కుట్రలు పన్నటానికో, దొంగలుగానో, మోసంగానో ఏ మనిషిని చూసినా వారిలో అవే కనిపిస్తాయి తప్ప - మంచి 'మానవత్వం, ప్రేమ, అభిమానం, జాలి, ఇవేం ఎవరిలోనూ అతను చూడలేదు. అసలు అవి ఉంటాయనే అతను నమ్మడు. ఇందులో ఏవి ఉన్నా ఉన్నాయనుకున్నా అవన్నీ కూడా కేవలం డబ్బుకోసమే పన్నే వలలాంటివి అనుకుంటాడు. అనుకోవటమేమిటి అతని గట్టి నిర్ణయం అదే!

కన్నబిడ్డకే యాక్సిడెంట్ దెబ్బలతో కట్లతో ఆమె అక్కడ బాధపడుతున్నా మామగారు, భార్యా పత్తిడితో ఆ కాస్సేపయినా వచ్చాడే కానీ. కన్నప్రేమ పుట్టినది మాత్రం కాదు. అందుకే హాస్పటల్ సీన్ వాతావరణం అతనికి అసహ్యం అనిపించినా తప్పనిసరై వచ్చి కాస్సేపు ఉండి వెళ్లిపోయాడు.

"ఎలాఉంది పాప్ అమ్మాయికి?" అంటూ లోపలికి వస్తూనే పలకరించిన వేణుని - అతని వెనకే వచ్చిన సుమని చూస్తూ గోపాలరావు ఆశ్చర్యపోయాడు.

"మీకెలా తెలిసింది ఈ విషయం?" అడిగాడు సందిగ్ధంగా.

"ఇంటికి ఫోన్ చేశాను......పాత రాలుగా మన బిల్డింగ్‌ల కాగితాలు కొన్ని నా దగ్గర ఉండిపోతే అవి తీసుకొచ్చి యిచ్చేద్దామని - తీరా మీ నౌకరు ఎత్తి విషయం హాస్పటల్ పేరు చెప్పాడు. నేను బయలుదేరుతుంటే మా మిసెస్ కూడా వస్తానంది. ఏమిటో ఎవరి పిల్లల అయినా మా సొంత పిల్లల్లా అనుకోవటం, అపేక్ష చూపటం, బాధపడిపోవటం మా యిద్దరికీ అదో వీక్‌నెస్..... మన సరసని కూడా మా అమ్మాయిలాగానే అనుకుంటాం. అందుకే విషయం వినగానే ఇద్దరం బయలుదేరి వచ్చేశాం....." అంటూంటే.

"మీ అభిమానం, ఆప్యాయతలకి నా నోటమాట రావటల్లేదయ్యా....మా అల్లుడి హయాం వచ్చాక ఓ మంచి సపోర్టింగ్ ఇంజనీర్‌గా నీవు నాకు దూరం అయ్యావు. కాదు, కాదు, నేనే నిన్ను అతని చెప్పుడేతల్లో పడి దూరం చేసుకున్నాను" అంటూ ఓ క్షణం ఆగి కళ్లు తుడుచుకుని

"అయినా , నీ ఆప్యాయత, అభిమానం నా మీద యింకా చావలేదు సరికదా, నా కుటుంబంపై కూడా పెంచుకున్నావు" అంటూంటే

"రండి యిలా కూర్చోండి...." అంది సౌందర్య.

తర్వాత కాస్సేపటికి సరసకి తెలివి వచ్చింది. అందరినీ చూసింది. నవ్వింది. పలకరించింది.

"నేను గుర్తున్నానామ్మా?" అడిగాడు వేణు.

"అదేంటి అంకుల్. ఎలా మర్చిపోతాను..... మీరు మా ఇంటికి వచ్చారు ఒకసారి. అప్పుడప్పుడు పార్టీలో కూడా కలిశాం" అంది.

"కాస్త నయంగా ఉందామ్మా?" సుమ అడిగింది.

"ఊ.కాస్త నొప్పులు కూడా తగ్గాయి. నిన్నటికి ఇవాల్టికి " అంది సరస.

గోపాలరావు వినయ్‌ని కూడా పరిచయం చేశారు.

"నా మనవడు, కాబోయే డాక్టరు" అంటూ

కాస్సేపు అవీ ఇవీ మాట్లాడుకున్నాక వాళ్లు వెళ్లిపోయారు. రాత్రి పదీ పదిన్నర వరకు ఉండి, గోపాలరావు, తల్లి బలవంతం మీద వినయ్ ఇంటికి వెళ్లారు. సరస పడుకోగా చూసి సౌందర్యా పడుకుంది ఓ బల్లమీద.

* * * * * *

భోజనం చేసి పడుకుందామనుకుంటున్న సమయంలో ఫోన్ రింగయింది.

"తియ్యనా, వద్దా?" అన్న ఆలోచనతోనే ఫోన్



తీసింది ప్రతిమ.

"హల్లో......" అవతలి గొంతు విని-

"ఛీ....." అనుకుంటూ పెట్టేసింది.

మళ్లీ ఫోన్ రింగయింది.

అలా మళ్లీ మళ్లీ ఆగి ఆగి ఫోన్ రింగవుతూనే వుంది.

ఈసారి విసుగ్గా ఎత్తింది.

"హలో......ప్లీజ్ ......" అంటూ అవతలి గొంతు ఇంకా ఏదో అనబోతోంటే

"ఎవరనుకునో ఈ ప్లీజ్‌లు!" అని విసుక్కుంటూ రిసీవర్‌ని ఈసారి కింద పెట్టేసింది.

అదంతా చూస్తున్న శారద ఆమె రిసీవర్ కింద పెట్టేయడంతో తల దించుకుని వెళ్లిపోయింది.

ప్రతిమ లైట్లార్పి వచ్చి పడుకుందే కాని నిద్దర పట్టక అటూ ఇటూ పక్క మీద దొర్లింది. ఎంత అదుపులో పెడ్తున్నా మనసు ఆలోచనలు వెనక్కి పరుగెడుతూంటే, అవి అదుపులో ఉండాలని లేచి వెళ్లి ఓ పిల్ మింగి వచ్చి పడుకుని కాస్సేపట్లో నిద్రలోకి జారిపోయింది.

* * * * * *

ఆ రోజు ఉదయం కార్తీక్ అపోలో కొచ్చాడు తన క్లోజ్ ఫ్రెండ్ తండ్రి హార్టెటాక్ వచ్చి అక్కడ జాయిన్ అయ్యాడని తెలిసి, అప్పుడే కిరణ్ ఎదురొచ్చాడు. అంతకు ముందే నరనకి ట్రీట్ చేస్తున్న డాక్టరుగా అతనికి పరిచయం ఉండటం మూలంగా-

"హల్లో డాక్టర్ ......గుడ్ మార్నింగ్ !" అన్నాడు.

పైకి 'హలో'అన్నా ఎక్కడ చూసావా , ఎవరా, అన్నట్లుగా మొఖం పెట్టేసరికి కార్తీక్ అది గమనించి.

"నేను డాక్టర్...వినయ్ చెల్లెలు నరనని మీ హాస్పిటల్‌లోనే కదా! జాయిన్ చేసింది. నేను ఆమెని చూడటానికి వచ్చినప్పుడు మీరు కలిసారు....."

"ఆ, ఆ, గుర్తుకొచ్చింది, మీరు మిస్టర్ కార్తీక్, ఆమె ఫ్రెండ్" అంటూంటే

"అవును డాక్టర్ ....." అని "మీరు ఇక్కడ " అడిగాడు

"ఓ ఫ్రెండుని కలవటానికి వచ్చాను....."

"కలిసారా"

"ఆ, ఆ, అందుకే వెళ్తున్నాను. మీ హాస్పిటల్‌కి మళ్లీ ......ఓకే......" అంటూ వెళ్లిపోయాడు.

కార్తీక్ తను చూడవలిసిన ఫ్రెండు తండ్రిని చూసాడు. పలకరించాడు. కాస్సేపు తన ఫ్రెండుతో మాట్లాడాడు.

"ఇక్కడ ఏ డాక్టర్ ఇన్‌చార్జ్?" అడిగాడు ఫ్రెండుని.

"మిస్ ప్రీతి అని, చాలా మంచి డాక్టరు. ఓర్పు, నేర్పుతో పాటు మాంచి హస్తవాసి కూడా ఉంది. అదిదే కాకుండా తన ఫ్రెండు డాక్టరు కిరణ్ అని అతన్ని కూడా పిలిపిస్తూ నాన్నగారి పట్ల చాలా శ్రద్ధ తీసుకుంటోంది" అని చెప్తూంటే పైకి మాత్రం



ఈ మధ్య రోజుదాని కొత్తది ట్రీలో ఏ కార్యక్రమంలో చూసినా సినీ నటి, రాజ్యసభ సభ్యురాలు షబానా అజ్మీ ప్రత్యక్షమవుతోంది. అది సెమినారైనా కావొచ్చు. లేదా ఫన్, ఫేషన్‌షోస్ అయినా కావొచ్చు, లేదా ఎయిడ్స్ రోగుల సహాయార్థం లివర్ గెరె నిర్వహించే ప్రద ర్శనలైనా కావొచ్చు. ఆమె పక్షపాతం లేకుండా ప్రత్యక్షమవుతోంది

"అలాగా!" అన్నా మనసులో మాత్రం "అయితే డాక్టరు కిరణ్ కల్పుకుందామని వచ్చిన ఫ్రెండు ఈవిడే అన్నమాట.....హో......" అని ఒక క్షణం పాటు బుర్రలో పాదు ఆలోచన మెదిలినా

"ఛా, ఇదేం ఆలోచన నాకు......ఆ ఇద్దరు ప్రొఫెషనల్స్ ......ఫ్రెండ్స్‌ని చెప్తున్నాడు కదా!, అంతలోనే నా మనసు లింకు కలిపేస్తోందా...ఎందుకు కల పడు, నేనలాంటి పనే చేసాను కదా! నరనతో, అందుకనే నా కంటికి, నా మనసుకీ అందరూ ప్రేమికుల్లాగానూ, ప్రేమ జంటలుగానే కనిపిస్తున్నా రాయె. ఏది ఏమైనా ప్రేమ చాలా గొప్పది. ప్రేమ చాలా తీయనైనది - "ప్రేమ జిందాబాద్" అని మనసులో అనుకుంటూ చిన్నగా నవ్వుకుంటూంటే - ఫ్రెండు అడిగాడు

"ఏమిటిరా నీలో నీవే నవ్వుకుంటున్నావు? తీక్షమైన ఆలోచనలోనూ పడ్డావు - మిస్సయ్యావా?"

"ఏమిటి?"

"మనసు!"

"ఛీ పోరా!"

"అబ్బ చెప్పరా....యాంక్సైటీగా ఉంది......."

"ఊ......"

"ఎవరా అదృష్టవంతురాలు?"

"నరన, అని నా జూనియర్.....మా కాలేజిలోనే చదువుతోంది"

"డీప్ లవ్వా?"

"ఊ......"

"బెస్టలఫ్ లకీరా!"

"థ్యాంక్యూ......థ్యాంక్యూరా......" అంటూంటే డాక్టర్ వచ్చింది. పేషెంట్‌ని చూసింది.

"నో ప్రాబ్లెమ్, నా కండీషన్ ఈజ్ ఓ.కే...బట్ మీరు ఇక్కడ కాకుండా మీ బాతాకానీ బయటకెళ్లి కొడ్తే బాగుంటుందేమో" అంది నవ్వుతూ

"అలాగే డాక్టర్" అని

"డాక్టర్ " అంటూ ఆమె వెళ్తూంటే పిలిచాడు.

"ఎస్..." ఏమిటి అన్నట్లుగా చూసింది. వెనక్కి తిరిగి -

"ఇతను మా బెస్ట్ ఫ్రెండు. కార్తీక్ అని ఇంజనీర్ చదువుతున్నాడు"

"అలాగా........గ్లాడ్ టు మీట్ యూ......" అంది నవ్వుతూ -

అతను నమస్కరించాడు.

ఆమె ప్రతి నమస్కారం చేసి కదిలింది.

"అబ్బ మనిషి ఎంత అందంగా ఉందో , మాట అంత తియ్యగా ఉంది" అన్నాడు కార్తీక్.

"అంతకంటే విలువైనది హస్తవాసి.....ఎలాగంటావా? ఇక అయిపోయిందనుకుని ఆఖరి దశలో తీసుకొచ్చిన నాన్నగారిని ఊపిరి నిల్పి కాపాడింది ఆవిడే! రాత్రంతా క్షణం తీరుబడి లేక విశ్రాంతి తీసుకోకా, బాగా శ్రమించి, మొత్తానికి నాన్న ప్రాణం కాపాడింది. నిన్నా, ఇవ్వాళ ఆమె ఫ్రెండు సహాయం తీసుకుని పూర్తి కండీషన్‌కి తెప్పించింది. అతను కూడ చాల మంచి డాక్టరు. వైద్యంకోసం, రోగుల కోసం సేవ అందించటం కోసం వాళ్లు పూర్తి తమ సమయాన్నే కేటాయిస్తున్న ఆదర్శ మూర్తులు. ప్రీతి తల్లిగారు కూడా బాగా పేరు మోసిన డాక్టరు" అంటూంటే మధ్యలో అందుకుని

"డాక్టరు ప్రతిమ గారా?"

"అవును నీకు తెలుసా?"

"పేరుమోసిన డాక్టరు, అసలావే ఈ ట్విన్ సిటీస్‌లో బాగా సంపాదించింది, బాగా గుర్తింపు పొందింది ఇంకెవరూ లేరు డాక్టర్లలో ఆవిడే కదా!...... ......నే పేరు చెప్పగలిగాను - అయితే ప్రీతిగారు ఆవిడ కూతురే అన్నమాట" అంటూంటే

"అన్నమాట ఏంటి ఉన్నమాటే......." కార్తీక్ ఫ్రెండ్ నవ్వాడు.

"అందుకే వైద్యంలో, సిన్సియారిటీలో, ప్రొఫెషన్ పట్ల అంత శ్రద్ధ, ఓర్పు నేర్పు వచ్చాయి! తల్లి అడుగుజాడలే కదా అవి!

తల్లి అడుగుజాడల్ని అంతవరకే అనుకరిస్తే పర్వాలేదు - కానీ జీవితం విషయంలో ఎవరి అభిప్రాయం వారికి ఉండాలన్నదే నా ఉద్దేశ్యం!" అంటూంటే

"అంటే?" అర్థంకాక అడిగాడు.

"మరోసారి చెప్తానులే. ఇతరుల జీవితాల వృత్తాలను చెరిచి చదివి మంచిచెడ్డలు వల్లించేటంతటి

వయసు, అనుభవం, ఓపికా మనకు లేవురా...... నీ కీ టాపిక్‌కి ఫుల్‌స్టాప్....." అన్నాడు.

కార్తీక్ వినాడుపడి –

"ఏదెప్పుడూ ఇంతే, ఏ విషయాన్ని పూర్తిగా చెప్పరు. మొదలు పెడతారు. యాంక్సైటీ కలిగిస్తారు. పోనీ పూర్తి చేస్తారా ఆ విషయం అంటే పూర్తి చెయ్యరు. మధ్యలో సస్పెన్స్ పెట్టి ఆపేస్తారు. మళ్లీ మళ్లీ కలవాలి. ఇన్‌స్టాల్‌మెంట్స్ మీద వినాలి అక్కడ వివరాలని, విషయాలని" అంటూ గొణుక్కున్నాడు.

అతని వినుగు, గొణుగుడు అతడికి తెలుసు. అందుకే ఖుషీగా నవ్వుకున్నాడు కార్తీక్ ఫ్రెండు – ఇది అప్పుడప్పుడు ఇద్దరి మధ్య జరిగే భాగోతమే.

"వస్తావురా......వరదని చూడటానికి అక్కడికి వెళ్లాలి"

"ఎక్కడికిరా?"

"ఆ హాస్పిటల్‌కి డాక్టర్ కిరణ్ చూస్తున్నాడు ఆమె కేసుని!"

"ఏమయిందిరా?"

"యాక్సిడెంటు!"

"ఎలాగా? ఎక్కడా? ఇప్పుడెలావుంది?" కంగారుగా తన ఫ్రెండు ప్రేయసికి యాక్సిడెంటయింది అన్న వార్త వినగానే, చాలా జాలి, దయ గలిగిన ఆ గుండె తట్టుకోలేక దడదడలాడగా అడిగాడు అతను.

"ఆదా! ఆదా!...మరోసారి వచ్చినప్పుడు చెప్తానులే మిగతా వివరాలు...." అంటూ చిన్నపిల్లాడిలా తనూ అతనిని ఏడ్పించినందుకు సంబరపడిపోతూ కదిలిపోయాడు కార్తీక్.

"రాస్కెల్" అంటూ గొణుక్కున్నాడు ఇతను.

* * * * * *

వినయ్ కిరణ్ గదిలోకి వచ్చి కూర్చున్నాడు.

"వినయ్, నిన్నా ఇవ్వాళ ప్రీతిని ఒక కేసు విషయంలో సహాయపడటంకోసం వెళ్లివస్తున్నాను. నీవు నాకు సహాయాన్నందిస్తున్నట్లే, నేను ఆమెకీ అప్పుడప్పుడు అవసరంలో హెల్ప్‌ఫుల్‌గా ఉండి వస్తుంటాను......" అంటూ అతని కేసి చూశాడు.

వినయ్ నుంచి ఎటువంటి రెస్పాన్స్ లేదు.

అసలు తన మాటలు అతను వినిపించుకుంటున్నాడా అన్న డౌటు కూడా రాకపోలేదు కిరణ్‌కి. పైగా భృకుటి ముడిచాడు.

"వినయ్ ఏం ఆలోచిస్తున్నావు?" అడిగాడు అనుమానంగా.

"ఏం లేదురా"

"అయితే నేనన్నది విన్నావా?"

"ఆ..."

"ఆమెతో " వినయ్ చెల్లెలు వరద మీ హాస్పటల్‌లోనే ఉంది. యాక్సిడెంట్ కేసు" అని చెప్పాంటే ఆమె వినుక్కుంది, విననట్లే ముఖం పెట్టి, ముఖం అదోలా చేసుకుంటూ, మరో టాపిక్ లోకి లాక్కుపోయింది. పైగా మధ్య రోజూ వస్తున్నావా నా దగ్గరకి అని అడిగింది. అవును అన్నాను...... అంతే గలగలా వాళ్లు మాటలు మాట్లాడేసి



వెండి తెర మీద వెలుగులు చిందించలేకపోయినా బుల్లి తెర సామ్రాజ్ఞిని తానేనని నిరూపించుకుంది నటి నీనా గుప్తా. వైవిధ్య నటనతో బుల్లి తెర ప్రేక్షకులను మెప్పిస్తున్న నీనా గుప్తా 'సాన్స్' సీరియల్‌కు దర్శకత్వం వహించి తాను ఎట్టుంటైనా నదుక్కు రాగలనని, ఏ రంగంలోనైనా రాణించగలనని చాటి చెప్పింది. స్టార్‌ప్లస్‌లో ప్రసారమౌతున్న 'సాన్స్' సీరియల్ ది బెస్ట్‌గా వీక్షకుల మెప్పు పొందింది.

"కేసు విషయంలో యింక నేను చూసుకుంటాను. ఈ రెండు రోజులూ వచ్చి హెల్ప్ చేసినందుకు థ్యాంక్స్, మళ్లీ అవసరం ఉంటే నేనే మీకు ఫోన్ చేస్తాను" అంటూ ఫోన్ కూడా నీలు వదదన్నట్లుగా మాట్లాడి పంపించేసింది" అంటూ ఆగి మళ్లీ

"ఆ, నేను వస్తూంటే మీ చెల్లెలి ఫ్రెండు కార్తీక్ ఎదురొచ్చాడు, విష్ చేశాడు" అంటూంటే

"అతను ఎవరిని కలవటానికి వచ్చాడట"

"తెలీదు"

"ఎప్పుడూ వస్తూంటాడా?"

"ఏమో తెలీదు. కానీ, ప్రీతిలోని మాటా, మార్పు వచ్చింతగానే బాధించాయి. మేము సీనియర్స్ మయినా, నీవు జూనియర్‌వే అయినా అలా భేదం లేకుండా మన మధ్య అనుకోకుండా స్నేహం కలిసింది. అఫ్ కోర్స్ తనూ నేనూ ఈరోజు ఎవరి డ్యూటీలో వాళ్లం, ఎవరి బిజీలో వాళ్లం ఉన్నా ఇలా కట్ చేస్తూ మాట్లాడుకోలేదు ఏ రోజు" అంటూంటే

"ఇప్పుడు ఆవిడ సంగతి నాకెందుకు? ఎవరి గురించినా, అనవసరపు టాపిక్‌లు నా దగ్గరకు రావటం నాకిష్టంలేదు" అంటూ వినయ్ అక్కడి నుంచి విసుగ్గా ముఖం పెట్టి లేచి వెళ్లిపోతుంటే కిరణ్ ఆశ్చర్యంగా చూస్తుండిపోయాడు.

"ఏమయింది వీళ్లకి? వీళ్ల మధ్య ఏం జరిగింది? ఏదో జరగకపోతే వీళ్ల ప్రేమ చెప్పంగానే అక్కడ ప్రీతి ముఖం ముడుచుకుపోయింది. ప్రీతి పేరు చెప్పంగానే ఇక్కడ వీడి ముఖం ముడుచుకుపోయింది. సమ్ థింగ్ ఈజ్ రాంగ్ అనుకుంటూ నిస్సహాయుడు. ఆలోచనలో పడ్డాడు. పదవులు విస్తుపోయాడు. ఆలోచనలో పడ్డాడు. ఎలాంటివైనా మనుషులందరూ ఒకటే కదా, ఆలోచనా సరళి ఒకటే కదా! పైగా ఓ అడమగా మధ్య సన్నిహితం ఆ పైన విరోధం మిస్సె?... ఎవరి ఆలోచన అయినా అదే ఆలోచిస్తాయి! ఆలోచనకు బ్రేక్ వేస్తూ ఫోన్ రింగయింది.

* * * * * * *

ప్రీతికి మనసేం బాగుండటలేదు. కావల్సినంత డబ్బు మంచి హోదా, పలుకుబడి, మంచి ప్రొఫెషన్ అన్నీ ఉన్నాయి కానీ లేని దల్లా మనశ్శాంతే!

తన వృత్తిలో తనకు కావల్సినంత ఆనందం, తృప్తి ఉన్నాయి కానీ వాటిని పాడు చేస్తూ అశాంతి తన జీవితాలతో, మనసులతో, మనుషులతో, మనశ్శాంతిలో ఆటలాడుతూ డామినేట్ చేస్తోంది.

అదే తనకి కానీ తన తల్లికి కానీ తన అమ్మమ్మగా కానీ అర్థం అవని సమస్య! అశాంతి, ఆవేదనా అప్పటి తమ కుటుంబానికి తమకే వారసత్వంగా సంతరించుకుంటున్న అస్తి? లేక దేవుడి శాపమా? ఎప్పుడో అప్పుడు ఎక్కడో అక్కడ, ఎటు చూసినా, ఏదో విధంగా

తన మనసులకి అశాంతే కలుగుతోంది. దానికి కారణం ఏమిటి? తాము ఎవరిని బాధించాము, ఎవరి ఉసురు పోసుకున్నాము. లేదా పూర్వ జన్మ పాప ఫలమా? ఈ జన్మని అశాంతిగా నాగ బోస్తంలా గడపటానికి?

కిరణ్‌ని తో మంచి స్నేహితునిగా భావించింది. కలిసి చదువుకుంది అతనితో. తనకి తెలియని ఎన్నో విషయాలను అతనే చెప్తూండేవాడు. తల్లి డాక్టరే అయినా, ఎందుకో కిరణ్‌తో చర్చింతే ఏ సబ్జెక్టయినా తనకు చాలా బాగా వచ్చింది. వచ్చేది. అలా గంటల తరబడి సబ్జెక్ట్ డిస్కషన్‌లో ఉండేవారు తాము. కలిసి ప్రాక్టికల్స్ చేసే వారు సరదాగా! అతను ఎన్నోసార్లు ఏదో చెప్పబోతూంటే తను వినిపించుకునేది కాదు. పైగా పాయింట్‌ని డైవర్ట్ చేస్తూ –

"యూ ఆర్ మై బెస్ట్ ఫ్రెండ్ ఓన్లీ......" అంటూండేది. అతని నుంచీ ఏనాడూ అసభ్యకరమైన మాటలు, ఓవర్ యాక్షన్ ఇటువంటివేవీ ఏనాడు ఉండేవి కావు .కాకపోతే ఏదో చెప్తాలని, అడగాలని, తపన మాత్రం ఉన్నట్లుగా తను గ్రహించలేకపోలేదు.

ఓవర్ ఆల్ జెంటిల్‌మెన్ టైపు

గుడ్ మ్యానర్స్

అయితే తనెందుకు విసుక్కుంది ఈరోజు?

—సశేషం

19 జూన్ 98
వెల రూ.7

# ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక





ఆరుద్రకు 'నివాళి'

సీరియల్

పదవవారం

# మగాడా! నీకో నమస్కారం!!

-జీ.రామలక్ష్మి

తనకిష్టం లేని మాటలు, ఇష్టం లేని టాపిక్స్ మాటల మధ్యలో తేవడం మూలంగా కదూ! తను విసుక్కుంది. అంతేనా?

ఏమో?...

ఒక వేళ సరసవి దగ్గర చేర్చుకొని ట్రీట్‌మెంట్ ద్వారా దగ్గరయ్యాడో! అవుతున్నాడో! అవబోతున్నాడో! అన్న ఆలోచన, ఇగో తనలో వచ్చిందా?

ఒక వేళ అలాగే జరిగినా తనకేం బాధట మధ్యలో?

ఎవరెలా పోతే తనకెందుకు?

తను ఎన్నుకున్నది, ఆరాధిస్తున్నది, అంకితమై పోయేది ప్రొఫెషన్‌కి మాత్రమే అన్న నిర్ణయానికి తనెప్పుడో వచ్చేసింది. అదీ పలుగురిలో చాలా గొప్పగా చెప్పింది నిర్ణయాన్ని.

మరి ఇప్పుడు తన మనసుకు మరో ఆలోచన వస్తే? నిర్ణయం మారితే? రాంగ్ స్టెప్ తీసు కుంటే? సంఘంలో తను తలెత్తుకుని తిరగగలదా? జనాలు ఛీకొట్టరూ? అయినా మగవారి పట్ల తన అభిప్రాయాన్ని ఎలా మార్చుకోగలదు?

ఏమిటి? ఈ రోజు ఎన్నడూ లేనిది తన మనసు ఇంత తీవ్రంగా, అదీ తన కోసం ఆలోచిస్తోంది? నో! ఆలోచనలు, అభిప్రాయాలు, నిర్ణయాలలో మార్పు రాకూడదు.

ఎవరిష్టం వారిది! ఎవరి నిర్ణయం వారిది! ఎవరిని ఎవరు అదుపులో పెట్టగలరు? అయినా ఎందుకు పెట్టాలి? ఇలా ఆలోచిస్తూ ప్రీతి తలనెప్పి తెచ్చుకుంది. ఇంక అక్కడ వుండలేక అప్పుడే వచ్చిన డ్యూటీ డాక్టర్‌కి రౌండ్స్ బాధ్యత అప్పగించి పోస్టాపరేటివ్ పేషెంట్‌ని ఒకసారి చూసి వచ్చి కారెక్కింది. కారు పరాపరి ప్రీతి నర్సింగ్ హోం వైపు పడిపింది.. కారు వేగం కూడా తన ఆలోచనా తరంగాల అంత స్పీడుగా వుంది. కాసేపటికి నర్సింగ్ హోం వచ్చింది. అలసటగా వచ్చి కూర్చుంది.

ప్రతిమ ప్రీతిని పలకరించింది.

"అలా వున్నావేం? బాగా అలసిపోయావా"?

"నలతగా వుందా? 'ఆర్యూ ఓకే?'" అంది.

ప్రీతి ఏమాత్రం డల్‌గా వున్నా ప్రతిమ చూడ లేదు. చలా కంగారుపడుతుంది. ఆమె చిన్నపిల్ల కాదు. ఆమె ఓ పేరు గడించిన మంచి డాక్టరు అని తనకీ తెలుసు. అయినా అమ్మ మనసు కదా! తల్లికి పిల్లలు ఎంత ఎత్తు ఎదిగినా పొత్తిళ్ళలో పారాడే పసిపిల్ల వాళ్ళలా కన్పిస్తారు. అదే మరి తల్లి మనసు! తల్లి హృదయం అంటే!.

" అయామ్ ఓకే మమ్మీ! కొత్త అలసటగా వుందంతే!" అంది.

ఏ టాపిక్ ఎత్తినా, అడిగినా సంశయం తీర్చుకో వాలనుకున్నా అవి తీరడం మాట దేవుడెరుగు కాని, తల్లి ఆవేదన, అనుమానం,, కంగారు భరించడం చాలా కష్టం. ఆమెలో ఏ మాత్రం అనుమానం తలె త్తినా అది వట వృక్షంగా మారి తల్లడిల్లిపోవడం ఆమె గుణం. తనలోని ఏ మార్పూ అమ్మ చూడ లేదు, భరించలేదు, సహించలేదు. అమ్మ తన గురించి ఎంతగా ఆలోచిస్తుందో, బాధపడుతుందో, జాగ్రత్త పడుతుందో తను అంతకన్నా ఎక్కువగానే అవన్నీ అమ్మ పట్ల చూపిస్తుంది..ఈ ఇద్దరి మధ్య అమ్మతనమ్మ నలిగిపోతోంది. పాపం! తనో పూర్ లేడీ!. ఎటూ చెప్పదు. చెప్పలేదు. ఏమీ మాట్లాడ లేదు. ఏం చేసినా అమ్మతో తంటానే!. అదేమిటో ఇంత వరకూ ఆ తల్లీ కూతుళ్ళ మధ్య నలిగే రహస్యం', 'బాధ' తనకీ ఈనాటికీ తెలియదు. ఆఫ్‌కోర్స్! తను ప్రయత్నించింది తెలుసుకోవాలని!

కానీ ఇద్దరికిద్దరే!. ఎప్పటికప్పుడు ఏ టాపిక్ ఎత్తినా రూటు మార్చడం, టాపిక్ ఎత్తి వేయడం! ఇదీ వరస!.

ఆ అవస్థ నుంచి ఈ అవస్థకి వచ్చినా ప్రీతి ఆలోచనలు మాత్రం ఏకధాటిగా సాగిపోతూనే వున్నాయి. ఒకొక్కసారి అంతే!.. ఆమె ఏ విష యాన్ని టేకప్ చేసినా చాలా డీప్‌గా ఆలోచిస్తుంది. అంతకన్నా డీప్‌గా వర్క్ చేస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఏ విషయాన్నయినా కూడా తను స్పోర్టి వ్‌గా తీసుకోదు. సీరియస్‌గానే టాకిల్ చేస్తుంది. అదేం తత్వమో తనది? అలా అనుకోగానే నవ్వు వచ్చింది.

ఆమె ధనలో తాను ఆలోచించుకోవడం, నవ్వు కోవడం పసిగట్టిన ప్రతిమకి కూతురి పట్ల అను మానం మొలకెత్తింది తనకు చాలా అనుభవం



ఆ విషయంలో.

"ఏ మనిషయినా ఇలాంటి స్థితిలో వున్నారంటే మనసు పారేసుకోవడమే!. మనసు తెచ్చేసుకోవడం ఎలా?. అంటే లవ్‌కి సంబంధించిన సబ్జెక్టయితేనే ఈ ఆలోచనలు, నవ్వులు, అదమరువులు, ఉలికిపాటుతనాలు, మౌనాలు" అని అభిప్రాయపడ్డ నరిసు ప్రీతి అడిగింది

"ఏం జరిగింది?".

"ఏం లేదు!, ఈ రోజు కొత్త కేసులెక్కువ వచ్చాయి, బాగా అలసిపోయాను"

"అంతదానికి రెస్టు తీసుకుంటే సరిపోతుంది కదా! ఆలోచనలూ, పరధ్యానాలు, నవ్వులు. ఉలికిపాటులు ఎందుకు? "

"ఏం మళ్ళీ అనుమానం వచ్చిందా నా మీద?"

"మనం ప్రొఫెషనల్స్‌మి! మనకి అదమరుపు పనికిరాదు. పరధ్యానంగా, మతిమరుపుగా వున్నామంటే రోగులు మన చేతిలో ప్రాణాలు పెట్టారన్న విషయం కూడా మరచిపోయి ప్రవర్తిస్తాం!. అనక వాళ్ళ ప్రాణాలను బలిగొన్నవారమవుతాము" అంటూ చెప్పిపోతూ స్పేస్ ఇచ్చింది."

"నన్ను మరీ చిన్నపిల్లలా ట్రీట్ చేయకు! నీవు అనుకుంటున్నదీ, ఊహిస్తున్నదీ, అనుమానిస్తున్నదీ ఏదీ లేదు నాదగ్గర! నేను పర్‌ఫెక్ట్! అని నీకెన్నోమార్లు చెప్తాను. ఏదైనా వుంటే నేను నీకు చెప్పకుండా వుంటానా" అంది అక్కడి నుంచి లేస్తూ!.

ఇలాంటి వాద ప్రతివాదాలు, ఆలోచనలు, సంఘర్షణలు ఇటీవల కాలంలో వారిమధ్య ఎక్కువగా చోటుచేసుకుంటున్నాయి.

** ** **

సరళకి కాస్త నయమయింది. తలకి తగిలిన గాయం తగ్గింది.. కనీ ప్రాక్చరయిన కాలుకి కట్టు విప్పాలంటే మరో వారం అవుతుందన్నారు డాక్టరు.

ఇంటి దగ్గర చేసే వాళ్ళూ, చూసే వాళ్ళూ లేరని, అయినా తను మాట ఆమె వినిపించుకోదని, ఎంత ఖర్చయినా హాస్పిటల్‌లోనే జాయిన్ చేశారు సరళని.

సరళకి జడ దువ్వి క్లిప్ పెడుతోంది సౌందర్య. అంతలో డాక్టర్ కిరణ్ వచ్చాడు. అతనితో వినయ్ కూడా వచ్చాడు.

"మీ దయ వల్ల మా సరళ మళ్ళీ మామూలు మనిషయింది బాబూ!" అంది సౌందర్య.

"నేనే కాదు, చెల్లెలుకి ఉపచర్యలు, ట్రీట్‌మెంట్‌లో సహాయం అందించిన క్రెడిట్ వినయ్‌కి వుంది."

"ఏది ఏమైనా మా అమ్మాయిని అవిటిది కాకుండా కాపాడినందుకు మీకేం బహుమతి కావాలో చెప్ప బాబూ.." అడిగింది. అతని అద



దర్శకులు చిత్రాలలో నటించడం కొత్త కాకపోయినా కచ్చితంగా ఒక విశేషమవుతుంది. కళాతపస్వి కె. విశ్వనాథ్ లోగడ 'శుభసంకల్పం', 'వజ్రం' చిత్రాలలో నటించిన విషయం గుర్తుండే వుంటుంది. ఇప్పుడాయన 'కాశ్మీసిరగాడిలో' అనే చిత్రంలో ఓ ప్రధాన పాత్ర పోషిస్తున్నారు.ఇందులో పార్తిపన్ హీరోగా, స్మిత హీరోయిన్‌గా నటిస్తున్నారు.

రణకు, అపేక్షకు అతనేమయినా తన ఖాతుర్ది లవ్ చేశానంటే ఆ అమెరికా సంబంధం తప్పించేసి, సరళ ప్రేమించిన కుర్రాడినీ గెంటేసి, అరదుగుల అందగాడు, ఆస్తిపరుడు, ఓ పెద్ద నర్సింగ్ హోం యజమాని .తనకి బాగా నచ్చాయి. అత్తకి నచ్చితే చాలదా అల్లుడి గుణగణాలు! అనుకుంది మనసులో!

అతనేం మాట్లాడలేదు..

ఆమె మళ్ళీ మళ్ళీ రెట్టించింది.

సరళ అతడిని అదోలా చూసింది. నవ్వింది. సిగ్గు పడింది.

ఆమె భావం వేరు. అతని ఆలోచన వేరు. ఆల్‌రెడీ ఆమె కార్తీక్‌ని తన 'ఫ్రెండ్' అని చెప్పి పరిచయం చేసింది కూడా ఈ ట్రీట్‌మెంట్ జరుగుతున్న కాలంలోనే!.

అందుకే పిల్లల మనసులు వేరు. ఆమె కోరిక వేరు.

అయినా అతను.."నాకు అవసరం అనిపించినప్పుడు మీ సహాయ సలహాలు కావాలనిపించినప్పుడు తప్పక అడుగుతాను" అన్నాడు. ఇంతలో నర్సు వచ్చి అతడిని పిలుచుకుపోయింది. అర్జెంట్ కేసు ఒకటి వచ్చిందంటూ!..

** ** **

కిరణ్ పక్క రూమ్‌లోకి వచ్చాడు. కొత్తగా వచ్చిన పేషెంట్‌ని చూస్తున్నాడు. ఆ పేషెంట్ కండిషన్ చాలా సీరియస్‌గా వుంది.

"ఇతనికి వెంటనే ఆపరేషన్ చేయాలి. అపెండిసైటిస్ ఆపరేషన్. అన్నీ సిద్ధం చేయించు. ఊ!. క్విక్‌గా జరిగి పోవాలి" అన్నాడు నర్సుతో.

"అలాగే డాక్టర్"అంటూ నర్సు వెళ్ళింది.

మరో పది నిమిషాలలో కిరణ్ ఆపరేషన్ థియేటర్లోకి వెళ్ళాడు.

** ** **

లత, మాధవి వచ్చి సరళతో మాట్లాడుతున్నారు. ఇంతలో అక్కడికి వినయ్ వచ్చాడు. వస్తూనే "మరో వారంలో మీ స్నేహితురాలు మీతో కాలేజీకి వచ్చేస్తుందేమో!" సరళ సమాధానం వినాలన్నట్టుగా అన్నాడు.

"ఛా అన్నయ్యా! నీ వు మరీనూ! కట్టు విప్పేదే నెక్స్ట్ వీక్‌లో! అలాంటిది కాలేజీకి ఎలా వెళ్ళగలను? అసలు కాలు వస్తుందా? కుంటిగా వుంటుందా?"

"సరసా ఏమిటామాటలు?" తల్లి కంగారుగా అంది ఆమె నోటిని మూస్తూ.

"ఏం జరిగింది"? అంటూ వచ్చాడు కిరణ్.

"మా చెల్లికి ఏదో సందేహం వచ్చిందిలే",

" ఏమని?"

" కట్టు విప్పినా తను నడవగలదా? లేదా? అని" అన్నాడు నవ్వుతూ.

"మరి నీవేమన్నావు?"

ఏదీ! ఈ లోగా నీవే వచ్చావు!.. దాని సందేహం నీవే తీర్చు".

"సరళ గారూ! మీకు తొందరపాటే ఎక్కువ! అందుకే ఇన్నాళ్ళిక్కడ వుండిపోయారు!. ఇక పోతే ఏం సందేహం వద్దు. మీరు పర్‌ఫెక్ట్‌గా నడవగలుగుతారు. సందేహం లేదు" అని చిరునవ్వుతో అన్నాడు డాక్టర్ కిరణ్.

ఆమె తల దించుకుంది అదే ఆలోచిస్తూ!.

"వస్తాను, బి హేపీ" అంటూ కిరణ్ మరో రూమ్ కు నడిచాడు.

లత "ఇప్పుడే వస్తా!" అంటూ బయటికి నడిచింది.

మరో రెండు నిమిషాలు ఆగి వినయ్ బయటికి వచ్చాడు ఆమె ఏం చేస్తుందో చూద్దామని!.

లత తన చెప్పు తెగిపోతే గోడ అవతల వైపుకి అనుకుని వున్న కాబ్లర్ వద్దకు వెళ్ళి కుట్టించుకుని తిరిగి వస్తోంది.

అప్పుడు గుర్తుకొచ్చింది వినయ్‌కి. ఇందాక తనే ఆమె కాలి చెప్పు తొక్కాడు చూసుకోకుండా. ఆమె పడబోయింది. అతను తప్పనిసరై ఒడిసిపట్టుకున్నాడు. ఆ క్షణంలో ఇద్దరి హృదయాలూ లయ తప్పాయి. ఆ స్వర్గానుభూతిని ఇద్దరూ అనుభవించారు క్షణకాలం.

తర్వాత ఆమె సిగ్గుగా తల దించుకుని వెళ్ళి పోయింది. వరానికి పరస పక్కకెళ్ళి నిలబడింది. "ఇంత సేపూ మాటలు సాగినా మాటమాత్రంగానైనా తన చెప్పు తెగిన సంగతి తెలపనివ్వలేదు" అనుకుంటూ మరోసారి నవ్వుకుంటూ ఆమెకి ఎదురొచ్చాడు

"అయాం సారీ".! అన్నాడు. "ఎందుకు?"

"మీ చెప్పులు ఇందాక నేనే తెంపేసి వుంటాను మీ కాలు చెప్పు తొక్కినప్పుడు" 'యామై కరెక్ట్?' చిలిపిగా అడిగాడు.

"అవుననుకోండి"

"అందుకే సారీ చెప్పానే" అన్నాడు..

"నో సారీ! నా చెప్పు పాతదే!. ఇట్స్ ఓకే!" అంటూ లోపలికి నడవబోతోంది.

"ఏం! నాతో కలసి ఓ కప్పు కాఫీ తాగకూడదా?"

"ఇప్పుడెందుకు లెండి!.ఇది హాస్పిటల్ కదా! బావుండదు".

"కాఫీ బాగుండదా! నాతో వచ్చి తాగడం బాగుండదా!"

"మీరలా అంటే నేనేం చెప్పాలి?"

"ఏం చెప్పొద్దు.. నాతో రండి"..

"అసలే వేడిగా వుంది".

"ఆసంగతి ఇందాకే ఐమీన్ మనం ఢీకొన్నప్పుడే తెలుసుకున్నాను! మీ శరీరం ఎంత అవిర్లు కక్కుతుందో" అన్నాడు.

"అంటే?"

"వయసు వేడి.అది అంతే! పోనీ కూల్ డ్రింక్ తీసుకుందాం! రండి".

ఆమె అతని మొండితనం గ్రహించి, మారు మాట్లాడక అతని వెంట నడిచింది.

ఇద్దరూ కూల్‌డ్రింక్ తాగారు..

"మీకు ఇష్టమైన 'మాజా' తాగుతున్నారా? లేక నేను అది తాగుతున్నానని మీరూ అదే తాగుతున్నారా?" అడిగింది లత సందేహంగా.

"లేదు. నాకు ఇదే ఇష్టం. నేనెప్పుడూ ఇదే ఎక్కువగా తాగుతాను".

"నేనూ అంతే" అంది లత నవ్వుతూ.

"చూశారా! అనుకోకుండా మన టేస్టులు కూడా కలిశాయి" అన్నాడు చొరవగా.

ఆమె మాట్లాడలేదు.

తాగడం పూర్తిచేసి "వెళదామా?" అంది.

"ఆ పదండి!" అంటూ బిల్లు చెల్లించి ఆమె వెంటే వచ్చాడు.

ఆమె అతని గురించి ఆలోచిస్తోంది..

"ఏమిటీ! ఇతని ఇంటరెస్టు తనమీద?" అనుకుంటూ. మళ్ళీ తనలో తానే "నాకు మాత్రం లేదా అతనిపైన ప్రత్యేక అభిమానం? మాట్లాడాలి!, చూడాలి!, అతను తన కళ్ళ ముందే తిరుగాడుతుండాలి!, గంటల తరబడి అతనితో కబుర్లు చెబితే బాగుండేది అన్న ఆలోచనా... ఇదంతా



ఓ చిత్రం హిట్టయితే మళ్ళీ అదే కాంబినేషన్‌తో ఏ చిత్రం వస్తుందా అని అభిమాన ప్రేక్షకులు ఎదురు చూస్తుంటారు. బహుభాషా చిత్రం 'జీన్స్' విజయవంతంగా నడుస్తుండడంతో ఆ చిత్ర నిర్మాత అమృతరాజ్ మళ్ళీ ప్రశాంత్, ఐశ్వర్యారయ్‌ల కాంబినేషన్‌తో ఓ క చిత్రం నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. కాకపోతే ఈ చిత్రానికి దర్శకుడుగా మాత్రం అగస్త్యన్‌ని ఎంచుకున్నారు

ఎందుకు జరుగుతోంది? ఏం! అతను కూడా తనమీద చూపించిన శ్రద్ధ, ఆసక్తి, కబుర్లు, కల్పించుకుని మాట్లాడడం, తను వచ్చే వేళ చూసుకుని తప్పనిసరిగా హాస్పిటల్‌కి ఎంటర్లై గేటు దగ్గరే ఏదో వంకతో తారట్లాడడం, ఇవి తనకోసం కాక తనకు కూడా వస్తున్న మాధవి కోసం కాదు కదా? ఏమిటీ మార్పు? ఏమిటీ ఆలోచన? ఏమిటీ ఆకర్షణ?" ఇలా ఆలోచిస్తూ దారిలో అడ్డంగా వున్న రాయికి కాలు తగిలి పడబోయింది.

గబుక్కున చేయి పూరతం అందించిన వినయ్ "ఏయ్ ఏమిటీ పరధ్యానం? కాస్తలో పడేదానివి కదా! అంతగా ఏం ఆలోచిస్తున్నావు?" అన్నాడు.

ఆమె ఆశ్చర్యంగా తననే చూడడం గ్రహించి "అయామ్ సారీ! ఏక వచన ప్రయోగం చేశాను కదా! పడ్తారేమోనన్న భయం కలిగి కాస్త చనువుగా.." అంటూ నసిగాడు.

ఆమె నవ్వేసింది.

"ఇట్సాల్‌రైట్! మీరు అలా అని పిలిచినా నేనేమీ అనుకోను!" అంటూ ముందుకు నడిచింది.

ఇద్దరూ పరస మంచం దగ్గరకు వచ్చారు.

"ఎక్కడికెళ్ళావే ఇంతసేపు? ఇంక మనం వెళ్ళొద్దా ఏం?" అంది మాధవి.

"ఏం పాపం! ఆవిడ చెప్పులు తెగిపోతే కుట్టించుకు వచ్చింది."

"అయితే నీవు తోడు వెళ్ళావా అన్నయ్యా?" పరస వేళాకోళంగా అంది.

"పోనీ! అలాగే అనుకో!" అని అతడు అంటుండగా గోపాలరావు, అఖిల్ వచ్చారు.

వాళ్ళను చూసి,

"ఇంక మేము వస్తాము పరసా!" అంటూ మిగతా వాళ్ళకి కూడా చెప్పి బయటకు వచ్చారు లత, మాధవి.

గోపాలరావు పరసని పలకరించాడు.

"ఏమ్మా! ఇప్పుడెలా వుంది? అంటూ..

పరస తల వూపింది పర్వాలేదన్నట్టు.

"కాలుకి కట్టిన కట్టు మరో వారం రోజుల్లో విప్పుతారు. ఇంక ఇంటికి వచ్చేస్తా! ఇక్కడ నాకు చాలా బోర్‌గా వుంది" అంటుంటే మధ్యలో అందుకున్న తండ్రి


"ఏం! ఇంత మందిమి వస్తూ పోతున్నాము! అక్కడ నీకు రెస్టు వుండదు. ఇక్కడ కాబట్టి ఇలా ఆరోగిమంటిగా వున్నావు. ఒక విధంగా డాక్టరు గారికి థాంక్స్ చెప్పాలి. నిన్ను గదమాయించయినా ఇక్కడ వుండేట్టు చేసి మా ప్రాణాలు తోడెయ్యకుండా కాపాడినందుకు.." అంటుంటే

"ఏమిటండీ ఆ మాటలు? సౌందర్య కోపంగా అన్నది. ఆమె గ్రహిస్తూనే వుంది. అతనిలో మార్పు. మాటలలో, చేతలలో ఎంత ప్రవర్తన. ఈ మధ్యకాలంలో బాగా మారిపోయాడు. నిర్లక్ష్యం, నిష్ఠూరాలు సెలవేసుకొని వున్నాయి అతని మాటలలో. ఏదో ఇక్కడకు వస్తున్నది ప్రేమతో కాక, తప్పనిసరి అయి వస్తున్నట్టుగా అనిపిస్తోంది తనకి. ఒక విధంగా తనకి తెలుసు అతనిలోని ఆ మార్పుకి, విముఖతకు కారణం!.

అయినా అసలు మార్పు తననుంచి రావాలి నిజానికి. కానీ రివర్స్‌గేర్‌గా, సంఘటన జరిగిన తర్వాతే అతనే మారి తననే నిందిస్తున్న ఆ మహమ్మారి లాంటి అతనిలో రగిలే సంఘర్షణ ఏమిటి?

మరి కాసేపు వున్నాక గోపాలరావు, అఖిల వెళ్ళిపోయారు. పరస పడుకుంది. వినయ్ కిరణ్ రూమ్‌లోకి వెళ్ళాడు. సౌందర్య మేగజైన్ అందుకుంది మనసు కుదుటపర్చుకోవాలని. అయినా ఆమెకు తొలిసారి దుఃఖం పెల్లుబికింది. తనకు తెలియకుండానే పరసకు జరిగిన అన్యాయానికి, మోసానికి. కన్నీళ్ళు జలజలా రాలిపోగాయి.

–(సశేషం)


ఆంధ్రజ్యోతి
26-6-98
వెల రూ.7-
సచిత్ర
వార పత్రిక
★ ఉసిరికాయతో యవ్వనం ★ సీక్వెన్స్ ఫుల్ సిద్దూ ★ తెలుగు సినీ

# మగాడా! నీకో నమస్కారం!!

-జి.రామలక్ష్మి

వీరయ్య జైలు నుంచి వచ్చాడు. వస్తూనే నరాసరి ప్రతిమ దగ్గరకు వచ్చాడు.

"మేడమ్........"

"ఊ..నువ్వా? మళ్ళెందుకు వచ్చావిక్కడికి?"

"జయని తీసుకెళ్తాను"

"నేను పంపించను"

"వాకు బుద్ధి వచ్చింది. అది లేకుండా బ్రతక లేను"

"అయితే, ఆమెనే పిలిచి నీ ముందే అడుగు తాను, వస్తానంటే తీసుకెళ్ళు....."అంటూ కాంతా నికి చెప్పింది.

"జయ ఏ రూములో ఉందో చూడు, నేను పిలుస్తున్నానని చెప్పి పిలుచుకు రా......." అంది ప్రతిమ.

కాంతం వెళ్లి జయని పిలుచుకు వచ్చింది.

జయ వచ్చి -

"ఏంటమ్మా?" అంటూ అక్కడే వున్న వీరయ్యని చూసి కంగారు పడ్తూ -

"వీడెప్పుడొచ్చాడు? ఎందుకొచ్చాడు?" అంది ప్రతిమ వెనక్కి వెళ్లి నించుంటూ భయపడ్తూ.

"అదేంటే నేను నీ మొగుడ్ని, నన్ను చూసి భయపడిపోతావేంటే? వాతో కాపురం చెయ్యలేదా, ఏదో చిన్న తప్పు జరిగితే ఇలా రోడ్లు పట్టి వచ్చెయ్యాలా? ఎవరి అండనో బ్రతికేయాలా? రా పోదాం, నేను ఏమ్మంకేం అనను..." అంటూంటే ముందుకు వస్తోంటే -

"డాక్టరమ్మా, నేను వెళ్లను, నేను వెళ్లను. ఆడివి వమ్మి మళ్లీ కాపురం చెయ్యలేను"

"ఏన్నాళ్ళుగా వెళ్లు......." అంది ప్రతిమ.

"అయితే ఇడే ఉంటా......బుద్ధిగా ఉంటా......... వాకూ ఏదయినా పని ఇప్పించండి!"

"నీకు తగిన పనులు ఇక్కడేం లేవు"

"అయితే అలిల్‌గారి కాడికి పోతా......"అంటూంటే, ప్రతిమ వాడి మాటలకి షాక్ తింది.

* * * * * *

జైలు కెళ్లిన వీరయ్య మళ్లీ వచ్చే సరికి ఏం జరగబోతోందోనని జయ కంగారు పడింది.

అయినా వెళ్లి ఇంజక్షన్ ఎవరికో ఇవ్వడానికి సిరంజి రెడీ చేసుకుంటూంటే

"నేనిస్తానులే.......నీవు కాస్త అలా కూర్చుని కుదుటపడు" అంటూ అది తను తీసుకుని మరో రూములోకి వెళ్లి పేషంట్‌కి ఇంజక్షన్ ఇచ్చి వచ్చింది.

వచ్చి సీటులో కూర్చున్నా, ప్రీతి గురించిన ఆలోచనలు శారద గురించిన ఆలోచనలు, జయ గురించిన ఆలోచనలు, ఇలా వన్ బై వన్ కళ్ల ముందు మెదల సాగాయి.

పాపం జయ భయంగా కూర్చుంది.

మళ్లీ జయ భయంగా కూర్చుంది.

మళ్లీ ఆ దుర్మార్గుడు వచ్చేసరికి ఆమె ప్రాణం పిల్లిని చూసిన ఎలుకలా దడదడలాడసాగిందామె!

మరి ఎవరికయినా అలాంటి పరిస్థితి ఎదురైంటే అలాంటి ఫీలింగ్ రాక తప్పదు.

ఆరోజు ఆ రోజు తనకి బాగా గుర్తున్న రోజు, తను మర్చిపోలేని తన జీవితానికి దారపడిన ఆ సంఘటన ఎలా మర్చిపోగలదు?

తను ఒక రోట L ఫంక్షన్‌కి హాజరయి తిరిగి వస్తున్న వేళ బాగా చీకటి పడటమే కాదు, సమయం దరిదాపు పదకొండు గంటలయింది. వాన, చలి, చేతులు కొంకర్లు పోతూ కారు నడపటమే కష్టమై పోయింది. చిమ్మ చీకటి, కారు లైట్ల కాంతి ఏమాత్రం సరిపోలేదు. ఆ చీకటి వాన జోరులో అలాగే వస్తోంది తను.

అటువంటి సమయంలో పరుగు పరుగున ఎదు రొస్తున్న L లేడీ తన కారుకి అడ్డం పడి తను బ్రేక్ వేసే లోపల యాక్సిడెంట్‌కి గురై చిన్న చిన్న గాయాలు తగుల్చుకుంది. ఆమెని తనుత తన కారులో తన హాస్పటల్‌కి అంత రాత్రి వేళ తీసు కొచ్చి చికిత్స చేయక తప్పింది కాదు. అసలే తన జీవితంలో లైఫ్ యాక్సిడెంట్లను ఎన్నో ఎదుర్కొన్నా, కారు యాక్సిడెంట్ జరగటం అదే ఫస్టు టైము. అందుకే చాలా కంగారు పడింది. " మనసుచేత వంచింపబడి" తన తల్లి ఎలా మదనపడిందో తనకి తెలుసు, కానీ, తనకా పరిస్థితి రాకూడదని ఎన్నోసార్లు మూగగా "మనసా వంచించకే!" నన్ను!! అనుకునేది. కానీ అడుగడుగునా తను నమ్మిన తన మనసే తనని మోసం చేస్తూ వంచనలకు గురి చేసింది. ఆఖరికి తను సతమతమయ్యే మనసు గురి తప్పించి తన చేత యాక్సిడెంట్ కూడా చేయించింది.

ఆ మనిషి మెల్లగా మూల్గింది.



అటూ ఇటూ కదిలింది.
ప్రతిమ ఆమెని సమీపించి
"ఎలా వుంది?" అడిగింది.
"వళ్ళంతా నెప్పులుగా ఉంది. ఇదేమిటి నేనిక్కడున్నాను? నాకేం జరిగింది? నేను బ్రతికే ఉన్నానా? అయ్యో చావు కూడా నన్ను చూసి భయపడి పారిపోయిందా?" ఇలా ఏవేవో అనుకుంటూ ఏడవసాగింది.
"ఇదేదో నెప్పయినా కేసులా వుంది" అని మనసులో అనుకుని-
"నీ పేరేమిటి?" అడిగింది అనునయంగా.
"జయ......"
"ఎక్కడి నుంచి ఎక్కడికెళ్లాలని అలా వానలో, చీకట్లో పరుగు పరుగున వస్తున్నావు?"
"నా భర్త రాక్షసుడి కబంధ హస్తాలనుంచి బైటపడి మృత్యు ముఖాన్ని చేరాలనే పరుగెత్తాను"
"అందుకు నా కారే దొరికిందా?"
"చావాలనుకున్న వారికి అదా ఇదా అన్న సమస్య ఉండదు- ఏది దొరికితే అది చావుకి ఆయుధంగా ఉపయోగించుకుంటారు, ఇంతకీ మీరెవరు?"
"నీవు పడింది నా కారుకిందే, నిన్ను రక్షించింది నేనే! నేను డాక్టర్ని......" అంది.
జయ ఆమెకి చేతులెత్తి దణ్ణం పెడుతూ,
"క్షమించండమ్మా! " అంది.
"అది సరే, ఎందుకు చావాలనుకున్నావు?"
"ఆ రాక్షసుడి వంచనలకు తల వంచలేక, మనసును వంచించి బ్రతకలేక , కాపాడే దిక్కు, అడిగే దిక్కు లేక చావటం నయమనుకున్నాను"
"ఏ మగాడి చేత ఏ స్త్రీ సుఖపడింది. ఏమగాడు ఏ ఆడదాన్ని సుఖంగా బ్రతకనిస్తున్నాడు. తండ్రి, భర్త, కొడుకు, మనవడు, వీళ్లంతా మగవాళ్లే! వాళ్ల అండతోనే ప్రారంభం నుంచి అంతం వరకూ ఆడది జీవితం సాగించాలని రూల్స్ పాస్ చేసింది ఓ మగాడే! అతనెవరో కాదు బ్రహ్మదేవుడు. ఆడదాని పట్ల నిర్లక్షత, నీచభావం, అధికారం, శాసనం, బంధనం, ఆంక్ష ఇవన్నీ వాళ్లకు వాళ్లే కల్పించుకుని, నిర్ణయించుకుని, ఆడదాని విషయంలో అహంతో అమలు చేస్తున్నారు. ఏ స్త్రీ ఆనందంగా ఉంది. అమ్మమ్మల నుంచి ముని మనవల వరకూ చూసినా, ఆడది సుఖపడింది, మనశ్శాంతిగా జీవించగలుగుతోంది, నవ్వింది, సంతోషంగా జీవనం సాగిస్తోంది అన్నమాట మాత్రం మనం వినలేదు! అంటే ఆది నుంచి మగవాడి దర్పం, ధీమా, గర్వం, అహం, పొగరు ఆడదాని పట్ల చిన్నచూపు అలా ఉన్నాయి మరి!
అలాంటి నీచ మనస్కులకు మనం మరింత అగ్నికి ఆజ్యం పోసి తోడ్పడినట్లుగా భయం, పిరికితనం, ఒంటరిగా బ్రతకలేనితనం, ఆధారపడటం, వాళ్ల కాళ్లనే నమ్ముకుని ఆశ్రయం కోసం ప్రాకులాడటం, నీవు లేనిదే నేను ఎలా బ్రతకాలి,

రాజ్ కపూర్ మనుమరాలు కరిష్మా కపూర్ చరిష్మా ఇక దక్షిణాది పై కూడా ప్రసరించనున్నది. ఒక త్రిభాషా చిత్రంలో నటించడానికి ఆమె కాల్షీట్లిచ్చారని వినికిడి. తెలుగులో ఆ చిత్రం పేరు 'తొలి-తొలి'. అరవింద స్వామి హీరోగా నటించే ఈ చిత్రానికి ఎ.ఆర్. రెహమాన్ సంగీతం సమకూరుస్తారు. ఇది పూర్తి ప్రేమ కథా చిత్రం. మణిరత్నం శిష్యుడు పెరుమాళ్ దర్శకత్వం వహిస్తారు.

□□□□□□□□□

అన్న సందిగ్ధం ఏర్పర్చటం కూడా వాళ్ల అహాన్ని, అధికృతని, పవర్ని మరింత పెంచినట్లవుతోంది. అందుకని మనం చావకూడదు, వాళ్లనే చంపాలి, వాళ్ల మనసులని చంపాలి, వాళ్ల పొగరుని చంపాలి, వాళ్ల అధికారాన్ని చంపాలి, నీకు నేనేం తక్కువ కాదు అన్నట్లుగా నీకు నేనెంత అవసరమో నాకు అంతే అవసరం అన్నట్లుగా ఉండాలి. మనం బ్రతకాలి, బ్రతకగలిగి చూపించాలి! కష్టపడగలిగితే ఆడేంటి - మగేంటి, ఎవరయినా బ్రతకగలరు. గుప్పెడు మెతుకులకోసం జానెడు పొట్టకోసం ఎంతకావాలి, బ్రతకటంకోసం. ఆ మాత్రం ఎవరు మాత్రం సంపాదించలేరు. పాచి పనులు చేసయినా కూలీ నాలీ చేసుకునయినా కడుపు కింత తిండి సంపాదించుకోవచ్చు! దేవుడు బ్రతుకు నిచ్చింది. చావటం కోసం కాదు. బ్రతకమన్నవాళ్ల బ్రతకటంకోసం ఎవ్వరు పుట్టాలో, ఎవ్వరు చావాలో అది దేవుడు నిర్ణయిస్తాడు. మనం జీవించడమెలాగో ఆలోచించుకుని ఆచరిస్తే చాలు- అంతే కానీ జీవితాన్ని అంతం చేసుకునే అధికారం మన చేతుల్లోలేదు. ఉంటే ఇవాళ నీవు చావాలని నిర్ణయించుకున్నావు కారు కింద పడ్డావు! చచ్చావా? లేదు. అంటే ఇక్కడ నీ నిర్ణయం కాదు. దైవ నిర్ణయం అవసరం. ప్రస్తుతం నీ విషయంలో అది లేదన్నమాట అంది ఒక విధంగా వేదాంత ధోరణిలో. ఆమెకు కనువిప్పు కలిగించాలని.
జయ అంతా విని ఏడుస్తూ ప్రతిమకి దణ్ణం పెడుతూ " అమ్మా! డాక్టరమ్మా, నాకు డాక్టరమ్మలా కనిపించటం లేదు నువ్వు. ఓ దేవతలా కనిపిస్తున్నావు. నా కళ్లు తెరిపించావు. ఇంక ఎలాగూ వాడి చావ నుంచి బయట కొచ్చేసాను కాబట్టి నా బ్రతుకు నేను బ్రతుకుతా" అంటూంటే
"ఇదివరకేం చేసేదానివి?"
"నర్సు పని....."
"మరెందుకు మానేసావ్?" ఆశ్చర్యంగా.
"మాన లేదు. వాడితో గొడవొచ్చి ఇలా బయటకొచ్చేసా"
"అసలేం జరిగింది?"
"మాకు పెళ్లయి ఐదేళ్లయినా పిల్లలు కలగలేదు. అది వాడిలోని లోపమే అని డాక్టర్లు చెప్పారు. వాడికి పిల్లలంటే యిష్టం. పిల్లలు కావాల్నట..అందుకని" అంటూ ఆగింది సంకోచంగా.
"ఆ..అందుకని?" ఆదుర్దాగా అడిగింది.
"తన దోస్తు ఒకడ్ని తీసుకొచ్చి, వాడితో కులుకు నీకు గర్భం వస్తుంది. ఆ పిల్లాడ్ని నేను మురిపెంగా పెంచుకుంటా, అదు ఈ సాయం నాకు మంచి మనసుతో పెద్ద మనసుతో చేసి పెడ్తానంటుండు. అదితో నువ్వు సరసాలాడితే బిడ్డను కంటే నేను చూసి ఆనందిస్తా" అన్నాడు.
నేను తిరగబడ్డా. ఇద్దర్నీ తిట్టాను. "వెధవా అని పరాయాడ్ని తీసుకొచ్చి పక్కలోకి తోసి, పిల్లల్ని కంటానికి అదు పెద్ద మనసుతో సాయం చేస్తుంటనటానికి సిగ్గులేదూ?" అంటూ కర్ర తీసుకుని కుళ్లపొడిచా. అయినా ఇద్దరూ కర్చి బలంగా నన్ను ఒడిసి పట్టుకుని గదిలోకి లాక్కెళ్లారు. నేను అక్కడున్న కత్తిని గబాల్న అందుకుని, ఇద్దరిలో ఏ ఒక్కరు నా దగ్గరగా వచ్చినా పొడిచేస్తాను" అని బెదిరించి రోడ్డు మీదకు పారిపోయి వచ్చాను. చాలా దూరం వెంబడించారు. చీకట్లో కనిపించకుండా దాక్కుంటూ వాళ్ల బారి నుంచి తప్పించుకుని, ఆఖరికి పరుగున వచ్చి తమ కారు కింద పడ్డాను" అంది ఏడుస్తూ.
"ఏడవకు" అంది ప్రతిమ. మళ్లీ తనే
"ఈ నేటినుంచి నా దగ్గర నర్సుగా పని చెయ్యి.... నిన్ను నర్సుగా కాక, నా సిస్టరుగా చూసుకుంటాను. ఇంక వాళ్లు యిక్కడికి రాలేరులే. నీవిక్కడున్నట్లు తెలుసుకోలేరు కూడా! ఏం భయపడకు. నేను నీకు అండగా ఉంటాను. ఈ రోజు నుంచి ఒక వేళ వాడు వచ్చినా వెళ్లకు వాడిని నమ్మి....." అంటూ ధైర్యం చెప్పి, భరోసా యిచ్చి వెళ్లనని హామీ తీసుకుంది జయ నుంచి.
సమసిపోయిన సమస్య మళ్లీ తలెత్తింది.
నిజానికి జయకు భర్త దగ్గరకు వెళ్లాలని ఉందేమో - ఎందుకుండదు. ఎంతయినా అతను మగాడు. ఈమె ఆడది. ఆడదాని ఆశరణ, మగాడి పంచనా విడదీయలేని బంధాల్లాంటివి. ఆమె తన మనసు వంచించుకుంటోందని భయం మాత్రమే. ఆమెను అనగల్గుతోంది తను గ్రహించలేదా ఏం?" ఇలా ఆలోచిస్తూ ఎంత సేపు గడిపిందో కూడా ప్రతిమ గ్రహించుకో లేకపోయింది. గడియారం వంక చూసింది. దరిదాపు రెండు గంటలు కావస్తోంది.
ఏ జీవితాన్ని చూసినా ఏ జీవితంలోకి ప్రవేశించినా తన అంతరగాహం లోపలికి చొచ్చుకుపోయి

చాలా చాలా టీస్‌గా ఆ బాధలన్నీ కూడా తన నేలా ఆలోచించేయటం తన నైజం? తన మనస్తత్వం! తన దుర్గాం కథల్లోని పాత్రల్లా నటనల్లోని పాపుల్లా, ఆ ఆలోచనలలో జీవించేస్తుంది కొన్ని గంటలసేపు.

కళ్లు భారంగా ఉన్నాయి.

నిద్ర ముంచుకొచ్చింది.

జయ ఎప్పుడు వచ్చిందో తను గమనించనే లేదు. తనా ఊహాలోకంలోకి కాక ఆలోచనా లోకంలోకి వెళ్లిపోతే ఇహలోకంలో ఉండదు ఇక. తను!

చిన్నగా తన మనస్తత్వానికి తానే నవ్వుకుంటూ వెనక్కి వాలింది.

"హూ..ఏమిటో ! ఒక్కో ఆడదాని జీవితం, ఒక్కో రకంగా....." అనుకుంటూ నిట్టూరుస్తూ కుర్చీలోనే వెనక్కి వాలింది.

* * * * * * *

రఘునాథ్ మాధవి యింటికి వచ్చాడు.

తలుపు దగ్గరగా వేసి ఉంది.

అయినా మెల్లగా తోసుకుని లోపలికి వస్తూ "మాధవీ....మాధవీ....." అన్నాడు ఆమె బాత్రూమ్‌లో ఉంది.

ఆ పిలిచింది ఆ వచ్చింది ఎవరో గ్రహించుకుంది.

"అరె, నాన్న వెళ్తూ వెళ్తూ తలుపు దగ్గరకేసి వెళ్తున్నాను, గొళ్ళెం వేసుకోమ్మా" అంటూ చెప్తే మరీ వెళ్లారు కూడా! తనే మర్చిపోయింది. పనులవగానే సరాసరి బాత్రూమ్‌లోకి దూరబడింది. ఇప్పుడెలా? టవల్ కూడా మంచం మీదే ఉంది! అలాగే వెళ్లి తీసుకోటం తన కలవాటే.....రోజు అయితే పర్వాలేదు. ఇప్పుడెలాగ? అతనొచ్చాడాయె లోపలికి. ఉన్న బట్టలు విప్పి మరీ, సర్ఫులో నాన పెట్టేసింది" ఇలా ఆలోచిస్తూంటే మళ్లీ పిలిచాడు రఘు.

"మాధవీ.....అసలున్నావా లోపల?" అంటూ యింకా నయం, బాత్రూమ్‌లో నీళ్ల చప్పుడు విని వస్తూంటే

"ఆ...ఆ...అక్కడే ఆగు. స్నానం చేస్తున్నా!" అంది కంగారుగా.

"ఏమిటే నీది తలుపులు తెరిచేనా? నేను కాబట్టి సరిపోయింది. అదే మరో మగాడో, దొంగో వచ్చి ఉంటే?" అతనంటూంటేనే ఆమె భయంగా

"అమ్మో!" అంది.

"బట్టలు కట్టుకుని రా ఇవతలికి" అన్నాడు.

"అక్కడి టవల్ ఇలా అందించవా?" అడిగింది.

అతను అందించాడు. ఆమె చెయ్యి చాపి అందుకున్నా అనుకోని విధంగా ఆమె సుందర రూపం, నగ్న శరీరం అతని కంట పడనే పడింది. అన్ ఎక్స్‌పెక్టెడ్ దృశ్యం చూసే సరికి అతనిలో. ముచ్చెమటలు పోసాయి. కళ్లు బైర్లు కమ్మాయి. మనసు చలించింది. మగతనం పొడుచుకొచ్చింది. ఆలోచనలు అలజడిని లేవదీసాయి. మనసులో తుఫాను చెలరేగింది. కాళ్లు వణికాయి. గుండె దడ దడలాడింది. చేతులు ముడుచుకుపోతున్నాయి. కళ్లు బైర్లు కమ్ముతూ ఏదో ఏదో యింకా ఏదో కావాలని చూడాలి, కసి తీర్చుకోవాలి అన్నంతగా కోరికను లేవదీసాయి.

అంతే కంట్రోలింగ్ పవర్ తప్పింది.

వెళ్లి వీధి తలుపు గడియపెట్టి సరాసరి వచ్చి బాత్రూమ్ లోకి దూరాడు.

అమాంతంగా వచ్చి టవల్ చుట్టుకుని ఉన్న మాధవిని ఒడిసి పట్టుకుని కౌగలించుకున్నాడు. తన బాహువుల్లో ఆమెని గట్టిగా బంధించి ముద్దుల వర్షం అక్కడా ఇక్కడా ఎక్కడో ఎక్కడో అదుపు లేకుండా కురిపించాడు. ఆమె రిజక్ట్ చేయలేదు. సరికదా కో ఆపరేట్ చేసింది. అవుననలేదు కానీ కాదని మాత్రం అనలేకపోయింది.

ఎందుకంటే ఆ సిట్యువేషన్ తనలోనూ కోరిక, తపన, ఆశ, వేడి, ఉత్తేజం పుట్టించాలి. ఆలోచించుకునే అవకాశం మనసు ఇవ్వలేదు" మనసు వంచించింది" ఆమె తనువు వంగిపోయింది.

రెచ్చిపోయాయి హృదయాలు.

కోరికలు గుర్రాలయ్యాయి.

ఆవేశాలు విజృంభించాయి.

మనసులు సరే అనుకున్నాయి.

హృదయాలు తపనలు పడ్డాయి.

వయసు, కోరిక, కామం ఉద్రేకంతో నిండి పోయి.

రెచ్చిపోయిన ఆ యువ జంట సరాసరి వచ్చి మంచాన్ని అంటి పెట్టుకున్నాయి.

అవధులు దాటారు.

ఆకాశాన్ని అందుకోవాలనుకున్నారు.

విజృంభణలో వీర విహారం పూర్తి చేసారు.

వేడి తీరింది . కోరిక చల్లారింది. వయసు అప్పుడు మేలుకుంది.

కంట తడి పెట్టింది మాధవి.

రఘు దగ్గరగా జరిగాడు.

"నన్ను క్షమించు మాధవి. అన్ ఎక్స్‌పెక్టెడ్‌గా ఇలా జరిగింది నేను కావాలని ఈ తప్పు చేయలేదు. నావల్ల తప్పు జరిగిపోయింది" అంటూంటే

"తప్పు తొందరపాటు నాలోనూ ఉన్నాయి. నాదీ ఉందికదా! ఇద్దరి ఆవేశాలు కోరికల మూలమే ఈ తప్పు అందుకని...."

"ఆ..అందుకని?"

"మనం వెంటనే పెళ్లి చేసుకుందాం...ఏ గుళ్లో అయినా పర్వాలేదు. ఏ దండలో మార్చుకుందా మన్నా పర్వాలేదు" అంటూంటే ఆమె మాటలకి అడ్డు వస్తూ.

"అంత ఖర్మేం పట్టింది మనకు? ఎంచక్కా చదువు పూర్తి చేసుకుని, ఆర్థికంగా స్టాండై నేను మా అమ్మనీ, నీవు మీ నాన్ననీ ఒప్పించుకుని దర్జాగా పెళ్లి చేసుకుందాం!"

"అంత ఆర్థికంగా నిలబడాల్సిన ఖర్మ మనకేమిటి? మీరు బాగా స్థితిమంతులు. పైగా ఆస్తి పాస్తులంతటికీ ఒక్కడివే కొడుకువి. వారసుడివి. ఉన్నదల్లా నీకు మీ అమ్మగారు ఒక్కరే యస్ అన్నాలన్నా, నో అన్నాలన్నా.....ఎలాగూ గారాల కొడుకువే కాబట్టి ఆవిడ్ని ఎలాగోలా ఒప్పించి పెళ్లికి ఓ.కే అనిపించు! మా నాన్నతో ఏం ఇబ్బందీ లేదు. నేనెలాగంటే అలాగే. నేనెవర్ని చేసుకుంటానంటే వారినే ఆయన ఓ.కే అంటారు. దట్సాల్....ఏమంటావు?"

"నో...ఇప్పుడే పెళ్లి ఏమిటి? చదువుకి అడ్డంగా! ముందు చదువు పూర్తవ్వాలి. పెళ్లి చదువుకి ఫుల్‌స్టాప్ పెడుతుంది. అది నాకిష్టంలేదు. ఇకపోతే ఆర్థికంగా అంటావా నాకెంత ఆస్తి ఉన్నా నేను సొంతగా సంపాదించుకోవాలి. నా సంపాదనే నాకు లక్ష్యం. ముఖ్యం. నా ధ్యేయం కూడా. సోమరిపోతులా చదువుకున్నా ఉద్యోగం లేక పెద్దల ఆస్తి మీద ఆధారపడి బ్రతకటం నా ప్రిన్సిపుల్‌కే విరుద్ధం.....సో..వెయిట్ ఫర్ సమ్ ఇయర్స్" అంటూంటే ఆమెకి కోపం వచ్చి-

"మరి ఇప్పుడు జరిగిన సంగతి?"

"టేక్ ఇట్ ఈజీ.....డోంట్ టేక్ ఇట్ సీరియస్లీ........"

"యూ........" పళ్లు బిగించి అంది కాలర్ పుచ్చుకుని.

"నేరం ఇద్దరిదీ .కోరిక ఇద్దరికీ తీరింది. కామ్‌గా వుంటే ఇలాగే గడుపుతూ నేను చెప్పినప్పుడు పెళ్లి చేసుకోగలను. లేదంటే ఫర్‌గెట్ ఇట్......"

"ఏమన్నావు?" కోపంగా అంది.

"కోరికలు చంపుకుని బ్రతకలేం. మనం యువ కులం! అందుకని ఇది మన విద్యార్థులకు కామన్ అండర్ స్టాండింగ్స్ ఎండ్ కామన్ కోపరేషన్స్ దట్సాల్......." అంటూ అతను కదిలాడు.

ఆమె నిర్లిప్తంగా అతను వెళ్తున్న వైపుకే చూపు సారించింది అశ్రువులు నిండిన కళ్లతో.

—(సశేషం)

❑❑❑❑❑❑❑❑❑❑

నడి వయసు వచ్చినా చలాకీగా తరగని ఉత్సాహంతో, చెదరని గ్లామర్‌తో నటించడం సూపర్ స్టార్ కృష్ణకే చెల్లింది. సాహసాలు చేయడం ఆయనకే 'సంభవం'. 'వైభవం' సినిమాతో తనకు పూర్వ వైభవం సిద్ధించగలదని ఆయన దృఢంగా విశ్వసిస్తున్నారు. పద్మాలయా బేనర్‌పై హీరోగా, విలన్‌గా కృష్ణ ద్విపాత్రాభినయం చేసే చిత్రం త్వరలో ప్రారంభమౌతుంది.

# ఆంధ్రజ్యోతి

సచిత్ర
వారపత్రిక

3 జూలై '98
వెల రూ 7/-



★కారులు
'షి'కారులు

★మారుతున్న
కాలంలో
పిల్లలచదువులు

★గగనంలో
కల

సీరియల్

# మగాడా! నీకో నమస్కారం!!

-జి. రామలక్ష్మి

ప్రీతి అపోలోనుంచి బయటకొస్తోంది.

కిరణ్ ఎదురయ్యాడు.

'హాయ్ ప్రీతి..' అన్నాడు నవ్వుతూ

'హలో..' అంది సన్నగా స్మైల్‌చేస్తూ..

'డ్యూటీ అయిపోయి వెళ్తున్నావా?'

'అది తెలిసే వచ్చావా?'

'కాదు చిన్న పనుండి..'

'ఎవరితో?'

'నీతో!'

'అది ఫోన్‌లోనే చెప్తావ్గా...'

'అవుననుకో.. కానీ, కానీ..'

'ఊ.. కానీ,'

'పర్సనల్‌గానే వచ్చి కలుద్దామని..' అంటు వను గుతూ కించిత్ భయంతో వేళ్ళు నలుపుకుంటూ గొణుక్కుంటున్నట్టుగా అంటుంటే ప్రీతికి నవ్వు వచ్చింది–'

'ఆ.. అది అలా నవ్వుతూ మువ్వు మాట్లాడు తుంటే నాకు ఆనందంగా హుషారుగా ధైర్యంగా వుంటుంది' అంటుంటే

'అంతకన్నా కూడా దమువుగా వుంటుందంటావ్!'

'దమువు తీసుకునే స్వభావం నాది కాదు. ఎవరినీ వొప్పించలేను. వేధించలేను. కష్టపెట్టలేను. అంత కన్నా కూడా కష్టపడుతున్నా చూడలేను–అలాంటి మనసు నాది–'

'అఫ్‌కోర్స్. మా అమ్మమ్మది మెత్తదనం మనసు. మా అమ్మది మస్థిరమైన మనసు. నాది కఠిన మైన మనసు–అది నా పెద్దల జీవితానుభవాలను తెలుసుకున్న పరిస్థితులే కావచ్చు. పుట్టుక తీరే కావచ్చు, సంఘం మీదో, మనుషులమీదో ఏర్పడిన అవగాహన వల్లో కావచ్చు. నేను కఠినంగానే కని పిస్తాను.. కనిపించడమే కాదు.. కఠినాత్మురాలినే.. చూసావా, మనస్తత్వాలలో ఎంత తేడావుందో మన మధ్య? ఇప్పుడు చెప్పు.'

'కాసేపెక్కడికయినా వెళ్లి కూర్చుందామా?'

'ఎందుకు?'

'అక్కడికెళ్లి మాట్లాడుకుందాం. కాస్త రిలీఫ్‌గా..'

'ఏం, హాస్పిటల్‌లో కేములేం లేవా?'

'ఉన్నా, వచ్చినా, వర్షులు, ఆయాలు, సహాయ సహకారాలందిస్తూ వినయ్ వున్నారుగా, మనసు రిలీఫ్‌కోసం కాస్త మెంటల్ రిలీఫ్‌కోసం నీ పనికి అడ్డంగా కాక, అది అయ్యేవరకు చూసే ఈ సమ యానికి వచ్చాను'

'నీ పనులు మానుకునా?'

'అవి చూసేందుకు వాళ్ళున్నారుగా..'

'సరే.. సరి.. నేను వన్ అవర్ తప్ప నీతో స్పెండ్ చేయలేను'

'లవ్ అఫైర్స్‌కి అవర్స్ అంట లిమిట్ వుంటుందా? కాలమే తెలవదంటారు ప్రేమికులు..'

'అవి వాళ్ళకయి వుండవచ్చు. But we are not lovers Just only best friends.. so.. ఈ టైములో రాగలను. But not like that lover...అంటూ ఆగింది.

కిరణ్ నవ్వుకున్నాడు. ఆమె మొండితనం అతనికి తెలుసు.

'సరే సరి. నీవలా అనుకుంటే అదే మన మధ్యలో' అన్నాడు.

'కారు తేలేదా?' అడిగింది.

'లేదు–నా ఫ్రెండ్ కారులో డ్రాప్ అయ్యాను. ఎందుకంటే మళ్ళీ నీ కారెక్కి నీతో రావాలిగా. రెండు కార్లలో ఇద్దరం విడివిడిగా ప్రయాణించే కన్నా, ఇద్దరం కలిసి ఒకే కారులో ప్రయాణించాల న్నదే నా కోరిక. ఒకే వాసలో కూర్చోవాలి, ఒకే ప్రయాణం సాగించాలి' అంటూ వచ్చి ప్రీతి పక్కన కూర్చుంటూ–

'నేను డ్రైవ్ చెయ్యనా?'

'ఊ..' అంది.

మగవాడిని కూర్చోబెట్టి ఆడది తను నడు పుతుంటే అతను గిల్టీగా ఫీలవుతున్నాడేమోనన్న ఫీలింగ్ కలిగి–



'పోనీలే. ఇందుకైనా ఒప్పుకున్నావు. అడిగినవెంటనే కాదనక..' అంటూ కారు స్టార్ట్ చేశాడు.

కారు నడుస్తున్నంతసేపు ఆమె మౌనంగానే కూర్చుంది.

'పేషంటు చెల్లెలు సరసని మరో ఐదారు రోజుల్లో డిశ్చార్జ్ చేస్తున్నాము'

'పాపం బాగా సఫర్ అయింది. బోర్ ఫీలవుతోంది. అలా హాస్పిటల్లోనే పడి వుండాలంటే..'

'మరి వంపించేయలేక పోయారా?' అని ఆమె తనను అడుగుతుందని అనుకున్నాడు. అవిధంగా టాపిక్‌లోకి లాగుదామని, మనసు అభిప్రాయం తెలుసుకుందామని-కానీ ఆమె ఏం మాట్లాడలేదు.

'ఏం ప్రశ్నించలేదు'

పైగా అసలు తన మాటలు వింటోందో లేదో కూడా అతనికి అర్థం కాలేదు. అందుకని ఆమె మొఖంలోకి నవ్వుతూ తొంగిచూశాడు. కుక్కపిల్ల అడ్డం వచ్చింది అదే సమయానికి. సడన్ బ్రేక్ పడింది.

ఆమె వచ్చి అతని మొఖానికి ఢీ కొట్టింది ఆ



# పృథ్వీ! నా మాట విను!

'పెళ్లి' సినిమా ద్వారా తెలుగు సినీ రంగంలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకున్న పృథ్వీ తొలి సారి తెలుగులో నటించిన చిత్రం 'జీవితమే ఒక నాటకం' అని చాలా మందికి తెలియదు. దర్శకుడు దాసరి నారాయణరావు ఇటీవల ఒక సభలో ఈ విషయాన్ని వెల్లడించారు. 'ఇప్పుడు బిజీగా వున్నా డని ఎంతో మంది వచ్చి హీరోగా నటించాలని అడగొచ్చు. కాని నా సలహా ఒక్కటే. హీరో పాత్రలు చేయవద్దని' అంటూ దాసరి ఎన్నో హామాటంగా సలహానిచ్చారు పృథ్వీకి. 'అతను ఒకప్పుడు మోహన్‌బాబులా విలక్షణమైన ఆర్టిస్టు. నా సలహా ఏమిటంటే హీరో పాత్రలు వేయవద్దని' అన్నారు దర్శకరత్న. మరి పృథ్వీ ఎలా రిసీవ్ చేసుకుంటాడో వేచి చూడాలి.

కుదుపుకి.

ఇద్దరు అబ్బా అంటూ తల రాసుకున్నారు.

'సారీ..' అంది.

'ఓ.కే..' అన్నాడు.

కుక్కపిల్ల పక్కకు పోయింది.

కారు కదిలింది.

దగ్గరలో వున్న ఓ పార్కు దగ్గర ఆపాడు-

'మనం బాధ్యతగల డాక్టర్లం. ఇలా పనీపాట లేనివాళ్లలా పార్కులకి, సినిమాలకి వెళ్లడం, అసహ్యంగా వుంటుంది-' అంది లోపలికి నడుస్తూనే.

'అంటే, మనం వృత్తికి దాసులమే కానీ, మనుషులం కాదా. మనసు వుండదా?' ఒకచోట కూర్చుంటూ అన్నాడు.

'హూ.. మనసు..' నవ్వింది ఆమె కూర్చుంటూ.

'అంటే..' ఆశ్చర్యంగా అన్నాడు.

'అది వుంటుందని, అందులోనా మీ మగాళ్లలో వుందని నేననుకోను'

'మా మగవాళ్లందరిలో మనసు వుండదనా నీ ఉద్దేశ్యం?'

'వుండవచ్చు. వుండకపోవచ్చు. వున్నా అది అవసరాల నిమిత్తమే ఉపయోగపడుతుంది..'

'నీ మాటల్లోని అర్థం, అంతరార్థం నాకర్థం కావడం లేదు'

'ఇందులో అర్థం కావడానికేం వుంది..'

'ఒక జంట ఏకం కావాలన్నా, ఇరువురి హృదయాలు ఏకం కావాలన్నా, ఒక లవ్ ఎఫైర్ ఏర్పడాలన్నా, ఒక పెళ్లి జరగాలన్నా, ఆడ-మగల మనసులు కలవాలి...'

'అదే నే చెప్పేది...అది వుంటేనే కదా'

'ఏది?'

'మనసు'

'ఎవరిలో?'

'ఆడకయినా మగకయినా-ఆడలో వున్న మనసు అవసరానికి, మగలో వున్న మనసు అవకాశానికి ఎదురుచూస్తుంటాయి'

'అంతేకానీ లవ్ ఏర్పడడానికి ఉపయోగించదా?'

'లవ్ అనేది లేదు. అది కేవలం మన కల్పితం-'

'లవ్ అనేది మూగోదో, కుంటిదో, గుడ్డిదో అనడం విన్నాను కానీ అసలు లేనే లేదు అంటున్నది నీ నోట ముందే వింటున్నాను'

'అవసరాలను పుట్టించేది, తీర్చేది లవ్! భర్త అండని కోరుకునే స్త్రీ లవ్ నటిస్తుంది అవసరార్థం. అదే విధంగా భర్త భార్య ద్వారా కోరికల అవసరాలు తీర్చుకునేందుకై లవ్ నటిస్తాడు-అంతేకాదు, పిల్లల మీద తల్లిదండ్రులు, తల్లిదండ్రుల మీద పిల్లలు, ఇలా ఎవరిమీద ఎవరు ప్రేమలు వెల్లడించినా అవసరాలు, అవకాశాలు, అండ, ఆదరణ, రక్షణ, వీటినిమిత్తమే. మనసు, ప్రేమ, అభిమానం, ఆప్యాయత అనే కవచాలు పరిస్థితులను బట్టి ఒకరు బ్రతకలేరని కాదు. బ్రతకలేక కాదు. భర్త పోగానే ఏ భార్య పోలేదు. భార్య పోగానే ఏ భర్త పోతున్నాడు. ఉన్నన్నాళ్లు ప్రేమ, దోమా, మనసు, వాంఛ, బంధం అంటారు. మరి ఏ ఒకరు పోయినా మిగిలిన వారిలో ఇవి వుండవేం?

పో.. ప్రతి మనిషి బ్రతుకు, అవసరాల నిమిత్తమై సహచర్యాలు చేయుటకై, ఆ కవచాలు తొడిగి ఊసరవెల్లిని మించిన రంగులు, అవతార పురుషులను మించిన అవతారాలు ఎత్తుతూ కాలం గడుపుతారు. that's why I don't believe it dirty love' అంటూ లేచింది-టైము చూసుకుని.

కిరణ్ ఆమె వాగ్ధాటికి, ఆమె అభిప్రాయానికి, ఆమె నిర్ణయానికి ఆశ్చర్యపోయాడు.

ఆ క్షణాన ఆమెతో ఇక తనేం మాట్లాడాలో అర్థం కాలేదు సరికదా.. ఏం మాట్లాడాలన్నా భయం వేసింది. ఆమె సంగతి అతనికి బాగా తెలుసు-

డాక్టర్ డిగ్రీ ఇద్దరూ కలిసి చేశారు.

రెండు మాటలు మాట్లాడితే ఎక్కువనుకుంటుంది-

ఒక్కమాటే మాట్లాడితే తక్కువనుకుంటుంది.

మాటలో ఏమాత్రం పొరపాటు వచ్చినా, మనసు నొప్పి కలిగించినా ఆమె ఇంక ఆ వ్యక్తినే కట్ చేస్తుంది తన స్నేహం నుంచి.

అందుకే అప్పటికి ఇంకే వితండవాదం పెట్టుకోక-ఆమెతోపాటు మౌనంగా వచ్చి కారెక్కాడు.

ఈసారి ఆమె డ్రైవ్ చేస్తోంది.

అతనిని అతని హాస్పిటల్ ఇవతలగా దింపింది-

'మళ్లీ ఎప్పుడు కలుద్దాం?'

'అవసరం వుంటే ఫోనులో మాట్లాడు.. బై..' అంటూ రయ్యన కారు పోనిచ్చింది.

కిరణ్ ఆమె వింత మనస్తత్వానికి ఆశ్చర్యపోయి వెనక్కి నడిచాడు.

ప్రీతి నర్సింగ్ హోంకి వచ్చింది.

ప్రతిమ పేషెంట్లని చూస్తోంది-ప్రీతి కూడా వస్తూనే ఫాలో అయింది.

మరి కాస్సేపటికి ఇద్దరూ అందరినీ చూడడం పూర్తిచేసి వచ్చి తమ రూమ్‌లో కూర్చున్నారు.

'అమ్మా.. నేనుంటాను. నీవు ఇంటికి వెళ్ళు-' అంది ప్రీతి.

'ఏం.. ఇంత ఆలస్యం అయింది ఈరోజు? పేషెంట్స్ ఎక్కువయ్యారా? అక్కడ?'

'అవును?' చెప్పింది ప్రీతి.

'బాగా అలసి పోయినట్టున్నావు. నీవే ఇంటికి వెళ్ళి రెస్ట్ తీసుకో.. నేను ఇక్కడే వుంటాను.

అదీ కాక ఆ వీరయ్య జైలునుంచి వచ్చి మళ్ళీ గొడవ చేసి వెళ్లాడు. ఏక్షణాన వస్తాడో.. వాడినేం చెయ్యాలా, వాడికెలా బుద్ధి చెప్పాలా అన్నదే నా ఆలోచన.. నీవు చిన్నపిల్లవు. వాడు వచ్చినా నీవు మానేజ్ చెయ్యలేవు' అంటుంటే ప్రతిమ-ప్రీతికి నవ్వు వచ్చింది.

'బిడ్డలెంత ఎదిగినా, ఎంత జ్ఞానం సంపాదించినా, అమ్మలు, అమ్మమ్మలు అవుతున్నా తల్లికి, తండ్రికి చిన్నపిల్లలుగానే కనిపించడం ఆశ్చర్యంగా వుంటుంది కదూ? దీనినేం అంటారు పెద్దలు? ప్రేమా, మనసా, బాధ్యతా, స్వార్థమా-దీని పేరేంటి మమ్మీ?' అంది చిన్నపిల్లలాగానే-

ఈసారి ప్రతిమ నవ్వింది–

'అమ్మమ్మ ముందు నేను చిన్నదాన్నే. నా ముందు నువ్వు చిన్నదానివే. ఇలా ఎవరిముందు ఎవరయినా పెద్దలముందు చిన్నవాళ్ళు చిన్నవాళ్ళే.. అది సృష్టి నిర్ణయం'

'ఉహూ.. నీ జవాబు నా ప్రశ్నకి సరైనది కాదు. నేనూ ఇక్కడే వుంటాను ఈ పూట నీతోపాటే'

'ఇంటిదగ్గర పాపం అమ్మమ్మ ఒక్కర్తే వుంటుంది'

'అలవాటే కదా.. ఒంటరి జీవితం..'

'అలా అని, మనం మన బాధ్యతలు, డ్యూటీలు, చూసుకుంటూ ఆవిడని వదిలేస్తామా?'

'అయితే మన్నెళ్ళు.. నేను వుంటా..'

'సరే నీ యిష్టం.. జాగ్రత్త మరి.. అవసరంవుంటే ఫోన్ చెయ్యి.. జయ విషయం జాగ్రత్త.. ఈరోజు అంతగా ఏం సీరియస్ కేసులు లేవులే.. లోజనం...' అంటుంటే..

'నా తిండి సంగతి నేను చూసుకుంటానులే..' అంది ప్రీతి విసుగ్గా..

'ఆమె తొందర ఎందుకంటే–కిరణ్‌తో గడిపిన క్షణాలు, మాటలు, టాపిక్‌లు, ఘర్షణలు, వాగ్వివాదాలు, మళ్ళీ ఒకసారి రిపీట్ చేసుకోవాలంటే హాయిగా, తాపీగా, ఖాళీగా కూర్చుంటే కదా అవన్నీ మననం చేసుకోవడానికి–ఒక్క క్షణం అలోచనలో వున్నా తల్లి సహించలేదు సరికదా, అనుమానాలతో చంపుతుంది ప్రశ్నల వర్షం కురిపిస్తూ మరి!

అందుకే ప్రీతి కంగారు. అదీ బయటపడకుండా జాగ్రత్త పడుతూ–

ప్రతిమ కారు స్టార్ట్ చేస్తూ వెనక్కి తిరిగి చెయ్యి ఊపి మరీ వెళ్ళింది

ప్రీతి లోపలికి నడిచింది. వెనకే కాంతం, జయ వచ్చారు–

* * * * * *

వీరయ్య అఖిల్‌ని వచ్చి కలిశాడు–

'బావున్నావా వీరయ్యా..' అడిగాడు అఖిల్.

'ఏం బాగులేందయ్యా..' నిష్ఠూరంగా.

'ఏం.. సంపాదన చాలడం లేదా?'

'అసలు సంపాదన వుంటేనే కదండయ్యా చాల డానికి–'

'అంటే, ఖాళీగా వున్నావంటావ్..'

'అంతే నండయ్యా..'

'ఇప్పుడు నేను కానీ, మామగారు కానీ, బిల్డింగుల కన్‌స్ట్రక్షన్ చేయడంలేదు–చేయకూడదని కాదనుకో, చాతకావడం లేదు–వయసు పెరిగి, ఓపిక చచ్చి, సంపాదన ఇంక అవసరం లేదనిపించి, రెస్ట్ తీసుకుంటున్నాను' అంటుంటే వీరయ్య అతని మాటలకు అడ్డువస్తూ–

'మీలాంటి పెద్దలు మాలాంటోళ్ళకి పనులిస్తేనే కదయ్యా మేము బతికేది–మీరు మానుకునే ఆలోచన చేసే సరికి మేము ఏటిన పడ్డాము–'

'మేము రెస్టు తీసుకుంటున్నామని మిగతావాళ్ళు వాళ్ళ వాళ్ళ పనులు మానుకోలేదు కదా. అక్కడ మీకు పని దొరకదా ఏం? అసలు మీరు ఖాళీగా వుంటే ఇల్లెలా జరుగుతుంది. కడుపెలా నిండుతుంది?'

'అందుకే బాబు, అది గడవకే ఇక్కడకు వచ్చాను. మీరే ఏదయినా పని ఇప్పించండయ్యా–'

'సరే వాచ్‌మెన్ మానేశాడు. నువ్వు ఆ పని చేయగలవా? ఎన్నాళ్ళని రాళ్ళు రప్పలు మోస్తావు–'

'అలా సెలవండయ్యా.. ఆనందంగా చేస్తా' అంటుంటే ఇంతలో లోపలనుంచి గోపాలరావు వచ్చాడు. 'బయట ఎవరితోనా తన అల్లుడు ఇంతసేపూ మాట్లాడుతుంటు' అని వచ్చి చూసి–

'నువ్వా వీరయ్య! బావున్నావా?'

'ఆ.. ఇన్నాళ్ళూ బాగోలేను. కానీ ఈరోజునుంచి బాగుంటాను అయ్యా..'

ఆయన నవ్వుతూ..

'అదేంటరా నీ తలరాత..'

'అంతేనండి మల్లి.. అఖిల్ అయ్యగారు మన ఇంటి గేటు కాడ వాచ్‌మెన్‌గా పని చెయ్యమన్నారయ్య రేపటినుంచి'

'అలాగా! జీతం ఎంత ఇస్తానన్నాడేం?'

వీరయ్య అఖిల్‌ని చూశాడు. 'అపును కదా. ఆ సంగతి చెప్పనేలేదు' అన్నట్టుగా–

'మీరు చెప్పండి' అఖిల్ అన్నాడు గోపాలరావుని.

'బావుంది. పనిలోకి మనిషిని కుదిర్చింది నువ్వు. జీతం మాట్లాడేది నేనా!' అంటూ–

'పాత వాచ్‌మెన్‌కి వెయ్యిరూపాయలు ఇచ్చి ఆల పాటలవా మేమే చూసుకునే వాళ్ళం. కానీయి. నీవూ అలాగే వుండు–' అన్నాడు గోపాలరావు.

'మీ ఆవిడని కూడా తెచ్చేసుకుని–అదిగో ఆ రేకులు షెడ్‌లో కాపురం వుండండి. పై పనులు ఆమె చూస్తుంది. గేటు పని నువ్వు చూడు' అంటుంటే వీరయ్య తన దగ్గర భుజం మీద వున్న తుండుగుడ్డతో కళ్ళు వత్తుకున్నాడు–

అది చూసి ఇద్దరూ కంగారుపడ్డారు.

'ఏం జరిగింది?' అడిగాడు అఖిల్.

'ఏం వీరయ్యా ఏం జరిగింది అంటే చెప్పవేం?' గోపాలరావు అడిగాడు దెబ్బిస్తూ.

వీరయ్య చాలాకాలం పాటు గోపాలరావు కన్‌స్ట్రక్షన్ ఆఫీసులో పనిచేసే వాడు. తర్వాత అఖిల్ వచ్చాక ఆ ఇద్దరూ కలిసి బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ చేస్తోంటే అక్కడే హాయిగా పనిచేసుకు పోయే వాడు. మరెక్కడికీ వెళ్ళవలసిన అవసరం లేక–భార్య వచ్చిగా ఓ చిన్న హాస్పిటల్‌లో పని చేసేది–ఆమె నర్సు ఉద్యోగం ఇతనికి ఇష్టం లేదు. ఇతని మేస్త్రి ఉద్యోగం ఆమెకి ఇష్టం లేదు. ఇద్దరూ చాలాకాలంపాటు ఒకరిని ఒకరు 'నీ ఉద్యోగం మానేయి. నా జీతం చాలు' అంటూ ఒకరు, 'నీవే మానెయ్యి ఆ దిక్కుమాలిన మేస్త్రి పని' అని ఆమె అనుకుంటూ పోట్లాడుకుంటుంటే గోపాలరావో, అఖిలో పెద్దవారు వారి దగాదాలని–పైగా–

'అందుకేరా, ఇంకా మీలో పొత్తు లేకే పిల్లలు కూడా పుట్టలేదు' అంటూ కేకలేసేవారు.

అందుకే వీరిద్దరికీ కూడా వారి కుటుంబం పరిచయమే! పైగా పిల్లలు పెంగమన్న విషయం కూడా తెలిపాక చాలా బాధపడ్డారు వాడా. ఎందుకో ఎంతలో పనివాళ్ళన్నా తమ పట్ల ఆ మానం నమ్మకం ప్రేమ, చొరవ చూపే వీరయ్య అంటే మామా అల్లుళ్ళు ఇద్దరూ లైక్ చేసే వాళ్ళు అతనిని–

— సశేషం



## దటీజ్ శ్రీకాంత్!

గుండెల్లో అగ్ని పర్వతాలు బద్దలవుతున్నా పైకి నవ్వుతూ కనిపించే పాత్రలు చేయడమనేది కత్తి మీద సాము లాంటిది. ఏకాంతం చెడిన కొట్టినా రసాభాస అవుతుంది. అయితే హీరో శ్రీకాంత్ మాత్రం ఈ తరహా పాత్రల్లో జీవించేస్తున్నారు. 'గిల్లికజ్జాలు' సినిమాలో ఆయన అలాంటి పాత్రను ఎంతో తేలిగ్గా చేసి మెప్పించారు. ఇప్పుడు భీమనేని శ్రీనివాసరావు దర్శకత్వంలో ముస్తాబవుతున్న చిత్రం 'సువభాతం'లో కూడా శ్రీకాంత్ ఇదే టైపు పాత్రలో నటిస్తున్నారు. అంత మాత్రాన శ్రీకాంత్ ఇలాంటి పాత్రలే ధరిస్తారని కాదు. ఇలాంటివైనా, అలాంటివైనా మరెలాంటివైనా ఆయన అలవోకగా చేసేస్తారు. అందులో సందేహం లేదు. 'సువభాతం'లో పాత్ర తనకెంతో నచ్చిందని, నరదాగా నేర్చుకున్న వంట తనకు ఆ సినిమాలో బ్రతుకు దారి చూపుతుందని చెప్పారు శ్రీకాంత్.

# ఆంధ్రజ్యోతి

10 జూలై '98
వెల రూ. 7/-

సచిత్ర వార పత్రిక



సీరియల్

# మగాడా! నీకో నమస్కారం!!

-జి.రామలక్ష్మి

తామూ తర్వాత ఆ బిజినెస్ మానుకున్నాము. కోట్లు గడించి వెనకేసుకుని హాయిగా ఉంటున్నారు. అడపా దడపా ఆమర్త్య అఖిల్ రాజకీయాలలో అక్కడి పెద్ద పెద్ద వ్యక్తులతో రాజకీయ చదరంగం కూడా ఆడి విసిగి పార్టీలు చెడి, పొత్తులు కుదరక అదీ మానుకున్నాడు.

అలా తమ బిజినెస్ ఆగాక, పని లేక వెళ్లిపోయిన వీరయ్య మళ్లీ ఇన్నాళ్లకి పని కావాలంటూ రావటం, పని పలకరించగానే ఏడ్చాడంటే, పిల్లలు ఎలాగూ పుట్టలేదు. పుట్టరని అతనికే కాదు తమకీ తెలుసు. ఎందుకంటే అప్యాయంగా తమనే అంటి పెట్టుకున్న అతన్ని తమ ఫ్యామిలీ డాక్టర్‌కి చూపించింది తామే కనుక!

పోనీ పిల్లలు ఎలాగూ లేరు పాపం పెళ్లాం సంగతి అడిగేసరికి ఏడుస్తున్నాడంటే ఆమె కాస్తా పోయిందా ఏం? అని ఎవరికి వారే మనసులో ఊహించుకున్నారు.

"ఏమయ్యా.....నీ భార్య జయ బాగుందా?" అడిగాడు అఖిల్.

"ఆ...దానికేం అది బాగానే ఉంది........"

"మరి ఇంకెందుకు ఏడుపు?" అడిగాడు గోపాలరావు.

"అది ఇప్పుడు నాకాడ లేదు నా వల్లే దానికి పిల్లలు పుట్టే యోగం లేదని నన్ను ఒగ్గేసి పారిపోయింది"

"ఎక్కడికి?" అడిగాడు అఖిల్.

"ఎవరితోనైనా లేచిపోయిందా?" గోపాలరావు అన్నాడు.

"కాదు......"

"మరి ?" అఖిల్ విసుగ్గా.

"ఎందుకనో ఏమో, ఏకారణం లేకుండానే ఉన్నట్టుండీ బంగారంలా గారంగా చూసుకుంటున్న నన్ను కాదని ఇంట్లోంచి పారిపోయింది"

"ఉన్నట్టుండి అది అలా పారిపోవడానికి దాని కేమయినా పిచ్చెక్కిందా ఏం? నువ్వే ఏదో అని ఉంటావు" గోపాలరావు అన్నాడు.

"సత్యం దొరా నేనేం అనలేదు. తిట్టలేదు. కొట్టలేదు. పైగా [illegible] దానికో సిల్కు చీర అట్టు కొన్నా కూడా.." తల మీద చెయ్యి ఉంచుకుంటూ ఒట్టేస్తు మరీ చెప్పాడు.

"అలాగా! పిల్లలు పుట్టనప్పు వార్త విని డిప్రెస్ అయి వుంటుంది . అసలు [illegible] బతికే వుందా?" అనుమానంగా గోపాలరావు అన్నాడు.

"ఆ...బతికే వుంది . గుండ్రాయిలా ఉంది !"

"ఎక్కడ?"

"స్త్రీ నర్సింగ్ హోమ్‌లో నర్సుగా ప్రతిమ డాక్టర్ దగ్గర పని చేస్తోంది" అంటూంటే అది విన్న అఖిల్ షాక్ తిన్నాడు.

"మరయితే ఏదో చెప్పేసుకోలేకపోయావా నీ పెళ్లాన్ని?"

"ఆవిడ పంపటం లేదు. దొరా! పైగా నన్ను రెండుసార్లు జైలుకు తోయించింది. ఇన్నాళ్లు జైల్లోనే జీవితం గడిపాను. రాకుంటే నన్ను మిమ్మల్ని కలవలేకపోయానా అయ్యా?"

"మరి ఈ సంగతి ఇది వరకే చెప్తే ఆ జైల్లో బాధ పోలీసుల దెబ్బల బాధ వుండేది కాదు కదా! అయినా ఆవిడకేం బుద్ధి భార్యా భర్తలను విడదీసి పుణ్యం కట్టుకునే బుద్ధి!" అఖిల్ కోపంగా అన్నాడు.


"సరే ముందు నువ్వయితే రేపటినుంచి నన్ను డ్యూటీ చెయ్యి. మిగతా విషయాలు మేము ఆలోచించి తీరుస్తాము" గోపాలరావు హామీ ఇస్తు స్పష్టంగా అన్నాడు.

వీరయ్య ఇద్దరికీ నమస్కరించి కాళ్లకు దణ్ణం పెట్టి

"వస్తానయ్యా. రేపు పొద్దున్నే వచ్చేస్తా....." అంటూ

"అమ్మగారు, పిల్లలూ లోపల ఉన్నారామ్మా?"

"రేపు చెప్తాలే, ముందెళ్లిరా. ఇప్పటికే చాలా లేటయింది నీతో మంతనాలేసి" అంటూ అఖిల్ లోపలికి నడిచాడు. వీరయ్య వెళ్లిపోయాడు. గోపాలరావు అక్కడే ఉన్న ఉయ్యాల సోఫాలో నడుం వాల్చాడు. మెల్లగా ఊగుతూ. అతనికి అఖిల్ ప్రవర్తన ఒక్కొక్కసారి మరీ వింతగా అనిపిస్తుంది. ఏం



...ఫోన్‌లో ఏం సాధించాలనుకుంటున్నాడో అసలు అతనికి ఆఫెక్షన్ అనేది ఉందా? అది ఎలాంటిది? ఇలా గోపాలరావు ఆలోచనలు సాగిపోతున్నాయి. అతనిలో ఒక విధంగా టెన్షన్, భయం కమ్ముకున్నాయి!! అలా ఆలోచిస్తూనే తనకు తెలీకుండానే మగత పట్టేసింది అతనికి.

* * * * * *

ఫోన్ రింగయ్యింది.

ప్రతిమ తీసింది రిసీవర్.

"హలో......" అవతలి కంఠం విని.

తక్షణం ఫోను పెట్టేసింది.

మళ్లీ మళ్లీ అలా రింగవుతూనే వుంది ఫోన్.

ఈసారి వార్నింగ్ ఇద్దామని ఎత్తింది. కానీ అవతలి నుంచి.

"ఫోన్ పెట్టేస్తే సరాసరి యింటికే వచ్చేసా....." మర్యాదగా విను" అన్న హెచ్చరిక విని.

"వరదకి యాక్సిడెంటు జరిగి దాదాపు నెల అవుతోంది. ఒక్కసారయినా వచ్చావా, చూశావా, రిలేషన్‌తో కాకున్నా కనీసం ఓ డాక్టర్‌గా" అంటూంటే.

"నా అవసరం లేదు. మీ కుటుంబంలో, మీ కుటుంబ సభ్యులతో ఇకపోతే పేరు మోసిన పెద్ద డాక్టర్లు ఉండనే ఉన్నారు. డాక్టర్లకేం కరువు లేదు, సిటీలో.. అంతేకాకుండా మీ విషయాలు, మాతో స్నేహాలు, మా వ్యక్తిగత విషయాలు కూడా మీకు అనవసరం. మరోసారి ఇలా ఫోన్ చేయటానికి కలవటానికి ఏదో వంకన మాట్లాడటానికి ప్రయత్నించకండి" అంటూంటే.

"నేను ఫోన్ చేసింది మీ స్నేహాల, సేవలకోసం కాదు"

"మరి?" మొన్నటిదాకా అజ్ఞాతంగా ఫోన్ చేయటంలో మీ ఉద్దేశ్యం ఏమిటి? మానుంచి ఏం కావాలి? ఏం కోరుకుంటున్నారు?" కోపంగా అంది.

"వరద విషయం చెప్తే నీవు ట్రీట్ బాగా కేర్ తీసుకుంటావన్న ఆశతో మీరు ఇంటికి వచ్చాక ఫోన్ చేయటం ఆరంభించాను. హాస్పటల్లో నీవు కానీ ప్రతిమా నా ఫోన్ విని తిప్పిపోయి మాట్లాడితే అది మీ ప్రెస్టేజ్‌కే మచ్చ అని ఇంటికి వచ్చేదాకా ఆగి వెయిట్ చేసి ఎంత రాత్రయినా ఫోన్ చేస్తున్నాను.

"విన్నారుగా నా నిర్ణయం. మరి ఇప్పుడేం కావాలిట తమరికి...నో రిలేషన్స్, నో అఫెక్షన్స్, నో ఫ్రెండ్‌షిప్స్... మానుంచి...." అంటూ ఆమె ఆవేశంగా అంటూంటే.

"అవేం కావాలని కాదు. ఈ రోజు ఫోన్ చేసా! అవి మాకు అక్కర్లేకున్నా, వీరయ్యకి భార్య కావాలిట. జయని పంపించు. వాళ్లని విడదీసే అధికారం నీకు లేదు. భార్యాభర్తల అను బంధం తెంచటానికి నీకేం అధికారం ఉంది....." అంటూంటే.

"సంసారాల గురించి, భార్యాభర్తల బంధాల గురించి ఆఫెక్షన్ల గురించి మీరు మాట్లాడుతూంటే వేశ్యపేట వేద పారాయణాలు వింటున్నట్లుగా ఉంది. ఇన్నాళ్లు ఈ రూటులో మీతో స్నేహం, సంబంధం, మాటలు కలుపుకోటం, చేద్దామనుకుంటున్నారేమో, మీ ప్రయత్నాలు వృధా! నేను జయని పంపను. వీలుంటే డైవర్స్ ఇప్పిస్తాను. దగ్గరుండి మరీ.....పాడు మగాళ్లతో కాపరాలు కన్నా విడిగా రెక్కల కష్టం చేసుకుని ఒంటరిగా బతకటమే ఆడదానికి సేఫ్టీ ఈరోజుల్లో! నిజానికి మగవాడి అండ రక్షణ కోసం కావాలి! కానీ, ఆ రక్షకుడే భక్షకుడైతే కాము పిశాచి అయితే డబ్బుకు అమ్ముడు పోయే వ్యక్తి అయితే అవసరం తీర్చుకుని వదిలేసే వాడయితే అమ్ముడుకో, తాకట్టుకో పిల్లల కోసమో పరాయి మగాడి దగ్గరకు పంపించే వాడే అయితే అయినా కూడా ఆడది కాపురం చెయ్యాలా? నో, ఇట్ ఈజ్ ఇంపాజిబుల్. అందుకే ఆమె రాదు. నేనూ పంపను. త్వరలో డైవర్స్ ఇప్పిస్తా.....డోంట్ వేస్ట్ మై టైమ్ అండ్ ఎనర్జీ......" అంటూ ఫోన్ పెట్టేసింది ప్రతిమ.

ఎలక్ట్రిక్ షాక్ తిన్న వాడిలా ఫోన్ రిసీవర్ని అలాగే పట్టుకుని నిలబడిపోయాడు చాలాసేపు. అతనికి తీరని అవమానం చిన్నతనం, డిప్రెషన్, షాక్ వంటివి కలిగాయి ఓ క్షణంపాటు. కోపంతో అతని ముఖం ఎర్రబడింది. పళ్లు పటపట కొరుక్కున్నాడు. శరీరం అవమానంతో ఊగిపోయింది. అతనిలో ఎనలేని ఆవేశం, పేరుకువచ్చింది ఆ క్షణాన!

* * * * * *

వరద బాధగా కూర్చుంది.

లతా, మాధవి దాదాపు రోజు విడిచి రోజు సాయంకాలపు వేళల్లో వస్తూనే ఉన్నారు. కబుర్లు చెప్తున్నారు. కాలేజీ విషయాలు చెప్తున్నారు. ఓ గంటా రెండు గంటలు వరదతో గడిపి వెళ్తున్నారు. అయినా ఆమెకి ఎందుకో దుఃఖంగా ఉంది.

కిరణ్,వినయ్, తల్లి, తండ్రి, దాదా అందరూ వస్తూ వెళ్తున్నారు. ఆఖరికి రఘునాథ్ కూడా వస్తూనే ఉన్నాడు మొదట్లో కొన్నాళ్ల వరకు కానీ కార్తీక్ మాత్రం రావటంలేదు. వచ్చి అప్పుడే పది రోజులు పైనే అయ్యింది. ఇదేనా ప్రేమంటే? ప్రేమికుడి కుండాల్సిన లక్షణాలు ఇవేనా? అసలు నిజంగా అతను తనని ప్రేమిస్తున్నాడా? లేక తన మంచేనా ఈ ప్రేమ రోగం, వన్ సైడ్ లవ్ కాదుకదా! కనీసం ఎవరితోనా ఏ కబురు పంపించలేదు. ఈ కుంటి దానితో యింక నాకేం పని అనుకున్నాడా కొంపదీసి! ఇలా ఆలోచిస్తూ మనసు పాడు చేసుకుంటోంది వరద!

అందరూ అక్కడి వాతావరణం ఆమెకి బోర్ కొట్టి అలా ముభావంగా ఉంటోంది కాబోలు అనుకుంటున్నారు. అసలు కారణం ఎవరూ గ్రహించలేకపోయారు.

అందుకే అడిగింది మాధవి.

"ఏం జరిగిందే అలా వున్నావు?" అంటూ

వరద కిరణ్ గురించి చెప్తే " అతని ఆదరణ, ఆపేక్ష తనవలలో ఈనడంతయినా ప్రేమికుడనని చెప్పుకుంటున్న కార్తీక్‌కి లేవా? కనీసం చూడటానికైనా రావడం లేదు" అంటూండగా, ఆ మాటలు వింటూ లోపలికొచ్చిన రఘు.

"సారీ, వరదగారూ నాదే తప్పంతా! అతని విషయం మీకు అందించాలనే మీ ఫ్రెండ్ యింటికి వెళ్లాను" అంటూ మాధవి వంక చూసాడు.

మాధవి అతన్ని మురిపెంగా కోపంగా చూసింది. అతను నవ్వుకుంటూ

"మీరా ఆ రోజు ఆమె యింటి దగ్గర...." అంటూ ఆపాడు.

ఆమె కంగారు పడింది.

"ఈ పిచ్చాడు జరిగింది చెప్పేసి పరువు తీసేస్తాడా" అనుకుంటూ మనసులో కళ్లతో సౌంజ్ఞ చేసింది.

"చెప్పొద్దు ప్లీజ్! " అన్నట్టుగా.

"లేదు" అని ఆగి.

"ఇంతకీ అసలు విషయం కార్తీక్ తండ్రిగారి



## కథ నచ్చకుంటే ఒప్పుకోను

"ఈ రోజుల్లో హీరోలమా, దర్శకులమా చూసి థియేటర్లకు ఎవ్వరూ రావడం లేదు, ఒక సినిమాకు కథ ప్రాణం, కథలో పస లేకపోతే సినిమాలు ఆడడం లేదు, అందుకే నేను కథ పరిశీలించనిదే కొత్త చిత్రాలు ఒప్పుకోవడం లేదు" అన్నారు నవతరం హీరో వడ్డే నవీన్. ఎన్టీఆర్ గారు, ఏఎన్నార్ గారే కథలు పరిశీలించే వారు. వారి ముందు మా ఇమేజ్ ఏ పాటి? అందుకే నచ్చిన కథలే ఒప్పుకుంటూ ఆచి తూచి అడుగేస్తున్నాను అని వివరణ ఇచ్చారు నవీన్.

తండ్రి అదే తాతగారు చనిపోయారు. తల్లీకొడుకులు ఊపిరిళ్లారు. ఆ పనిక్కివాళ్లు ఎవరో ఇచ్చిన టెలిగ్రామ్ అందగానే! పదమూడు రోజులు అయిపోయాయి. ఉదయమే వచ్చాడు. ఈ సంగతి మీకు నేను హాస్టల్‌కి రాలేకున్నా, రాకపోయినా ఆరతేర కాపీ మాధవి చేరకాపీ, అందించమన్నాడు. నేను మాధవికి చెప్పి పంపిద్దామనే వెళ్లాను. వాళ్లింటికి ! తీరా వెళ్లేసరికి అద్భుత దృశ్యం అనుకోని అదృష్టంగా నాకు కలిసి వచ్చింది" అంటూంటే మాధవి మొఖం ఎర్రనా కోపంతో కందిపోయింది.

"ఏమిటది?" ఆదుర్దాగా అడిగింది వనజ.

"రాతిం కష్ట!"

"ఏ అదీ ఓ అదృష్టమా? మీరు మరీ జోకులు వేస్తారు" అత అంది నవ్వుతూ.

ఆ ఇద్దరి చూపులూ, ఆ ఇద్దరి మాటలు, ఆ ఇద్దరి మాటల్లోని కంగారులోని భావాలు ఎవరికీ అర్థంకాలేదు. ఆ ఇద్దరికీ తప్ప

"అయితే కార్తీక్ వస్తానన్నాడా? పాపం కార్తీక్‌కి ఎంత కష్టం వచ్చిందో! ఇవతల నాన్న బార అవతల తండ్రిలేని తనం తల్లికి ఉన్న ఆ ఆత్మీంటి అసరా ఒక్కటే (తాతగారు) పోవటం పాపం. నాకు ఏందేనే చాలా బాధగా ఉంది" అంది.

"అతనూ చాలా ఫీలయ్యాడు.....తాతగారు పోయినందుకు కాదు మీకు విషయం నేను చేరవేయనందుకు!"

."అలాగా!"

"ఏం చేస్తాను! చెప్పాలని, విషయం అందించాలనీ ప్రయత్నించి గురుత్వాకర్షణ శక్తికి లోబడి పోయి అసలు విషయమే మర్చిపోయాను....." అంటూంటే మాధవి కళ్ళెర్ర చేసింది! అది వనజ, అత, కూడా గమనించారు.

"ఏమిటో మీ మాటల్లోని అర్థాలు, ఆదిద చూపుల్లోని కోపాలు, పొంత్తాలు, నవ్వులు, మాకేం అనిపిస్తున్నాయంటే మీ యిద్దరి మధ్యా సెంటింగ్ రాబ్ రాంగ్ లాంటిదేదో జరిగిపోయిందని! అంతే కదూ వనజా?" అంది అత రాగాలు దీర్ఘాలు తీస్తూ వాళ్లని ఆటపట్టించాలని.

"ఎస్...ఎస్..." వనజ అంది.

మాధవికి కోపం వచ్చింది.

వెళ్లిపోబోయింది చనువుగా ఆమె చేయి పట్టుకుని ఆపాడు రఘు. వాళ్లు తప్ప ఇంకెవరూ లేరు ఆ గదిలో అందుకే అతని సాహసం –

"నరసనారూ ఉదయం కార్తీక్ అతని తాతగారు, అమ్మమ్మ కూడా వస్తున్నారు మిమ్మల్ని చూడటానికి! వెస్ట్ ఆఫ్ లక్ ఒక విధంగా అప్పటిలోనే పెళ్లిచూపులు జరిగిపోతున్నాయి కదూ – మీరు యాక్టివ్‌గాటయిందని చెప్తంగానే "మీరు కాబోయే అమ్మాయికి యాక్టివ్‌గాటయిందని తెలిసే కూడా వెళ్లి చూడకుంటే మా పెద్దరికం ఏం నిలిచినట్లు? మీ అమ్మ వస్తే బాగుండదు. దానికి తర్వాత

చూపిద్దాం అమ్మాయిని! ముందు మేము ఆ పొజిషన్‌లోనే అయినా చూసేస్తాం. పరామర్శించినట్లు పెట్టుపెట్టి అమ్మాయిని చూసినట్లూ రెండు కలిసివస్తాయి" అన్నారు. నేను రేపోజ కార్తీక్‌ని కలవటానికి వెళ్లినప్పుడు వాడిలో కాలట్టి ముగ్గురూ వస్తారు. ముసలాళ్లని బాగా కాకాపట్టుకోండి వనజగారు' ' అంటూంటే అలా, మాధవి కూడా నవ్వారు వనజతో పాటు.

తర్వాత వాళ్లు వెళ్లిపోయారు.

వనజ ఆలోచనలతో ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అవుతూ మేను వాల్చింది. కళ్లు మూసుకునే కలలు కంటోంది.

వ్రతే వచ్చిన కిరణ్ అది చూసి ఆమె హాయిగా నిద్రపోతోందనుకుంటూ డిస్టర్బ్ చేయటం యిష్టంలేక వెళ్లిపోయాడు.

* * * * *

వనజకి తెల్లారటం అంటే ఓ యుగంలా అనిపించింది. తన ప్రియుణ్ని చూసేయాలన్న తపన, ఆలోచన ఆమెని నిద్రపోన్నివ్వట్లేదు, చేస్తున్నాయి.

తన కళ్లు వున్నది అతనికోసం తన మనసు ఉన్నది అతనికోసం తన ప్రేమ అతనికోసం ఇలా ప్రతిదీ తనలో ఉన్నదంతా అతని కోసమే! అతను తప్ప తనకి ఆనందాన్నిచ్చేది ఈ లోకంలో మరేదీ లేదేమో ...ఎందుకో కార్తీక్ అంటే అంత ఇష్టం తనకి" అతనే తలంపులోనే అతని ఆలోచనల తోనే కన్ను మూసినా, కన్ను తెరిచినా, అతను తన ఎదురుగా వున్నంత సంబరం! అలసటగా ఉన్న కళ్లు మెల్లగా మూతపడ్డాయి. వల్లెటే వెయ్యి మడుటి మీద పడి కురులు సరి చేస్తూ నుదుటిపై ముద్దిడగానే, ఆమె చిరునవ్వుతో అతన్ని వాటేసుకుంది.

"అమ్మ దొంగా పడుకోలేదా?"

"ఏదీ మధ్య పడుకోనిస్తేగా!"

అంటూ ఓ స్వీట్ కిస్ యిచ్చింది.

"ఇది సరిపోదు. నేను చూపిస్తాను చూడు ముద్దులోని మాధుర్యం ఎలా ఉండాలో...." అంటూ అతను పెదాలను తన పెదాలతో ఆమె పెదాలను నొక్కి పెట్టి చుంబించి చిన్నగా కొరికి వదిలిపెట్టాడు.

"వదలకు, వదలకు ప్లీజ్ అప్పా ఆ సుఖంలో నన్ను నీళ్లలో వేసిన పంచదారలా కరిగిపోనీ, ఆ అమృతం ఇంకా కావాలి నాకు" అంటూంటే.

అతను నుదురు, బుగ్గలు, మెడ, పొట్ట, అరికాళ్లు, చెవులు, స్తనాలమీద అక్కడా ఇక్కడా అనేదే లేకుండా ముద్దుల వర్షం కురిపించి పాలబుగ్గలు కొరికి మెడ కిందభాగం చెవులు, చెవుల కిందా నాకి నాకి చక్కిలిగింతలు గొలిపి మరీ వదిలాడు.

ఆమెలో షాక్ వచ్చింది.

శరీరం కంపించిపోయింది.



ఇష్టంలేదా?

'**అ**రణ్యం', 'తెలుగోడు' చిత్రాలలో ద్విపాత్రాభినయం చేసినా నాకు అర్థిరాలేదు, అందుకని 'చీకటి సూర్యులు' సినిమాలో ఎంతో కసితో ద్విపాత్రాభినయం చేస్తున్నట్టు విప్లవ చిత్రాల హీరో ఆర్. నారాయణ మూర్తి అన్నారు. 'చీకటి సూర్యులు'లో ఆయన మేనమామ, మేనల్లుడు పాత్రలు ధరిస్తున్నారు. ఓటమితో పోరాటం చేస్తూ ఇందులో ఎంతో తపనతో ఈ పాత్రలు పోషిస్తున్నట్టు నారాయణ మూర్తి చెప్పారు.

కైపులో మత్తెక్కిన శరీరం పట్టుతప్పింది.

ఆమె తనకు తెలీకుండానే.

"నాకు ఇంకా కావాలి.....ఇంకా ఇంకా కావాలి ప్లీజ్ నీకు తెలిసినవన్నీ ఇచ్చేయ్" అంటూ ఆరుస్తున్నట్లుగా చేతులు పక్క బట్టలను నలిపేస్తూ అంటూంటే సౌందర్య అడిగింది.

"ఏంటే వనజా? ఏం కావాలి? ఏమిటా కలవరింతలు ఏం జరిగింది? ఎవరినీ ఇంకా ఇంకా కావాలంటూ అడుగుతున్నావ్? " అంటూ తట్టి లేపి అడిగింది.

వనజ సిగ్గు పడింది లోలోపల.

"ఏమేం వాగానో" అని బిడియపడింది.


పైకి మాత్రం తల్లిని

"ఏంటమ్మా? ఏం వాగాను?" ఎదురు ప్రశ్న వేసింది.

"నీ ముఖం ఏదో పీడ కల వచ్చినట్లుంది కలవరిస్తున్నావు.....ఇదిగో ఈ వాటర్ తాగి పడుకో...."

— సశేషం

★ 17 జూలై, 1998 వెల రూ. 7/-




ఒక ఆకాశం చాలని 'మేఘం' ఆమె

అతి అలంకరణ అనారోగ్య హేతువు

14వ వారం

సీరియల్

# మగాడా! నీకో నమస్కారం!!

## -జి.రామలక్ష్మి

"పీడ కలా పాడా.....నా ప్రియుడు నన్ను కౌగలించుకుని ముద్దులతో ముంచేస్తూ మరో పనే లేకుండానే స్వర్గం చూపిస్తేను! అమ్మో! రసికుడే నా నాథుడు. కలలోనే ఇంత కవ్విస్తే మరి నిజంగా ఎలా ఉంటాడో"

అని మనసులో అనుకొంటూ చిన్నగా చిలిపిగా నవ్వుకుంటూ.

"అవును ఏదో పీడ కలగా పాడు కల వచ్చింది..." అంటూ మళ్లీ పడుం వెనక్కి వాల్చింది.

సౌందర్య సరసకి దుప్పటి కప్పింది.

సరస పడుకుంది.

సౌందర్య ఆ పక్కనే బల్ల మీద పడుకుంది.

* * *

కార్తీక్‌కి ఎప్పుడెప్పుడు తెల్లారుతుందా - ఎప్పుడెప్పుడు సరసని చూస్తానా అని ఉంది. నిద్రపట్టక డాబా మీద ఒంటరిగా పచార్లు చేస్తూ ఆమె గురించిన ఆలోచనల్లోనే ఉన్నాడు.

ఆమె హాస్టల్లో చేరాక వరసగా ఓ పదిరోజులేమో వెళ్లగలిగాడు.

ఆ రోజు ఇంటికి రాగానే టెలిగ్రాం వచ్చింది. తాతగారు పోయినట్లుగా కాకుండా సీరియస్‌గా ఉన్నట్లుగా అమ్మకి మిగిలింది అత్తారింటి తరఫున ఒక్క తాతగారు మాత్రమే! బామ్మ పోయి చాలా కాలమైంది. వాళ్లకా ఉన్నది ఒక్కగానొక్క సంతానం నాన్న! బామ్మ పోయిన నాలుగేళ్లకే నాన్న హార్టెటాక్‌తో పోయారు పాపం!

తాతగారు అక్కడ పొలాలు, సొంత ఇల్లు, ఆస్తులు ఉండటంతో అక్కడే ఉండిపోయారు. పుట్టిన ఊరి మమకారంతో నా చదువులకోసం అమ్మ ఇక్కడ నాతో ఉండక తప్పలేదు. ఒంటరిగా ఎందుకు? "ఇంకెంత కొంప మునది. మన ఇంట్లోనే ఉండండి" అంటూ ఒక్కత్తే కూతురవడం వలన అమ్మమ్మ, తాతయ్యా అనటంతో మామయ్యల బలవంతంమీద అమ్మా, నేనూ ఇక్కడే వుండిపోయాం. అప్పుడప్పుడు వెళ్లి వస్తేవాళ్లం తాత గారి దగ్గరికి. ఇప్పుడు ఉన్న ఆ అవకాశం కూడా పోయింది.

టెలిగ్రాం చూసి అమ్మ నేనూ ఊరు వెళ్లేసరికి తాతగారు పోయారు. మిగతా కార్యక్రమాలు ఈ పన్నెండు రోజుల్లో ముగించి పదమూడవ రోజు బయటపడ్డాం. ఈ రోజు సరస సంగతి తెలిసినా అమ్మమ్మా, తాతయ్యా "ఈ రోజు వద్దు. రేపు మేమూ వచ్చి చూస్తాం ఆ అమ్మాయిని. ఈరోజు వెళ్లటం మంచిది కాదు" అంటూ ఆపేసారు తనని. లేదంటూ ఉరకలు పరుగులతో పోకపోనా తను! అప్పటికే విషయం రఘుతో కబురంపించాను" అనుకున్నాడు.

అతని మనసు ఆత్రం పడుతోంది.

ఆమె ఏమనుకుందో! ఎలా ఉందో?

తన గురించి, తన మనసు గురించి, తన ప్రేమ గురించి ఏం ఆలోచించి ఏ కొట్టిందో!

మా ఇంటి సమస్యలూ ఇప్పుడే రావాలా?

నా ప్రేయసి మంచం మీద ఎలా బాధపడుతోందో? ఆమెకోసం, ఆమెని చూడటంకోసం, ఆమె పొందుకోసం, ఆమెతో మాట్లాడాలి, సారీ చెప్పాలి. అక్కున చేర్చుకుని ముద్దాడాలి అని మనసు వేధిస్తుంటే" అతను పిచ్చివాడిలా డాబా మీద చక్కర్లు కొట్టడం కన్నా మనసును అదే వేధించే మనసును అదుపులోకి తెచ్చుకోలేకపోయాడు. మదిలో మాత్రం "మనసా వేధించకే!" అంటూ పదే పదే అనుకున్నాడు.

అతనికి నిద్ర రావడం లేదు.

సరదాగా కాలుద్దామన్నా టైం పాస్ కోసమైనా ప్రేయసి గుర్తులు టెంపరరీగా మర్చిపోదామన్నా దేవదాసులా సిగరెట్టు అలవాటూ లేదు. తాగుడుకు అలవాటు పడలేదు. సరస తప్ప పోనీ మరో అమ్మాయి ఓదార్చు అదే దేవదాసుకు చంద్రలా తనకెవరు లేదాయె అనుకున్నాడు.

తన దేవదాసంతటి గొప్ప ప్రేమికుడినా - అతనితో పోల్చుకుంటున్నాను. అయితే ఆ అలవాట్లు.



టింపరేచర్‌గాను అయినా ఉండాలిగా! ఇలా ఏదో ఏదో పిచ్చి పిచ్చిగా ఆలోచిస్తూ నవ్వుకుంటూ కిందికి దిగి వచ్చాడు. తన గదిలోకి వెళ్లి లైట్‌గా మ్యూజిక్ టేప్‌లో ఆన్ చేసి పడుకున్నాడు.

అతనికి నిద్ర పట్టింది కాసేపటికి.

ఆటోమాటిక్‌గా టేప్ ఆగిపోయింది రికార్డ్ అయిపోగానే. తల్లి వచ్చి దుప్పటి కప్పి లైటార్పి అతని వైపు జాలిగా చూసింది.

* * * * *

సమయం పది గంటలయింది.

ఆస్పత్రి వాతావరణంలోకి కార్తీక్, ప్రసాదరావు, జానకి ఎంటరయ్యారు.

కార్తీక్ వాళ్లని సరస ఉన్న రూమ్‌వైపుకి తీసుకెళ్తుండగా దారిలో అఖిల్ కనిపించాడు. అతన్ని చూసి ప్రసాదరావు ఆశ్చర్యపోయి

"ఏం బాబూ ఇక్కడికొచ్చావ్? ఎవరికోసం వచ్చావు?" అని అడిగారు.

"మా నాన్నకి ఎపెండిసైటిస్ ఆపరేషన్ అయ్యింది. అంతా సడెన్‌గా జరిగింది కడుపు నొప్పి రావటం, హాస్పటల్‌కి తీసుకురావడం, డాక్టర్ కిరణ్ ఎమర్జెన్సీగా ఆపరేషన్ చేసి నాన్నకు ప్రాణదానం చేయటం అంతా క్షణాల్లో జర్గిపోయింది తాతగారు........" అన్నాడు.

"ఇప్పుడెలా వుంది?" అడిగింది జానకి.

"ఇప్పుడేం భయం లేదు ! కాస్త నయంగా ఉంది"

"అలాగా చూద్దాం పద....." ప్రసాదరావు అంటూంటే

"తాతయ్యా ముందు సరసని చూద్దురుగాని పదండి" చిరాగ్గా అన్నాడు కార్తీక్.

"వీళ్లూ మన వాళ్లే బాబూ. ఫ్యామిలీ ఫ్రెండ్స్. ఇతనూ నీ వయసు వాడే! వీళ్ల నాన్న నా కొడుకులా మెసిలేవాడు. మేము ఒకే చోట ఉండేవాళ్లం! తర్వాత ఈ మధ్యనేగా నీవు పుట్టిన పదేళ్లకి ఈ పెద్ద ఇల్లు కొనుక్కుని ఇవతల కొచ్చాం. అందాకా అందరం కలిసి ఒకింటి వాళ్ల లాగానే ఒకే కాంపౌండ్‌లో ఉండే వాళ్లం. చాలా ఏళ్ల పాటు"అని అతని భుజం తట్టి -

"పదవోయ్ మీ నాన్నని ముందు చూసి ఆ తర్వాతే మా సరసని చూస్తాము అందరూ నాకు కావల్సిన వాళ్లే" అంటూ

"కార్తీక్, మువ్వెళ్లు ముందు మేము వీళ్ల నాన్నని పలకరించి ఓ పావు గంటయినాక అక్కడికొస్తాం. ఎందుకంటే కాస్సేపు అక్కడ ఎక్కువ సేపే కూర్చోవాల్సి వస్తుంది కదా! ఆ ...అన్నట్టు రూము నెంబరు ఎంత?"

"రూమ్ నంబర్ టెన్!" చెప్తాడు కార్తీక్.

"అయితే మువ్వెళ్లి అక్కడ కూర్చో - ఈ లోగా మేమూ వచ్చేస్తాం" అంటూ ప్రసాదరావు, జానకి వెళ్లారు. అఖిల్ వెనకాలే!

కార్తీక్ సరస రూమ్‌కి వెళ్లాడు.

అక్కడ సరస గోపాలరావు, అఖిల్‌తో మాట్లాడుతోంది. పక్కనే వినయ్, సౌందర్యలు కూర్చున్నారు. వాళ్లంతా ఏదో విషయమై చర్చించుకుంటున్నారు. మాటల మధ్యలో వీరయ్యని వాచ్‌మెన్‌గా పెట్టుకున్న సంగతి కూడా ముచ్చటించుకున్నారు. అదే సమయంలో సడెన్‌గా -

సరస కార్తీక్‌ని చూసింది.

ఆనందం పట్టలేకపోయింది.

"హాయ్ కార్తీక్! హౌ ఆర్ యు?" అంది.

అది విని అందరూ వెనక్కి చూశారు.

'కార్తీక్ అంటే ఇతనా? ఇతనికోసమే తన కూతురు అంతగా కలవరిస్తూ ప్రేమించేస్తూ ఆఖరికి ప్రాణాల మీదికి తెచ్చుకుని, చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు కాలు విరుచుకుని ప్రాణం దక్కించుకుంది' అనుకున్నాడు. అతను వస్తూంటే లోపలికి అతనిని ఎగా దిగా చూస్తూ.

"చూడబోతే మధ్య తరగతి కుటుంబానికి కూడ చెందిన వాడులా లేక మరి కాస్త దిగువకే చెంది, చందాలు చదివాలు చేసుకుని చదువుకుంటున్న ఇంజనీర్‌లా ఉన్నాడు" అనుకున్నాడు మనసులో చకచకా అతని గురించి అంచనాలు వేసేసుకుంటూ. ఎంతైనా బిల్డర్‌కదా! ఇసుక, సున్నం, రాళ్లు, రప్పలు, ఇనుము వీటికి అంచనాలు కట్టి కట్టి ఆఖరికి మనుషులను మనుగడలను, వారి రూపురేఖలను, వారి జీవితాలను సైతం లెక్కలు కట్టి ఖరీదు నిర్ణయించే స్థితికి వచ్చాడు. 'ది గ్రేట్ బిల్డర్ మిస్టర్ అఖిల్'

కార్తీక్‌ని సరస అందరికీ పరిచయం చేసింది. అలాగే అందరినీ కూడా పేరుపేరునా కార్తీక్‌కు పరిచయం చేసింది మళ్లీ!

కార్తీక్ వచ్చి కూర్చున్నాడు ఒక చైర్లో!

సరస అతనిలో ఏదో గడగడా గుక్క తిప్పుకోకుండా మాట్లాడేస్తోంది.

అతను నవ్వుతూ కొన్ని సీరియస్‌గా కొన్ని నవ్వు తెప్పి కొన్ని ఇలా సమాధానాలు ఇస్తున్నాడు.

గోపాలరావు, అఖిల్‌కి సౌంజ్ఞ చేసాడు. అతని విషయాలు కనుక్కోమని.

అఖిల్ తల ఊపాడు ఆ గమనిస్తున్నట్లుగా

అంతలో ప్రసాదరావు, జానకి వచ్చారు. గుమ్మం దగ్గరకు!

వాళ్లని చూసి అఖిల్ ఆశ్చర్యపోయాడు.

అఖిల్‌ని చూసి వాళ్లూ ఆశ్చర్యపోయారు.

ఒకళ్లకొకళ్లకి నోట మాట రాలేదు.

అంతకు ముందే చెప్తాడు మాటల మధ్యలో కార్తీక్ సరసకి.

మా అమ్మమ్మా తాతయ్యలు కూడా వచ్చారు. పక్క గదిలో ఉన్నారని, కానీ వీళ్లనుకోలేదు అఖిల్. అందుకే నోరు పెగలటం లేదు ఆశ్చర్యంలో.........

అఖిల్‌ని అక్కడ చూసినా, ఆ కుటుంబం ఎవరిదో అక్కడున్న వాళ్లు ఎవరెవరో ఏమీ తెలియవు కదా! ప్రసాదరావు, జానకిలకు

సరసని చూడటానికి తాము వచ్చినట్టే వాళ్లంతా వచ్చి వుంటారని అనుకున్నారు మనసులో. మంచం మీద సరస పక్కనే కూర్చుని తల దువ్వుతున్న సౌందర్యని మాత్రం చూసి తల్లే అయి వుండొచ్చు అనుకున్నారు.

'అఖిల్ కూడ చూడటానికి వచ్చి ఉంటాడు. లేదంటే అలా సెపరేట్‌గా దూరంగా ఓ కుర్చీలో ఎందుకు కూర్చుంటాడు ఏమీ కానట్టు? అంటే ఏమీ కావట్లేకదా!' మనసులో అనుకున్నారు ప్రసాదరావు, జానకి.


అలా ఇద్దరి మనసులో ఒకే ఆలోచన మెదిలినట్లుగా ఎలా అనిపించిందంటే ఒకేసారి ఒకరినొకరు ముఖాల వైపు చూసుకుని తలలు ఊపుకున్నారు. కళ్లు గీటుకున్నారు. వాళ్లు లోపలికి రాకుండా అక్కడే నిల్చున్నారు

"రండి తాతయ్యా. రా అమ్మమ్మా. అక్కడే నిల్చుండిపోయారే" కార్తీక్ పిలిచాడు.

"రండి. రండి "అంటూ వినయ్ సౌందర్యలు కూడా పిలిచారు. గోపాలరావు నవ్వుతూ బెంచీ చూపించాడు. వినయ్ నమస్కరించాడు సరసతో పాటు

కానీ, అఖిల్ నుంచే ఎటువంటి రెస్పాన్స్ లేదు. అతనెందుకు వాళ్లను రిసీవ్ చేసుకోలేదు.

సరసకి కాబోయే బంధువులని తెలిసీ కూడా



ఎందుకు పలకరించలేదు? తన కాబోయే అల్లుడి అమ్మమ్మ, తాతయ్యలు అని కూడా తెలిసి ఎందుకు పలకరించలేదు......

కారణం ఉంది!!

ప్రసాదరావు, జానకి వచ్చి బల్ల మీద కూర్చున్నారు. వాళ్లు అఖిల్నే చూస్తున్నారు, అఖిల్ తల పక్కకు తిప్పుకున్నాడు. అతని ప్రవర్తన వాళ్లకు ఎంతో బాధగానూ, మరింత వింతగానూ అనిపించింది.

సరస వాళ్లకు నమస్కరిస్తూ

'ఈయన మా నాన్నగారు, ఆయన మా తాత గారు, ఈవిడ మా అమ్మగారు, ఇతను మా అన్నయ్య, ఇదే మొత్తం మా కుటుంబం అంది " నవ్వుతూ

ప్రసాదరావు, జానకి అంతదాకా అఖిల్ అక్కడ తమలా వచ్చిన L ఫ్రెండో, ఆ కుటుంబానికి సంబంధించిన దూరపు బంధువో అనుకున్నారు! కానీ సరస పరిచయాలతో ఆశ్చర్యంతో పాటు నోట మాట కూడా రాలేదు వాళ్లకి.

అప్పుడు జానకికి కళ్ల నీళ్లు జలజలరాలాయి.

అవి ఎందుకొచ్చాయో ఆ ముగ్గురికే తెలుసు. మిగతా వాళ్లకి తెలియకా కంగారు, ఆశ్చర్యం, సంశయం పుట్టాయి!

ప్రసాదరావు కొద్దిగా తేరుకుని

"మేమెవరిమో తెలుసామ్మా!" అడిగారు.

"ఆ తెలుసండీ. కార్తీక్ అమ్మమ్మ, తాతయ్యలు....." నవ్వుతూ చెప్పింది సరస.

"అంతేకాదమ్మా.....నీకూ బామ్మ, తాతయ్యలమే!......"

అంటూ జానకి అంటే అందరూ ఆశ్చర్యపోయారు. షాక్ తిన్నట్టు ఫీలయ్యారు.

"ఎందుకాశ్చర్యపోతున్నారు? రేపు కార్తీక్కి సరసకి పెళ్లి అయితే మేం సరసకి అదే వరస కాదా అయ్యేది .... అందుకే ముందే వరస కలిపేసింది. ఎంతయినా ఆడ మనిషి కదా! అదుర్దా ఆనందం కొద్దీ......" ప్రసాదరావు నవ్వుతూ అన్నాడు వాళ్ల ఆలోచనలు సందేహాలు కనిపెట్టి.

అందరూ నవ్వుకున్నారు. ఆయన మాటలు విని అఖిల్ మాత్రం కోపంగా చూస్తూ

"ఆరోక జోకా? మీరందరూ నవ్వటానికి?.....వి న్నపిల్లలు, వాళ్లకు మంచీ చెడ్డా తెలియక వయసు తొందరలో ఉరకలేస్తే మనసుని కంట్రోల్ చేసుకోలేక ప్రేమలు, గీమలు అంటూ ఏదో ఒక సెలక్షన్ ఎవరో ఒక తోడును చూసేసుకుని, మనసు అంటే, మనుగడ అంటే, జీవితం అంటే సహజీవనం అంటే తెలియక మోజులో పడిపోటం ప్రేమ అనుకుంటారు. ముఖ్యంగా ఈ ప్రేమలు డబ్బును చూసి పుట్టుకొస్తాయి. డబ్బుతోనే ప్రేమలు, సంబంధాలు, బాంధవ్యాలు, వ్యామోహాలు, గౌరవాలు

ఏర్పడతాయి. ఆడపిల్ల వల వేసిందంటే మగాడి వెనక ఉన్న ఆస్తి చూసి, మగాడు వల వేసాడంటే ఆడదాని వెనక ఉన్న ఆస్తి చూసి లేదా పెద్దల ప్రోత్సాహంతో ఇలాంటి లవ్ ట్రాక్లు వేస్తుంటారు. అలాంటిది లేత వయసులో కామెర్లలా కళ్లకు మసకపొరలు కమ్ముకుని కళ్లు పొరలతో కమ్ముకుపోయి ప్రేమ గీమా అంటూ పెట్రేగిపోతున్న పిల్లలను పెద్దలు కంట్రోల్ చెయ్యాలి లేదా హద్దుల్లో ఉంచాలి. లేదంటే వారి డబ్బాసే పిల్లలను ప్రేమపేర ఉసిగొల్పినట్లు అవుతుంది.

మనం పెద్దలం. వారిని అదుపాజ్ఞల్లో ఉంచే బదులు తగు కుతంత్రం, కుట్ర, స్వార్థం, అనిపించుకుంటుంది." అంటూ అఖిల్ చెప్పబోతూ స్టేజ్ అందుకున్నాడు.

భర్త ముందు జానకి మాట్లాడదు. ఆమెకు మాట్లాడడం తెలియదు. అతన్నే ఎప్పుడూ మాట్లాడనిస్తుంది. ఇంట్లో అయినా బయట అయినా ఎవరి ముందైనా ఏ విషయంలో అయినా అతన్నే మాట్లాడనిస్తుంది. ఆమెకి మాట్లాడటం రాక కాదు. మాట్లాడితే బాగుండదని, హద్దులు మీరుతుందని, అటో ఇటో ఏ విషయం అయినా తేలిపోవాల్సిందే తన మాటలతో అని, అందుకే అవసరం అనిపించే దాకా భర్త గౌరవం కాపాడుతూ తన నోటిని అదుపులో ఉంచుకుంటుంది.

అఖిల్ మాటలు ఆమెకి ఎంతో ఉద్రేకం తెప్పించాయి.

చాచి, చెంప మీద కొట్టాలనిపించింది! అతని ప్రవర్తన గర్వం, అహం , పెద్దలని కూడా గౌరవం లేకుండా ప్రదర్శించినందుకు ఆమె వళ్లు భగభగ మండిపోయింది. భర్తకేసి చూసింది. ఆమె సంగతి తెలిసిన ఆయన ఆమెనే చూస్తుండటట్టే, కన్ను సొంజ్ఞ చేయగలిగాడు.

"శాంతం, శాంతం" అన్నట్టుగా.

ఆమె కూల్ అయింది.

అప్పుడతను అన్నాడు అఖిల్తో

"పిల్ల పెళ్లికి అభ్యంతరమా? "

"అవును!"

"ఎందుకు?"

"మీకు తెలీదా?"

"తెలీదు కనుకనే అడుగుతున్నాను......"

"సరస వెనక కోట్ల ఆస్తి ఉంది. అది చూసే ఆమెని, ఆమె అందంగా లేకున్నా కార్తీక్ లవ్వర్గా ఎంచుకున్నాడు. పెళ్లి గిళ్లీ అంటూ వెంటపడ్తున్నాడు" కోపంగా అన్నాడు.

గోపాలరావు అఖిల్ని-

"స్లీక్ తిప్పిపోవద్దు. వాళ్లు సరసని చూడటానికి వచ్చారు. ఇది హాస్పటల్ ఆమె ఇంకా బెడ్ పేషెంట్ - వాళ్లూ పెద్దలు, గౌరవించి మాట్లాడి పంపించు!" అంటూ హెచ్చరించారు.

"ఆ ...గౌరవం వాళ్లు ఉంచుకోవాలి. వచ్చారు. విషయాలు వివరంగా తెలుసుకున్నారు. అప్పుడైనా పెళ్లి టాపిక్ ఎందుకు తేవాలి? మనవడినే బయటికి తీసుకెళ్లి ఈ పెళ్లి మన కొద్దు అని చెప్పి ఉంటే వాళ్ల గౌరవం వాళ్లు నిలబెట్టుకుని ఉండేవాళ్లు! అలాకాక ఈ తంతంతా చూస్తే వాళ్లే పెళ్లిద్దరినీ ప్రేరేపించినట్లు కనిపిస్తోంది?"

"దేనికోసం దాడి?......" కోపంగా వినయ్ అడిగాడు.

"దేనికోసమో మనకున్న కోట్ల ఆస్తి మీద కన్నేసి...."

"అఖిల్, ఇంకొక్కమాట ఎక్కువ మాట్లాడితే నేనేం చేస్తానో నాకే తెలియదు"ఆవేశంగా ఊగిపోతూ అన్నాడు ప్రసాదరావు.

"ఆ ఆవేశమే నన్ను ఇంట్లోంచి తరిమేసింది మళ్లీ ఏ ముఖం పెట్టుకుని వచ్చారు నా దగ్గరికి. మీ మనవడికి నా కూతుర్ని ఇవ్వమంటూ"


"అది నీకు తెలీదా? కార్తీక్ ఎవరు?" జానకి అడిగింది.

"L తండ్రిలేని తల్లికి కొడుకు" ఆవేశంగా చెప్పాడు

"ఆ తల్లి ఎవరు?" అడిగాడు ప్రసాదరావు మరింత కోపంగా.

"..........."మౌనంగా చూసాడు అఖిల్.

—సశేషం




ఆంధ్రజ్యోతి
సచిత్ర వార పత్రిక
24 జూలై, 199
వెల రూ. 7/-
రొమాంటిక్ ప్లేయర్ రొనాల్డో

సీరియల్

పదిహేనవ వారం

# మగాడా! నీకో నమస్కారం!!

## -జి.రామలక్ష్మి

"నీ అక్కరా...నీ అక్క....మనింటి ఏకైక ఆడపిల్ల-మనింటి ఆడపడుచు-కార్తీక్ దాని కొడుకేరా, నీకు మేనల్లుడు"-అంటూ జానకి అంటూంటే అందరూ ఆశ్చర్యపోయారు. ఆ సంబోధనలు, చనువులు, తిట్లు వింటూంటే వాళ్ళకి అనుమానం కలిగింది కూడా! అఖిల్ వంక ఆశ్చర్యంగా అనుమానంగా చూస్తుంటే,

"ఎందుకర్రా అలా చూస్తారు ఆశ్చర్యంగా! మేము అతను చెప్పకోకూడదనుకుంటున్నా. చెప్పకుండా నామర్దా అనుకుంటున్న తీద-పేద-వృద్ధ-తల్లితండ్రులము! ఇతను అతనికి మేనల్లుడే! అక్క కొడుకే!...కానీ, ఒకటి మాత్రం నిజం చెప్పన్నాము, పెద్దవాళ్ళము అబద్దాలు చెప్పలేము-నవ్వొంది! మాకు ఇక్కడి కొత్తవరకు ఎవరివరు, ఏమిటి, అన్న వరసలు, మనుష్యులు, ఇతను మా కొడుకే మా కొడుకు కూతురే సరస-అనీ మాకెవరికీ తెలీదు అఖిల్‌కి కార్తీక్‌కి కూడా తెలీదు! అతను ఎవరో అమ్మాయిని ప్రేమించాడని, ఆమెకు యాక్సిడెంటయిందని, చూడడానికి రమ్మంటూ వాళ్ళమ్మని ఒత్తిడి చేస్తుంటే, అసలే మామగారు పోయి అది బాధగా వుంది, అందుకని మేము ముందువచ్చి చూస్తాము పదరా అంటూ వచ్చాము-చూశాము! బంధుత్వాలు వరసలు విన్నాము. ముందు ఆశ్చర్యపోయినా-కించిత ఆనందం కలిగి, "ఇప్పటికైనా వీడు మారాడు" అని భ్రమించాము, కాబట్టి, పెళ్లి ప్రస్తావన తెచ్చాము. వీ అవమానించుకున్నాము కాబట్టి-వెళ్ళిపోవటం మంచిదనుకుంటున్నాం-అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుని-కొంగుతో తుడుచుకుంటుంటే-జానకి,...కార్తీక్‌కీ, ప్రసాదరావుకీ అక్కడ క్షణం వుండబుద్ధి కాలేదు. బయటకు వెళ్ళిపోయారు జానకమ్మని తీసుకుని

సరస "కార్తీక్, కార్తీక్, ప్లీజ్, కార్తీక్ నామాట విను" అంటున్నా వినిపించుకోకుండా, వెనక్కి యినా చూడకుండా వాళ్ళతో పాటే వెళ్ళిపోయాడు.

అఖిల్‌ని వినయ్-గోపాల్‌రావు, సౌందర్య, స్వరూప కొత్తగా చూసినట్టు చూశారు అతన్ని-ఎవరికి వారే మనసుల్లో...

"నీ వెనక ఇంత బ్యాక్ గ్రౌండ్ హిస్టరీ వుందా? ఎవరు లేని ఏకాకిని-అనీ, తల్లీ, తండ్రి, అక్క వున్నా ఎవరూ లేని అనాథ అని చెప్పి ఇన్నేళ్ళు ఎంతగా నమ్మించావు! హాట్సాఫ్ టూ యూ...." అనుకున్నారు. సరస ఏడుస్తోంది వెక్కివెక్కి తండ్రి చేసిన పనికి! అఖిల్ అక్కడినుంచి లేచి వెళ్ళిపోయాడు-సరాసరి వచ్చి కారుస్టార్టు చేశాడు ఇంటివైపుకి-రోడ్డెక్కిన కారు స్పీడందుకుంది.

** ** **

సరస ఏడుస్తోంది

సౌందర్య, గోపాలరావు ఓదారుస్తున్నారు.

"ఇప్పుడు ప్రేమ పెళ్ళి ఆలోచనలు వదిలేసి ఆరోగ్యం సంగతి చూసుకో ముందది ముఖ్యం. ఎవరి తలరాతలో ఎలా రాసి వుంటే అలా జరుగుతుంది. పిచ్చి గగ్గోలు పెట్టే సమయం కాదిది" గోపాలరావు అన్నాడు. "అవును సరసా.... మెంటల్‌గా వీక్ అయితే, ఆ షాక్ ఎంతవరకు వెళ్తుందో చెప్పలేము, ముందు నువ్వు మామూలు మనిషివి అవ్వాలి, బాగా నడవాలి. అప్పుడే తల్లిగా నేను ఆనందించగల్గుతాను. అందాక చాలా టెన్షన్ అనుభవిస్తాను " అంది సౌందర్య ఇంతలో లత, మాధవి వచ్చారు.

వస్తూనే కంగారుగా

"ఏం జరిగిందే! ఎందుకేడుస్తున్నావు?"అంటూ అడిగారు.

వినయ్ చెప్పాడు టూకీగా వాళ్ళకి

అదివిని వాళ్ళు బాధపడ్డారు. లత

"ఆ విషయాలు మాట్లాడుకోటానికి తేల్చుకోటానికి ఇదే సమయం? నువ్వు ముందు కోలుకో! తర్వాత చూడవచ్చు. ...అంది సరస పక్కకి వచ్చి కూర్చుంటూ

"అలా కాస్త ధైర్యం చెప్పండి లతగారు సరసకి....."

వినయ్ అన్నాడు ఆమెకి కన్నుగీటుతూ నవ్వుతూ, ఆమె కంగారు పడింది. ఎవరైనా చూశారా అని! తర్వాత తల దించుకుంది. చిన్నగా నవ్వి, "తుంటరివాడు" అనుకుంది. అదే సమయానికి డాక్టర్ కిరణ్ వచ్చాడు, వస్తూనే "ఈ రోజు ఉదయం నుంచి సరస గారికి అస్సలు రెస్టు ఇవ్వలేదు ఎవ్వరూ....ఇలా అయితే ఆమె వీక్ అవుతుంది.



ఎంతయినా ఆమె పేషెంట్ కదా కాస్తయినా రెస్టు యివ్వాలి వినయ్ నువ్వయినా చెప్పవా?" అంటూ వచ్చి ఆమెని చెకప్ చేసి వెళ్ళబోతుంటే "ఎలోపీగా ఆమె చాలా పీలవుతోంది, పైగా ఇవ్వాళ పండే కదా! అందుకే అందరు చూడటానికి వస్తున్నారు" అన్నాడు వినయ్.

"ఇంకెంత? వారం....వచ్చేవారమే డిశ్చార్జ్ అవుతుంది. ఇంక హాయిగా నడవగలుగుతుంది. అంటూ విష్‌గా నవ్వి వెళ్ళిపోయాడు.

అతను అటు వెళ్తున్న సమయంలోనే ఎదురొచ్చారు శేఖర్, అరుణలు. కిరణ్‌కి విష్ చేశారు. అదిచూసి వినయ్, వాళ్ళని సాదరంగా ఆహ్వానించి, తల్లినీ తాతగారిని పరిచయం చేసి వీళ్ళను వాళ్ళకి పరిచయం చేశాడు.

"చెల్లెలికి యాక్సిడెంట్ అయినప్పుడు చూసి, తీసుకువచ్చి ఇక్కడ జాయిన్ చేసింది వీళ్ళే...అప్పట్నుంచి వీళ్ళు వచ్చి చూసెడుతున్నా మీరు వుండటం లేదు ఆ సమయంలో"" అన్నాడు.

వాళ్ళకు థాంక్స్ చెప్పారు గోపాలరావు, సౌందర్యలు

"ఇంకా మీలాంటి ఉపకారస్తులు, మంచివాళ్ళు మానవత్వం కలవాళ్లు వున్నారు కాబట్టే ఈలోకం ఇంకా ఇలా అయినా వుంది" అన్నాడు గోపాలరావు

"మా అమ్మాయినీ మీ అమ్మాయిని అనుకుని కాపాడినందుకు చాలా థాంక్సండీ" అంది సౌందర్య. వాళ్లు సరస ముఖం చూస్తూ, కళ్ళు ఎర్రబడటం, కళ్ళు వాచి వుండటం చూసి ఆశ్చర్యపోయారు.

"ఎందుకేడుస్తోంది.. ఎనీ ప్రొబ్లమ్..?" అడిగాడు శేఖర్.

"హొ..." అంది సరస

"మరెందుకమ్మా ఏడుస్తున్నావు? అడిగింది అరుణ.

"వాళ్ళ డాడీ ఏదో విషయంలో కాస్త మందలించి వెళ్ళారు- అందుకని చేల్చుకుని రోషంతో ఏడుస్తోంది. యింకెంత? వారం! వచ్చే వారమే కిరణని డిశ్చార్జ్ చేస్తున్నారు డాక్టర్" అంది సరస తల్లి సౌందర్య

"ఇంక యింటికి వచ్చేస్తుంది. ఆరోజు మేమంతా వస్తాము. మళ్లీ కిరణ్ నడవడం కళ్ళారా చూసి ఆనందిస్తాము" అన్నాడు శేఖర్.

సరస నవ్వింది.

"అమ్మయ్య" అనుకున్నారు అంతా.

ఆ తర్వాత కాస్సేపుండి వాళ్ళు వెళ్ళిపోయారు. లత, మాధవిలు కూడా వెళ్ళారు. మళ్ళీ వచ్చే వారమే వస్తామంటూ చెప్పి.

** ** **

ప్రతిమ కారు వచ్చి సరోగ్గా ఇంటిముందు ఆగింది. అప్పుడే సజ్జలో పూలు, టెంకాయ, పూజసామగ్రికి తగినవి అగరుబత్తులు, కర్పూరం, ఇలాంటివి అమర్చుకుని బయటకు వచ్చింది శారద! ప్రీతి గుమ్మం వద్ద వుంది! కూతుర్ని చూడగానే ఆమెకు గుండె ఆగిపోయినంత పనయింది. చెమలు పట్టి దడ, వణుకు వచ్చాయి. ప్రతిమ ఎదురొచ్చి-

"ఎక్కడికీ" అడిగింది.

"గుడికి" చెప్పింది.

"ఇప్పుడా? గుడికా? గుడికా లేక హాస్పటల్‌కా?" అంది అనుమానంగా

"హాస్పటల్‌కి ఇవన్నీ తీసుకెళ్తారా?"

"ఎందుకు తీసుకెళ్ళరు? నాకు అనుమానం రాకుండా వుండడానికి ఇవన్నీ తోడ్పడే ఆయుధాలు కదా!"

"నీకు చెప్పకుండా వెళ్తానా?"

"చెప్తే వెళ్ళనిస్తానా?"

"నేనేం చేస్తున్నా ఎందుకు కాదంటున్నావో నాకు అర్థం కావడం లేదు!"

"నేను ఒద్దంటున్న పనే నువ్వెందుకు ఇంట్రెస్టుగా పట్టుదలగా చేస్తున్నావో నాకు అర్థం కావడం లేదు"

"సరే నీ యిష్టం - గుడికే వెళ్తను"

"గుడికి అయితే, నేను వస్తా పద...."

కాదనకుండా నడిచింది శారద-

ఆమెను అనుసరించింది ప్రతిమ-

అంతదాకా వారిద్దరి వాగ్వివాదం మౌనంగా వింటూ చూస్తున్న ప్రీతికి వాళ్ళిద్దరి ధోరణి వింతగా అనిపిస్తుంది ఇప్పుడే కాదు. ఎప్పుడూ కూడా! అమ్మ అమ్మమ్మ పట్ల ఎందుకంత కటువుగా వుంటుంది. ఏం జరిగింది, ఏం తప్పు చేసింది, అమ్మకే అలా అమ్మమ్మ లొంగిపోయి వుంటుంది ఎందుకు? కనీసం ఎదిరించదు- తిరుగు సమాధానం చెప్పదు.

"కాదనదు! అవుననడమే తప్ప!"

ఏమిటి కారణం?

అమ్మమ్మ ప్రతి స్టెప్పని అమ్మ కాపిస్తుంది.

తనకి అమ్మ తప్ప మరెవరూ ఆశ్రయం లేద

ఇప్పరన్న భయమా అమ్మమ్మకి!

What is there? There is something... But I do'nt know... But, I want that reason...." అనుకుంది ప్రీతి- వాళ్ళు వెళ్తుంటే చూస్తూ...

** ** **

ఫోన్ రింగయింది.. జయ తీసుకుంది.

"హలో..." అంది.

"హలో.." అవతలి కంఠం అంది.

జయ షాక్ తింది. రిసీవర్ పెట్టేసింది.

మళ్ళీమళ్ళీ ఫోన్ రింగయింది.

ఈసారి ఫోన్ ఎత్తి

"ఏమిటీ..." విసుగ్గా అంది.

"నేను మారిపోయానే.. పిల్లలు లేకున్నా సరేకానీ నాకు నువ్వుంటే చాలే.. నేను వాన్‌మెన్‌గా కుదిరా. మంచి ఇల్లు మంచి జీతం, ఇస్తున్నారు. నిన్ను తెచ్చుకోమన్నారే.. నువ్వు వచ్చెయ్యరాదే.. నీ మీద ఒట్టు, నేను మారిపోయా.. నమ్ము నమ్మనే...."

"ఏ, ఇంట్లో ఎవరూ లేరా... నువ్వు ఫోన్ ఎత్తినవే!" అడిగింది జయ.

"లేరు- అందరూ ఆస్పటల్‌కి ఎల్లినారు. ఈ పొద్దు ఆదివారం గందా.. ఆడే ఎక్కువసేపు వుంటారులే"

"ఏటయిందేమిటి?"

"ఆ వాళ్ళ పిల్లకి ఏటో అయిందిలే... మనం అడుగుతామా ఏం, ఎల్లుతుంటారు, వత్తుంటారు.



## సుమన్ సొంత చిత్రం ఎప్పుడు?

మంచి డైరెక్టర్ దొరక్కనే సొంత చిత్రాన్ని కొంత కాలం పాటు వాయిదా వేశానంటున్నారు యాక్షన్ హీరో సుమన్. తనకు ప్రస్తుతం మంచి డైరెక్టర్ అవసరం ఎంతైనా వుందని, ఒక విభిన్నమైన దర్శకుడి చేతిలో తన చిత్రం పడితే బావుంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. తాను అన్వేషిస్తున్న డైరెక్టర్ దొరికిన వెంటనే చిత్రాన్ని ప్రారంభిస్తానని చెప్తారు సుమన్. 'రొటీన్ చిత్రాలు ఎక్కువైపోయాయి, అందుకే ఈ మధ్య చిత్రాలు తగ్గిస్తుకున్నా' అని తెలిపారాయన. 'నావరకు నాకైతే యాక్షన్ చిత్రాలంటేనే ఇష్టం, అలాగని ఎప్పుడూ యాక్షన్ చిత్రాలే చేస్తూ పోతే బావుండదు కదా! దేనికైనా వెరయిటీ వుండాలి' అని వ్యాఖ్యానించారు సుమన్.

# విజయశాంతి ద్విభాషా చిత్రం



విజయ శాంతి నటిస్తున్న చిత్రమంటే ఆమె అభిమానులకు సహజంగానే ఆసక్తి వుంటుంది. 'కర్తవ్యం' చిత్రం నుంచి 'ఒసేయ్ రాములమ్మ' వరకు ఒక ప్రత్యేక ఇమేజిని ఏర్పర్చుకున్న విజయశాంతి మళ్ళీ ఎలాంటి చిత్రంలో నటిస్తారో అని అభిలాంధ్ర ప్రేక్షకులకు కుతూహలం వుంటుంది. లేడీ సూపర్‌స్టార్ తాజాగా తమిళ హీరో శరత్ కుమార్‌తో కలిసి ఒక ద్విభాషా చిత్రంలో నటించనున్నారు. ఈ చిత్రానికి సుప్రసిద్ధ తమిళ దర్శకుడు ఆర్.కె. సెల్వమణి దర్శకత్వం వహిస్తారు. వీరి ముగ్గురి కాంబినేషన్‌లో రానున్న తొలి చిత్రం ఇదే. జూలై 25న షూటింగ్ ప్రారంభమయ్యే ఈ చిత్రం వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల వుతుందని భావిస్తున్నారు.

---

పెద్దోళ్ళ టీను వాళెందుకు, అదీగాక కొత్తగా పనిలోచేరిన గండా, అంతకుముందయితే ఈ అయ్యలకాడ మేస్త్రీగా పనిచేస్తి... ఇప్పుడు ఇంటికాడ వాచ్‌మెన్ పనికి కుదిరినా.. అటికేం గాని, సువ్వెవ్వరో త్తన్?"

"అమ్మో నేను రాను... అమ్మగారికి తెలుస్తే చంపేస్తరు..."

"ఏ, ఆరికి సెనిమిటి తేదా ఏం... అలూమగల ఆరాటం, పోట్లాటలు, కలయికలు తెలికపోదా నీకి?"

"లేదు- ఒగ్గేసిందిట..."

"ఎవరు ఆతను?"

"ఏమో నాకు తెలీదు.. ఆ డాక్టరమ్మని చూస్తేనే నాకు భయం, అసుంటిది ఇవరాలు అడుగుతావా ఏం?"

"ఓసి ఎర్రిమొఖమా- అందుకేనే- నీకు ఆ గబ్బు అంటే మొగడ్ని ఒగ్గేసినవే! ఉన్నది తిందాం- హాయిగా తొంగుందాం- - రావే నా సరసకు, ఆ ఉద్యోగం ఒగ్గేయ్!"

"అమ్మో- నిన్ను నమ్మను, ఈ అమ్మను వదలను- పోనీ ఎట్టేయ్" అంటుంటే

"అది కాదే నా ముద్దుగుమ్మా, ముందు మనం కలుద్దాం, ఆ తర్వాత ఏ అయ్యని అయమ్మ వదిలేసిందో, ఆడిని అట్టుకుని కట్టేసి కొట్టేసి మరీ లాక్కొచ్చి ఆ జంటని కలుపుదాం...."

"అట్టంటావా?"

"అవునే నా చిలకా..."

"ఒక పని చేత్తా... మెల్లగా డాక్టరమ్మనే ఒప్పించి నీకాడకి ఒచ్చేత్తా- అందాకా ఫోన్లలో మాట్లాడుకుందాం, అదీ ఇట్టాగ ఆదివారం అయితేనే పెద్దమ్మ చిన్నమ్మ ఇంటికాడకు పోతేరు సాయంత్రం వేళకి ఆదివారం మూడు నాలుగు దాటితే ఎళ్లిపోయి, మరునటి రోజుదంకా రారు. ఏటి, ఇంటున్నావా? ఆదివారాలు మాత్రమే సెయ్యి ఫోను నాలుగు తర్వాత" అంటూ వాకిలివైపు చూసింది- ఫోన్ పెట్టేస్తూ! అంతే ఆమె గుండె ఝాం అంది!

జీవం వున్నా జీవం లేని మనిషిలా స్థాణువైపోయింది. ఎదురుగా ప్రతిమ నిలిచి వుంది-

నోట మాట రాలేదు జయకి-

కళ్ళనీళ్ళు గిరున తిరిగాయి భయంతో-

గజగజా వణికిపోయింది.

ప్రతిమ శారదని గుడిదగ్గరకు తీసుకెళ్ళి పూజా, దర్శనం, ముగించి ఇంటి దగ్గర డ్రాప్ చేసి మళ్ళీ హాస్పటల్‌కి వచ్చేసింది. ఆ మర్నాడు రెండు ఆపరేషన్ కేసులున్నాయి. అన్నీ సిద్ధం చేసుకుని అనస్తీసియా ఇచ్చే అతనికి ఫోన్లు చేసి అన్నీ స్టీపేర్‌గా వుంచాలని, అందుకే ఆమె తిరిగి రావడం జరిగింది! ప్రీతిని ఆ పూట ఇంటివద్దే వుంచింది తల్లికి తోడుగా. ఒకవిధంగా తను బాధపడింది తల్లిని విడిచినందుకు. అందుకే ఆమె కోర్కె తీర్చి ఆమెకు సాయంగా మనవరాలిని వుంచి మరీ వచ్చింది.

తీరా ఇక్కడికి వచ్చాక విన్నా- చూసిన సంఘటన ఇది!

తను ఏం పాపం చేసిందని అందరిచేత ఇలా వంచింపబడుతోందని బాధపడింది. ఎవరికి ఏ రకంగా సహాయం, ఆదరణ, మంచి, పంచియిచ్చినా అవి తిరిగి తనకు ఏకుకు మేకైనట్లు, గునపాలుగా మారి, తన గుండెల్లో గుచ్చుతూ ఆటాడుకుంటున్నాయి.

గిరున తిరగబోయిన కన్నీళ్ళను కళ్ళలోనే ఇంకింపచేసుకుంది. మనసు దెబ్బతింది. అహం ఎత్తిపొడిచింది. అభిమానం పెల్లుబికింది. అసహ్యం చోటు చేసుకుంది. అంతరాయం కలగకుండా ఆలోచనలు సాగిపోయాయి. మనసు మనసునే ప్రశ్నించింది- ఏమని?

అనాదిగా ఆడది మగాడి చేతిలో ఓడిపోతోంది- వంచింపబడుతోంది- బానిస అవుతోంది- ఊడిగాలు చేస్తుంది- తన్నులు తింటుంది- మగవాడి ఆరాటానికి ఆహుతి అవుతూ హత్య కావింపబడుతోంది. "అనాదిగా మహిళ మగవాడి పెత్తనంలో మోసగింపబడుతూనే వుంది. దీనికి అంతం లేదా? సాంఘికంగా, ఆర్థికంగా, సామాజికంగా స్వేచ్ఛను కోరుకునే హక్కు స్త్రీకి లేదా? ఆమె పెదవులపై విరునవ్వు కదలాడింది. అది ఆనందసూచకమైన నవ్వు కాదు. నిర్వేదానికి నిదర్శనమైన మందహాసం" నవ్వు దాని వెనక ఆరాటం. ఆందోళనలను పైకి కనిపించనీయక మందస్మితయై మగువ మారదా, హింసించే మగాడికే బానిసగా వుండాలనుకుంటుందా? ఏ, మగాడిని కట్టుకుని ఏ ఆడది సుఖపడింది కనక! అయినా అతన్నే చేరాలనుకుంటుందా, అంటే -ఇది బలహీనత- మగాడి అండలేనిదే బ్రతకలేము అనే నిర్ణయమా? ఎందుకు ఆడదానిలో ఈ వీక్‌నెస్- ఏదీ ఇంత జరిగినా మళ్ళీ అతన్నే కోరుకుంటోందా ఈమె మనసు, అన్న ఆలోచనలు పుట్టల్లా చేదు మెదడు తింటుంటే తన ఆలోచనా- కోపము- అసహ్యము- ఛాయలు బైటపడనీయకుండా నిర్లిప్తగా వచ్చి తన రూములో తన సీటులో కూర్చుంది. జయ మెల్లగా భయంభయంగా వచ్చింది.

ప్రతిమ ఆమెను చూసింది- కోపంగా

జయ తలదించుకుతూ- భయంగా-

"నీకు ఇక్కడ ఏం లోటుగా వుంది?"

"ఏం లేదమ్మా..."

"నీలయ్య దగ్గరకు వెళ్ళాలని ఆలోచించుకున్నావా?"

"లేదమ్మా..."

"అయితే ఈ రహస్యపు ఫోనులెందుకు?"

"వాడే చేసాడమ్మా-"

"ఎక్కడినుంచి?"

"అలిసి గారట... ఆరింట్లో వాచ్‌మెన్‌గా కుదిరివాడంట... అక్కా ఈడిని నీ పెళ్ళాన్ని ఈడకి తెచ్చుకుని కాపురం ఎట్టుకో అన్నారంట, అందుకని, నేను మరియమ్మ- రావే జయ- అంటూ ఆడే ఫోను చేసిండు- అదీ ఈ రోజే-"

"అయితేనేం లైన్ క్లియర్ చేసి, గ్రీన్ సిగ్నల్ ఇచ్చేస్తూ ప్రతి వారం ఇట్టాగే ఫోను చేస్తుండరా మగడా అవడం నేను వినలేదనుకున్నావా? అయినా మిమ్మల్ని అని ఏం లాభం! ఈ ఆట ఆడిస్తున్న పెద్దమనిషిని అనాలి నాసీ..."

"అది ఓ క్షణం పాటు అని అయితే వెళ్లాలనుకుంటున్నావా?......"

"......"

"చెప్పే!"

"మెల్లగా చెప్తే అలా..."

—సశేషం

# ఆంధ్రజ్యోతి

31 జూలై 19

సచిత్ర వార పత్రిక

వెల రూ. 7/-



సీరియల్                                                  16వ వారం

# మగాడా! నీకో నమస్కారం!!

## – జి. రామలక్ష్మి

ఛీ సిగ్గు లేదూ ఆ మాట అనడానికి? నువ్వు ఏ పరిస్థితిలో వచ్చావో ఒకసారి ఆలోచించుకో. వెళ్లాలా వద్దా? అన్నదానికి నీకే జవాబు దొరుకుతుంది. నీవేం నిర్ణయించుకున్నా నాకు ఆనందమే అప్తడు" అంది. ఆలోచిస్తూ మెల్లగా జయ బయటికి వచ్చేసింది. ఒకచోట కూర్చుంది. ఆరోజు పేషంట్ల హడావిడి వర్క్ అంతగా లేదు. ఏదో రేపటి రోజున రెండు ఆపరేషన్ కేసులు తప్పితే బహుశా డాక్టరమ్మ ఆపని మీదే వచ్చి ఉంటుంది. ఏమయితేనేం అంతా వినేసింది!

అసలు ఆడికి బుద్ధిలేక ఫోన్ చేస్తే తనెందుకు అంత సేపు మాట్లాడాలి. మళ్ళీ మళ్ళీ ఫోన్లు చెయ్యమని ఎందుకు చెప్పాలి? అసలు వాడన్న దాంట్లో ఎంతవరకు నిజం ఉంది. అసలే వాడు పట్టి బూటకపు మనిషి. అన్నీ అబద్ధాలే చెప్తాడు. నోరు విప్పాడంటే చాలు వచ్చే అబద్ధాలు అల్లి మరీ చెప్తే రకం! నాకు తెలీదా?

అయినా ఆరోజు......ఆరోజు తనకి బాగా గుర్తుంది. తన వల్ల పిల్లలు లేరని కలగరని తెలిసి ఎవడినో తీసుకువచ్చి నాకొడుకు తోసిందు పాపిస్తాడు. కొట్టేవాడు. తిట్టేవాడు తన మాట వినకుంటే మీదపడ్డాడు. అమ్మో ఎలాగో తప్పించుకు వచ్చి తను బైటపడగలిగింది కాని, లేకుంటే ఆలా ఎందరినంపి తన బతుకుతో ఆడుకునే వాడో, అయినా అక్కడ ఆడికాడ వుండలేక, బయటికొచ్చి బ్రతకలేక తను ఏం నిర్ణయించుకుంది. చావాలనే కదా! సమయానికి ఈ డాక్టరమ్మ అడ్డుకుని తీసుకొచ్చి తన బ్రతుకు బాట వేసి ఇక్కడింత చోటిచ్చి నర్సు పని నేర్పించి నీడ కల్పించబట్టే సరిపోయింది. లేకుంటే కూలి పని చేసుకుని బ్రతికినా బ్రతకగలిగినా మాయదారి మగాళ్ళతో బయట వంటరిగా, మగ దిక్కులేక మగాడు వదిలేసిన ఆడదానిలా అందరికీ లోకం అయి, అందరి చేతలకీ అందరి చూపులకీ నలిగిపోయి తన బ్రతుకు ఓ వుల్లి విస్తరాకులా తయారయి ఉండేది. ఆడికాడ ఉన్నా ఆ మగాడు మరో మగాడిచేత నిర్దయంగా 'కాటేయించేవాడే. వంటరిగా బ్రతికినా అదే గతి పట్టి ఉండేది! అమ్మగారు ఆదుకుని బతికే ధైర్యం ఆదరువు ఆధారం కల్పించింది కాబట్టి సరిపోయింది. ఆ నక్కజిత్తులాడి మూలంగానే తన బ్రతుకు ఇలా పడిపోతుల్లోకి లాగబడింది. ఇంకా, ఇంకా వాడిని నమ్మి రమ్మంటే పోవాలా? దేనికి? శారీరక సుఖం కోసమా? అది తనకక్కరలేదు. మరి, అండ, నీడ కోసమా? అదీ తనకక్కరలేదు. ఎందుకంటే అది నాగుపాము నీడ! ఆ పాము పడగ నీడలో తలదాచుకున్నా లాభంలేదు. మరి ఎందుకు ఇంకా అతని ఆలోచన?

పోషణ కోసమా? అది అసలే అవసరంలేదు. తన కాళ్ళమీద తాను నిలబడి పోషించుకోగలుగుతోంది. తనంతటతాను! ఇంకేం అవసరం మగాడితో. మొగుడితో? నథింగ్. మళ్ళీ ఆ మగాడి అహంకారం, అణిగిమణిగి వాడి కస్టడీలో స్వేచ్ఛా సుఖాలు కోల్పోయి బ్రతకటం అమ్మో! తల్చుకుంటేనే భయంగా ఉంది.

"మగాడా! నీకో నమస్కారం!!" నువ్వూ వద్దు. నీ నీడా వద్దు. ఇప్పుడు హాయిగా స్వేచ్ఛగా సుఖంగా సంతృప్తిగా జీవితం గడుస్తోంది.

ఇలా పదే పదే ప్రశ్నలు తానే వేసుకుంటూ జవాబులు తనకు తానే ఇచ్చుకుంటూ, చివరగా ఒక నిర్ణయానికి వచ్చి, లేచి ప్రతిమ గది వైపుకు నడిచింది.

ప్రతిమ అక్కడ లేదు. అన్ని గదుల్లో చూసి, ఆఖరికి బైటకు వచ్చింది జయ. బయట ప్రతిమ ఎవరితోనో రేపటి ఆపరేషన్ చేయించుకునే పేషెంట్‌కు సంబంధించిన వ్యక్తితో మాట్లాడుతూ, ధైర్యం చెప్తోంది. ఆఖరిగా తను విన్న మాటలు –

"ఏం పర్వాలేదు. ఆపరేషన్ సక్సెస్ అవుతుంది. మీరే ఇలా దిగులుపడితే ఆ పేషెంట్‌కి ఇంక ధైర్యం చెప్పేవాళ్ళెవరు చెప్పండి? మేమున్నది ఎందుకు?

మా పేషెంట్లని మేము కాపాడుకుందుకే మా శాయశక్తులా ప్రయత్నిస్తాం. ఆ తర్వాత దేవుడిమీద భారం మోపుతాం. మీరెళ్ళండి. వెళ్ళి త్వరగా నేను రాసిచ్చిన ఆ లిస్టులోని మందులన్నీ తీసుకురండి" అంటూ ప్రతిమ వెనక్కి తిరిగి కారిడార్‌నుంచి లోపలికి వచ్చింది. తన గదిలోకి వెళ్ళి కూర్చుంది.



జయ వెనకే వెళ్లింది.

"ఏం నిర్ణయించుకున్నావ్?" అడిగింది పెన్నుతో పేపర్ మీద ఏదో రాసుకుంటూ.

కళ్లనీళ్లతో అమాంతం జయ వచ్చి ప్రతిమ కాళ్లమీద పడి "నన్ను క్షమించండమ్మా" నేను గతమంతా ఒకసారి బాగా ఆలోచించాను. మళ్లీ నా మగాడినే కాదు ఏ మగాడినీ నమ్మకూడదని నిర్ణయించుకున్నాను. ఇంకెప్పుడూ వాడితో మాట్లాడకూడదు, కనీసం ఫోన్‌లో కూడా మాట్లాడకూడదని నిర్ణయించుకున్నాను. అమ్మో! గతం తల్చుకుంటేనే భయం వాడంటే అసహ్యం. మగజాతి మీదే ఏహ్యభావం కల్గింది నాకు. ఇక ముందు వాళ్ల ఎటువంటి ఎత్తు జరగదు. వాడు ఈడ కొచ్చినా కాళ్లు పట్టుకున్నా" అంది. ఆవేశంగా, కోపంగా ప్రతిమ చిన్నగా నవ్వింది. ఆ నవ్వు నవ్వు కాదు. జాలి, దయ, ఆర్ద్రత, పాపం, అని అని మేళవించిన విరక్తి కలిగిన నవ్వులాంటిది.

అనుభవిస్తే గాని బుద్ధి తెచ్చుకోదు.

ఒక్కో, అనుభవించినా బుద్ధి తెచ్చుకోదు. తను తెల్చుకోలేదు.

తనకి ఏ విషయమైనా తెలియ చెప్పినా వినిపించుకోదు.

మళ్లీ మళ్లీ మగాడినే కోరే మగువ మనసు. నీకేమీ తెలీనీ మగాడు ఆడదాని కీలుబొమ్మలా చేసి ఆడిస్తూ ఆనందిస్తాడు. ఇలా ఆలోచిస్తూ కుర్చీలో వెనక్కి వాలి రిలాక్స్‌డ్‌గా కూర్చుంది కళ్లు మూసుకుని తృప్తితో.

ఆ తృప్తి ఎందుకు? తనలాగే బుద్ధి వచ్చి "మగాడా! నీకో నమస్కారం" అంటూ మరో ఆడది నమస్కారం పెట్టేసి మారినందుకా? లేక తను ఆమెని మార్చగలిగినందుకా? ఏమో తెలీదు. ఎందుకో తృప్తిగా మాత్రం వుంది. అనుకుంది. ఫోన్ రింగయింది.

జయ అందుకుంది. అవతలి గొంతు విని-

"అమ్మా! శ్రీపతి డాక్టరమ్మ లైన్‌లో ఉన్నారు" అంది.

ప్రతిమ కళ్లు తెరిచి రిసీవర్ తీసుకుని అవతలి నుంచి ఆమె చెప్పిన మెసేజ్ అందుకుని కంగారుగా భయంగా "నేను వెంటనే వస్తున్నాను......కంగారు పడకు" అంటూ

"జయా, ఇక్కడ చూసుకో. నేను అర్జెంటుగా ఇంటికి వెళ్తున్నాను" అంటూ హడావిడిగా ఏ విషయం చెప్పక బయటికి నడిచింది. కారు వేగంగా ముందుకు పోనిచ్చింది.

ఆ స్పీడు చూసి జయ కంగారు పడింది.

* * * * *

ఇంటి ముందు కారాపి ప్రతిమ లోపలికెళ్లింది.

వస్తూనే "ఏం జరిగింది?" అంది.

శ్రీపతి అప్పటికే ఎలాగో కష్టపడి శారదని మంచం మీదకు మోసుకొచ్చి పడుకోబెట్టింది. శారద "అమ్మో అయ్యో నెప్పి నెప్పితో చచ్చిపోతున్నాను" అంటూ ఏడుస్తోంది.

ప్రతిమ చెక్ చేస్తోంది. శ్రీపతి చెప్తోంది.

"మన్యు అమ్మమ్మని గుడికి తీసుకువెళ్లి తీసుకు వచ్చి దింపివెళ్లాడు! మన్యు అటువెళ్లగానే కాస్త పనికి బయలుదేరింది. పడుకోబోయే ముందు 'బాత్‌రూమ్‌కి వెళ్లి వచ్చి పడుకుందాం ఇంక ఓపికుండి జాగ్రత్తగా లేవమ్మా స్లిప్' అంటూ బాత్రూమ్‌లోకి వెళ్లి......అయితే ఎవరికళ్ల నెప్పి కింద జారిపడిపోయిందో మన ముసలావిడ్ని తెలియదు కానీ, దానిమీద ఆ చీకట్లో కాలు వేసినట్టుంది. ఇంకేముంది అదుపు జారింది. కిందపడి అరిచింది. అది విని నేను వెళ్లి అప్పుడు బాత్రూమ్‌లో లైటు వేసి అమ్మమ్మని చూసి వంగిని గ్రహించి ముందు వాటిని చెప్పి పడుకోబెట్టి నీకు ఫోన్ చేశాను. మన్యు వచ్చే లోపల ఇదిగో ఇలా బాధ్యని వచ్చి పడుకోబెట్టాను. బహుశా తుంటి దగ్గర ఫ్రాక్చర్ అయివుంటుంది. నెప్పి, వాపుతో పాటు నలుపు భరించలేకపోతోంది. లేచి నిలబడలేకపోతోంది. చెక్ చేస్తున్నంత సేపు శ్రీపతి తను చూసినది, గ్రహించినదీ చెప్తూనే వుంది.

ప్రతిమ కోపంగా శారదను చూస్తూ.

"ఈ ముసల్ది చెప్తే వినదు కదా! ఎప్పటికప్పుడు చెప్తానో, బాత్‌రూమ్‌కి వెళ్లేముందు లైటు వేసుకో! చీకట్లో వెళ్లకు. పెద్దదానివయ్యావు. జాగ్రత్త! అంటూ.........అయినా వింటుందా? అక్కడికీ పెద్ద గొడవలు, పెద్ద కంగారులు ఉన్న దీనికి కావాలి మరి. లేనివి వెనక వెనక ఉంటూ కాయలేక చస్తున్నా......" అంటూ ఆవేశంగా అరిచి "పద, నర్సింగ్‌హోమ్‌కి తీసుకుపోదాం......దెబ్బ బలంగా తగిలింది. ఇ.సి.జి., ఎక్స్‌రే తీయాలి. ఆ హిప్ ఫ్రాక్చర్‌లా వుంది. కమాన్, ఆలస్యం చెయ్యకుండా నడవాలి మనం" అంటూ కంగారు పెడుతుంటే శారద "ఒమ్మో - ఓ అయ్యో నాకా ఇంజక్షన్, ఆపరేషను వద్దు. నేను రాను మీ ఇద్దరి డాక్టర్లు చచ్చిపోయిందే ఇందుకా! ఇంకా చచ్చే వయస్సులో ఈ సర్జరీలు నా మీద ఎందుకు చేస్తారా?" అంటూ మొత్తుకుంది శారద.

ప్రతిమ నవ్వింది.

"ఏంటమ్మా చిన్న పిల్లలా?" అంటూ

ఇద్దరూ కలిసి కారులో పడుకోబెట్టారు. దారం దిగింది పడింది. శ్రీపతి. కారు స్టార్టు చేసింది. ప్రతిమ. శారద నెప్పి భరించలేక ఏడుస్తోంది.

* * * * *

మరికాస్సేపటికి కారు వచ్చి నర్సింగ్‌హోమ్ ముందు ఆగింది. జయ, స్టాఫ్ పరుగెత్తుకొచ్చారు. ఆ ఇద్దరి సాయంతో శారదని లోపలికి తీసుకువచ్చి స్ట్రెచర్ మీద పడుకోబెట్టారు.

ఏం జరిగింది? ఎలా జరిగింది? అనే ధైర్యం అడిగే ధైర్యం జయకి లేదు. ఆయాకూ లేదు.

ఇ.సి.జి. ఎక్స్‌రేలో చూశారు. ఫ్రాక్చర్ అయినట్టు తెలిసింది.

డాక్టర్ డాక్టర్ సమర్థిస్తూ ఆపరేషన్ కావల్సిన ఏర్పాట్లు చేసి తుంటి దగ్గర విరిగిన భాగంలో ఆపరేషన్ చేసి అతికించి కట్టుకట్టారు. శారద మత్తులో ఉంది. ఆమెని అక్కడే తెల్లారే వరకూ ఉంచడం మంచిదని నిర్ణయించుకుని బయటికి వచ్చేశారు. మొట్టమొదటిసారిగా ప్రతిమను తల్లిని చూడ నాదే జాలి, బాధ, దుఃఖం వచ్చాయి. కళ్లనీళ్లు అంతవరకూ ఆపుకోగలిగినా ఎంత డాక్టరయినా మాత్రం హృదయమనేది ఉంటుంది కదా! బరువుగా కన్నీళ్లు కారిపోయాయి. శ్రీపతి కూడా బాధపడింది అమ్మమ్మని అలా ఆ స్థితిలో చూసి. ఏమిటో కొందరి ప్రమాదాలకు అన్నీ ఉంటాయి కానీ, శాంతి ఉండదు. అమ్మకానీ, అమ్మమ్మ కానీ ఏలోటూ లేనివాళ్లే! కానీ ఎప్పుడూ ఆనందంగాను, మనశ్శాంతిగాను, సంతోషంగానూ కాలం గడపటం తనెంతవరకూ ఊహ తెలిసినప్పటినుంచి చూడలేదు.

మనిషి ఆనందంగా తృప్తిగా శాంతిగా జీవించా లంటే ఏం కావాలి? డబ్బా? ప్రేమా? కావల్సిన మనుషుల అండా? దగ్గరితనమా? ధైర్యమా? విజయమా? ఏది - ఏది కావాలి. ఓ మనిషి తృప్తిపడటానికి. ఏం కావాలి? మనసు లాంటి ప్రశ్నల వర్షం కురిపించుకుంటూ వచ్చి కూర్చుంది శ్రీపతి. డాక్టర్లే అలా కంగారుపడితే వాళ్లకు దాము ఎలా ధైర్యం చెప్పగలం అనుకుంటూ జయ, శాంతిం



నిశ్శబ్దంగా ఉండిపోయారు.

* * * * *

హాస్పిటల్‌నుంచి అఖిల్ ఇంటివైపుకు దారితీసాడే కానీ ఇంటికి వెళ్ళ బుద్ధికాలేదు. మెదడంతా ఆలోచనలతో వేడి చేస్తోంది. తనకు తీరని అవమానం జరిగినట్లుగా ఫీలవసాగాడు. ఆవేశం, ఉక్రోషం, కోపం, మితిమీరిన అవమానంగా అతనిలో కంపనం లేపుతున్నాయి. అందుకే ఇంటికి వెళ్ళాలన్న ఆలోచన మానుకుని, సరాసరి క్లబ్‌కి దారి తీసాడు. బాగా తాగేయాలి తనను మర్చిపోవటమే కాక ఈ ప్రపంచాన్ని మనుషులనీ, సంఘటనలనీ, బాధలనీ అన్నీ అన్నీ మర్చిపోయేలా తాగేయాలి. కనీసం అందులోనయినా తనకింత మనశ్శాంతి, మరుపు దొరికితే అంతేచాలు. తనెన్నో సార్లు తాగాడు. అదీ పార్టీలలో, స్నేహితులతో, బిజినెస్ వ్యవహారాలు సెటిల్ చేసుకునేటప్పుడూనూ, కానీ లిమిట్ దాటలేదు. ఒకటి రెండు పెగ్గులు మాత్రమే తీసుకునేవాడు. అదీ ఇంటికి వచ్చే వరకూ ఏ వాసనా మిగల్చక మామూలు మనిషిగా తయారు చేసేది. కొంచెం కాబట్టి! కానీ, కానీ, ఈరోజు అలాకాదు. ఎవరికి తెలిసినా ఎందరు బాధపడినా తప్పతాగాలి. తాగితాగి పడిపోవాలి. పూర్తి నిషాని నెత్తికెక్కించుకోవాలి. ఇలా నెగెటివ్‌గా ఆలోచిస్తూ క్లబ్ ముందుకు చేరి కారు పార్క్ చేసి లోపలికొచ్చి కూర్చున్నాడు. ఓ క్షణం సేద తీర్చుకుని బేరర్‌ని పిలిచాడు. ఆర్డరిచ్చాడు. అతను వెళ్ళేలోపల తన కెదురు సీటులో ఒకతను వచ్చి కూర్చున్నాడు. ఒకరినొకరు ఎగాదిగా చూసుకున్నారు.

"హాయ్......నువ్వు అఖిల్‌వి కదూ!" అంటూ అతను గుర్తు పట్టి అడిగాడు.

"అవును...నువ్వు రమేష్‌వి కదూ?"

"ఆ......నీకన్నాముందు నేనే గుర్తుపట్టాను చిన్న మాటానా నా మెమరీ......" అంటూ చేతులు కలిపాడు. అఖిల్ చేతులతో. అలా ఇద్దరికీ అల వాటు రెండు చేతులూ సౌండ్ వచ్చేలా కలపటం, నవ్వటం, హాయ్ అనుకోటం!

"వాట్ ఎ సర్‌ప్రైజ్..........ఎన్నాళ్ళకిలా కలిసాం? ఏమయ్యావు ఇన్నాళ్లు? బాగా గొప్పవాడివైనట్టున్నావు. ఏం చేసావేం? జీబులా, బ్యాంకులా, పదవులా పథకలా? " కన్ను గీటుతూ రమేష్ వేళాకోళం చేస్తూ అంటూంటే –

"నువ్వు ఇంకా మారలేదన్నమాట! అలా ఇంకా ప్రశ్నలవర్షం కురిపించటం, ఎదుటివారిని మాట్లాడనివ్వక పోవటం ఏం మారలేదన్నమాట......" అంటూ రాని లేని నవ్వు పెదాలమీదకి తెచ్చుకుంటూ

"అదేం లేదు. కష్టపడి పైకివచ్చా! అంతే! " అన్నాడు ఇంతలో బేరర్ ఆర్డరిచ్చినవి తీసుకొచ్చి అఖిల్ ముందుంచాడు. అఖిల్ అన్నాడు.

"నువ్వేమయినా ఆర్డర్ చేసావా?"




"ఇంకాలేదు. ఏదీ కూర్చోగానే తమరు ఎదురయ్యారు. ఆ......"అంటూ బేరర్‌కి ఏదో చెప్పబోయేంతలో

"ఇది చాలు. మనకీ......ఇద్దరం షేర్ చేసుకుందాం!" అన్నాడు అఖిల్ రమేష్‌తో.

అప్పుడు చూసాడు రమేష్ ఆ ఫుల్ బాటిల్ వంకా ఐస్ పీసెస్ వంకా.

"అంటే ఈరోజు ఫుల్ కొట్టేద్దామనే వచ్చావా?"

"అవును"

"ఈరోజేనా? రోజూ ఇంతేనా?"

"రోజూ రాను. కానీ ఈ రోజు రావాల్సివచ్చింది. మనశ్శాంతికోసం. టెన్షన్ పోవటం కోసం ఈ రోజు నాకు మందు క్లబ్ గతి అయ్యాయి" అంటూంటే బేరర్ గుడ్లప్పగించి చూస్తూ చెవులు నిక్కించి వింటూ అక్కడే వుంటే అఖిల్ చిరాకుగా అతనికేసి చూస్తూ

"ఏం చూస్తున్నావోయ్. వెళ్ళు. వెళ్ళి నీ పని చూసుకో" అంటూ గదమాయించాడు.ఆ తను వెళ్ళాలా వద్దా? మీకేం వద్దా? అన్నట్లుగా రమేష్‌ని చూస్తుంటే. వెళ్ళమన్నట్లుగా చేత్తో సైగ చేసాడు.

అతను వెళ్ళిపోయాడు. రమేష్ అఖిల్‌ని ఆశ్చర్యంగా చూస్తూ

"ఏరా అలా డిప్రెసింగ్ మూడ్‌లో కనిపిస్తున్నావు? ఏం జరిగిందేం?" అడిగాడు.

"ఏం లేదురా " అంటూ డ్రింక్ ఇద్దరికీ షేర్ చేసి ఛీర్ కొట్టాడు.

ఇద్దరూ సిప్ చేస్తూ కారా కాజూ తింటూ ఒకరిని ఒకరు చూసుకుంటూ నవ్వుకున్నారు చిన్నగా.

"ఏం జరిగిందిరా? నీ ఫ్రెండ్‌ని కదా! నాకు చెప్పకూడదా? "

"ఏం లేదు కానీ, నీగురించి చెప్పు పెళ్లయిందా? ఛీ అదేం ప్రశ్న. పెళ్లయ్యే ఉంటుంది. పిల్లలా? ఎందరు? ఏం చేస్తున్నారు?" మాటమారుస్తూ అఖిల్ అడిగాడు.

రమేష్ తలదించుకున్నాడు.

"చెప్పరా?"

రమేష్ కళ్లలో నీళ్లు తిరిగాయి.

"ఏం జరిగిందిరా? ఏదీ ట్రాజెడీ కథేనా?" ఆశ్చర్యంగా అన్నాడు.

"నీకు కాక నాకు ఆప్తులు హితులు ఎవరున్నారురా?. ఇన్నాళ్లకు కలిసావు. మనసు విప్పి అన్నీ చెప్పాలనే ఉంది కానీ, చెప్పి నీ మనసు బాధ పెట్టిన వాడనవుతానని ఆలోచిస్తున్నా......అంతే!" అంటూంటే

"నాకు మించిన కష్టాలు నన్ను మించిన బాధలు ఎవరికీ ఉండవులే. అందుకే వినగలను చెప్పు, చెప్పరా ఫ్రెండ్"

అఖిల్ విలటీసాడు. రమేష్ చెప్పసాగాడు.

ఆమెను నేను ఇష్టపడే చేసుకున్నాను కానీ ఇరువైపుల పెద్దలకు ఇష్టంలేదు. కులం, మతం, ధనం, ఆస్తి అంతస్తు అడ్డు వచ్చాయి. అందుకే ఇద్దరం కలిసి పెద్దల నెదిరించి బయటికొచ్చి పెళ్లి చేసుకున్నాము. తను చాలా అందంగా ఉంటుంది. చాలా చురుకు. హుషారుగల మనిషి. నేను ఆమె ముందు చాలా మఫ్‌లా ఉంటాను. అంత హుషారన్నమాట ఆమె. పదేళ్ళు గడిచినా మాకు సంతానం కలగలేదు. ఆమెకి పిల్లలంటే చాలా ఇష్టం. ఆఫ్‌కోర్స్ నాకూ ఇష్టమే! కానీ నాకే లోటని డాక్టర్లు తేల్చేసారు. అయినా అలా సంసారం ఇద్దరి జీవితాలతో సుఖదుఃఖాల మేళ వంగా సాగుతోందే కానీ ఇద్దరి మధ్యా అఘాదం, తీరనిలోటు, తీరని ఆశలు కోర్కెలు, బ్రతుకు మీద అయిష్టత ఇలా ఏర్పడ్డాయి. అటు వంటి సమయంలో ఆమెకు సుధీర్‌తో పరిచయం ఏర్పడింది. బాగా చనువు పెంచుకుంది. మళ్లీ ఆమెలో హుషారు, ఆనందం, చలాకీతనం అతని స్నేహం వల్ల కలిగాయి. నాలోటు నాకు తెలును! నిజానికి ఆమె స్థాయికి అందానికి చలాకీతనానికి నేను తగను. అప్పుడు బాగా ఆలోచించాను

ఆ స్నేహం, చనువు ఎంతవరకూ పోతాయో అని ఊహించుకున్నారు.

— సశేషం


ఆంధ్రజ్యోతి
సచిత్ర
వారపత్రిక
7 ఆగస్టు, 1998
వెల రూ. 7/-

# మగాడా! నీకో నమస్కారం!!

## - జి. రామలక్ష్మి

"నేనూహించినంతా జరిగింది. ఇద్దరిలో శారీరక సంబంధాలు ఏర్పడ్డాయి. బహుశా అది ఎప్పటినుంచో అంటే ప్రారంభ దశ నుంచే ఏర్పడి ఉండచ్చు. కానీ ఆ సిచ్యుయేషన్ నాకంట పడే సరికి కొంత వ్యవధి పట్టింది.

ఒక రోజు ఇద్దరూ నగ్న దృశ్యంలో నా కంట పడ్డారు. తేరుకుని వాళ్ళు బయటకు రాగానే కావాలనే గొడవ పెట్టాను. దాంతో రమణికి అదే నా భార్యకి అతను సపోర్టు ఇస్తూ రెచ్చిపోయి నా మీదకు తిరగబడ్డాడు" అంటూ ఆగి సిగరెట్ వెలిగించి ఓ పెగ్ లాగించి అసలు మళ్లీ చెప్పటం ఆరంభించాడు. రమేష్, అఖిల్ శ్రద్ధగా వింటున్నారు ఊ... కొడుతూ.

నావల్ల ఎలాగో సుఖంలేదు. సంతానం లేదు. సరదా లేదు కనీసం అతనితో నయినా ఆమె సుఖంగా ఉండి పిల్లలకు తల్లి అయితే అంతే చాలు అనుకుని - ఒక వేళ నేనే కలిపితే కొజ్జావాడిలా మిగిలిపోతానని, అడంగిని, గాజు లేసుకున్నవాడిని అయిపోతానని కావాలని రెచ్చగొట్టి, తిట్టి, కొట్టి అతనితోపాటు ఆమెని వెళ్లగొట్టాను. అతను అందగాడు, ఆస్తిపరుడు. ఆమె చేస్తున్న కంపెనీ యజమాని కూడా. ముందు వెనకా అతనికి ఎవరూ లేక రమణి మీద మోజు ప్రేమ పెంచుకున్నాడు. చాలా డేరింగ్ గల వ్యక్తి. అందుకే ఇన్‌డైరెక్ట్‌గా వాళ్లిద్దరినీ కలపాలని రెచ్చగొట్టి పంపేసాను. తర్వాత నా సంగతి ఎలా ఉన్నా వాళ్లిద్దరూ బాగానే ఉన్నారు. ఒక బాబు, పాపకి తల్లిదండ్రులయ్యారు. నేనెంత కాపలా కాసినా కలిసిన ఆ రెండు మనసులు - ఆ రెండు హృదయాలు ఎక్కడో అక్కడ ఎలాగో అలాగ అల్లుకోక పెనవేసుకోక మానవు.

అందుకే నేనే కలిపేసి, నేనే పక్కకి తప్పుకున్నాను. ఓ మగాడిగా నేను చేసిన పనికి అందరూ నన్నే దుమ్మెత్తిపోసారు. ఆఖరికి వాళ్లిద్దరూ కూడా ఈనాటికీ నన్ను ద్వేషిస్తూనే అసహ్యించుకుంటూనే ఉంటారు. ఎటువంటినిందకి సంఘంలో గురిచేయక కాపాడుకు వస్తున్నాను! ఇదీ నా కథ! ఈ క్లబ్‌లో గంటల తరబడి కాలక్షేపం చేస్తూంటాను. వచ్చిన కాస్సేపటికే మత్తులో మునిగిపోతాను. అందుకే ఎవరు పలకరించినా, విష్ చేసినా నాకేం గుర్తుండదు. అలా గుర్తురాకే నువ్వు వచ్చి వెళ్తాం టావా రోజా' అంటూ అడిగాను. అంటూంటే అంతే విని అఖిల్ నిట్టూర్చాడు. అతని స్థితికి తాగిన నిషా దిగిపోయింది అఖిల్‌కి.

"నిజంగానే ఎవరూ లేక ఒంటరివి నువ్వు అందరూ ఉన్నా కూడా ఎవరూ లేని ఒంటరిని నేను - నా కథ కన్నా నీ కథ మరీ వింతగా విషాదంగా, విచిత్రంగా ఉంది. ఒకందుకు నీ డిసిషన్ కరెక్ట్! అంటే త్యాగమయినట్టమాట! త్యాగమూర్తులకు ఒంటరితనం, ఏడుపు, విచారం, తనకంటూ ఏదీ మిగలకపోవడం సహజమేకదా! మరి నా చరిత్ర అటువంటిది కాదే! తాప త్రయం, తాపత్రయమే నా కథకు మూలం!. నేను అందరి గురించి ఆరాటపడ్డాను. అందరి గురించి ఆలోచించాను. అందరి కోసం పాటుపడ్డాను. అందరి సుఖంకోసం తాపత్రయపడ్డాను. నాకు నేనేకాక నా వాళ్లంతా ధన సముద్రంలో మునిగితేలాలని తాపత్రయపడి ఆఖరికి అందరికీ విరోధిని శత్రువుని అయ్యాను. నేను చేసిన తప్పేమిటో నాకే తెలీటం లేదు. డబ్బు సంపాదించి కోటీశ్వరుడినవ్వాలని అందర్నీ కోట్లలో ముంచాలనుకోవటం నేను చేసిన తప్పువా? ఈ జగత్తు ధనం మూలంగా తయారైంది. ఆ ధనం సంపాదనకోసం నేను ఆరాటపడ్డాను. అదీకాక నాకు కొన్ని అభిప్రాయాలు, అభిమతాలు, ఉద్దేశ్యాలూ, సిద్ధాంతాలు పద్ధతులూ ఉన్నాయి. అందరూ వాటికి నెగిటివ్‌గా నడుచుకొనే వారే కాని నా ఆలోచనతో ఏకీభవించే వాడే ఎవరూ లేరు" అంటూ మిగిలిన విస్కీ పెగ్ మీద పెగ్ లాగించేస్తూ కటకట నమిలేస్తూ కైపు నెత్తికెక్కి తూలిపోతూంటే.....

"సార్! టైమైంది. క్లబ్ మూసేస్తున్నాం.....తమరు....." అంటూ బేరర్ విసుగుతుంటే రమేష్ అప్పుడు చూసాడు చుట్టూ.

అందరూ వెళ్లిపోయారు తామిద్దరూ తప్ప -

"పద అఖిల్ ఇంటికి పోదాం" చెప్పాడు రమేష్.



"నాకు ఇల్లు లేదు. నేను ఇంటికి పోను" నిషాతో ఊగిపోతూ అన్నాడు.

"పోనీ మా ఇంటికి పద...... ఈ రాత్రికి నా దగ్గరే ఉండి రేపు వెళ్ళుదువుగాని......"

"నీ పెళ్లాం లేచిపోయిందిగా ఇంకా నీకు ఇల్లేంటి?" రమేష్ షాక్ తిన్నాడు అఖిల్ మాట లకి.

"సారీ బ్రదర్! మగాళ్లకి ఆడాళ్లు నమస్కారం పెట్టిస్తారు. కానీ మన మగాళ్లకు ఆడాళ్లకు నమ స్కారం పెట్టాలి. ఎందుకు అంటావా? మనం లేకున్నా వాళ్లు హాయిగా వంటరిగానో, మరో జంటతోనో ఎలాగోలా బతికేయగలరు.........

కానీ, కానీ మనం అలాకాదే! వారి జ్ఞాపకాలతో ఇదిగో ఇలా తాగి తందనాలు ఆడి పీఠిన పడతాం! కాబట్టి, కాబట్టి..." అని ఆగి బేరర్‌ని చూస్తూ

"బాబూ నువ్వు చెప్తు! మగాడా నీకో నమ స్కారం! అని ఆడది అనాలా? ఆడదానా నీకే కతకోటి నమస్కారాలు అని మనం అనాలా?" అంటే

అతను "ఇలాంటి తాగుబోతు నా కొడుకుల్ని కట్టుకుని కష్టాలు బాధలు అనుభవించలేని ఆడాళ్లే అనాలి "మగాడా! నీకో నమస్కారం" అని అంటూ పైకి అనే ధైర్యంలేక మనసులో అనుకుని పైకి మాత్రం "అదంతా మీరింటికెళ్లి డిసైడ్ చేసుకోండి సార్! ఎవరు ఎవరికి నమస్కారాలు పెట్టుకోవాలో!" అన్నాడు.

రమేష్ అఖిల్‌ని బయటికి తీసుకువచ్చాడు.

"మీ ఇల్లెక్కడ చెప్తు" అడిగాడు.

"నాకు ఇల్లు లేదు. నేను వెళ్లను అని చెప్పాగా! ఏ నీకు నేనష్టట్టుగా ఇల్లులేదా?"

"ఉంది పద. " అంటూ అఖిల్‌ని తన కారులో కూర్చుండబెట్టి తను డ్రైవ్ చేస్తూ రోడ్డు మీద కొచ్చాడు. మరి కాస్సేపటికి ఇల్లు చేరుకున్నాడు. అఖిల్‌ని దిగమన్నాడు. అతను దిగి ముందుకు నడిచాడు. రమేష్ కారు పార్క్ చేసి వచ్చి అఖి ల్‌ని అనుసరించి "ఇదే మన కుటీరం. మరీ పెద్దది కాకున్నా మరీ చిన్నది కూడా కాదనుకో. పర్వాలేదు. నాకు సరిపోతుంది. అయినా ఇదే ఇంటి నుంచి కదా ఆమె వెళ్లింది" అంటూ తాళం తీశాడు. ఇద్దరూ లోపలికి నడిచారు. ఈ ఇంట్లోనే మేము పదిహేనేళ్లు కాపురం చేశాము" అన్నాడు. అఖిల్ L సోఫాలో కూర్చోగానే మరో సోఫాలో తనూ కూర్చుంటూ రమేష్

"సొంత ఇల్లేనా?"

"ఊ...."

"బాగానే ఉంది. అందంగా ఉంది" అఖిల్ అన్నాడు. రమేష్ ఆటోలా నవ్వాడు. తర్వాత అతనే "పడుకోరా, పొద్దున్నే లేచి వెళ్ళుదువుగాని, ఏం ఆలోచించకు. ఆలోచించిన కొద్దీ బాధలు, కష్టాలు గుర్తుకు వస్తాయే కానీ మనసుకు శాంతి, ఆనందం, ఇవ్వవు. చేదు జ్ఞాపకాలను మర్చిపోవాలి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకో వాలి. మనకెలాగూ తీపి జ్ఞాపకాలు లేవుకాబట్టి చేదు మర్చిపోయి మనకు మనమే మనసును ప్రశాంతంగా ఉంచుకోవాలి" అంటూంటే-

"ఒరేయ్ ! ఈరోజు పీకలదాకా తాగాలి. దాని అన్నీ మర్చిపోవాలి అనుకున్నాను. కానీ కుదరలేదు. ఇక్కడు స్టాకు ఉందా, ఉంటే ఇవ్వరా" అడిగాడు అఖిల్ మత్తు మత్తుగా.

"ఉందు చెప్తా" అంటూ వెళ్లి బాటిల్ గ్లాసులు తెచ్చాడు.

ఇద్దరూ వొంపుకుని మళ్లీ తాగడం ప్రారంభిం చారు.

"ఈ ప్రపంచంలో నీవేరా నా బెస్టు ఫ్రెండువి. ఇంకే నాకు నువ్వు తప్ప ఎవరూ లేరు. అలా ఉన్న ఎప్పిసార్లు చెప్పినా వినకుండా ఆ మునలి దంద నా వెంట పడుతున్నారు. నాకు వాళ్లు లేరనుకు న్నప్పుడు వాళ్లకి నేను లేననుకోవచ్చుగా! అయినా వచ్చి మొత్తం జాతకం అంతా విప్పేసారు. అసలే నా భార్య ముందు నా మామగారి ముందు నాకొడుకు కూతురు ముందు అంతకు ముందే నా పరువు పూర్తిగా పోగొట్టుకున్నాను. దానికి తోడు ఈ నిజం రహస్యం వీళ్లు బయటపెట్టేసరికి నా బతుకు ఇదిగో ఇలా పీఠిన పడింది" అంటూ కళ్ల నీళ్లు పెట్టుకున్నాడు చిన్నపిల్లాడిలా.

"అసలేం జరిగిందిరా?"

"చెప్పమంటావా? తప్పదా?"

"తప్పదు. ఎందుకంటావా? పెట్రోల్ బంక్‌లో నీతో నాకు స్నేహం ఏర్పడింది. తర్వాత ఒకరికొ కరం సహాయం చేసుకుని ఇవతల పడ్డాం. అప్పుడు కూడా ఎందుకో నిన్నే విషయం అడగలేదు. ఏ వివరాలు అడగాలనిపించలేదు" అంటూంటే -

"నీవేరా నాకోదారి చూపించి నన్ను ఆరోజుల్లో బాగా ఆదుకున్నావు"

"ఆదుకున్నాను సరే. తర్వాత నీ డెవలప్‌మెంట్ నీ కెరీర్ ఎలా ఎక్కడ మలుపు తిరిగిందో నాకు తెలీదుకదా! నేనా మా అమ్మ పోయిందని ఊరెళ్లిపోయాను సడన్‌గా. తిరిగి వచ్చేసరికి నీ జాడ, అడ్రను నాకు దొరకలేదు. నీ వు రూమ్ ఖాళీ చేసి వెళ్లిపోయినట్టు తెలిసింది. అందుకే నీ ముందు సంగతి కానీ, నీ తర్వాత సంగతికానీ నాకేం తెలీదనుకో-"అంటే

"తెలీకపోవటమే మంచిదేమో!"

"కాదు తెలవాలి! కనీసం ఇప్పుడయినా చెప్తే ఇక ముందైనా మనం మంచి మిత్రులుగా కలిసుందాం!"

"అయితే నా గతం తెలుసుకోవాలని ఉందం టావ్? అంతేనా"

"అవును. ఖచ్చితంగా......."

ఆరోజు .....ఆరోజు.....నాకు బాగా గుర్తుంది. ఆ రోజు నా టెన్త్ క్లాసు రిజల్ట్స్ వచ్చాయి. అది మూడవసారి నేను పరీక్షకు వెళ్లటం. అప్పుడు కూడా నా పరీక్ష తప్పింది. ఆ సంగతి తెలిసి మా ఇంట్లో అందరూ నన్ను తిట్టారు. తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టారు. అపహాస్యం చేసుకున్నారు. హేళన చేశారు. ఆ సాయంత్రం నాన్న ఆఫీసునుంచి వచ్చి నన్ను పిలిచారు. అప్పటికే బాగా ఏడ్చి ఏడ్చి ఉన్నాను. నాన్న ఇంకేం తిడతారో అన్న భయంతోనే మెల్లగా వెళ్లాను. తలదించుకుని నిలబడ్డాను.

"ఏరా రిజల్ట్స్ చూసుకున్నావా? " నాన్న అడి గారు.

"ఊ..."

"ఇది ఎన్నోసారి తప్పటం?"

"మూడోసారి......"

"ఏం బాగా చదవటం లేదా?"

"చదువుతున్నా......కానీ పరీక్షల సమయంలో చదివింది మర్చిపోతూ రాయలేక పోతున్నా......"

"ఎందుకు?"

"భయంతో!"



"అసలు చదివితే కదా మర్చిపోయేందుకు"

"లేదు నేను శ్రద్ధగానే చదువుతున్నాను"

"అందుకేనా ఫెయిలవుతోంది"

"బాగా టఫ్‌గా దిద్దుతున్నారేమో"

"పోరా డు.....మిగతా పిల్లలంతా పాసవటం లేంది నీ ఒక్కడి పేపర్లే టఫ్‌గా దిద్దుతున్నారా?"

"ఈ సారి ఇంకా బాగా చదువుతా. తప్పకుండా పాసవుతా"

"సిగ్గులేదురా. అలా చెప్పడానికి. నీ అన్నలు చూడు. ఒకడు ఇంజనీర్. ఒకడు ఎమ్.బి.ఏ చదివాడు. వాళ్లను చూసైనా బుద్ధి తెచ్చుకో. కాస్త సిగ్గు పడు"

"వాళ్లతో నన్ను పోల్చకండి. నేను కాస్త డల్ అయినా నాకు చదువు అంటే ఇష్టమూ, శ్రద్ధా, రెండూ లేవు"

"అలాగయితే మగపిల్లాడివి ఏం చేసి పెళ్లాం బిడ్డలని నీవు సాకుతావు?"

వ్యాపారం చేస్తా.....వ్యాపారానికి తెలివి ఉంటే చాలు. డబ్బు చదువు అక్కర్లేదు. ఇంక నేను చదవను. ఇక్కడితో ఆపేస్తా....."

"నరికేస్తా, వెధవ్వేషాలేసావంటే"

"అయినా నేనింక చదవదల్చుకోలేదు"

"అయితే ఇంట్లోంచి పో. నీ బ్రతుకు నీవు డబ్బు చదువు అక్కర్లేకుండానే వ్యాపారం చేసుకుని బ్రతక వచ్చని అంటున్నావు కదా! పో! పోయి అదే చేసుకో. నా కొంపలో ఉండకు. ఏమాత్రం అభిమానం ఉన్నా" అంటూ ఇలా నాన్న మధ్య నా మధ్య బాగా వాగ్వివాదం జరిగింది. అందరూ చూస్తూ ఊరుకున్నారే కానీ నాకు ఏ ఒక్కరూ ఆఖరికి అమ్మకూడ సపోర్టు ఇవ్వలేదు. వదినలైతే వెకిలిగా నవ్వుకున్నారు కూడా. అన్నయ్యలు కోపంగా అసహ్యంగా చూసి వదినలతోపాటు తమ గదుల్లోకి వెళ్లిపోయారు. అమ్మ, అక్క వంట గదిలోకి వెళ్లిపోయారు. ఇలా ఏ ఒక్కరూ నన్ను ఓదార్చలేదు.

పట్టించుకోలేదు. చివరికి అక్కకొడుకు కార్తీక్ కూడా చిన్నవాడే అయినా నన్ను వెక్కిరించి వెళ్లిపోయాడు.

ఆ అవమానం నేను భరించలేకపోయాను. బాగా ఆలోచించాను. ఓ నిర్ణయానికి వచ్చాను. ఆ రాత్రి ఎవరికీ చెప్పకుండా ఎవరూ చూడకుండా ఇంట్లోంచి పారిపోయి బయటకు వచ్చాను. నా దగ్గరున్న డబ్బుతో టిక్కెట్ కొనుక్కుని హైదరాబాద్‌కు వచ్చే ట్రైన్ ఎక్కాను. ఉదయానికల్లా హైదరాబాద్‌కు చేరింది అది. రైలు దిగిన నాకు దిక్కుతోచలేదు. బాగా ఆకలనిపించింది. "ముందు కడుపు సంగతి చూద్దాము" అని అనుకుని సరాసరి ఓ హోటల్ కెళ్లాను. కడుపునిండా ఇడ్లీ, దోశ లాగించేసి , ఓ కాఫీ కొట్టి ఇవతలి కొచ్చాను. పగలంతా అటూ ఇటూ తిరగటమూ, రాత్రిళ్లు బస్టాండులోని బెంచీల మీద పడుకోటమూ ఇలా రెండు రోజులు మాత్రం గడిచింది. నా దగ్గర ఉంచుకున్న డబ్బుతో. మూడోనాడు నా దగ్గర పైసాలేదు. బాగా ఆకలివేస్తోంది. ఏడుపొస్తోంది. ఏం చేయ్యాలా అని ఆలోచించాను. ఓ నిర్ణయానికొచ్చాను. చివరకి!" అంటూ ఓ పెగ్ కొట్టి సిగరెట్ వెలిగించి సోఫాలో రిలాక్స్‌గా ఒరిగి కూర్చున్నాడు. అతని చరిత్ర ఓ కథగా వింటున్న రమేష్ మరీ ఇంట్రెస్టింగ్ చూపిస్తూ-

"ఏం నిర్ణయానికొచ్చావు? ఏం చేసావు? దొంగ తనమా? చెప్పు, చెప్పు అసలు" అంటూంటే

"ఛత్ దొంగతనమా? నాకేం ఖర్మ?" కోపంగా అన్నాడు సిగరెట్ పొగ అతని ముఖం మీదకు వదులుతూ.

"సరేలేరా! జోక్‌గా అన్నాను. ఊ....చెప్పు ఏం చేసావు?" పొగ చెదరగొడుతూ అన్నాడు రమేష్.

ఆ సిగరెట్ పూర్తిగా లాగేసి దాన్ని యాష్‌ట్రేలో పారేసి లాగినా.

"ఏం చేస్తాను? నా దగ్గరున్న చేతి వాచీ కాస్తా అమ్మేయాలనుకున్నాను. ఇంకేం. ఆలోచన వచ్చిందే తడవుగా దాన్ని పట్టుకుని నాలుగు ఐదు షాపులు తిరిగాను. ఎంత ఖరీదుకు అమ్మెచ్చే నాలుగైదు చోట్లా కనుక్కుని ఎక్కువ ఇచ్చే చోట ఆఖరికి అమ్మేసాను" అంటూంటే -

" ఆ వచ్చిన డబ్బుతో మళ్లీ ఏం చేసావు?"

"నన్ను చెప్పనిస్తావా? " కంగారుగా రమేష్ అడిగాడు.

"ఏం?"

"ఆ ఏం లేదు. నాకు కోపం వచ్చినప్పుడల్లా నేనడిగిన ప్రశ్నలకు ఆ పొగని నా మీదకు వదిలితే దగ్గు వచ్చి చస్తున్నా"అంటూంటే అఖిల్ పకపకా నవ్వాడు.

అబ్బ మొత్తం దింపేసావు నీ జోక్‌తో. ఏదీ ఓ పెగ్ ఇటు పొయ్యి రాకుంటే కథ సాగదు" అంటూ గ్లాసు ముందుకు పెట్టాడు. రమేష్ పోసాడు. అఖిల్ సిప్ చేస్తూ సిగరెట్ కాలుస్తూ.

"ఆ వచ్చిన డబ్బుని ఓ వారం పది రోజుల వరకూ జాగ్రత్తగా తిండికి ఖర్చు చేస్తూ బస్టాండు లోనే పడుకుంటూ కాలక్షేపం చేసాను కానీ...."

"ఆ ....కానీ?" ఆదుర్దాగా అడిగాడు రమేష్

"ఆ వున్న డబ్బు కాస్తా అయిపోయాక నా పాట్లు చూడాలి.....ఇంకేం చేయను. ఇంకేం చేయగలను? దొంగనయినా చస్తాను కానీ ఇంటికి మాత్రం తిరిగి వెళ్లకూడదు. వాళ్ల ముఖాలు ఎవరివీ ఈ జీవితంలో చూడకూడదు. అన్న నిర్ణయానికొచ్చేసాను. అందుకే ఎలా బతకాలి? ఏం పని చేయాలి? ఎవరిస్తారు పని? ఎలా గొప్పవాడినవ్వాలి? చదువు లేకున్నా చదువు రాకున్నా ఏ వ్యక్తీ డబ్బు సంపాదించి గొప్ప వాడవలేడా? డబ్బు సంపాదించాలంటే చదువే కావాలా? తెలివి మేధస్సు పనికిరాదా? ఎందుకు రాదు, ఎలా రాదు అని అక్కరకు? అని నాలోనేనే సవాలక్ష ప్రశ్నలు వాటికి జవాబులు చెప్పుకుని ధైర్యం తెచ్చుకుని రోడ్డున పడ్డాను. అదీ, ఇదీ కాదు ఏ పనయినా చేయటానికి సిద్ధపడ్డాను. అందర్నీ అలా అలా " నాకు ఏదయినా పని ఇప్పించండి" అంటూ అడుగుతూ సాయంత్రం వరకూ ప్రయత్నించాను. లాభం లేకపోయింది. ఆఖరికి ఓ పెట్రోల్ బంక్‌ని చేరాను" అంటూ ఆపి సిగరెట్ పూర్తవటంతో అది పారేసి మరొకటి వెంటనే ముట్టించి ఆ గ్లాసులో మిగిలినది కాస్తా లాగి కాస్సేపు ఆగాడు.

"ఆ చెప్పరా......పెట్రోల్ బంక్‌కి వెళ్లి!" రమేష్ శ్రద్ధగా వింటూ మధ్య మధ్య అఖిల్ ఆపటం, సిగరెట్ కాల్చటం, విస్కీ తాగటం చూస్తే చిరాకేసి , అన్నాడు.

— సశేషం




★ 14 ఆగస్టు 1998
ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక

సీరియల్

18 వ వారం

# మగాడా! నీకో నమస్కారం!!

-జీ.రామలక్ష్మి

"ఏమిటే, ఇదేమయినా కథనుకుంటున్నావా?"

"కథ కాదులే బాబూ, నీ జీవిత చరిత్రే అని నాకు తెలుసు! నీ చరిత్ర 'పొట్టి శ్రీరాములు జీవిత చరిత్ర' అంత శ్రద్ధగా వుంది వింటానికి. అందుకే మధ్య మధ్య ఇంటర్‌వెల్స్ ఛరించలేకుండా ఉన్నాను ", అంటే అఖిల్ నవ్వి -

"ఇంకా ఏముంది? ముందు ముందు కథ ఇనా ఇంటరెస్టింగా సీరియస్‌గా ఉంటుంది. మధ్య మధ్య బోల్డన్ని ఇంటర్వెల్స్ వస్తవు ..." అంటూ విస్కీ బాటిల్ అందుకోబోతే -

"ఇంకానా? ఇంత తాగినా నీకు కైపే ఎక్కలేదా? చాలా సీరియస్‌గా ఉంటే!"

"అంతే మరి! నా మనసు అంతే నాయన్నై - దానికి ఎంత విస్కీ పోస్తున్నా 'ఫెయిల్ నాకు పెద్దోలు రాసేసినట్లుగా' నా మనసు, నా శరీరం, నా చేతు, ఎంత విస్కీయైనా ఇట్టే పీల్చేస్తూ ఇగిర్చేస్తు కైపే రానివ్వడం లేదు - నా మనసే కాదు, నా శరీరం, నా గుండె కూడా రాయిలా, పాషాణంలో మారిపోయాయి చివరికి," అంటూ సిగరెట్ మళ్ళీ వెలిగించాడు-

"వైన్ షాపుకేనా మళ్ళీ?"

"అంతే - ఈ రోజు నుంచి వైన్ షాపుకేసి, ఛంపకేసి ... గట్టిగా చెప్తాలంటే పట్టి పెట్టని - " అంటూ నవ్వి ఉగిలిన పటపట కొరికాడు.

"పోనివ్వా - ఏదయితేనేం - చెప్ప, ... " పాత్రలో ఒక చెంచా వేసుకుని - అఖిల్‌కి కూడా ఒక చెంచా ఇచ్చి -

"అలా వివరంగా చదువుని చెప్ప, - ". అన్నాడు.

అఖిల్ నవ్వడం వాల్లలేదు - మౌనంగా చూస్తున్నాడు అలాగే. రమేష్ చెంచామీద ఉల అప్ప వివరంగా చదువుతున్నాడు.

"ఈ చెప్ప, - " అంటు

"పెద్దోళ్ళ బంక్‌కి వెళ్ళి ఉద్యోగం అడిగాను. వాళ్ళు లేదన్నారు." చివరికి వాళ్ళ వెళ్ళ పని ఇప్పుడిలా -

"సార్ సార్ ఏమ్యాముష్యా లేనివాడిని - ఇవ్వరింటంటి సార్" అన్నాను.

వాళ్ళు చాలావి -

"ఏ పనైనా లేదా ముందు చెవరా?" అడిగారు.

"లేదు సార్ - నా అన్నవాళ్ళు లేరు-"

"లక్ష్మి తండ్రి కూడా లేరా?"

"లేదు సార్ - ఈ మధ్యనే పోయారు యాక్సిడెంట్‌లో."

"అయ్యో అలాగా! అయితే ఈ రోజునుంచే జాయిన్ అవు - సమ్మతంగా చెప్పి పంచి పని చెయ్యి." అని -

"భోజనం చేసావా ఈ పూట?"

"లేదు సార్"

"అయితే ఇదిగో, ముందు ఈ ఇరవై ఉంచి, భోజనం చేసి, వచ్చి - పనిలో చేరు-" అంటూ ఓ ఇరవై రూపాయలిచ్చి - మీలో కుర్రాడిని నా వెంట పంపి- " ఇరుసు భోజనం చేసేవరకు ఇరువలోనే ఉంది - తీసుకువచ్చి పని చేస్తు - ఈ రోజు నుంచి ఇరుసు ఇక్కడే ఉంటాడు - ఇక్కడే పని చేస్తాడు" అన్నాడు.

అతను చాలా మంచివాడిలా ఉన్నాడు! నా కష్టం ఎవరికి తెలిసిపోయాడు - అక్కడే ఉండటానికి ఆశ్రయం కల్పించాడు. నాకు 'ఏమనా లేదు - అనాధ' అని చెప్పిన మాటకే ఇలా అడిగి - అంత - ఉద్యోగం దొరికింది. అందుకే ఆ తరువాతైనా ఇక్కడుంటే అలాగే చెప్తున్నాను. ఆ ఏదైనా అక్కడ రోజులు గడుస్తున్నాయి - ఇంతలో -" అంటూ ఆగాడు.

"ఇంతలో?" ఎదురు ప్రశ్న వేశాడు రమేష్-

"నీతో పరిచయం ఏర్పడింది! రోజూ ఒకో నువ్వుచూ మళ్ళీ రావటం నాతో మాట్లాడటం, పెద్దోలు పోయిందుకు చెప్పిందటం - ఇలా మన మధ్య చక్కటి సంభాషణలు - మెల్లి - స్నేహ భావం ఏర్పడ్డాయి - " అంటూండే - రమేష్ మధ్యలో -

"నేను అక్కడికి వచ్చి పెద్దోలు పోయిందుకో దానికి కారణం నీ కోసమే! ఆ పనిలో నిన్ను చూడటం, నీతో మాట్లాడటం, నీతో స్నేహం నాకు చాలా ఇష్టం-" అన్నాడు.

"అప్పుడు నాకు అంతే అనిపించేది. అలా మనిద్దరి మధ్య మంచి స్నేహం ఏర్పడింది కదా. ఇంతలో నీవు నీలాగే ఒకో నడుచూడా వైన్ పూట అంటూ నిలవో యువ్వావు- అంతేకాకుండా



ఆటో ఆపైకి ఇష్టంరావు కూడా ! అలా పగలు బంక్‌లో పని - రాత్రి ఆటో నడపటం ఇలా నేను పగలు కష్టపడి నాలుగు డబ్బులు కూడబెట్టాను - అదా నీకు తెలుసునిదా-"

"అవును గుర్తుంది- ఆ కూడబెట్టిన డబ్బుతోనే నీ చేనే సొంత ఆటో కనిపించి - పెట్రోల్ బంక్ లోని ఉద్యోగం మానేసింది - పగలు, రాత్రి కష్టపడి పని చేసి, అదే, ఆటోనడిపి బాగా డబ్బు సంపా దించేలా చేసాను అంటేనా?" అంటూ నవ్వాడు-

"అంతేకాదు- ఓ రూము ఇప్పించి అందులోకి నన్ను మార్చి - నా స్వశక్తితో సొంత ఆటోపైన బాగా సంపాదించేలా సహకరించి ప్రోత్సహించి ఎంతో అండగా నిలిచి నాకు ధైర్యం చూపించి నడిపించిన దేవుడివైనావు-

"అమ్మో- నన్ను దేవుణ్ణి చేసెయ్యకా - ఆ తర్వాతే కథ చెప్పు- " నవ్వాడు రమేష్-

"ఇంకేముంది? నేను ఫ్రాంట్ అవుతున్న సమయంలో మీ అమ్మగారికి సీరియస్‌గా ఉందంటూ టెలిగ్రామ్ రాగానే నువ్వు మీ వూరెళ్ళి పోయావు మళ్ళీ త్వరగా వచ్చేస్తానంటూ. కానీ ఈ లోగా నా కథే మారిపోయింది! అనుకోని మలుపు తిరిగింది! ....

"ఏం జరిగింది?" ఆదుర్దాగా అడిగాడు.

అఖిల్ 'ఆకలేస్తోంది - తినటానికేమయినా ఉందా' అంటూ అడిగాడు. రమేష్ లోపలికెళ్ళి కాకు తీసుకువచ్చాడు రెండు ప్లేట్లనిండా - "ఇది నాకు చాలా యిష్టం కదూ?" అడిగాడు ప్లేట్లు రెండొకటి టీపాయ్ మీద పెడ్తూ - "అవును, నీకు ఇంకా గుర్తుందా? నాకు ఇదంటే చాలా యిష్టం - ఇప్పటికీ ఇంట్లో ఉంచుకుంటాను.

తీరుబడి సమయంలో తింటూంటాను - "అంటూ తినటం ఆరంభించాడు - మళ్ళీ తనే అడిగాడు-

"నువ్వు ఎప్పుడూ ఇంట్లో దాన్ని స్టాక్ పెట్టుకుంటావా?"

"అవును - నీ మంచే నాకు అలవాటయింది ఈ కదా! అందుకే ఇంట్లో ఉన్నప్పుడు చిరుతిండి కావాలనుకుంటే ఇదే తింటాను- " అంటూ నవ్వే తనూ తినటం ఆరంభించి-

"చెప్పరా - వెరీ ఇంటరెస్టింగ్ స్టోరీ నీది ... ఐ మీన్ జీవితగాథ -" అన్నాడు మళ్ళీ సర్దుకుంటూ అఖిల్ నవ్వి - రమేష్‌తో తన పూర్వపు స్నేహం, అనుబంధం, ఆత్మీయత అనుకోకుండా ఈ రోజు మళ్ళీ ఆడీ తను బాగా డిప్రెస్ అయి, జీవితం మీద, వ్యక్తులమీద, ఆశ - కోరిక - మక్కువ- ఇష్టం పోగొట్టుకున్న క్రిటికల్ మూమెంట్‌లో కలిసేసరికి - దొరికేసరికి, మనసు కాస్త ప్రశాంతత చేకూరి రిలాక్స్‌డ్‌గా అనిపించి, చెప్పడం ప్రారంభించాడు.

"నువ్వు వెళ్ళేక ఉదయం సమయంలో - స్కూలు పిల్లల బాధ్యతే అంటే వాళ్ళను దింపటం తీసుకురావడం, అదేవిధంగా ఓ కాలేజీ అమ్మాయిని దింపటం తీసుకురావటం - ఇలా వెలవారీ ఖాతాలు సవారీలు కుదిరాయి. నేను రోజూ కాలేజీలో దింపే అమ్మాయి మెడికల్ కాలేజీ స్టూడెంట్. తన పేరు ప్రతిమ. నాకు పరిచయం అయ్యేటప్పటికి తను ఫస్టియర్ చేస్తోంది. చాలా అందంగా, చాలా స్మార్ట్‌గా, బొమ్మలా ఉండేది.

రోజూ - రావటం, పోవటం, ఇంటి నుంచి కాలేజీ నడుమ ఉండే దూరం పేటపలన మా యిద్దరి మధ్య ఆటోలో ఏదో ఒక ఫ్రెండ్లీస్ టైపులో మాటలు - కబుర్లు - జోక్స్ - ఏదో ఒక సంభాషణ ఇలా జరిగేవి. దాంతో ఒకరి మన స్తత్వాలు ఒకరికి, ఒకరి అభిప్రాయాలు ఒకరికి - ఒకరి వ్యక్తిగత విషయాలు ఒకరికి పూర్తిగా ఆమె చదువులయ్యేలోపల తెలిసిపోయాయి. నాకు ఒక మంచి స్నేహితురాలు - అంత చదువుచదువు తున్నా ఎక్కడా గర్వంలేక- ఓ ఆటోడ్రైవర్‌తో స్నేహం కలిపిందంటే ఆమెని హర్షించలేకుండా ఉండలేకపోతున్నాను. ఆమె పట్ల నాకు మంచి స్నేహ భావం ఏర్పడింది. కానీ ఒక రోజు ఏం జరిగిందంటే, ఏం జరిగిందంటే ..." అంటూ ఆగాడు. నేసులో రంగులు మారాయి అఖిల్‌కి.

రమేష్ ఉత్కంఠగా-

"ఏం జరిగిందిరా?"

"ఆమె ... ఆమె ..."

"ఆ, ఆమె?"

"ఐ లవ్ యూ ..... " అంది!

"ఆ!" రమేష్ ఆశ్చర్యపోయాడు.

"ఆ, అవును - 'ఐలవ్‌యూ' అంటే , నేను నీలాగే ఆశ్చర్యపోయాను. తెంగులిన్నాను. నేను యినా పొరపాటున విన్నానా అనుకున్నాను-"

అప్పుడామె అది గ్రహించి అంది-

"అఖిల్ నేను నిన్ను ప్రేమిస్తున్నాను-"

"మేడమ్!"

"మేడమ్! కాదు, ప్రతిమ - ప్రతిమా అని పిలువు చాలు - " అంది నవ్వుతూ-


"మేరేమంటున్నారో మీకు తెలుసా?"

"ఆ తెలిసే అంటున్నాను - కానీ, నేను ఈ రోజు సింపీ కాదు - ఆ రోజు నుంచే అదే ఫస్ట్ టైం నువ్వు కలిసినప్పటి నుంచే నువ్వు నా హీరోవి అయిపోయావు. కానీ, స్నేహంగా నటిస్తూ నీ ఉద్దే శ్యాలు, నీ జీవితం, నీ వ్యక్తిత్వం, నీ అభిరుచులు, నీవేం సాధించాలనుకుంటున్నావో, నీవో అవాధవని అన్నీ అన్నీ తెలుసుకుంటూనే నీ మంచి, నా లవ్ నీకు చెప్పకుండా ఇలా నా చదువు నీ సహచర్యంతోనే పూర్తి చేసుకొన్నా ... తెలిసిందా? ఈ రోజుతో చదువు పూర్తయింది. అందుకే విషయం - మనను- విప్పా! ఏమంటావు?" అంది-

"మీరెక్కడా - నేనెక్కడా? మీరు కాబోయే డాక్టర్- నేనో ఆటో డ్రైవర్ని! ఎంగికీ నేలకీ పొత్తు కుదురుతుందా? నక్కకీ నాగలోకానికీ ఉన్నంత తేడా ఉంది మనమధ్యలో. చూసేవాళ్ళకీ విన్న వాళ్ళకీ కూడా బావుండదు. కాకి ముక్కుకు దొండపండులా. పైగా నేను టెన్త్ మూడుసార్లు తప్పాను. చదువులోనూ బోల్డంత వ్యత్యాసం వుంది - " అంటూంటే-

"అలాంటివేం నీవు భయపడకు - మంచి ఒడ్డూ, పొడుగు అందం - వర్చవాలిటే, ఇవన్నీ నీలో నాకు బాగా నచ్చాయి. సినిమా హీరోలా వున్నావు అజానుబాహుడిలా. నీవు చెప్పకపోతే - ఏదో పెద్ద సాంప్రదాయకవు ఇంట్లోంచి వచ్చినట్లుగా వున్నావు." అంటూంటే నేను ఏదో మాట్లాడబో యాను.

ఒక విధంగా నాకు చాలా ఆనందంగా ఎగిరి ఆకా శాన్ని అందుకున్నంత సంతోషంగా పట్టపగ్గాలులేక నామనసు ఎగిరిగంతేస్తోంది. కానీ తేలిపోకూడదు కదా, పెద్దింటి - గొప్పింటి - డాక్టరు - అయిన ఓ అమ్మాయి ప్రేమిస్తున్నానంటూ నావెంట పడ్తుంటే నా అంతటి అదృష్టవంతులు ఇంకెవర యినా ఉంటారా ఈ భూమ్మీద అనిపించిందనుకో! పిచ్చ ఎగురు ఎగిరి గంతేయాలనిపించిందనుకో ఆ క్షణాన! అయినా నన్ను నేను కంట్రోల్ చేసు కుని చులకన అయిపోకూడదని - యింకా



యింకా కాళ్ళు పట్టించుకునేలా చేసుకోవాలని - చెప్పుకొచ్చాను."

"చూడండి ప్రతిమగారూ -" అంటూండగానే ఆమె "ఛీ, ప్రతిమగారు కాదు, ప్రతిమ - యూ ఆర్ మై ప్రతిమ ఓన్లీ ..." అంది నవ్వేస్తూ -

"నేనేం ఆస్తిపరుడిని కాదు - నాకున్నదల్లా ఈ ఒక్క సొంత ఇదో మాత్రమే చెప్పుకోదగ్గ ఆస్తి ..." అన్నాను ఆమె మనసులో ఏముందో, తెలుసుకోవాలని - మనసులో మాత్రం ఆస్తి లేకున్నా ఆమె చదువు కోడా రేపు ఓ పదివేలయినా సంపాదించిపెట్టదా నెలకి - అది చాలులే. పైగా అందమైన భార్య, డాక్టరు. ఇలా అనుకుని డిసైడ్ చేసుకున్నా నా టైమ్ అంతా డబ్బు - డబ్బు సంపాదన - అధికారిని అయిపోవాలనే కదా ఇంటి నుంచి బయటికి వస్తే - అందుకే అసలు విషయం రాబట్టాలని అలా అన్నాను - దానికి ఆమె చిన్నగా నవ్వి - నా భుజం మీద చెయ్యి వేస్తూ.

"చూడు అఖిల్ ... నీవేం విచారించకు. నా ఆస్తి నీ ఆస్తి కాదా? నాకు ఉన్నదల్లా అమ్మ ఒక్కత్తే. అమ్మకి బాగా చిన్న వయసు. అంటే, పదహారేళ్ళ వయసు ఉన్నప్పుడే నేను పుట్టాను." అని కాస్సేపు ఆగి, ఏదో ఆలోచిస్తుంటే - నేనే అన్నాను-

"చెప్పు ఏం పర్వాలేదు - " అంటూ-

"మా నాన్నకి మా అమ్మ రెండవ భార్య లాంటిది."

"అంటే?" ఆశ్చర్యంగా అడిగాను అర్థంకాక.

"అంటేనా? మా నాన్న లాయర్. బాగా సంపాదించారు. అమ్మ చాలా అందంగా ఉంటుంది. అప్పుడే కాదు. ఇప్పటికీ కూడా! అందుకే పెళ్ళి చేసుకుంటానంటూనే ఆమెని కీప్‌లా ఉంచుకుని కాలక్షేపం చేసారు. నేను పుట్టాక అమ్మ తాళి కట్టమంటూ అడిగిందట. కళ్ళ నీళ్ళు పెట్టుకుందిట. తాళి లేకుండా భార్య స్థానంలో కాక మరో స్థానంగా కాపురం చేస్తు ఆఖరికి పిల్ల తల్లినయ్యాను కూడా అంటూ ఏడ్చిందట చాలాసార్లు. తాళి కట్టి కనీసం రెండవ భార్యగా అయినా హక్కు కల్పించమని సంఘంలో విలువ సమాజంలో గుర్తింపు కల్పించమని - కానీ నాన్న - ఎవరితో నీకేంటి - మనం హాయిగా ఉన్నాం - కలిసి కాపురం చేస్తున్నాం, ఓ పూట అక్కడ ఓ పూట ఇక్కడ వుంటున్నా - నీకేం లోటు చేయటం లేదు- ఇంక మన మధ్య తాళి ఎందుకు చెప్పు- తాళే కావాలా? భర్త ఆదరణ ఉంటే చాలదా? అంటూ అమ్మకి నచ్చచెప్పేవారే కాని, తాళి మాత్రం కట్ట దానికి ఆయన సుముఖత చూపించలేదు. అలాగే రోజులు వెళ్ళిపోయాయట అమ్మకి. నేను పదేళ్ళ పిల్లని అయ్యాను. నాన్న హార్టెటాక్‌తో పోయారు. భూములు, స్థలాలు, కొంత డబ్బు, ఓ ఇల్లు, అమ్మకి రాసారు. ఆ సొంత యింట్లోనే నాన్న పోయాక అమ్మా నేను ఉంటున్నాం. ఆ డబ్బే వాడుకుంటున్నా ... అయితే అమ్మ మాత్రం సంఘం - సమాజం - ప్రజలు - చుట్టు పక్కలవాళ్ళ ఎక్కి




రింపులు హేళనలకు బాగా ఏడ్చేది. నన్ను అలాగే ఏడ్పించేవాళ్ళు 'నాన్న' అంటూ పిలుస్తున్నందుకు. ఎవరింటికీ ఆడుకోటానికి రానిచ్చేవారే కాదు. అలా మా రోజులు గడిచాయి. నాకు నచ్చిన - నేను మెచ్చిన - నాకు ఇష్టమైన వ్యక్తిగా నిన్ను ఎంచుకున్నాను. మాకు ఇంట్లో ఒక మగతోడు, అండా, ఆస్తులు - భూములు చూసుకునే వ్యక్తి కావాలి. ఆ నమ్మకం నాకు నీమీద ఏనాడో కలిగింది. చెప్తేనుగా చదువు కోసం నా ప్రేమని అణిచిపెట్టానని" అంటూ చెప్పింది. నాకు చాలా ఆనందం కలిగింది. నన్ను నేను ఆమె చూడకుండా బాగా గిల్లుకున్నాను. సంతోషం పట్టలేక అలాంటి పిట్టకోసమే నా గాలింపు కూడా అనుకుంటూ. అందులో ఆస్తులు - భూములు అంటకట్టావంటే అంతకంటే ఆనందం ఏముంటుంది చెప్పు? నేను గ్యాలం వేసేది అందుకే కదా! వెతకబోయిన తీగ వచ్చి కాలికే చుట్టుకుంటే ఇంకేం అనాలి.

వెంటనే "సరే నీ యిష్టం" అన్నాను. ఆలస్యం చేయకా- మళ్ళీ ఆమెని ఆలోచించుకోనీయకా-

తర్వాత ఆమె నన్ను వాళ్ళింటికి తీసుకెళ్ళింది-

వాళ్ళమ్మ చూపించి పరిచయం చేసింది. ఆమెను చూడంగానే నా నోట్లో పచ్చివెలక్కాయ పడినట్లయి నోట మాట రాలేదు- పైగా గుడ్లప్పగించి కంగారుగా చూస్తుండిపోయాను ...

అంటూ చెప్పి అఖిల్ ఆపగానే - రమేష్ తనూ ఓ సిగరెట్ తీసి వెలిగిస్తూ - అఖిల్ సిగరెట్ తన సిగరెట్‌తో వెలిగించి - యాంక్జైటీగా -

"ఆ చెప్పు ... ఏం జరిగింది? ఎందుకు నీకు నోట మాట రాలేదు? ఆమె ముందే నీకు తెలుసా? పరిచయమా?

"అదేం లేదు! ప్రతిమకన్నా ఆవిడ చాలా అందంగా, హుందాగా స్లిమ్‌గా బొమ్మలా ఉంది. చూడటానికి ఇద్దరు కవల పిల్లల్లా ఉన్నారే కాని, అమ్మ కూతురు అంటే ఎవరూ నమ్మరు. నమ్మలేరు. నా పరిస్థితి అంతే ఆ క్షణంలో. అలా చూస్తుండిపోయిన నాకు.

"ఈవిడ మా అమ్మ ... పేరు శారద ..." అంది శారదతో - "అమ్మ ఈయన అఖిల్ - నాకు కాబోయే అల్లుడు." అంటూ పరిచయం చేసింది. ఆమెకు ముందే చెప్పి ఉండవచ్చు ప్రతిమ. అందుకే ఏమీ అనకుండా నవ్వుతూ-

"కూర్చో అఖిల్ ... నీ గురించి అమ్మాయి చెప్పటమే కాని ఏనాడూ తీసుకురాలేదు. చూపించలేదు. నేను ఎన్నోసార్లు అడిగితే-

"టైమురానీ చూపిస్తా . తీసుకు వస్తా ." అంటూ చెప్పి-

టైము వచ్చింది కాబట్టి - టైము వచ్చింది కాబోలు

ఇదిగో ఇలా చెప్పకుండానే తీసుకొచ్చింది ఈ రోజు. "ఏమయితేనేం నా కూతురు చక్కటి అబ్బాయిని జోడీగా ఎన్నుకుంది. ఇద్దరూ చూడ ముచ్చటగా ఉన్నారు" అంది. మనిషి చిన్నగా ఉంది చూడటానికి, కానీ, పెద్ద ఆరిందలా పిల్ల తల్లి కాబట్టి పెద్దరికం తెచ్చుకుంటూ అత్తగారి హోదా తెచ్చుకుని మరీ బాబు గీబూ అంటూ మాట్లాడింది. నేను ఆమెకి నమస్కరించి కూర్చున్నాను. తన జాతకం నాకు తెలవదనుకుంది కాబోలు, ప్రతిమ చెప్పదనుకుంది కాబోలూ- అందుకని

"పిల్ల నాన్నగారు దాని పదవ ఏటనే పోయారు. అప్పటి నుంచీ దాన్ని నేనే తల్లితండ్రినై పెంచు కొచ్చా. ఈ ఇంటి - దాని - ఆస్తుల - బరువు బాధ్యతలు ఒంటరి ఆడదానినై చూసు కొచ్చా. యికమీదట అన్ని బాధ్యతలు అన్ని భారాలు నీవే చూసుకోవాలి. దాన్ని నన్నూ కూడా చూసుకునే భారం నీదే ..." అంటూంటే - "మీ భారాల సంగతి అటుంచి - ముందు ఆ ఆస్తి - మూటలు - వ్యవహారాలు నా కప్పగించేయండి. నేను వేటాడేది సిరి - డబ్బు - హోదా - పరపతి - కోసమే! డబ్బు కోసమే నా వేట. డబ్బు తప్ప నా కంటికి ఈ లోకంలో ఇంకేం కానరావు- ఆ డబ్బే ఆస్తి - పొలం - భూముల రూపంలో మీరు నాకు ధారాదత్తం చేస్తానంటే అంతకంటేనా?" అని మనసులో గొణుక్కుని ఉప్పొంగిపోతూంటే-

"ఏమంటావు బాబూ - మాట్లాడవేం? ఇంత భారం మొయ్యాలా అని ఆలోచిస్తున్నావా? పోనీలే ..." అంటూంటే నేను కంగారుపడిపోయి -

"ఆ ఆ అదేం కాదు, అదేం కాదు"- అనే లోపలే ఏం జరిగిందో తెలుసా? అనుకోని విధంగా జరిగిపోయింది. ----- ----

— సశేషం

# ఆంధ్రజ్యోతి

సచిత్ర వారపత్రిక

21 ఆగస్టు, 1998

రూ. 7/-



# మగాడా! నీకో నమస్కారం!!

## -జి. రామలక్ష్మి

'అరెరే......అలాగా......ఏం జరిగిందేమిటి? తన మనసులో నుంచి ప్రతిమ నిన్ను తుడిపేసానందా? గెటౌట్ అందా? అప్పుడేం చేశావు? బయటికి వచ్చేసావా? ' తనూహించుకున్నది పైకి అన్నాడు రమేష్. అఖిల్ కోపంగా చూశాడు రమేష్ వంక – మరో సిగరెట్ వెలిగిస్తూ కాస్త కారా నోట్లో వేసుకుని కరకరా నములుతూ....

ఈ అఖిల్ అంతే జోకర్‌లా కనిపిస్తున్నాడు నీకు?'

'మరి? మరేం చేశావో చెప్పవే? మధ్యమధ్యన సస్పెన్స్‌తో ఆపేస్తూ – టెన్షన్ పెట్టి చంపేస్తున్నావు కదా! సినిమా స్టైల్లో ఉంది నీ కథ చెప్పే విధానం... ఇక్క ఇక్క... అనకుండా ఇప్పటికైనా చెప్పి తగలడు – ఏం జరిగింది ఆ సమయంలో?' విసుక్కుంటూ కోపంగా అన్నాడు రమేష్.

'వాడి సినిమా కథే! ఈ కథ సినిమాకో, టీ.వి సీరియల్‌కో తీసుకుంటే చాలా బావుంటుంది. ఇంతకు మించిన మంచి కథ వాళ్ళకు దొరకొద్దూ!' అని నవ్వి – 'అమ్మో, ఆయన మీద ఏ భారం – ఏ బాధ్యతా మోపద్దు. అవేం ఆయన చూసుకోరు – ఉన్నవి ఉండనీ, పోయినవి పోనీ' అంటూ ఆపేసింది గబుక్కున ప్రతిమ. నేను షాకయ్యా ఆ మాటలకి... 'కాదు, చూసుకుంటా' అంటే నేను వచ్చింది అందుకే అనుకుంటారని భయం – అలా అని నోరు మెదపకుండా కూర్చుంటే అవేం నాకు దక్కవు. వాటి వివరాలు – విషయాలు నాకేం చెప్పదు! ఎలా? అని ఆలోచించి నేనే మెల్లగా కంగారు కనిపించనీయకుండా తాపీగా నవ్వు తెప్పించుకుని – నవ్వి–

' భలే వారే అంటీ! – అల్లుడినయినా కొడుకునయినా ఇక మగ దిక్కుగా నేనే కదా ఈ ఇంటికి! అలాంటిది బరువులు – బాధ్యతలు అంటూ వెనక్కి పోతానా ఏం? అన్ని వ్యవహారాలు దగ్గరుండి స్వయంగా నేనే చూసుకుంటా' అన్నాను.

దాంతో అంటీకి ఆనందం కలిగింది. ప్రతిమ హాయిగా నవ్వింది. అమ్మయ్యా ఈ ఇంటి బాధ్యతలు మోయటానికి ఓ మగాడు వచ్చాడు అనుకుంది కాబోలు, తేలికగా తృప్తిగా నవ్వింది –

'మరన్ని ఆస్తి – భూములు – పొలాలు – వగైరా వివరాలు చూసుకుని, నీకు ఇష్టం వచ్చిన బిజినెస్ స్టార్ట్ చెయ్యి. నేను హాస్పిటల్ – రోగులు, నా డ్యూటీ, నా బాధ్యత, నేను చూసుకుంటాను. అమ్మ ఇద్దరికీ తోడుగా అండగా వుంటుంది' అని అంటూ – నా సమాధానం వినకుండానే అడక్కుండానే 'ఏం మమ్మీ ఏమంటావు అంటేనా?' అంది. దానికి అంటీ కూడా 'అవును' అంటూ వంతపాడింది. అందరం ఆనందంగా నవ్వుకున్నాము.

ఆ తరువాత మా వివాహం సింపుల్‌గా గుళ్ళో జరిగింది. సంసార జీవితం చక్కగా సాగిపోతోంది. నేను నా ఆటోని అద్దెకు తిప్పుతూ – ఆస్తి వ్యవహారాలు చేజిక్కించుకున్నాను. ముందు ఎన్ని ఎకరాలు పొలం, స్థలాలు ఎన్ని – భూముల్లో ఏం పండుతాయి అవి, అసలు అవి ఎక్కడెక్కడ ఎవరెవరి పేర వున్నాయో ముందుగా వాకబు చేశాను. అవి పంటకు పనికిరాని భూములు అని గ్రహించి, పంటకు పనికి వచ్చినా పండించటం కష్టమని చెప్పి అన్నింటినీ కూడా అమ్మేయాలని నిర్ణయించుకున్నాను. అదెలా అమ్మాలి అని [illegible] ఆలోచించి బిజినెస్ చేస్తే – వేరేవేరే బిజినెస్ ఎందుకు – ఈ స్థలాలను, పొలాలను, భూములను ప్లాట్లుగా చేసి రియల్ ఎస్టేట్ బిజినెస్ చేస్తే సరి అని ఆలోచించి అదే సంగతి అంటీతో, ప్రతిమతో ఆలోచించాను. వాళ్ళు చాలా బావుంది ఈ ఐడియా అన్నారు. నేను ఇంకా అదే పనిలో వున్నాను. ప్రతిమ డ్యూటీకి వెళ్ళి వస్తోంది. ఓ ఏడాదికల్లా మంచి ఇంప్రూవ్‌మెంట్ వచ్చింది మా జీవితాల్లో! ప్లాట్లు బాగా మంచి రేటులో అమ్ముడు పోయాయి. మాకో పాప పుట్టింది. పేరు ప్రీతి



అవి పెట్టాము. మా ముగ్గురి మధ్యా గారంగా పెరుగుతోంది. ఉన్నవి అమ్మి బాగా సొమ్ము చేసుకున్న మేము మరిన్ని ఎకరాలు కొని ప్లాట్లు చేసి అమ్మసాగాము. నా రియల్ ఎస్టేట్ బిజినెస్ చాలా బాగా సాగింది. క్రమేపీ ఇదే బిజినెస్ సిటీలో చాలా



మంది చేయటం మూలంగా కాస్త నా బిజినెస్ నత్తనడకగా సాగింది. చుట్టు ప్రక్కల ఊళ్లలో కూడా ఇదే కాంపిటీషన్ తగలడింది. దాంతో నాకో ఐడియా వచ్చి - ఇక ప్లాట్ల బిజినెస్ కాక, ఫ్లాట్ల బిజినెస్ ప్రారంభించాము. పర్వాలేదు, క్లిక్

అయింది. అందుకే బిజినెస్ చేయాలనుకున్న వ్యక్తి కాంపిటీషన్ని బట్టి బిజినెస్ మారుస్తూ ఉండాలి అంటారు అనుభవజ్ఞులు. అలా నాకు బిల్డింగ్‌లు కట్టడం, అమ్మటం కలిసొచ్చింది. ఏదో జీవితం, బిజినెస్ - హాయిగా సాగిపోతున్నాయనుకున్న వేళ ఏం జరిగిందో తెలుసా?'

'ఏదీ చెప్తేగా తెలిసేది!'

'అనుకోకుండా నా కథ మారిపోయింది. నేనూహించని పిడుగు. వచ్చి నా నెత్తిన బాంబులా పడింది!'

'ఏం జరిగిందిరా! నష్టమా?... బిల్డింగ్‌లు కట్టినవి కూలిపోయాయా? లాసా?...'

'ఛ అవేం కాదురా. సౌఖ్యానికో'

'మరి?'

'ప్రతిమ ఎందుకు అలిగిందో, ఎందుకు కోపం తెచ్చుకుందో తెలీదు కానీ నన్నూ - నా ఫ్యామిలీని కూడా నానామాటలు అని, కడుపులో ఉన్న అక్కసు బైటకు కక్కుకుండా ఇద్దరం ఆపినా ఆగకుండా - పాపని తీసుకుని ఇంట్లోంచి వెళ్ళిపోయింది.'

'ఎందుకూ?'

'ఏమో?'

'అడగలేకపోయావా? పిలిచి తెలుసుకోలేదా?'

'ప్రయత్నించాను. కానీ చెప్తేనా! ఏ విషయం చెప్పక నేను విడిగా ఉంటా. ఈ ఇంట్లో ఉండను, ఉండలేను' అంటూ నిరసించుకుని మరీ వెళ్ళిపోయింది... అంటూ అఖిల్ చెప్తూ బాధపడుతుంటే రమేష్

'అంటే, అక్కడ మరొకరితో స్నేహం కుదుర్చుకుందేమో లేదా నీమీద మోజు తీరిపోయిందేమో...' అంటూ రమేష్ అంటుంటే అఖిల్ కోపంగా 'ఛత్ పోరయ్యరా, నోరు విప్పేసంటే అన్నీ వెకిలి మాటలే కదా మాట్లాడేది. ఆమె అలాంటిది కాదు, చాలా మంచిది...'

'మంచిదయితే, ఏ దురుద్దేశం తనలో, తన మనసులో లేనిదయితే చక్కగా సాగే సంసారం కాదని, బంగారంలాంటి మొగుణ్ణి వదులుకుని ఎందుకు వెళ్ళిపోయినట్టు? కన్న తల్లి ఏం చేసిందట పాపం ఆమెని వదిలి వెళ్ళిపోవటానికి! ఉన్న ఫళంగా మీ ఇద్దరు బతిమిలాడుతున్నా పాపతో సహా వెళ్ళిపోయిందంటే - అక్కడెక్కడో మరో సెటప్ సెటప్ చేసి వుంటుంది' అంటూ ఆవేశంగా తన దోస్తుకు అన్యాయం జరిగిపోయిందన్న కోపంతో రెచ్చిపోతూ అరిచాడు రమేష్.

'అదేం కాదురా, రాజన్ మాకు చెప్తున్నా, ఆమె వెళ్ళిందీ, ఉన్నదీ, మా పాప పేర కట్టించిన ప్రీతి నర్సింగ్ హోంలోనే!' అక్కడే ఓ గదిలో వుంది! ఎంత ప్రయత్నించినా మాతో కట్ చేసుకుందే తనకి కానీ, రాజన్ చెప్పలేదు, కంప్రమైజ్ కాలేదు. తనకి కాస్త అభిమానం - అహం - ఆత్మాభిమానం ఎక్కువ. నాకూ పట్టుదల, కోపం, మగాడిననే అహం ఎక్కువే! అందువల్లంగా ఇంక నేను ఊరుకున్నా - ఆమె వెంట పడటం ఏ అవసరం - తగ్గి మాట్లాడటం ఎందుకు - బుద్ధి వస్తే తిక్క తగ్గితే తనే వస్తుంది నా దగ్గరకు అని ఊరుకున్నా. ఇలా రోజులు గడవసాగాయి. అయినా జీవితంలో మనసుల్లో, మనుషుల్లో ఏ మార్పూ రాలేదు. అంటే దగ్గరే ఉంటూ బిల్డింగ్‌ల బిజినెస్ డెవలప్ చేశా. అనుకోని సంఘటన జరిగి నా జీవితమే మార్చేసింది - నా కథ ఊహించని మలుపు తిరిగింది. ఇది నా జీవితంలో మరవలేని ఘటనో, దుర్ఘటనో అనుకో!' అంటూ దీనంగా ముఖం పెట్టాడు అఖిల్.

'మళ్ళీ ఏం జరిగిందిరా? ప్రతిమ మరొకరిని చేసుకుందనో, ఉంచేసుకుందనో వార్త వచ్చిందా?' లేచి కూర్చుంటూ అడిగాడు రమేష్.

అఖిల్ గుర్రుగా చూశాడు.

రమేష్ నిశ్శబ్దంగా తలదించుకున్నాడు.

'ఇంకొక మాట, ప్రతిమ గురించి ఎగెనెస్ట్‌గా మాట్లాడావంటే చంపేస్తా...' ఆవేశంగా ఊగిపోయాడు.

'అంటే ప్రతిమని ఇంకా నువ్వు ఇప్పటికీ ప్రేమిస్తున్నావా? నీ గుండెలో భద్రంగా నిలుపుకున్నావా?'

'ఏం?'

'ఆ ఏం లేదు. ప్రతిమ గురించి ఏం మాట్లాడినా నీ గుండెల్లో సూటిగా గుచ్చుకుంటూ తెగ ఆవేశపడిపోతున్నావు - రాకుంటే ఏమిటా నిన్ను వదిలేసి వెళ్ళిపోయిన ఆడదాని గురించి ఆ ఆలోచనా, ఆ ధ్యానింపు, హేళన చేస్తూ పలికాడు రమేష్.

అఖిల్ బాధగా చెప్పాడు ఈసారి.

'నిజంగా ఆమె అంటే ఈనాటికీ ప్రేమో, ఇష్టమో, కానీ తనకే నా మీద ఏమీ లేవు. తనకే కాదు, కూతురికి నా మీద ధ్యాస లేకుండా చేసేసింది. అసలు నాన్న ఉన్నాడని చెప్పిందో, లేదా పోయాడని నమ్మించిందో తెలీదు' అని కాస్సేపు ఆగి, విశ్రాంతి తీసుకుని రమేష్ వంక చూశాడు. అతను ఆవలిస్తున్నాడు. అఖిల్ నవ్వి.

"ఏం ఏడుకుంటావా? నిద్రొస్తోందా? నా సోది చెప్పా, విన్నా విసుగు పుట్టిస్తున్నానా?" అడిగాడు నొచ్చుకుంటూ.

"లేదురా! ఇన్నాళ్లకు - ఇన్నేళ్లకు ట్రాజెడీ బరువు కలలో కలిసాం. ఎన్ని చెప్పుకున్నా తనివి తీరదు. కాస్త మనసు విప్పి చెప్తుంటేనే కదా, శాంతి, మనశ్శాంతి కలిగేది. చెప్పు అవకు - నాకేం నిద్దర రావడంలేదు. మళ్లీ మలుపు సంఘటన జరిగిందన్నావు? ఏం జరిగిందేం? అడిగాడు రమేష్.

"అపార్ట్‌మెంట్స్ కట్టడం ఫ్లాట్లు అమ్మటం ఈ బిజినెస్ నాకు బాగా కలిసి వచ్చింది. బిల్డర్స్ అసోసియేషన్ తరపున ఒకసారి నాకు సెకండ్ ప్రైజ్ గోపాలరావు గారని బాగా సీనియర్. ఆయనకు ఫస్ట్ ప్రైజ్ ఇస్తూ గ్రాండ్ పార్టీ- ఫంక్షన్ ఏర్పాటు చేసారు అసోసియేషన్ సభ్యులు, కార్యకర్తలూ.

ఫంక్షన్‌లో ప్రైజెస్ తీసుకున్నాక నాకు ఆయనతో పరిచయం ఏర్పడింది. పార్టీలో కలిసి భోజనం చేసాము. కలిసి తిరిగాము. కలిసి కబుర్లు చెప్పుకున్నాము. ఇలా కాస్త చనువు ఏర్పడింది. ఆ ఫంక్షన్‌లోనే ఆయన తన కూతుర్ని పరిచయం చేసాడు. తల్లిలేని పిల్ల గారంగా పెంచాము. ఒక్కర్తే కూతురు! నా కోట్లకు వారసురాలు ఆమె ఒక్కర్తే! పేరు సౌందర్య అంటూ పరిచయం చేసాడు.

ఆమె విష్ చేసింది. నేనూ విష్ చేసాను.


అంత అందంగా లేదు. కలరు లేదు. తండ్రి పోలికే! అయితేనేం కోట్లకు వారసురాలు. పెట్టి పుట్టింది గొప్పింటిలోని మనసులో అనుకుంటూ ఆమెనే తదేకంగా చూస్తుంటే ఆమె ఏమనుకుందో ఏమిటో నవ్వుతూ.

"ఏమిటండీ అలా చూస్తున్నారు? నన్నా, నా అందాన్నా?" అంటూ సిగ్గుతో మెలికలు తిరిగిపోతుంటే నేనే తేరుకుని " నా తల్లే.....నీ అందాన్ని, ఆకారాన్ని చూసి మైమరచిపోటానికి ఏం సుందరాంగివని, ఏం అప్సరసవని, నా ప్రతిమ కన్నా అందగత్తెవా అని మనసులో అనుకుని నవ్వు మాత్రం మనసులో నవ్వుకోలేం కదా, అందుకని పైకే నవ్వుకుంటే మళ్లీ తనే -

"ఏం నవ్వుతున్నారు? బాలేనా?" అంది.

"అది కాదండీ, ఏదో జోక్ గుర్తుకువచ్చి నవ్వుకున్నాను. అంతే! మీకేం మీరు చాలా అందంగా అప్సరసలా ఉన్నారు" అన్నాను.

"మిస్టర్ గారు అనకుండా అఖిల్ అని పిలుస్తాను. ఎందుకంటే మీరు నాకు బాగా నచ్చారు.



మీతో ఫ్రెండ్షిప్ కోరుకుంటున్నాను. అందుకని ఫ్రెండ్స్ మధ్యన గార్లు, గారెలు, అప్పాలు ఉండకూడదు కదా! ఏమంటారు? నువ్వేమంటావు నాన్నా?" అడిగింది ఇద్దరినీ.

"మీ ఇష్టం" అన్నాన్నేను.

"నీ సరదా నీ ఇష్టం నీ కోరిక ఎప్పుడు కాదన్నాను నేను. అలాగే కానీ " అన్నారు ఆయన.

తమాషా అనిపించి అందరం నవ్వుకున్నాము.

పార్టీ ముగిసింది. అందరితో పాటు మేమూ కదిలాము.

"నాన్నా...ఆయన్ని ఆదివారం మనింటికి డిన్నర్‌కి రమ్మందామా?" గారంగా అడిగింది వెళ్లబోతూంటే.

"అలాగే తల్లీ......" అని ఆయన నవ్వి.

"అంకుల్ విన్నారుగా మా అమ్మాయి కోరిక! వస్తారుగా మిస్సవకుండా....." అంటూంటే, నేను కాస్త ఇబ్బందిగా ఫీలయ్యాను.

"ఏంటి రారా?" అడిగింది ఆమె బుంగ మూతి పెట్టి.

"ఆ...ఆ ఎందుకు రాను? అందులో మీరు పిలిస్తే రావంటావా? తప్పక వస్తాను" అన్నాను. క్షణం ఆవాలో అంటే బావుంటుందో, బాగుండదో తెలియక. ఆ తర్వాత ఎవరి దారిన వాళ్లం వెళ్లిపోయాము.

ఏమిటో, ఎందుకో ఇంటికి వచ్చినా ఆ రాత్రి ఆ అమ్మాయే. ఆ అమ్మాయి అమాయకత్వపు మాటలు, తండ్రి దగ్గర గారంగా వ్యవహరించిన తీరు పదే పదే గుర్తుకు వస్తూ నవ్వు వచ్చింది.

నాలుగు రోజుల తర్వాత ఆదివారం వచ్చింది. నేను బాగా తయారయి డిన్నర్‌కి వెళ్లాను. కారు హారన్ వినగానే గేటు దగ్గరకు పరుగెత్తుకుంటూ వచ్చింది. గేటు లోపలి స్థలం, అటూ ఇటూ లాన్ మధ్యలో దారి. కొబ్బరిచెట్లు రకరకాల పూల తొట్టెలు. అశోక వృక్షాలు. ఎత్తు మీద వరండా, వరండాకి అటూ ఇటూ ఎక్కేలా మెట్లు నందనవనంలాంటి తోటకు వెనక పెద్ద ఇల్లు. చాలా బావుంది. కళ్లు చెదిరిపోయేలా సినిమాల్లో చూపించే కాస్టలీ వాళ్ల ఇల్లులా వుంది. నా కళ్లు చెదిరిపోయాయి. ఈ బంగారానికి వారసురాలా ఈమె! అనుకుంటూ ఆమె వెనకే నడిచాను. ఇల్లంతా చూపించింది. తండ్రితో నవ్వే వస్తూ. ఇల్లంతా చూసాక ఒక చోటకి వచ్చి కూర్చుంటూ...

"చాలా బావుంది మీ ఇల్లు...ఇలాంటి అందమైన అభిరుచులు కలిగిన తండ్రి కడుపున పుట్టడం నిజంగా సౌందర్యగారి అదృష్టం" అన్నాను నేను.

"నాకు అది కూతురుగా పుట్టడమే నా అదృష్టం ఎందుకంటావా? సౌందర్య పుట్టాకే నాకు ఆస్తి ఏదాలా ఐశ్వర్యం కలిసి వచ్చింది. దాని పదిహేనవ ఏటనే దానికి తల్లి, నాకు భార్య దూరమైయింది. హార్టెటాక్‌తో పోయింది ఆవిడ. అప్పటినుంచి అమ్మాయికి తల్లీ తండ్రీ నేనేగా, గారంగా మరింత గారంగా అందుకే పెంచుతున్నా" అంటూంటే సౌందర్య నవ్వుతూ తండ్రి భుజం మీద తల ఆన్చింది. ఆయన చేత్తో ఆమె బుగ్గని టప్ చేసి ముద్దు పెట్టుకున్నారు. అందరం నవ్వాము అది చూసి.

తర్వాత భోజనం అయిందనిపించాం. కాస్సేపు కూర్చుని బయలుదేరబోయాము.

అప్పుడు గోపాలరావు అన్నారు. మళ్లీ నన్ను కూర్చోబెట్టి.

"నీతో ముఖ్యంగా ఓ విషయం మాట్లాడాలనే నిన్ను భోజనం వంకతో ఆహ్వానించాను" అన్నారు.

"ఏమిటది? చెప్పండి" అన్నాను మామూలుగా.


"అమ్మాయి నిన్ను కోరుకుంటోంది. నీకు ఇష్టమయితే పెళ్లి జరిపిస్తా! ఇద్దరూ నా కళ్ల ముందే ఉండచ్చు...... ." అన్నారు.

అది విని నేను షాక్ తిన్నాను. కలలో కూడా ఊహించనిది అలాంటి ఆఫర్ అది ఎవరికి? పెళ్లి కాని యువకుడికి! కానీ, నేనో బిడ్డకి తండ్రిని కూడా. అదెలా కుదురుతుంది. భార్యా బిడ్డ కలిసి కాక విడిగా ఉన్నా, వాళ్లు నాకు ఉన్నారు కదా! అందుకని ఏం మాట్లాడకుండా లేచి గబగబా మెట్లు దిగాను.........

— సశేషం.


సమర్థత, ఆకర్షణ, పనితనం వీటి మేటి కలయిక

విజయ్
మిక్సీలు



అత్యంత ఆకర్షణీయంగా రూపొందింపబడినవి. దీర్ఘకాలం మన్నే విధంగా నిర్మింపబడినవి. అత్యుత్తమంగా తీర్చిదిద్దబడినవి. మీ ఇంటి వంట ఇంటికి మిక్సీలు. అంతేకాదు, మిగిలిన అన్ని చోట్లకీ.

VM - 80 డీలక్స్
- 3 ఉపయోగకరమైన జార్స్
- దీర్ఘకాలిక మన్నికకు నైలాన్ కప్లర్
- 500 శక్తివంతమైన మోటారు
- మన్నికైన మసాలకు అదనపు బ్లేడ్లు
- దీర్ఘకాలపు మన్నికకి ఆటోకట్ ఆఫ్

VM - 94
- స్టెయిన్‌లెస్ స్టీల్ జాడీలు
- ఓవర్ లోడ్ స్విచ్ - మోటార్ మీద ఓవర్ లోడ్ తొలగించడానికి
- నైలాన్ కప్లర్ - అరిగిపోకుండా వంపియను లీటలు పడకుండా ఉండడానికి
- లాకింగ్ - మిక్సీకి జాడీని కదలకుండా బిగించడానికి
- అనేక రకాల మసాలకు

Vijay
A friend of your family

# ఆంధ్రజ్యోతి

28 ఆగస్ట్, 1998

రూ. 7/-

సచిత్ర వారపత్రిక




సీరియల్ 20వ భాగం

# మగాడా! నీకో నమస్కారం!!

## -జి.రామలక్ష్మి

వెనకే వచ్చిన వాళ్లిద్దరూ కంగారు పడ్తూ - ఫీలయిపోతూ "అఖిల్....ఒకసారి వెనక్కి రండి....ప్లీజ్' ఏక కంఠంగా పిలిచారు.

నేను వెనక్కి తిరిగి చూసాను.అసలే నా మైండ్ డబ్బు కక్కుర్తిది. డబ్బే సర్వస్వం - డబ్బే ప్రధానం - డబ్బే ప్రపంచం. అది ఉంటే చాలు ఈ లోకంలో ఇంకేం అక్కర్లేదు. వ్యక్తులతో బంధాలతో, సంబంధాలతో ఆత్మీయతతో సంబంధం అవసరం ఉండదని నా నమ్మకం, విశ్వాసం.

అలాంటి దురుద్దేశాలు నా మైండ్‌లో ప్రవేశింప చేసిన నేను అలాంటి అవకాశం వస్తే జారవిడుచు కోగలనా? అలా లొంగిపోతానేమోనన్న భయంతోనే పారిపోబోయాను. మనసు అంగీకరించింది కాదు. మనసును వంచించి!

కానీ వాళ్లు పిలిచారు. పిలుస్తారని నాకూ తెలుసు! అలా పిలవాలనే పిలిపించుకోవాలనే ఒక టికి నాలుగుసార్లు నా చుట్టూ తిప్పించుకోవాలనే అలా వెళ్లిపోతున్నట్టు నటించాను.

వచ్చే, వాళ్లు పిలిచారు.

నేను వెనక్కి చూసాను.

"ప్లీజ్ " అంది సౌందర్య

"రండి" అన్నారు ఆయన.

అప్పుడు వెళ్లి మళ్లీ కూర్చున్నాను. దర్జాగా, హుందాగా.

"ఏం అఖిల్ నేనన్నది తప్పా?'

"లేదు!"

"మరెందుకు వెళ్లిపోయావు బాబూ?"

"నాకు అర్జెంట్ పని ఒకటి ఉంది. అది గుర్తుకు వచ్చి"

"అయితే వెళ్లివస్తారా అఖిల్ . వచ్చాక తీరు బడిగా మాట్లాడుకుందాం" అంటూ భుజంమీద చెయ్యి వేసారు ఆయన ఆప్యాయంగా.

"లేదు లెండి. మళ్లీ ఆలోచించాను దాని అవసరం ఎంత అని! నేను లేకున్నా నా సెక్రటరీ చూసుకుంటాడు. అతనికి తెలుసు! " అంటూ అప్పటికి కోతలు కోసేసా. ఎందుకంటే నాకు అర్జెంట్ పనీ లేదు. అంతకన్నా సెక్రటరీ లేడూ. నాకున్న దల్లా ఒకటే! అదే నా మైండ్ డబ్బుకు లొంగిపోతుందేమోనన్న భయం! కానీ, ఏం లాభం, నేననుకున్నంత జరిగింది. నా మనసు డబ్బుకు బానిస అయ్యే వారి పిలుపు వినినంతనే వేగంగా పోయి కూర్చుంది వారి ముందు! అని ఓ క్షణం ఆగి అఖిల్, రమేష్‌ని చూస్తే అతను చాలా శ్రద్ధగా, ఉత్సాహంగా, కన్ను రెప్పవాల్చకుండా మనీ వింటు న్నాడు. అఖిల్ నవ్వుకున్నాడు. అంటే తన చరిత్ర ఓ మనిషిని కదలనీయకుండా మెదలనీయకుండా అంత శ్రద్ధగా వినేలా చేస్తోందా? అయితే ఈ కథ సినిమా తీస్తే ప్రేక్షకలోకాన్ని ఉర్రూతలూగించి తన్మయుల్ని చేస్తూ వంద రోజులు ఆడేయ గల దన్నమాట. హ హ హ......నవ్వుకుంటూ మళ్లీ ప్రారంభించాడు.

"అవును, అఖిల్ .....మీకు పెళ్లయిందా?'

తడబడ్డాను. నిజం చెప్పనా? అబద్ధం చెప్పనా? ఏం చెప్పాలి! నిజం చేస్తే అవసరం అవకాశం దాటిపోయి, మళ్లీ సమ్మంలోకి రానివ్వరు వాళ్లు. అందువల్ల తనకే ఏం లాభం ఉండదు. ఎందు కంటే అక్కడ ప్రతిమ, కూతురు ఎలాగూ రారు వెనక్కి. తనెలాగూ ఒంటరివాడే! ఇక మిగిలింది కారడ. కూతురు, పెళ్లాం, లేనప్పుడు ఆ అత్తగారు ఉంటేనేం నాకు లేకుంటేనేం? అందువలన ఈ రోజుల్లో ప్రతిమనిషి సెల్ఫిష్‌నెస్ అలవర్చుకోవాలి. అందులోనూ ఇలా కోట్ల ఆస్తి కలిసి వస్తోందంటే ఇంకేం ఆలోచించుకోకూడదు.

మునలాడు చస్తే ఇంక మిగిలేదు ఆమె, ఆమె ఆస్తి! అది నాకు స్వంతం అవుతాయి. పెళ్లి



చేసుకుంటే నేను ఇల్లు వదిలి వచ్చిందీ, అందర్నీ కాదనుకున్నదీ, ప్రతిమ ఇంట్లో పనికి చేసిందీ ఈ డబ్బు కోసమే కదా! అలాంటిది ఇప్పుడేంటి నా మనసు ఇంతగా ఆలోచిస్తోంది. ఈ మనసుకు బుద్ధి లేదు. దీనికి బుద్ధి చెప్పి డబ్బు ముందు తలవంచేలా చేస్తా, ఇలా ఆలోచిస్తున్న నన్ను సౌందర్య –

"అఖిల్ – నాన్న అడిగింది వినిపించిందా?"

"ఊ...!"

"మరి సమాధానం చెప్పక అంతగా ఏం ఆలోచించేస్తున్నారు. మనిషి మీరు ఇక్కడే ఉన్నా మీ మనసు ఇక్కడ లేదు కదా?" సౌందర్య అంది.

"ఏనీ ప్రాబ్లెమ్?" అడిగారు గోపాలరావు.

"నో.నో. మీరన్నది వింటున్నా, విన్నా, కానీ సమాధానం దొరకటంలేదు" అన్నాను తెలివిగా.

"అంటే?" ఆయన ఆశ్చర్యంగా అడిగారు నన్ను.

"నాకు మేరేజ్ కాలేదు ఇంకా! ఇంతవరకూ నాకు ఆ ఆలోచనే రాలేదు. ఎప్పుడూ బిజినెస్, డబ్బు వ్యవహారాలు, కన్స్ట్రక్షన్ గొడవలే తప్ప, నా గురించి నేను ఆలోచించుకునే సమయమే దొరకలేదు. అందులో ఎవరూ ముందు వెనకా నా అన్నవాళ్లు లేని అనాథని. ఏదో పెద్దలు ఇచ్చిన ఆస్తిని వారి అనంతరం నా తెలివితో నా కృషితో ఇంతవరకూ పెంచుకు వచ్చా! అందుకని పెళ్లి ఆలోచనే రాలేదు. అదే ఆలోచించాను ఇంత సేపు" అంటూ నవ్వాను నేను. లేని నవ్వు తెచ్చుకుంటూనే ఉన్న నిజాన్ని అబద్ధంగా చెప్పాను.

తండ్రీ, కూతురు ఒకరి ముఖాలు ఒకరు ఆనందంగా చూసుకున్నారు. వాళ్ల ముఖంలో వెయ్యి దీపాలు ఒక్కసారిగా వెలిగిన వెలుగు కనిపించింది. నాకూ మనసులో, ఆనందం పొంగిపోతూ శరీరం దూది పింజెలా ఎగిరిపోతోంది.

"వెరీ గుడ్ ముందు వెనకా ఎవరూ లేరు. ఒంటరివాడివి బిల్డర్‌వి. పెళ్లి కాని వాడివి! ఇంకేం మా అమ్మాయిని చేసుకోవచ్చు కదా?"

"వచ్చు.....కానీ....."

"ఏం మా అమ్మాయి నీకు తగదా?"

"ఆ...ఆ...ఎంతమాట?"

"మరి?"


"నేనే మీ అమ్మాయికి మీ అంతస్తుకూ తగనేమో అని ఆలోచిస్తూ ఏ సమాధానం చెప్పలేకపోతున్నా....." అంటూనే మనసులో నా లక్షల ఆస్తితో మీ కోట్ల ఆస్తి కలుస్తుందంటే అంతకంటేనా? అనుకుంటూ సంబరపడిపోయాను రా రమేష్.

"అంతేకదా మరి! నీవే కాదు ఆ అవకాశం ఎవరి కొచ్చినా అలాగే ఆలోచిస్తారు. తర్వాత ఏం జరిగింది?" అడిగాడు రమేష్.

"ఏముందీ పెళ్లి జరిగిపోయింది! నేను అంటేసి ఒక్కదాన్నే వదిలేసి ఇక్కడికొచ్చి సెటిల్ అయిపోయాను. పెళ్లి కూడా చాలా సింపుల్‌గా గుట్టుగా జరిపించేసుకున్నా! ఆడంబరం నాకు ఇష్టంలేదంటూ. ఆ తర్వాత షరా మామూలు. జీవితం సుఖంగా సాగిపోతోంది. నేనూ, మామయ్యా కలిసి కన్స్ట్రక్షన్ బిజినెస్ చేయసాగాము. మాకు ఇద్దరు పిల్లలు పుట్టారు. అమ్మాయి సరిత, అబ్బాయి వినయ్. అబ్బాయి పెద్దవాడు, అమ్మాయి చిన్నది. వాడు డాక్టర్ చదువుతున్నాడు. అమ్మాయి ఇంజినీరింగ్ చదువుతోంది" అంటూంటే మధ్యలో అందుకుని రమేష్ –

"యూ ఆర్ ఎ లక్కీ ఫెల్లోవిరా! ఆస్తి, బంగారంలాంటి భార్య, వజ్రాల్లాంటి పిల్లలు, అండగా పెద్ద దిక్కుగా మామయ్య, ఇంకేం లోటు నీరా, ఇంత డల్‌గా ఉన్నావు? నీకన్నా ఇంకెక్కువ అదృష్టవంతులు ఎవరైనా ఉంటారురా?" ఉన్నా అంటూంటే

"పూర్తిగా వినరా మగడా! విన్నాక కదా, నా అదృష్టం గురించి మెచ్చుకోవాల్సింది" అంటూ కొన్ని




"నీవన్నట్లు ఇంతవరకూ నా అదృష్టం సాగింది. తర్వాతే కదా అశాంతి, దురదృష్టం, కష్టం నన్ను ఈ స్థితికి మార్చింది" అని ఆగాడు నిట్టూరుస్తూ బాధగా.

"ఏం, ఏమయింది?" కంగారుగా అడిగాడు రమేష్.

"మా అమ్మాయి ఎవరినో ప్రేమించింది. అంతస్తు లేనివాడిని. పెళ్లి చేసుకుంటానంటూ పట్టుపట్టింది. సరే, అబ్బాయిని తీసుకువచ్చి చూపించమన్నా. ఆమె అతనిని తీసుకురావడానికి పోయి యాక్సిడెంట్‌కు గురయి కాలు విరగ్గొట్టుకుని ఒక నెల రోజుల నుంచి ఆస్పత్రిలో పడుంది. మామయ్య, వినయ్, సౌందర్య అక్కడే ఉండి వస్తున్నారు" అంటూంటే రమేష్ కొట్టి పారేస్తూ వికటంగా నవ్వి –

"ఓస్ ఇంతేనా? ఇంత దానికేనా జీవితం కోల్పోయినవాడిలా ఫేస్ ఈ దేవదాసు పోజు, మందు, విందుల గోల?" అన్నాడు.

"వెక్కిరిస్తావా? నన్ను పూర్తిగా చెప్పనిస్తావా?" విసుగ్గా అన్నాడు అఖిల్. రమేష్ ఇంకా నవ్వుతూనే మెల్లిగా

"చెప్పు....చెప్పు...."అన్నాడు.

"నాబాధ ఆమె కాలు విరిగిందని కాదు. అసలే అంతకు ముందు కొన్ని రోజుల క్రితం ప్రతిమ, ప్రీతిల విషయం, ఇంట్లో అందరికీ తెలిసిపోయింది. నాకు భార్య, కూతురు ఉన్నారని నేను డబ్బుకోసం ఆశపడి వాళ్లను వదిలేసి వచ్చి సౌందర్యని చేసుకున్నానని తెలిసిపోయింది. దాంతో సౌందర్య, మామయ్య, వినయ్, సరిత అందరూ అందరూ నన్ను అసహ్యించుకోటం ఛీదరించుకోటం, నాతో ఎవరూ మాట్లాడకపోవడం నాగౌరవం ఆ ఇంట్లో తగ్గిపోవడం జరిగింది. అందరూ నన్నే 'డబ్బు మనిషిలా' ఆఫ్ కోర్స్ నేను నిజంగానే డబ్బు మనిషినే అనుకో" గ్రహించేసారు. నన్నే పురుగులా చూడటం ప్రారంభించారు.

ఎలాగో ప్రతిమ ప్రీతిల విషయం తెలిసిపోయింది కదాని, దొంగతనంగా ఫోన్లు చేస్తున్నా వాళ్లు నాతో మాట్లాడటం లేదు. ఇలా ఇటూ కాక అటూ కాక నా స్థితి శ్లేష్మంలో ఈగలో కొట్టుకుంటోంది. అలాంటి సమయంలో" అంటూ ఆగాడు బాధగా పోజు పెట్టి –

"ఆ..అలాంటి సమయంలో?" రమేష్ ప్రశ్నించాడు.

"ఈ రెండు కుటుంబాలే నన్ను వెలేసియాయని బాధ పడుతూంటే నా రహస్యాలు, అబద్ధాలు బైటపడినందుకు, దీనికి తోడు అమ్మా, నాన్నా, అక్కా, అక్క కొడుకు ఉన్నారన్నది కూడా ఆస్పత్రిలో తెలిపోయింది.

"ఎలా ? ఎలా తెలిసింది?" ఆశ్చర్యంగా అడిగాడు రమేష్.

"ఏముంది? పరిస ప్రేమించినది కార్తీక్‌ని! కార్తీక్ మా అక్క కొడుకే! పెళ్లి విషయం మాట్లాడటం కోసం తన పెద్దలతో వస్తానన్న వచ్చిన ఆ దండని చూసి ఆశ్చర్యపోయాను. అక్కడే అన్ని విషయాలు బైటపడ్డాయి. అందరి ఛీదరింపులు ఇదిగో, ఇదిగో ఇలా బైటపడ్డాను.

"అలాగా! వాళ్లు నీ వాళ్లు అని చెప్పకోటం నీకిష్టం లేదు. అంతేనా?"

"తెలిసిపోయిందిగా!"

"అందరూ తిపర్స్ తిరిగారు కదూ?"

"ఘోరంగా!"

"అందరూ ఒక వైపు నువ్వొక్కడివే ఒక వైపు అయ్యావు కదూ!"?"

"అవును. దారుణంగా!"

"వాళ్లంతా తినేదీ, అనుభవించేదీ నీ ఆస్తినే నీ డబ్బునే కదా!"

"అవును ముమ్మాటికీ......"

"అయినా విశ్వాసం లేదు. విలువ ఇవ్వటం లేదు. అంతే కదా నీ బాధ?"

"అంతేరా బాబూ అంతే. అంతకన్నా నీచకం, అవమానం, మనిషికి మరొకటుంటుందా?"

"నీ కోపం, నీ ద్వేషం, నీ పగ, నీ కక్ష వాని కాదా? అవును కదా...."

"అవును...."

"అయితే నేనో సలహా, ఐడియా ఇస్తాను పాటిస్తావా? అందరికీ బుద్ధి వచ్చేది , గుణపాఠం నేర్చేది , శిక్ష లేనిది... .." ఊరిస్తూ అన్నాడు రమేష్

"అయితే చెప్పరా! అలాగే చేస్తాను. నీ సలహా తు.చ తప్పకుండా పాటిస్తాను" ఆదుర్దాగా అడిగాడు అఖిల్.

రమేష్ , అఖిల్ చెవిలో ఏదో మెల్లగా గుస గుసగా చాలా సేపు చెప్పాడు. వింటున్నంతసేపూ అఖిల్ ముఖం కందగడ్డలా, ఎర్రగా సీరియ స్‌గా మారిపోసాగింది. రమేష్ సలహా కష్టమైనదే అయినా అఖిల్ యాక్సెప్ట్ చేసాడు. అఖిల్ ముఖం గంభీరంగా మారింది........

అఖిల్‌కి మనసు కాస్త కుదుటపడింది. ఆత్రం ఆవలింత వచ్చింది. అనుకోకుండా గడియారం వంక చూసాడు. అప్పటికి కానీ టైం చూడాలన్న ధ్యాస ఇద్దరికీ కలగలేదు. ఇద్దరూ గడియారం ఒకరు చూస్తుంటే మరొకరు కూడా చూసి 'అమ్మో' అనుకున్నారు.

"ఒరేయ్, మన కబుర్లు అయ్యేసరికి అప్పుడే ఐదు గంటలయ్యింది. ఇంకా బయట చీకటిగానే ఉంది కదా! కాస్సేపు పడుకుందామా?" అడిగాడు రమేష్.

"నా చరిత్ర చెప్పి నీ నిద్ర పాడు చేయుటమే కాక నీకు మనసు పాడు చేసి నీకు బోర్ కొట్టించాను కదూ?" నొచ్చుకుంటూ అడిగాడు అఖిల్.

"అదేంలేదురా........మనసు విప్పి ఎవరైనా ఇతరి ఎవరికైనా సరే, బాధలు, కష్టాలు దిగులు, మనో వేదన ఇలాంటివి చెప్పకోగలిగితేనా, మనసు ప్రశాంతంగా ఉంటేది. మనసు తేలిక పడేది. సమస్య పరిష్కారమయ్యేది కూడా! ఇంకేం నీ సమస్యకి నీకు తగిన సలహానే ఇచ్చాను కదా! అదీ నీకు నచ్చింది.....ఇంక ఓ గంట సేపు పోయినా నిశ్చింతగా, ప్రశాంతంగా పడుకో!" అన్నాడు లైటు ఆఫ్ చేస్తూ నవ్వుతూ -

అఖిల్ సోఫాలో దిండు సవరించుకుని పడుకున్నాడు. ఇంక ఇద్దరి మధ్యా ఏం మాటలు నడవక వాతావరణం ప్రశాంతంగా మారింది.

* * * * * *

ఉదయం చాలా పొద్దుపోయాక కానీ ఇద్దరూ లేవలేదు. దరిదాపు తొమ్మిది గంటల సమయంలో రమేష్‌కి మెలకువ వచ్చింది. లేచి కూర్చున్నాడు. టైమ్ చూసాడు. సమయం తొమ్మిది! 'అమ్మో'అ నుకున్నాడు. పక్కకు తిరిగి చూసాడు. అఖిల్ ఇంకా నిద్రపోతూనే ఉన్నాడు. పైగా మంచి గాఢ నిద్ర కాబోలు గుర్రు పెడుతున్నాడు. "పాపం చెల్లవార్లూ తన బాధ చెప్పకుంటూ బాధపడ్తూనే ఉన్నాడు. కాస్త చెప్పకోగానే మనసు తేలికయిం దేమో పడుకున్నాడు పోయినా. పడుకోనీ, వాడే లేస్తాడు. ఇంటి కెళ్లి ఏం చేస్తాడు. ఏం చేయాలి కనక!" ఇలా తనలో తానే అనుకుని లేచి ముఖం కడుక్కున్నాడు. కాఫీ కలుపుకున్నాడు. కాఫీ తాగి, పేపర్ తిరగేస్తూ కూర్చున్నాడు.

ఈలోగా అఖిల్ లేచాడు.

"టైంమెంతయిందిరా?"

"పది కావచ్చింది"

"అమ్మో ఇంత సేపు పడుకున్నానా? నీ వెన్నరం లేదావు?"

"నేను లేచి ఓ గంటయింది అంతే-"

"అలాగా....." అంటూ బట్టలు సవరించు కుంటూ లేచాడు.

"ఎక్కడికి?" అడిగాడు రమేష్

"ఇంటికి"

"ఇప్పుడా? ఏం కంగారు లేదులే కానీ, ముందు ముఖం కడుక్కో. కాస్త కాఫీ తాగి, టిఫిన్ చేస్తే తిని వెళ్దువుగాని......"

"కాఫీ ఓ.కే. ......బట్, టిఫినేంటి?"

"ఏం, తినవా?"కోపంగా.

"నువ్వు చేస్తావా?" ఆశ్చర్యంగా.

"అవును. కాఫీ, టిఫిన్, వంట అన్నీ నేనే చేస్తా. ఆమె వెళ్లిపోయినప్పటినుంచి అవి చేసుకోటం అలవాటై పోయింది. నాకు హోటల్ తిండి అంతగా నచ్చదు. పరిపడదు! నీకు తెలుసుగా! అందుకే, మెల్లమెల్లగా అన్నీ నేనే నేర్చుకున్నా" అంటూ లేచి వంటింటి వైపుకు కదిలాడు.

ముఖం కడుక్కోగానే అఖిల్‌కి ముందు కాఫీ ఇచ్చాడు.

తర్వాత మిర్చి, కొత్తిమీర, ఉల్లిపాయ ముక్కలు దట్టంగా వేస్తూ ఆమ్లెట్ తయారు చేసి తీసుకువ చ్చాడు.


అఖిల్‌కి బాగా ఆకలిగా ఉంది. అందుకే కాదనకా, కడుపునిండా భోజనంలా టిఫిన్ లాగిం చేసాడు. తర్వాత మళ్లీ ఓ కప్పు కాఫీ తాగి అందుకి థ్యాంక్స్ చెప్పి

"మళ్లీ కలుస్తారా....నీ కో అడ్వైజ్‌కి చాలా థ్యాంక్స్" అంటూ అక్కడికి వెళ్లి కారు తీసుకుని వెళ్తాను" అన్నాడు.

"సరే కానీ నే చెప్పింది గుర్తుందిగా.......అల్లాగే చెయ్యి" రమేష్ అన్నాడు.

మరోసారి తన సలహా గుర్తు చేస్తూ ఇంటి ముందు నుంచి వెళ్తున్న ఆటో ఆపి, అది ఎక్కి కూర్చుని " అలాగే చేస్తా! థ్యాంక్స్" అఖిల్ అన్నాడు.

ఆటో కదిలింది. —సశేషం.



# ఆంధ్రజ్యోతి

సచిత్రవారపత్రిక

4 సెప్టెంబర్ 98

రూ. 7



కొత్త సీరియల్

రోదసి

ప్రారంభం

సీరియల్

21వ వారం

# మగాడా! నీకో నమస్కారం!!

- జి. రామలక్ష్మి

ఆటోలో -

పదీ పదకొండు గంటల మధ్యలో వేణు, సుమని తీసుకుని హాస్పటల్‌కి బయలుదేరాడు, ఆమె దారి మధ్యలో అతనితో "మీకు మీ యజమాని అంటే అంత అభిమానం ఎందుకండీ?" అడిగింది అనుమానంగా.

"అదేం ప్రశ్న?" అంటూ ఆమె వైపు చూసాడు అదోలా.

"అది కాదు. ఎంత అభిమానం లేకుంటే ఆయనే కాక, ఆయన గారి మనవరాలెవరో కాలు విరగ్గొట్టుకుంటే అస్తమానం హాస్పటల్‌కి వెళ్లి చూసివస్తున్నారు! పైగా ఈ రోజు నన్ను కూడా బలవంతంగా తీసుకెళ్తున్నారు" అంది సాగదీస్తూ. ఆమెకు అలా రావటం ఇష్టంలేదు.

అస్తమానం! ఎందుకంటే అభిమానాలు ఎంతవరకూ ఉండాలో అంతవరకే ఉంటే బావుంటాయని ఆమె అభిప్రాయం కనుక.

"మీకో విషయం నిజం చెప్తనా?"

"ఏమిటది?"

"గోపాలరావుగారు నా యజమానే కాదు. నా తమ్ముడి మామగారు కూడా! వరుణ అఖిల్ కూతురు!"

"అలాగా! మరి మనని చూస్తే అతను ఏమంటాడో? వరుణకి ఈ విషయం తెలుసా?" అనుమానాలు, భయాలు వ్యక్తం చేస్తూ అంది సుమ.

"ఎవరికీ తెలియవు ఏ విషయాలు. ఇంతవరకూ అఖిల్ నా కంట పడనే లేదు"

"మరి అతని కూతురే వరుణ అని మీకెలా తెలుసు?" అనుమానంగా అడిగింది.

"ఒకసారి గోపాలరావుగారికోసం వాళ్లింటికి వెళ్లాను. అక్కడ చూసాను అఖిల్‌ని. అతనే ఆయన అల్లుడు అనీ, వరుణ, వినయ్ పిల్లలనీ, సౌందర్య నా మరదలే అనీ తెలిసింది! కానీ నన్ను అఖిల్ ఏమీ ఎరగని వాడిలా చూసి, ప్రవర్తించి, ఆ ఇంటిలో యజమానితో పనితో కట్ చేయించాడు" బాధగా నొచ్చుకుంటూ చెప్పాడు.

"అయితే అతని కుటుంబంలో మీకేం పని? మనం ఎందుకు వెళ్లాలి వరుణని చూడడానికి?" కోపంగా అడిగింది సుమ.

"నేను వెళ్లేది అతనికోసం కాదు. వరుణ కోసం. నా యజమాని మీద అభిమానం కోసం...... ఏనాటికయినా వాడు మారకపోతాడా అన్న ఆశకోసం....." అంటూండగా హాస్పటల్ రానే వచ్చింది. ఆటో ఆగింది. ఇద్దరూ దిగారు. వేణు ఆటో అతనికి డబ్బులు ఇచ్చి సుమతో కలిసి లోపలికి నడిచాడు. అప్పటికే అక్కడ గోపాలరావు, సౌందర్య, వినయ్ ఉన్నారు. వరుణ వీళ్ల రాకను చూసి " హాయ్ అంకుల్. హాయ్ ఆంటీ...రండి....." అంది.

గోపాలరావు కూడా "రండి...."అంటూ విష్‌గా నవ్వి "ఇంకేంటా, మా వరుణని వచ్చే ఆదివారమే డాక్టర్ డిశ్చార్జ్ చేస్తున్నారు" అన్నారు.

"అలాగా! చాలా సంతోషం! అయితే ఆ రోజు తప్పక వస్తాం.....ఎందుకంటారా? మళ్లీ వరుణని మేము చూడాలంటే కష్టంకదా!" అంటూంటే

"అదేమిటోయ్ అలా అంటావు? ఇంటికి రావచ్చుగా వరుణకోసం, నాకోసం..." అంటూ గోపాలరావు కసురుకున్నట్టే అంటూంటే వేణు నవ్వి, భార్య వంక చూసాడు.

"ఏం ఆవిడ రావద్దంటుందా? అక్కడ మీకేం పని లేదుకదా ఎందుకు వెళ్లటం అంటుందా?" నవ్వుతూనే అనేసారు.

"అ. అదేం లేదు. వస్తాము లెండి" అన్నాడు.

తర్వాత సుమ మెల్లగా వరుణ పక్కకు చేరి ఆపేక్షగా తల నిమిరి "ఇంక మా వరుణ హాయిగా నడవచ్చు ఆదివారం నుంచి" అంది.

వరుణ సంతోషంగా నవ్వి " మీరిద్దరూ నా మీద ఇంత ఆఫెక్షన్ చూపిస్తుంటే నాకు చాలా ఆనందంగా ఉంది" అంది.

"అంతేకదమ్మా పెద్దనాన్నా అని హాయిగా పిలిపించుకోలేని స్థితిలో ఉన్నాను. వాటి వరసలు దాటి, చివరికి ఓ ఫ్రెండ్స్‌లా పరిచయం చేసుకోవాల్సి వచ్చింది" అంటూ మనసులోనే గొణుక్కున్నాడు వేణు. సుమ అతన్ని చూసింది. మనసులో నొచ్చుకుంది అతని పరిస్థితికి.

ఆ తర్వాత కాసేపు సుమ సౌందర్యలు ఏవేవో



మాట్లాడుకున్నారు. వేణు, వినయ్, గోపాలరావు లతో ముచ్చటించాడు. ఓ గంట తర్వాత ఇద్దరూ బయలుదేరుతూంటే

"ఆదివారం వస్తారుగా?" సరస అడిగింది.

"తప్పకుండా వస్తాము" అన్నారు ఇద్దరూ. వాళ్ళు అటు వెళ్ళంగానే సౌందర్య, "ఏదో ఆత్మీయుల్లా ఉన్నారు. వీళ్ళు మనతో, ఆ మాటలు ఆ కలివిడి చూస్తే! ఇదివరకు నీ దగ్గర పనిచేసేటప్పుడు వేణుగారు ఇంత చనువుగా లేరు మనతో. కానీ సరస వీరిట బాగా కలిసిపోయారు రిలేటివ్స్‌లా!" అంది తండ్రితో.

"ఆ..అవును....నేను గమనించాను. అమ్మాయిని కూడా చాలా అపురూపంగా ప్రేమగా పలకరిస్తున్నారు" గోపాలరావు కూతురికి సమాధానం ఇచ్చారు.

తర్వాత వినయ్‌ని అక్కడ ఉంచి సౌందర్య, గోపాలరావు ఇంటికి బయలుదేరారు.

* * * * * *

రోడ్డెక్కిన కారు స్పీడు అందుకుంది.

దారిలో మౌనంగా కూర్చున్న కూతుర్ని జాలిగా చూస్తూ ఆమె మౌనం, ఆలోచన, దేనికోసమో తెలిసినా తెలియనట్లే అడిగారు గోపాలరావు.

"ఏమ్మా దేని గురించి అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు? సరస గురించా? సరస అంటే నీకు ప్రాణం అనీ, ఆమె బాధపడితే నీవు చూడలేవని నాకు తెలుసు! అలాగే నీవన్నా నాకు పంచ ప్రాణాలు. నీవు మౌనంగానో, బాధగానో విచారంగానో ఉంటే నేను చూడలేను....." అంటూంటే

"అది కాదు నాన్నా...." అంటూ ఏదో చెప్పబోయి ఆగిపోయింది.

"చెప్పమ్మా! దేనిగురించి నీ ఆలోచన?"

"అఖిల్ ప్రవర్తన గురించి....."

ఆయన ఏం మాట్లాడలేదు. మౌనంగా తల ఆడించారు.

"అఖిల్ చాల పెద్దవాడు.....అన్ని విషయాల్లో మనతో చాలా అబద్ధాలు చెప్పాడు"

"అవునమ్మా. అతడు ఇప్పుడు నీ భర్త! ఏం చేస్తావు? ఏం చేయగలవు? ఏ అబద్ధాలు ఆడినా, ఏం చీట్ చేసినా భర్తని భరించక తప్పదుకదా!" అంటూ నీతులు వల్లిస్తూంటే సౌందర్య కోపంగా తండ్రిని చూస్తూ

"అవునులే మీరూ మగాళ్ళేగా! అందుకే మా ఆడవాళ్ళము అదీ నీ కూతురు నీ మనవరాలు సైతం చీట్ అయినా పీడింపబడినా మహా గొప్పగా భరించాల్సిందే తప్పదు అంటున్నావు"

"అది కాదమ్మా నా ఉద్దేశ్యం!"

"ఏదయినా మీ మగజాతి అంతా ఒకటే! మీ మగవారికుండే బుద్ధులన్నీ ఒకటే! మా ఆడవాళ్ళమే పిచ్చివాళ్ళము. అనాదిగా మీ మగవారిచేతిలో పిచ్చిగా ఓడిపోతున్నాము. కానీ, నాన్నా కాలం తిరగబడింది. తరానికీ తరానికీ మధ్య వచ్చిన గ్యాప్ మార్పు తెచ్చింది. మా ఆడాళ్ళ నైజం మార్చింది" అంటూ ఆవేశంగా చెప్పుకుపోతున్న కూతుర్ని చూస్తే ఆయనకు భయం వేసింది. ఆమె ఏం ఆలోచిస్తుందో, ఏం నిర్ణయం తీసుకుంటుందో అన్న ఆలోచనా వచ్చింది ఆయనకి

"సౌందర్యా, పెద్దలు కాలాన ఇప్పుడు ఆయుధం పట్టుకుని ఏం లాభం చెప్పు? పైగా పిల్లలూ పెద్దవాళ్ళయ్యారు. ఇప్పుడు ఏ నిర్ణయం తీసుకున్నా ఏం బావుండదు. ఏ కొందరు మగవాళ్ళో ఏదో చేస్తారని, చేశారని అందర్నీ కలిపి అనటము ఏం బాగోలేదు! నీకు నచ్చే అల్లుడు మగవాడే! నీ కొడుకూ మగవాడే! నీ తండ్రీ మగవాడే ! కానీ, నీ భర్తలాంటి దుర్గుణాలు మాలోనూ ఉన్నాయా? అలాంటప్పుడు ఈ నలుగురిలోనే అంత వ్యత్యాసం ఉన్నప్పుడు అందరి మగవాళ్ళ బుద్ధి కుక్కబుద్ధే అని అనటం ఎంతవరకు సమంజసం? నీకు ఉంటే కోపం అఖిల్ మీదే ఉందాలి. ఎందుకంటే అడుగు అన్నివిధాలా నన్నే కాదు అందర్నీ చీట్ చేశాడు నమ్మించాడు, వంచించాడు. మోసగించాడు" అని తండ్రి కూడా ఆవేశంగా అంటూంటే సౌందర్య -

ఒకసారి తండ్రి ముఖంలోకి చూసి విరక్తిగా నవ్వి

"నువ్వెన్ని చెప్పు, మీ మగజాతి మీద పూర్తిగా నాకు నమ్మకం పోయింది. ఒక్కొక్కరు, ఒక్కో రూటులో ఒక్కో పరసవారిని ఒక్కోరకంగా మోసగించడమూ, మాటలతో నమ్మించడము, అవసరాలు గడుపుకోటం, చేయటం, మీ మగజాతి! వెన్నతో పెట్టిన విద్య" అంది చిరుకోపంగా.


గోపాలరావు ఇంకేం మాట్లాడలేదు. ఆమె మనసు అఖిల్ విషయంలో తీవ్రంగా గాయపడిందని గ్రహించాడు. అతను ఎదగటం కోసం అడుగడుగునా అందర్నీ మోసగిస్తూనే ఉండటం చాలా తప్పు పైగా అదీ ఆడవాళ్ళని కన్నవాళ్ళని కావాల్సిన వాళ్ళనీ వంచనకు గురి చేయటం మరీ ఘోరం అనుకున్నారు మనసులో.

సౌందర్యే మళ్ళీ అంది.

"ఆరోజా ప్రతిమ విషయంలోనే నాకు చాలా అసహ్యం వేసింది అఖిల్ అంటే! భార్యా, కూతురు అత్తగారు ఉండగా తనకు ఎవరూ లేరంటూ ఇంకా పెళ్ళి కాలేదంటూ అబద్ధమాడటం కేవలం మన ఆస్తి కోసమే కదా! డబ్బు పిచ్చి మొదటి నుంచీ అతన్ని ఏ పనయినా ఎంతటి అబద్ధమైనా ఎంతటి ఘోరాన్నయినా చేయిస్తోంది" అంటూ ఆగితే-


"అవును అది నేనూ గ్రహించాను" గోపాలరావు కళ్ళ జోడు తీస్తూ అన్నాడు కూతురివంక జాలిగా చూస్తూ

పైగా "నేనూ ఓ బిల్డర్‌గా ఎదగాలని డబ్బు సంపాదించాలని తాపత్రయపడ్డాను కానీ, మరీ ఇలా ఘోరంగా అబద్ధాలు మనుషులు, బంధాలు ఆత్మీయులు ఉండగానే లేరనే అబద్ధాలు నేను.







చెప్పలేదు. నేనే కాదు అసలు ఎవరూ చెప్పలేరు ఉన్న వ్యక్తుల్ని లేరనే అబద్ధాన్ని నాకు చాలా మనను చెల్చుతింది అతని పట్ల...అదీ వాళ్ళ అమ్మా, నాన్నా, అక్క, మేనల్లుడు ఉండగానే తనో అనాథ అని చెప్పటం వల్ల!" అంటూ తండ్రి చెప్తోంటే -

"భార్యా బిడ్డ ఉండగానే తనకసలు పెళ్ళే కాలే దంటూ సెకండ్ పెళ్లి చేసుకున్న ఘనుడు అతను" అంటూ వికారంగా అసహ్యంగా ముఖం పెట్టింది సౌందర్య.

ఇలా వీళ్లద్దరి సంభాషణలు ముగియకముందే ఇల్లు వచ్చేసింది. కారు హారన్ వినగానే వీరయ్య గేటు తీసాడు. కారు లోపలికి రాగానే తండ్రీ కూతుర్లు దిగి లోపలికి నడిచారు. డ్రైవర్ కారు పార్క్ చేసాడు ఓ మూలగా.

అఖిల్ హాల్లో కూర్చుని ఉన్నాడు. పేపర్ తిరగేస్తూ తీరుబడిగానే వున్నాడు.

సౌందర్య భర్తని ఏమీ పలకరించకుండా వెళ్లిపోయింది లోపలికి. గోపాలరావు మాత్రం "హాస్పటల్‌కి రావచ్చుగా... రాలేదేం ? పాపం వదిన నీకోసం ఎదురుచూస్తోంది" అన్నాడు.

"నాకోసం ఎవరూ ఎదురు చూడరు. అది నాకు తెలుసు...అయినా హాస్పటల్‌కి వచ్చేవారి రాకపోకలు ఎక్కువయిపోయాయి. ఇక నేను వస్తేనేం రాకుంటేనేం?" వ్యంగ్యంగా అన్నాడు అఖిల్. పేపరు మడిచి టీపాయ్ మీదకు గిరవాటేస్తూ. ఆ మాటలు పక్క గదిలోంచి వింటున్న సౌందర్య గుమ్మంలోకి వచ్చి భర్తని అక్కసుగా కోపంగా అసహ్యంగా ఒక్క చూపు చూసి మళ్ళీ వెళ్లిపోయింది.

"అంటే ఇంక నువ్వు రావా?" గోపాలరావుగారు అడిగారు.

"ఆదివారం డిశ్చార్జి చేస్తున్నారుగా. ఆ రోజు వస్తాను. అందాకా రాను....." అంటూ లేచి వెళ్లిపోయాడు అఖిల్.

గోపాలరావు అతని ధోరణికి అలా చూస్తుండి పోయారు.

అతని స్వభావం ఆయనకి అప్పటికీ పూర్తిగా అర్థం అవలేదు.

"హు...పట్టి డబ్బు మనిషి" అనుకున్నారు.

* * * * * * *

వీరయ్య మెల్లిగా అఖిల్ దగ్గరకొచ్చాడు.

"అయ్యా......" భయంగా పిలిచాడు.

"ఊ......"కోపంగా పలికాడు.

"అయ్యా....."

"ఊ...,చెప్పు....."

"నా భార్యని రమ్మనమని ఫోన్ చేసానయ్యా...... ఆమె రానంటోంది"

"ఎందుకు? ఏం చేసావని?"

"ఏం చెయ్యలేదయ్యా. దానికి ఒళ్లు బాగా బలిసి ఆ డాక్టరమ్మ అండ బాగా చూసుకుని మొగుడ్ని వస్తే కాదంటోంది, రానంటోంది"

"అయితే నేనేం చెయ్యను?"

"కాస్త చెప్పి, ఎలాగోలా పంపించి రప్పించండయ్యా!"

"అక్కడున్న డాక్టర్ మహా మొండిది. అహంకారి! ఆవిడ మొగుడ్ని ఆవిడే కాదనుకున్న మనిషి. పైగా నీ పెళ్లాన్ని కూడా చేరదీసి చెడగొట్టి మార్చేసిన మహా గొప్ప వ్యక్తి......"

"అలా అనకండయ్యా......ఫోన్ చేసైనా మాట్లాడినా భార్య నాకు వచ్చేట్టు చూడండయ్యా...మీ కాళ్లు మొక్కుతా......" అంటూ వీరయ్య వచ్చి అమాంతం అఖిల్ కాళ్ల మీద పడితే -

"అరెరె లేలే...నేనేం చెయ్యలేను. ఎందుకంటావా ఈ ఆడవాళ్లు నయవంచకులు. మన మగవాళ్లే అంత వాళ్లకి అక్కర్లేదు. వాళ్ల గుణాలు ఎటువున్నా మన మగవాళ్లని మాత్రం దుయ్యబడతారు. పచ్చి మోసగాళ్లు" అని ఒక్కక్షణం ఆగి -


"నేను మాట్లాడాను ఆ డాక్టరమ్మతో. కానీ ఆవిడకే ఆవిడ మొగుడు అక్కర్లేడుట. నీ భార్యకీ అక్కర్లేదుట. పైగా నీకు ఆమె చేత డైవర్స్ ఆడే విడాకుల నోటీసు కూడా పంపిస్తుందట , అదీ ఆడాళ్ల సాగసంటే..... ఈ ఆడాళ్లను ఏం చేసినా పాపం లేదు" అంటూంటే లోపలి నుంచి సౌందర్య బయటకు వచ్చి, ఆవేశంగా

"ఏంటటా మీ మగవాళ్ల గొప్పదనం? నమ్మించి ద్రోహం చెయ్యటమా? నయవంచనకు గురి చేయటమా? భార్యా పిల్లలు ఉండగానే మరొకరిని నమ్మించి వివాహం చేసుకోవటమా? డబ్బుకోసం గొంతులు కోస్తూ ఊసరవెల్లిలా ఆడాళ్లతో చెలగాటం ఆడుతూ రంగులు మారుస్తూ వ్యవహరించటమా, అందరూ ఉన్నా అనాథలమని బొంకటమో, లేదా పిల్లలకోసమనో, డబ్బు కోసమనో భార్యని పరాయి పురుషుల దగ్గరికి పంపటమా, అడుగడుగునా ఆడదానితో ఆటలాడడం, నమ్మించడం, ద్రోహం చెయ్యడంలో ఏది, ఏది మీ గొప్పతనం......ఇన్ని జరుగుతున్నా ఆడది మీ మగాళ్ల చెప్పుకింద నలిగిపోవాలన్నదే మీ అభిమతమా...... ఇన్ని హింసలు పడిచూస్తున్న ఆడది తనను తాను తెలుసుకుని మగాణ్ని కాదని బ్రతకాలనుకోటమే ఆమె చేసే నేరమా? దోషమా? అసలెందుకు మా ఆడవాళ్లు మీ మగవాళ్లు చెప్పిన మాటలు వినాలి? మీతో సహచర్యం కోరుకోవాలి? బ్రతకలేకనా? లేక మీ మగాళ్ల సహచర్యం లేనిదే బ్రతకలేకనా? ఎందుకు.....ఎందుకు...మీ ముందు మేమెందుకు తలవంచాలి?" ఆవేశంగా సౌందర్య అరుస్తోంటే గబాల్న గోపాలరావుగారు బయటకు వచ్చి కూతుర్ని లోపలికి తీసుకెళ్లిపోయారు. ఆ విషయాన్ని ఇంక ఎక్కువ రభస కానీయకుండా.

అఖిల్ మౌనంగా చూస్తున్నా పళ్లు పటపటా కొరుక్కున్నాడు. ఆమె వెళ్తున్న వైపుకే చూస్తూ కోపంగా.

వీరయ్యకి భయం పుట్టి " నా గోడులో వీళ్ళ దరికి ఘర్షణ ఏమిటి మధ్యలో?" అనుకుంటూ అర్థం కాక వెళ్లిపోయాడు.

—సశేషం


ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
11 సెప్టెంబర్, 1998
రూ. 7/-
★ వర్క్‌హాలిక్స్‌తో
వేగడం ఎలా?
★ బాలీవుడ్ తారల
బ్యూటీటిప్స్

సీరియల్

# మగాడా! నీకో నమస్కారం!!

-జి.రామలక్ష్మి

సౌందర్య లోపలికొచ్చి బెడ్ మీద వాలిపోయింది. గోపాలరావు వచ్చి ఓ పక్కగా కూర్చుని ఆమె తల నిమురుతూ "కూల్ డౌన్ బేబీ.....కూల్ డౌన్.....మనం ఇప్పుడు ఆవేశపడి ఏం చేయగలం చెప్పు. విషయాలు ఇంట్లో ఇప్పుడు అందరికీ తెలిసిపోయాయి. అతని స్థితీ ఎబ్బెట్టుగా తయారయింది ఇప్పుడు. అందుకే ఏం మాట్లాడుతున్నాడో అతనికే తెలీటంలేదు...." అన్నారు.

"నువ్వు ఏం పట్టించుకు నాన్నా....ఆయన అహం ఆయన మాటల్లోనే స్పష్టమవుతోంది. ప్రతిమ విషయం బయటపడంగానే నాకు ఆయనంటే అసహ్యం కలిగింది. పైగా అత్త, మామ, ఆడ పడుచు, మేనల్లుడు ఉండగానే తనో అనాథ అని చెప్పటం నాకు తన నుంచి వచ్చే బంధువులు ఎవరూ లేరనటం, వరస యాక్సిడెంట్ మూలంగానే కదా ఇది బయటపడింది. నీ పెరాలిసిస్ స్ట్రోక్ వల్ల ఆనాడు ఆ రహస్యం బయటికొచ్చింది. వరస యాక్సిడెంట్ మూలంగా ఈ బంధువులు బయటకొచ్చారు. ఇంకా ఎన్ని రహస్యాలు దాచి పెట్టారో మనకి తెలుసుండా తెలవకుండా! నేను ఇవన్నీ సహించలేకుండా ఉన్నాను. అదీకాక, మేనల్లుడే తనకు కాబోయే అల్లుడు అని తెలిసినా వరస పెళ్లికి ఒప్పుకోటంలేదు. అక్కడా డబ్బా హోదానే కదా రక్త సంబంధాలకన్నా ఎక్కువగా చూస్తుంట....." అంటూ అక్కసుగా అంటూంటే గోపాలరావుగారు తల ఆడిస్తూ ఆమెని తన చేత్తో తడుతూ –

"కాలమే అన్ని విషయాలు నిర్ణయిస్తుంది. తీరుస్తుంది. బయటపెడ్తుంది ఏ రహస్యాలనయినా. అందాకా ఏదయినా నేను చూడాల్సిందే" అన్నారు.

"ఎందరో మగవాళ్లు జీవితాలలో ఆటలాడుకుంటూ మా ఆడవాళ్లను కీలుబొమ్మలుగా ఆడిస్తున్నా మాకెందుకు బుద్ధి రావటంలేదో ఇంకా......"

"కొందరిలో వచ్చే కదమ్మా మగాడికి నమస్కారం పెట్టేస్తూ వారి వారి బ్రతుకులను వారే చూసుకుంటున్నారు"

"అంతేనంటావా నాన్నా....."

"అంతేనమ్మా....లే, లేచి ముఖం కడుక్కో...... మనం ఎంత ఆలోచించినా ఒకటే, కొందరు మారరు. వారి స్వభావం, పట్టుదల, అంతే........" అంటూ ఆయన కదిలారు అక్కడినుంచి. సౌందర్య లేచి మెల్లగా వంటింటివైపుకి నడిచింది. అంతా బయట హాల్లోనుంచి వీరి మాటలు వింటూనే వున్నా అఖిల్ వాలిక ముందుకు వాసి "ఆ........ "అనుకున్నాడు పేపర్లో తలదూరుస్తూ.

* * * * * * *

ప్రీతి కారు సడన్‌గా ఒకచోట ఆగిపోయింది. అపోలో నుంచి వస్తున్నప్పుడు –

"ఏమయింది?" అంటూ డ్రైవర్‌ని అడిగింది.

"వాటర్ లేనట్లుంది. ఇంజన్ వేడెక్కింది....." అంటూ అతను దిగి కారు చెక్ చేసి డబ్బా తీసుకుని "ఇప్పుడే వస్తానమ్మా నీళ్లు తీసుకుని" అంటూ అతను వెళ్లి ఎక్కడినుంచో నీళ్లు పట్టుకొచ్చి పోసాడు. కారు స్టార్ట్ అవుతూండగా అనుకోకుండా ప్రీతి అటు చెట్ల వైపుకు చూసి అవాక్కయిపోయింది........

ఖంగుతింది. గబుక్కున కారు దిగి అటు వైపుకి పరిగెత్తింది పరుగులాంటి నడకతో.

అక్కడ ఓ చెట్టుకి ఓ అమ్మాయి ఉరేసుకోవాలనే ప్రయత్నం చేస్తోంది. ప్రీతి వెళ్లి ఆమెని వెనక్కిలాగింది. అయినా ఆమె తన ప్రయత్నం మానలేదు. ప్రీతిని నెట్టేసి మరీ ఉచ్చు మెడకి బిగించేసుకుంటోంది. అదే సమయంలో అక్కడికి డ్రైవర్ వచ్చాడు. ప్రీతి, డ్రైవరూ కలిసి ఆమెను వెనక్కి, వెనక్కి లాగి ఒడిసిపట్టుకున్నారు. ఆమె గింజుకుంటూ "నన్ను సుఖంగా ఉండనీయండి" అంటూ "చావు పట్టుకు వేళ్లాడుతూంటే ప్రీతి చనువు తీసుకుని ఆమె చెంప మీద దాని కొట్టింది. పైగా బరబరా ఈడ్చుకుంటూ వచ్చి తన కారులో కూలేసింది. డ్రైవరు కారు పోనిచ్చాడు. ఆమె ఏడుస్తోంది. ప్రీతి మౌనంగా ఉండి ఆమెని బాగా ఏడవనిచ్చింది. ఇంతలో నర్సింగ్ హోమ్ వచ్చింది. ప్రీతిని ఆమె అనుమానంగా అదోలా చూసింది. ప్రీతి నవ్వి "రా పర్వాలేదు. ఇది నా హాస్పటలే........" అంది ఆమె చెయ్యి పుచ్చుకుని తన వెంటే లాక్కెడుతూ, ఆమె సందిగ్ధంగా ప్రీతిని చూస్తుంటే "నేను డాక్టరుని. ఇది మా హాస్పటల్. సందేహం తీరిందా? పద లోపలికి. అక్కడికెళ్లి లోపల కూర్చున్నాక విశ్రాంతిగా





# నాగా–హరి

నందమూరి తారక రామారావు తనయుడు హరికృష్ణ రెండు దశాబ్దాల తర్వాత 'శ్రీరాములయ్య' అనే చిత్రంలో నటించడం విశేషం అని ఇప్పటిదాకా భావించారు. అయితే ఆయన యువసామ్రాట్ అక్కినేని నాగార్జునకు అన్నగా నటించనున్నారన్న వార్త సంచలనం సృష్టించింది. నాగార్జున సొంత బ్యానర్ 'గ్రేట్ ఇండియా ఎంటర్‌టైన్‌మెంట్స్', 'కామాక్షి మూవీస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. "ఈ చిత్రంలో నాకు అన్నగా నటించే వ్యక్తి స్టేచర్ వున్న వ్యక్తి అయి వుండాలి. అందుకు తగిన వ్యక్తి హరికృష్ణగారేనని భావించి ఆయన్ని అడిగాం! వెంటనే ఆయన ఒప్పుకున్నారు" అని చెప్పారు నాగార్జున.

మాట్లాడుకుందాం" అంది నవ్వుతూనే.

ఇద్దరూ లోపలికెళ్ళి కూర్చున్నారు. ప్రతిమ కూర్చుని చూసి అప్పుడే వచ్చింది. ప్రీతి చెప్పగా కాంతం, ఆ అమ్మాయికీ, ప్రీతికీ, మంచినీళ్ళు తెచ్చిచ్చింది.

ఇద్దరూ నీళ్ళు తాగి ఖాళీ గ్లాసు మళ్ళీ కాంతానికి అందించారు. ప్రతిమ ఆ అమ్మాయిని చూసి ఏదో కేసు బాపతో, లేదా ప్రీతి స్నేహితురాలో అనుకుంది. కానీ ప్రీతి దారిలో తను చూసిన విషయం ఆమెని ఎలా బలవంతంగా తెచ్చిందీ విని ఆశ్చర్యపోయింది. పైగా కోపం తెచ్చుకుంది కూడా!

"జీవితంలో ఏం చూసావనీ అప్పుడే చావుకు సిద్ధపడ్డావు? అసలేం జరిగింది? ఎవరు నువ్వు?" అంటూ అడిగింది.

ఆమె ఏం చెప్పక ఏడుస్తూ తలదించుకుంది.

"పర్వాలేదు చెప్పు మా అమ్మ! మాట కరకు కానీ మనసు మంచిదమ్మ! ఏ ఆడది ఇలా ఏడుస్తూ సిద్ధపడినా అది మగాడివల్లేనని అమ్మ నమ్మకం! అందుకే ఇలాంటి స్థితిలో ఎవరిని చూసినా చాలా ఆవేశపడిపోతుంది. తర్వాత ఆదరణ చూపిస్తుంది. ఏడవకుండా అసలు జరిగిందేమిటో నువ్వెవరో, నీ పేరేమిటో నీకేం కష్టం వచ్చిందో చెప్పు" అంది ప్రీతి.

"చెప్పమ్మా......ఏం జరిగింది? నీ పేరేమిటి? చదువు పూర్తయిందా?" శాంతంగా అడిగింది ఈ మారు ప్రతిమ.

"ఏమీ వెళ్ళిపోయి ఈసారి ఏ రైలుకిందో తల పెడతావా?" అంటూ మందలించింది.

"మగ వాళ్ళు చేసే అన్యాయాలను, అక్రమాలను, మోసాలను భరించలేక ఆడవాళ్ళు చనిపోటం ప్రారంభిస్తే ఇంక ఈ భూమ్మీద ఆడవాళ్ళే ఉండరు! అందువల్ల చనిపోవటం మార్గంగా కాకుండా ఎదిరించటం, వాళ్ళనే మనం ఆణచివేయడం, వాళ్ళను మనం లెక్క చేయకుండటం, అసలు వాళ్ళ పీడ, అండలనే మనం యాచించకుండా ఉంటే వాళ్ళే తెలుసుకుంటారు ఆడదాని సత్తా ఓర్పు నేర్పు పట్టుదల తిరుగుబాటు ఎదురుబాటుతనం ఎలా ఉంటాయన్నది. అంతేకానీ నేరం వాళ్ళదీ శిక్ష మనకీ, అంటే ఒప్పుకోకూడదు. ఎదురు తిరగాలి. వాళ్ళ దారిలోకి మనం పోకూడదు. మన దారిలోకి వాళ్ళను తెచ్చుకోవాలి. లేదా, మగవారిని మనమే వదిలేయాలి.....ఒక్కమాటలో చెప్పాలంటే మగవాడు లేని ఆడదాని జీవితం . ఆనందంగా, సుఖంగా, స్వేచ్ఛగా సాగిపోతుంది"అంటూ చెప్పి ఆమెలో ధైర్యం నింపి " నేను వచ్చి అబార్షన్ చేయించుకో. ఇంక జీవితంలో ఏ మగాడినీ నమ్మి ఆఖరికి భర్తయినా సరే నమ్మి మోసపోకు" అంటూంటే మాధవి ఆమె మాటలకు అడ్డుపడుతూ –

"ఈ సంఘటనతో ఇంక నాకు పెళ్ళి, భర్త, సంసారం అనే పదాల మీద కూడా నమ్మకం, విలువ, ఆసక్తి పోయాయి! హాయిగా చదువు పూర్తి చేసుకుని, అమ్మకు తోడుగా ఉంటూ ఉద్యోగం చేసుకుంటా! ఇంక నా జీవితంలోకి ఏ మగాడినో తొంగిచూడనివ్వను" అంది.


కనుక ఆ రోజు ఆమె ఇంటికి వెళ్ళిపోయినా ప్రతిమ సలహా మేరకు మర్నాడు ఉదయమే వచ్చింది. అబార్షన్ చేయించుకుంది. ఆ సాయంత్రం వరకూ అక్కడే ఉండి తర్వాత ఇంటి కెళ్ళింది. ఆమె ఇంటికి దారి తీస్తుంటే ప్రతిమ ఆమెను చూస్తూ "మగాడి చేతిలో చిత్తుగా ఓడిన ఓ మరో ఆడదానా!" అనుకుంటూ జాలిపడింది.

అప్పుడే అక్కడికి వచ్చిన ప్రీతితో "నేను ఇంటికి వెడతాను. అవసరం అనిపిస్తే పిలు. అమ్మమ్మని జాగ్రత్తగా చూసుకో" అంటూ ప్రతిమకు అల సట అశాంతి అనిపించి ఇంటికి వెళ్ళి రెస్టు తీసుకోవాలనిపించి, బాధ్యతను ప్రీతికి అప్పగించి బయలుదేరింది. ప్రీతికి తెలుసు. ఇలాంటి కేసుకి సంబంధించిన ఏ బాధలూ విన్నా చూసినా, అమ్మ మనసు పాడు చేసుకుంటూ డిప్రెస్ అవుతుందని, అందుకే కాదనలేదు తల్లి వెళ్తానంటే

ఆమెకు రెస్ట్ అవసరం! అది తీసుకుంటే మానసికంగా శారీరకంగా తల్లి కోలుకోగలదని తనకి బాగా తెలుసు! ప్రతిమ వెళ్ళగానే ప్రీతి వెనక్కి తిరిగింది. అక్కడ కిరణ్ ఉండటం చూసి ఆశ్చర్యపోయింది. నోట మాట రాలేదామెకి..... ....

కొంత సేపటికి తేరుకుని "నువ్వెప్పుడొచ్చావ్ కిరణ్ ?" అంది.

"ఇప్పుడే .....ఇప్పుడే ......వచ్చానులే.....మీ అమ్మగారు అటు వెళ్ళంగానే ఎటూ నీవు ఇటే వస్తావని



తెలిసి పలకరించకుండా పిలవకుండా దీరుకున్నాను" అంటూ నవ్వుతుంటే, ఆమెకి కోపం వచ్చి చిరుకోపంతో

"మంచివని , గొప్పవని చేసారే! అవునూ, ఇంతకూ తమరికి ఇక్కడేం పనట? చెప్ప పెట్టకుండా, పైగా ఫోనయినా చేయకుండా వచ్చేసారు......" వ్యంగ్యంగా అంటూ లోపలికి నడిచింది. అతనూ ఆమెని అనుసరించాడు. ఇద్దరూ లోపలికెళ్లి కూర్చున్నారు.

"ఏం లేదు. మీ అమ్మమ్మగారికి ఫ్రాక్చర్ అయిందిగా, పైగా ఈ వయసులో ఆపరేషన్ కూడా అయింది. అందుకే చూసిపోడమే కాక నాకు తోచిన వైద్య సహాయం మీతోపాటే అందిద్దామని వచ్చాను" అన్నాడు ఆమె కేసే అదోలా చూస్తూ.

"సారీ! మీ సహాయం అవసరంలేదు. అమ్మమ్మనీ, హాస్పటల్నీ, పేషెంట్సనీ చూసుకోటానికి అమ్మా, నేనూ ఇద్దరం ఉన్నాము. చాలు. పైగా మీకు మా హాస్పటల్ బాధ్యత ఉండనే ఉంది. అది వదిలేసి ఇక్కడ ఇద్దరం ఉండగా మళ్లీ మీరెందుకు....అక్కడి మీ బాధ్యతలు చూసుకోండి చాలు....". అంది నిక్కచ్చిగా.

"అక్కడ చూడటానికి వినయ్ ఉన్నాడు" అంటూ ఆమెకేసి చూసాడు. ఆమె ముఖకవళికల్లో మార్పు ఆమె ముఖం కందగడ్డలా మారిపోవటం గమనించాడు. ఆమె ఏమీ మాట్లాడలేదు. మౌనంగా ఉంది.

"ప్లీజ్ , నన్ను విసిగించవద్దు" అంటూ టైం చూసుకుని "ఆతేతే అమ్మమ్మకి ఇంజక్షన్ ఇవ్వాల్సిన టైమ్ అయింది " అంటూ ఆమె గదివైపుకు నడిచింది. అతనూ ఆమెను అనుసరించాడు. ఆమె ఇంజక్షన్ ఇవ్వబోతుంటే "పడుకున్నారుగా!' అన్నాడు కిరణ్. "ఆమె లేస్తే చేయించుకోదు. అందుకే పడుకున్న సమయం చూసి చేసేస్తాను" అంది ప్రీతి.

"అది ఇలా ఇయ్యి నేను చేస్తాను"

"వద్దులే. మీకు శ్రమ ఎందుకు?"

"కావాలనుకున్నవారికోసం ఈ మాత్రం చేయటమే కాదు ఏమాత్రం చేసినా తక్కువే! శ్రమ,కష్టం అనిపించవు"




"నీకెన్నిసార్లు చెప్తాను. మన మధ్య స్నేహం మాత్రమే ఉండాలని, ఆశలు, కోర్కెలు, ప్రేమలు, నీకు నా పట్ల తగవని...."

"సరేలే.....ఇంకెప్పుడూ అనను! అయినా మనసు ఊరుకోక కోతి చేష్టలు చేస్తోంది ఎందుకో....."

"అయితే ఇంకెప్పుడూ ఇక్కడికి రాకు! నాకంట పడకు"

"చూద్దాం....." అంటూ ఆమె చేతిలోని ఇంజక్షన్ సిరంజ్ తీసుకుని మందెక్కించి శారదకిచ్చాడు. అప్పటివరకూ నిద్ర పోతున్నట్టు నటిస్తూ వీరిద్దరి మాటలు వింటున్న శారద అప్పుడు కళ్లు తెరిచింది. అతని చేతిలో ఇంజక్షన్ సిరంజ్ని చూస్తూ –

"నెయ్యి బాబూ......" అంది ఏమీ ఎరగనట్లుగా.

"చేసేసానండీ......"

"అలాగా! అస్సలు తెలీలేదు సుమా! అయితే బాబూ రోజూ వచ్చి నువ్వే నాకు ఇంజక్షన్లు ఇచ్చి వెళ్లకూడదూ? ఎందుకంటే వీళ్లిద్దరూ కూడా నాకు నొప్పిలేకుండా చేయలేకపోతున్నారు. నువ్వు వస్తావా మరి?" శారద అనటమే తరువాయి అతను ఆనందంగా

"ఓ తప్పకుండా వస్తాను. రెండు పూటలా రావా?" అంటూంటే ప్రీతి అమ్మమ్మని కోపంగా చూడటమే కాకుండా కిరణ్తో "ఏం అక్కర్లేదు. అవసరమయితే టాక్సీ పిలిపించి ఈ ముసలిదానిచేత ఇంజక్షన్ ఘూచేస్తాను. అంతేకాక ఈ వంకన రావద్దు దయవుంచి....." అంది నిర్మొహమాటంగా. నిక్కచ్చిగా.

కిరణ్ ముఖం చిన్నబుచ్చుకున్నాడు. ఇంకేం మాట్లాడలేదు. శారదకి ప్రీతి మీద కోపం వచ్చింది. 'తల్లిని మించిన కూతురు మొండితనంలో' అనుకుంది.

తర్వాత కిరణ్ కాస్సేపుండి వెళ్లిపోయాడు.

ప్రీతి అతని ధోరణికి అసహ్యించుకుంది. కాదంటున్నా వెంటపడే మగాళ్లంటే ఆమెకి అసహ్యం. అతను డాక్టరుగా చేస్తున్నా ఓ ఆడదానికి వల వేయటం, ప్రేమ దోమా అంటూ తిరగడం, తిరస్కరిస్తున్నా సిగ్గు పడకపోవటం ఆమెకి ఏహ్యంగా అనిపించింది. ముందు ఇలాగే లొంగేవరకూ వెంట పడతారు. తర్వాత లోతుగా గోతులు తీసి పూడ్చి పెడతారు అనుకుంటూండగా ఫోన్ రింగయింది.

సశేషం

## వేషం కావాలి



ఆలిండియా సూపర్ స్టార్ అమితాబ్ బచ్చన్ హిందీ 'సూర్యవంశం' 'సూర్యవంశ్'లో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. మీరిక రెగ్యులర్గా తెలుగులో నటిస్తారా? అని పాత్రికేయులు ఆయన్ని ప్రశ్నించగా ఆయన అక్కడే వున్న నాగార్జునని చూపుతూ "ఇదిగోండి! నాగ్నే అడగండి. నాకో చిన్న పాత్ర ఇవ్వండి అని ఈయన్ని ఎప్పటినుంచో అడుగుతున్నాను. ఏదైనా చిన్న వేషం చాలు. జస్ట్ అలా ఎంటరై ఇలా వెళ్లే పాత్ర చాలన్నాను. ఆయన ఇవ్వలేదు" అన్నారు నవ్వుతాలుగా. అయినా పెద్ద పాత్రల్లో నటించడానికి నాకు భాష రాదుగా! అన్నాడు అమితాబ్.

తన ఘోష వేరేనని ఎవరికి తెలుసు పాపం!

# ఆంధ్ర జ్యోతి

సచిత్ర వారపత్రిక

25 సెప్టెంబర్, 1998

వెల: రూ.7/-




సీరియల్:

24వ వారం

# మగాడా! నీకో నమస్కారం!!

-జి.రామలక్ష్మి

నేను నీ పట్ల ఏదయినా మనసు నొప్పించేలా, బాధించేలా నీ మనస్తత్వానికి విరుద్ధంగా ప్రవర్తించినట్లయితే నన్ను మనస్ఫూర్తిగా క్షమించమ్మా, నీ స్థానంలో ఎవరున్నా ఇదే నిర్ణయం తీసుకుంటారు ఖచ్చితంగా -

ఒకవిధంగా నీవన్నది కరెక్టే. ఆ మగాడి బాహుబలాలకీ, రాక్షసత్వానికీ, కామానికీ అమాయకురాలైన అమ్మమ్మ ఓ ఆడదానిగా అసహాయురాలిగా బలైపోయి ఉండొచ్చు. అంతేకానీ, ఇంత నీచానికి ఏ ఆడదీ మగాడు దిగినట్లుగా దిగదు. ఏ బలమైన కారణమో ఇలా చేసి ఉంటుంది! ఆ మగాడి క్రూరత్వానికి బలైపోయి ఉంటుంది" అంటూంటే ప్రతిమ కంగారుగా ప్రీతితో,

"అలాగని ఈ విషయాలేవీ మీ అమ్మమ్మని అడగకు, ఆరా తీయకు –"

"సరే......"

అంతేకాదు, ఇకపై అతన్ని కలవకు! ఎందుకో నీకు ఇప్పుడు అర్థమైంది కదా? అతను నీ డబ్బు, ఆస్తి, అంతస్తు హోదాల మీద కన్నేసి ఉంటాడు! డబ్బు కోసం ఆస్తి కలిసి వస్తుందంటే 'అమ్మ లాంటి' అత్తగారినే వాడుకున్న మనిషి. అతను వరస చూడకుండా పాపం పుణ్యం పట్టించుకోకుండా అలాంటిది, ఈరోజు నీ ఆస్తి కలుస్తుందంటే తండ్రి అన్న వరస మర్చిపోయి కూతురన్న భావం తుడిచేసుకుని, ఎంతటినీచానికైనా తెగించగల మగాడు, సమర్థుడు, పశువు, పైశాచికుడు, కామాంధుడు – అతను!

అందుకే అతని చూపు అతని నీడ నీ మీద పడకుండా ఇన్నాళ్లూ కాపాడుకొస్తున్నాను నీకే రహస్యం తెలియకుండానే.. .....ప్లీ, బి కేర్ ఫుల్......" అంటూ కూతురి తల ఆపేక్షగా నిమురుతూ, తను డాక్టరన్న విషయం మర్చిపోయి, అమ్మ అనే స్థానానికి విలువనిస్తూ ఓ సాధారణ గృహిణిలా మాట్లాడటమే కాదు, హెచ్చరించింది కూడా! ఎంతయినా ఆడదానిలో అమ్మ దాగి ఉంటుంది. ఆ అమ్మ ప్రేమకి అన్నీ అనుమానాలే, భయాలే, కలతలే, పిల్లలమీద!

పశుపక్ష్యాదులు సైతం మగజాతిని కన్నా ఆడ జాతి పక్షులే పిల్లల మీద మక్కువ ఎక్కువ చూపిస్తాయి. ఆ అమ్మ ప్రేమలోని గొప్పతనమే తనూ అనుభవించ బట్టే తన అమ్మగోడు, బాధ, నిస్సహాయత అర్థం చేసుకోగలిగింది. అందుకే, కారణం కఠినమైనదే అయినా మగాణ్ణి మొగుడిని అసహ్యించుకున్నా ఆడదానిగా అమ్మని చేరదీయగలిగింది. ఆ అమ్మ తను ఏకైక సంతతిగా, తన మీదే ఆధారపడిందని, తను కాదంటే ఏమై పోతుందో అనే చేరదీసింది తన నీడలో! ఎందుకు? బిడ్డ దూరమైతే అనుభవించే తల్లి అనుభవం తనకి తెలుసు! చిన్నతనంలో కొన్నాళ్లు తప్పని సరి పరిస్థితిలో ప్రీతి తనకు దూరంగా ఉండి హాస్టల్లో చదవాల్సి వచ్చింది. ఆ తర్వాత ఫారిన్ కూడా కొన్నాళ్లు చదువుకోసం ఎఫ్.ఆర్.సి.ఎస్ కోసం వెళ్లాల్సి వచ్చింది. అప్పుడు తను అనుభవించింది కూతుర్ని వదలలేని, వంటరిగా ఆమె జ్ఞాపకాలతో జీవించలేని అనుభవాలను. అందుకే తల్లి బాధ ఓ బిడ్డగా, తల్లిగా తనూ అర్థం చేసుకునే జరిగిన తప్పులో ఆమెకు ఎంతవరకు భాగం, పాపం ఉందో అనుకుని మనసుని గట్టి చేసుకుని ఓ కూతురిగా తల్లిని ఆదరించింది.

ప్రీతి మౌనంగా ఉంది.

"వెళ్లి పడుకోమ్మా.....ఇంకేం ఆలోచించకు! అయితే, ఒకటి మాత్రం గుర్తుంచుకో! జీవితంలో ఏ మగాడినీ నమ్మకు! మగాళ్లు నయవంచకులు, మోసగాళ్లు అదును చూసి వేటు వేయడానికి వేట కొమ్ము కాటు వేస్తారు" అంది కసిగా, కచ్చగా, అసహ్యంతో వత్తి పలుకుతూ

"సరేనమ్మా.....నీ మాటలు వేదవాక్కుల్లా ఉపయోగిస్తాను, ఆచరిస్తాను, అనుసరిస్తాను.....డోంట్ వర్రీ... ...ఓ.కె......." అంది నవ్వుతూ.

ఇద్దరూ మంచం చేరి పడుకుని వాలుస్తూ ఒకరి ముఖం ఒకరు చూసుకుంటూ నవ్వుకున్నారు. స్విచ్ ఆఫ్ చేసింది ప్రతిమ. ప్రీతి అటు తిరిగి పడుకుంది. పడుకుందే కానీ, ఎన్నో విషయాలు అమ్మ నుంచి తెలుసుకున్నా, ఇంకా ఏవేవో, ఏవో పూర్తిగా తెలుసుకోవాలంటే అమ్మమ్మని కదపక తప్పదు అనుకుంది.. ఆ ఆలోచనకే తనకే నవ్వు వచ్చింది. తను డాక్టర్ అవ్వవలసింది కాదు. ఈ ఇంటారాగేషన్ ఇన్వెస్టిగేషన్ ఇంట్రస్టు చూస్తుంటే తనో డిటెక్టివ్ అవ్వాల్సింది అసలు, అన్నుకుంది మనసులో – అలాగే మెల్లగా నిద్రలోకి జారుకుంటూ.

* * * * * * * బాగా పొద్దెక్కినా ప్రతిమ ఇంకా నిద్ర లేవలేదు. అప్పుడే ప్రీతి తయా



రపటం, టిఫిన్ తినటం కూడా పూర్తి చేసింది. ఇంకా ఈ రోజు తల్లి ఎందుకు లేవలేదా అని ఆలోచిస్తే ఆమె పడుకున్న బెడ్ దగ్గరకు వచ్చింది. తల్లి పడుకుని వుంది. "కొంప ముంచి జ్వరం లాంటిది ఏం రాలేదు కదా!" అని అనుకుని ఆమె నుదుటిపైన చెయ్యి వేసి చూసింది. వెచ్చగా వుంది "లైట్‌గా జ్వరం వచ్చింది" అనుకుంటూ "అమ్మా" అని పిలిచింది. పక్కనే మంచం మీద కూర్చుంటూ, ప్రతిమ కళ్ళు తెరిచింది. కూతుర్ని చూసి, "అప్పుడే తయారయ్యావామ్మా? ఈ రోజు నాకు కాస్త నలతగా వుంది. నీవు అపోలోకు వెళ్ళకుండా మన నర్సింగ్‌హోమ్‌కే వెళ్ళు ఈ పూట. నేను కాస్త రెస్టు తీసుకుని మధ్యాహ్నానికల్లా వస్తాను......" అంది మెల్లగా.

"అలాగేమ్మా.....మరి నేవెళ్ళిరానా?" అంటూ లేచింది.

"ఆ..వెళ్ళిరా......" అంది ప్రతిమ.

ప్రీతికి ఆనందంగా వుంది. ఎందుకంటే తన మనసులోని సందేహాన్ని ఈరోజు అమ్మరాని సందర్భంలో అమ్మమ్మని కదిలించి విషయం రాబట్టవచ్చు! ఇదే మంచి ఛాన్స్ తను వంటరితనానికి.....అనుకుంది. ఆమె వెళ్ళబోతుండగా ప్రతిమ మళ్ళీ ప్రీతిని వెనక్కి పిలిచింది.

"ఏమ్మా.....ఏం కావాలి?" అంది ప్రీతి మళ్ళీ వెనక్కి వచ్చి

"ఏం అక్కర్లేదుకానీ, అక్కడ అమ్మమ్మని ఏ విషయాలూ అడగకే......" అంది అనుమానం వ్యక్తపరుస్తూ.

"సరేలేమ్మా, నాకు తెలవదా ఏం? పాత గొడవలు మళ్ళీ ఎందుకు తవ్వుతాను! డోంట్ వర్రీ..... వస్తా......' ' అంటూ ఇంక అక్కడ క్షణం ఆగకుండా బయటపడింది. కారు స్టార్ట్ చేస్తూ "అమ్మో, అమ్మ దేవాంతకురాలు..... మనసు ఇట్టే పసిగట్టేస్తుంది. ఈ అమ్మకు అమ్మ అమ్మమ్మ మరింత ఘటికురాలు అసలే.....నేనడిగినా నిజం చెప్తుందా ఏం నా పిచ్చిగానీ" అనుకుంది. కారు రోడ్డెక్కగానే స్పీడందుకుంది.

* * * * * * *

ప్రీతి ఒక్కొక్క బెడ్ దగ్గరకి వెళ్ళి రోగిని టెస్ట్ చేయటం, "మందులు టైమ్ ప్రకారం సిస్టర్ ఇస్తోందా? నువ్వు ,నేను కుంటున్నావా? విసిగించకుండా "అవి అడగటం లాంటి పరామర్శలు చేసింది. అందరి, పంతూ పూర్తయినాక ఆఖరికి శారద దగ్గరకు వచ్చింది. శారద కండీషన్ [illegible] కాదు. ఫ్రాక్చర్ వల్ల ఆమెకు బెడ్ రెస్ట్ అవసరం అయి అక్కడే వుండాల్సి వచ్చింది. సిస్టర్ చెప్తుంది "డాక్టర్, మీరు వచ్చే ముందే ఆవిడకు మందులు వేసి, ఇంజక్షన్ ఇచ్చాను" అంటూ "సరే.....నేనిక్కడ వుంటాను, మీరు అక్కడ పేషెంట్ల సంగతి చూడండి" అంటూ ప్రీతి సిస్టర్‌ని ఆయాని పంపించేసింది, తర్వాత ప్రీతి మెల్లగా శారదని కబుర్లలోకి దింపింది. ఆ కబుర్లు ఈ కబుర్లూ చెప్పి, ఆఖరికి అసలు విషయానికొచ్చింది.


"అమ్మమ్మా, నేను ఒక్క విషయం అడుగుతాను, నిజం చెప్తావా?"

"అడుగమ్మా, చెప్తాను......"

"అబద్ధం చెప్పకూడదు. అలాగని ఏ విషయమూ నా దగ్గర దాచకూడదు సరేనా?"


శారద 'ఏమిటా విషయం కొంప ముంచి అఖిల్ గురించా?' అనుకుంది మనసులో.

"ఏంటమ్మమ్మా ఆలోచిస్తున్నావు? ఏది ఏమయినా ఈరోజు నీవు నా డౌట్ తీర్చాల్సిందే......"



## టైటానిక్ హీరోకి గిట్టింది ఎంత?

లియోనార్డో కాప్రియో అనే ఈ ఇరవై మూడేళ్ళ హీరోకి 'టైటానిక్' చిత్రంలో నటించినందుకు గాను గిట్టిన జీతం రూపాయిల్లో చూస్తే అక్షరాలా పది కోట్లు. ఇప్పటివరకూ దాదాపు పదిహేను సినిమాల్లో నటించిన లియో టైటానిక్ విజయం ఊహించిందే అయినా అంతర్జాతీయ ఖ్యాతిని తెచ్చిపెట్టడం చాలా ఆనందంగా వుందన్నాడు. ప్రస్తుతానికి ఇంకో పది సినిమాలు చేస్తున్నానని, తన పద్నాలుగేళ్ళ వయసు నుంచే చిన్నా, చితకా వేషాలు వేస్తూ హాలీవుడ్‌నే నమ్ముకున్న తనకు ఇంత తొందరలోనే పెద్ద బ్రేక్ రావడం తన అదృష్టమని చెప్పాడు.




అంది.

"సరే, అడుగు" అంది శారద.

ఎందుకంటే ఆమెకీ అన్ని విషయాలూ తెలపటమే మంచిదనుకుంది. అందుకే ఆమె ఏది అడిగినా చెప్పెయ్యాలనుకుంది చివరకి.

"అఖిల్ – అమ్మకి మొగుడు, నీకు అల్లుడు, నాకు నాన్న అవునా?"

"అవును....."

"అయితే అమ్మ మెళ్ళో తాళి కట్టిన భర్తే కదా?"

"అవును"

"అలాంటప్పుడు అమ్మ అతన్ని ఎందుకు ఏవగించుకుంటుంది. నన్ను ఎందుకు అఖిల్‌తో మాట్లాడనివ్వదు కనీసం ఫోన్‌లో అయినా కూడా? నన్నెందుకు దూరంగా వుంచుతుంది ఆయన నుంచి? అమ్మ పగ, ద్వేషం, కసి, కచ్చ ఎవరి మీద?" అంటూ ఇంకా ఏదో అనబోతోంటే మధ్యలో శారద అందుకుని కోపంగా

"మీ అమ్మకి అనుమానం ఎక్కువ" అంది.

"ఎవరిమీద"

"అతని మీద"

"మరి నువ్వంటే కోపం కసిడీ ఎందుకు?"

"నా గ్రహాచారం....."

"అదేం కాదు ఏదో దాస్తున్నావు! నాకంతా తెలుసు! కొంత అఖిల్ ద్వారా తెలుసుకున్నాను.

కొంత రాత్రి అమ్మ ద్వారా విన్నారు. ఇకపోతే నీ నాన్న కూడా నీ నుంచి వింటేనే కానీ ఆ ఇద్దరూ నీ మీద రుద్దిన నేరం అభాండం, అది ఎంత వరకూ నిజమో తెలుసుకోలేకపోతున్నాను. నాన్న అంత పెద్దవాడా? వావి వరసలు చూసుకోలేదా ఏనాడూ?" అంటూంటే శారద ఖంగుతింది. 'అయితే ప్రతిమ ద్వారా ప్రీతి అన్ని విషయాలు తెలుసుకుందన్నమాట' అనుకుంది మనసులో. ఇక లాభంలేదు. మనవరాలూ తన గురించి చెడుగా ఆలోచించి అసహ్యించుకోకుండా అసలు నిజం ఆమె కయినా తెలవాలి! ఎలాగూ కూతురు వినిపించుకోదు, వినదు, నమ్మదు! కనీసం, ప్రీతికయినా అన్నీ చెప్పాలి – అనుకుంది మనసులో.

"సరే చెప్తాను విను – నీవేం ప్రశ్నలు అడగక్కర్లేదు. నేనే నీ మనసులో ఉన్న అన్ని సందిగ్ధాలకి జవాబు చెప్పి క్లియర్ చేస్తాను" అని ఓ క్షణం ఆగి, "ఆ రోజు నేను స్టూలు ఎక్కి బూజులు దులుపుతున్నాను. బూజులు అందక ఎగిరెగిరి అందుకుంటున్న నేను స్టూలు మీద కాలు నిలవక స్లిపయి పడబోయాను. సరిగ్గా అదే సమయానికి మీ నాన్న వచ్చి పడబోయిన నన్ను పట్టుకుని మంచం మీద పడుకోబెట్టాడు. నాకు గూడు పట్టుకుని పడుకోబెట్టగానే కెవ్వుమని అరిచాను. మీ నాన్న మోకాళ్ల మీద కూర్చుని నా వైపు తిరిగి కూర్చుని వంగుని నా వీపుమీద రాసాడు. "ఏం కంగారు లేదు. గూడు పట్టుకుంది అదే తగ్గిపోతుంది" అంటూండగా అదే సమయానికి అక్కడికి వచ్చిన మీ అమ్మ అవతల వైపున కిటికీ దగ్గరే ఆగిపోయి మా వైపు చూసింది. నేను మీ అమ్మని చూసాను. కానీ, మీ నాన్న వీపు వైపు మీ అమ్మ ఉండడంతో ఆమెని చూడలేదు ఇంకా అలానే రాస్తూ ఉన్నాడు పాపం. బహుశా అది చూసిన మీ అమ్మ లేనిపోని అనుమానాలను ఊహించుకుని ఉంటుంది. అందుకే ఏ ఒక్కమాట అనకుండా, దూషించకుండా తన మనసును తానే చిత్రవధ చేసుకుని నిన్ను తీసుకుని బయటకు వెళ్లిపోయింది. కూతురి తత్వం తెలుసు కాబట్టి నేను విషయం గ్రహించాను మీ అమ్మలో అనుమానం బయలుదేరిందని – కానీ, మీ నాన్న గ్రహించలేదు. అసలు మమ్మల్నాంటి స్థితిలో మీ అమ్మ చూసిందన్న సంగతే మీ నాన్నకి తెలీదు. ఎందుకు అలిగిందో, ఎందుకు కోపం వచ్చిందో, ఎందుకు వెళ్లిపోయిందో అనుకున్నాడు చాలా రోజులు! నేను ఎలా చెప్తను సిగ్గు విడిచి? మనల్ని చూసి అనవసరంగా అనుమానించి అలిగి వెళ్లిపోయిందని?" అంటూ శారద ఆగితే ప్రీతి అడిగింది.

"అమ్మ అనుమానించిందని ఎలా తెలుసు నీకు?"

"అస్తమానమూ మీ నాన్న అనేవాడు వేళాకోళంగా – 'నీ అమ్మ బావుంది నీకన్నా' అని 'నీకే చెల్లెలిలా ఉందంటూ, దాంతో ప్రతిమ ఉడుక్కునేది, కోపగించుకునేది. అలా వేళాకోళంగా అంటున్నా ఆఖరికి ఆ స్థితి మమ్మల్ని అనుమానించేలా చేసింది. ఇంక ఏం చెప్తినా అది వినదు, నమ్మదు! ఈ విషయం అతనికి చెప్పలేకపోయాను. నాకు తెలిసినా అది వినని మొండిదని తెలిసి, ఏం చెప్పి, నచ్చచెప్పలేకపోయాను. అందుకే ఫోన్ ఎత్తినా నేను మాట్లాడినా అది ఖండిస్తుంది. అనుమానిస్తుంది. ఈనాటికీ! అంతేకాకుండా అతనో డబ్బు మనిషి కావటం, ఆమెలో అపార్థాలు చోటు చేసుకోవటం మూలంగా, వావి వరసలు చూడని అతను నిన్ను ఏదో చేస్తాడనే దాని భయం, కంగారు! అందుకే వాళ్లకే నీకూ ఆంక్షలు విధిస్తోంది" అంది బాధపడ్తూ శారద.

అంతా విన్నా కూడా ప్రీతి మనసులో 'ఎవరికి అనుగుణంగా వారు విషయాలను చెప్తున్నారు. ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మకూడదో కూడా తెలియటం లేదు' అనుకుంది.

అమ్మ ఊరికే అనుమానిస్తుందా? ఒకవేళ ఆ రోజు జరిగిన సంఘటన అదే ఇప్పుడు అమ్మమ్మ చెప్పిన కథనం నిజంగానే యాదృచ్ఛికంగా ఆనాడు జరిగిందేమో! ఒకవేళ అమ్మే పొరపాటు పడిందేమో? లేదా, డబ్బు మనిషి అఖిల్ నిజంగానే మోసగాడా.......అఖిల్ అనటానికి ఎప్పట్నుగా ఉన్నా నాన్న అనటానికి మాత్రం మనసు ససేమిరా ఒప్పటం లేదు.. ....ఛీ, అతన్ని నాన్నా అని పిలవటం ఏమిటి? సక్రమంగా బాధ్యతలు నెరవేరుస్తూ, బిడ్డల మీద అఫెక్షన్ చూపే మనిషయితేనే నాన్నా అని పిలుచుకోటానికి పిలవబడటానికీ అర్హులు. లేదంటే ఇదిగో ఏ పిల్లలయినా పేరు పెట్టే పిలుస్తారు.పాపం అమ్మ అందరి మధ్యా నలిగిపోతోంది మానసికంగా, శారీరకంగా......మరి అమ్మమ్మో ......? అమ్మమ్మ అంతేనా! చిన్నప్పుడే భర్త పోవటం, అమ్మని స్వతహాగా పెంచుకురావటం, తాను కట్టిన భర్త అని మాటలు పడటం – పై పైగా అమ్మ అఖిల్ వల్ల అనుమానించి వేధించటం, ఇలా ఎవరు సుఖంగా ఉన్నారు కనుక? ఈ బాధలన్నీ వచ్చిందీ, అనుభవించేది, కేవలం మగవాళ్లవల్లేకదా! ఇంకా నయం నా వెంటపడే కిరణ్‌కి నేను మనసిచ్చి లొంగిపోయాను కాదు. పైకి అందరూ ఇలాగే మెత్తగా మంచిగా ఉంటారు. తీరా ఆడది లొంగేక వారి నీచ ప్రతాపం బయటకొస్తుంది. అసలు ఈ మగాళ్లందరినీ ఏం చేసినా పాపం ఉండదు. కసిగా అనుకుంది ప్రీతి. ఇవన్నీ విన్నా, ముగ్గురి మంచీ అంతా తెలుసుకున్నా, ఇప్పుడు తను మాత్రం ఏం చేయగలదు? అతని స్వభావాన్ని బట్టి అమ్మ అసహ్యించుకుంటోంది, అనుమానిస్తోంది. రాసక్రీడల బుద్ధులే లేకుంటే మరో భార్య ఎందుకు కావలసి వచ్చింది? పోనీ, డబ్బు కోసమే అనుకుందాం? అంతమాత్రాన అమ్మని పిలిచేసి అన్నీ అడిగేసి క్లియర్ చేసుకుని అమ్మనీ, ఆవిడతో పాటు ఏలుకోవచ్చుగా! అలాకాదు. అతను కొత్తదనాలకోసం పరుగెత్తే స్వభావికుడు. అందుకే ఇన్నేళ్లూ రాలేదు. ఈరోజు డబ్బు కోసం ఆస్తుల అమ్మకోసం మళ్లీ లేనిపోని ప్రేమలు, బాధ్యతలు, అంటూ నటిస్తూ వస్తున్నాడు. అమ్మ నిర్ణయం ఏది ఏమైనా కరెక్ట్! ఏ మగాడికీ లొంగకూడదు. ఏ మగాడినీ ఏ ఆడదీ నమ్మకూడదు. ఇలా ఆలోచించి ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చాక ప్రీతి మనసు తేలికయి శారదతో, "జరిగింది మర్చిపోటము, కొత్త జీవితం ఆరంభించటమే మన ముగ్గురికీ శ్రేయస్కరం" అంటూ ఆమెని పడుకోమ్మని చెప్పి పక్క వార్డులోకి వెళ్లింది.

— సశేషం

## నగ్నంగా నటించనంటున్న సుస్మితా సేన్

'ఇంగ్లీషు సినిమాల్లో చాన్సులొచ్చినా చేయకపోవడానికి కారణం ఎడాపెడా వుండే ముద్దు సీన్లు, అడపా దడపా నగ్నంగా పోజులివ్వాల్సి రావడమే' అంటోంది మాజీ విశ్వ సుందరి సుష్మితా సేన్. కానీ ఇలాంటి అభ్యంతరాలు లేని సినిమాలకు ఒకసారి ఆఫర్ వచ్చినా వీలుకాలేదట నటించడానికి. రేపటి గురించి చెప్పలేను కాని, ఇప్పట్లో నగ్నంగా నటించే ప్రశ్నే లేదని తెగేసి చెబుతోంది. ఎవ్వరూ అడగని విషయాన్ని అన్నిసార్లు చెప్పుకోవడంలోని అర్థమేమిటో?



# ఆంధ్రజ్యోతి

సచిత్ర వారపత్రిక

18, సెప్టెంబరు 1998
వెల రూ.7/-



# మగాడా! నీకో నమస్కారం!!

- జి. రామలక్ష్మి

వినుగ్గా వెళ్ళి రింగవుతున్న ఫోన్ ఎత్తింది. అటునుంచి "హలో....."అనటం విని ఓ క్షణం ఆగింది. ఆలోచించుకుంది. తనూ, హల్లో......ఎవరూ?" అంది కావాల్సిగా ఆ గొంతు గుర్తుపట్టనట్లుగా.

"నేను......నేనమ్మా అఖిల్‌ని........దయుంచి పూర్తిగా విను, ఫోన్ పెట్టేయకు" రిక్వెస్టుగా అడిగాడు.

"చెప్పండి........."భృకుటి ముడుస్తూ అంది.

"ఒకసారి గేటు ఇవతలకి వస్తావా? నేను ఇక్కడే ఉన్నాను"

"ఎందుకూ?"

"మీ అమ్మ లేదని, రాదని తెలుసుకునే వచ్చాను. లోపలికి వచ్చే అర్హత నాకు లేదు. ఈ రోజు ఎలాగైనా నిన్ను చూడాలని, నీతో మాట్లాడాలని నిర్ణయించుకునే సాహసం చేసి వచ్చాను" ఆమె అలా కాస్సేపయినా ఫోనులో తనతో మాట్లాడటం అదే మొదటిసారవటంతో అఖిల్ ఒక విధంగా ఆనందించాడు. కానీ, ఆమె ఆలోచించే మాటలు కలిపింది. ఏనాటినుంచో ఈ దాగుడు మూతల వెనక ఉన్న రహస్యం ఏమిటో తెలుసుకోవాలని, అతనిని చూడాలని, మాట్లాడాలని, ఆమెకీ ఉంది. అందుకే ఆరోజు అదొక అవకాశంగా అనిపించి, ఈ కథకి తెరదించాలని అనుకుంది. అందుకే "అలాగే వస్తున్నాను. అక్కడే ఉండండి"అంటూ రిసీవర్ పెట్టేసి, మరో అయిదు నిమిషాల కల్లా బయటికొచ్చి అటూ ఇటూ చూడసాగింది. రోడ్డు కవతల కారు వానుకుని నిలబడ్డ వ్యక్తిని చూసింది. అతను ఆమెను చూసి చెయ్యి ఊపాడు. అప్పుడు ప్రీతి అతనిని చూస్తూ "పర్వాలేదు. అజాను బాహుడే........"అనుకుంటూ రోడ్డుకవతలకు వెళ్ళి అతనికి దగ్గరగా నిలబడి ఎగాదిగా చూస్తూ "మీరేనా అఖిల్? ఏం చెప్పదల్చుకున్నారో త్వరగా చెప్పేయాలి.......ఓ పది నిమిషాలకన్నా నేను ఇక్కడ నిలబడలేను........" అంటూంటే, అఖిల్ విప్పగా నవ్వుకుంటూ "పర్వాలేదు తల్లిపోగనే అబ్బింది, ఆ తల్లికి వారసురాలే........నరనకన్నా ప్రీతే అందంగా ఉంది... ......"అని మురిసిపోయాడు.

"చెప్పండి............"ఆమె మరోసారి హెచ్చరించింది. విసుగ్గా.

"నేనెవరినో కాదు, మీ నాన్ననే..........."

"అమ్మకి అక్కర్లేని వరసలు, బంధుత్వాలు, నాకు అక్కర్లేదు"

"ఆహా, నీకు అసలు నేను తండ్రినని తెలుసో తెలియదో అని, కనీసం ఆ సంగతయినా మీ అమ్మ చెప్పిందో లేదోనని చెప్తున్నాను" అంటూంటే;

"చాలాకాలం కిందటే తెలుసుకున్నాను. అంతే కాదు మీకు మరో భార్య, కూతురు, కొడుకు కూడా ఉన్నారని తెలుసు...... తెలియందల్లా ఒక్కటే......." అంటూ మరమర చూసింది.

"ఏమిటి?......"

"ఇన్నాళ్ళ ఇన్నేళ్ళ తర్వాత మీరు మావెంట ఎందుకు పడుతున్నారు? మాతో మీకు అవసరం ఏమిటి? అసలు ఆనాడు అమ్మనీ, నన్ను వంటరిగా దిక్కులేని వారిగా ఎందుకు వదిలేసి వెళ్లారు? మళ్లీ ఇప్పుడు ఎందుకు వస్తున్నట్టు? ఆ ఫోన్లు ఎందుకు చేస్తున్నట్టు? ఏం అక్కడ వ్యామోహం తీరిపోయిందా లేక వాళ్ళూ మాలా మిమ్మల్ని రిజెక్ట్ చేసారా?........"అంటూ ప్రశ్నల మీద ప్రశ్నల వర్షం కురిపించింది అతనిమీద. ఆమె మనసు అతనిని తండ్రిగా ఆమోదించటంలేదు కానీ, విషయాలకోసమే ఆమె ఆరాటపడింది. ఆమె ప్రశ్నలు విని అఖిల్ "నీ సందేహాలు తీర్చటం నా బాధ్యత, నా కర్తవ్యం......." అంటూంటే, ప్రీతి కోపంగా "దయ ఉంచి బాధ్యత, కర్తవ్యం అంటూ పెద్ద పెద్ద పదాలు ఉపయోగించవద్దు......ఎందుకంటే అవి చాలా విలువైనవి. వాటి కర్తవ్యం అర్థం మీకు తెలీదు. మీకు తెలిసిందల్లా డబ్బు గురించి దాని గురించీ కానీ బంధాలను తెంచుకుని పారిపోవటం గురించి కానీ చెప్పండి. అవయితే మీరు కరెక్టుగా చెప్పగలరు" అంటూ వ్యంగ్యంగా మాట్లాడిన అఖిల్‌కి అవమానంగా అనిపించింది. అయినా కూతురే కదా! అని సర్దుకుని "నాకు



రెండవ భార్య, పిల్లలు ఉండటము వాస్తవమే! మీ అమ్మనీ విన్నా రమ్మన్నాను. ఆమె 'ప్చ్'అంది. ఇకపోతే విన్నాకానీ, మీ అమ్మని కానీ నేను విడిచిపోలేదు. మీ అమ్మే నామీద ఎందుకో అలిగి ఉన్న కారణంగా మీ అమ్మమ్మనీ నన్ను కూడా వదిలి వంటిపిల్లవయిన నిన్ను తీసుకుని వెళ్లిపోయింది. ఈ రోజుకీ నాకు కారణం తెలీదు! తర్వాత ఇక ఆమె నా దగ్గరకు రాదని తెలిసాకే వంటరితనం భరించలేక పెళ్లి చేసుకున్నాను" అంటూంటే ప్రీతి కోపంగా.

"మరి అమ్మ చేసుకోలేదుగా మళ్లీ పెళ్లి? అదే మీ మగాళ్లకీ మా ఆడాళ్లకీ ఉన్న తేడా! భార్యలేకున్నా చనిపోయినా వెళ్లిపోయినా మరుక్షణమే మరో స్త్రీ మెళ్లో తాళికట్టేసో, ఉంచుకునో, కాపురాలు వెలగబెట్టే మనస్తత్వం మీ మగాళ్లది.

మరి మేమో? అలాకాదే! ......అందుకే , మీ మగాళ్లంటే మాకు అసహ్యం........" అని ప్రీతి ఏవగించుకుంటూంటే అఖిల్ ఆమె తల రాస్తూ దగ్గరకు రాబోయాడు కానీ ప్రీతి వెనక్కి జరిగింది. మళ్లీ అఖిల్ అన్నాడు "జరిగిందేదో జరిగింది మీరు వంటరిగా ఉండటం చూసి సహించలేక నా బాధ్యత నా కర్తవ్యం నాకు గుర్తుకు వచ్చి ఆరోజు ప్రతిమ మా ఇంటికి వచ్చి ట్రీట్‌మెంట్ చేసినప్పటినుంచి నాలో జ్ఞానోదయం బుద్ధి కలిగింది.

ఎలాగూ మీ అందరికీ అన్ని విషయాలు తెలిసిపోయాయి కదా! కానీ అమ్మలో ఏం మార్పు లేదు. నా మీద కోపం ఇంకా అలాగే ఉంది! అసలేం జరిగిందో , నేనంతగా ఆమెని బాధించేలా అంతటి తప్పేం చేసానో, ఆమె మనసు విరిగి పోయేంతగా నాకే తెలీటంలేదు. అందుకే నీతోనో, మీ అమ్మమ్మతోనో మాట్లాడాలని ప్రయత్నించాను. కానీ, మీరూ ఫోన్ పెట్టేస్తూ నాతో మాట్లాడటం లేదు. నేను మీపట్ల చాలా అన్యాయం చేసాను. అందుకే ముందుగా నీ బాధ్యత తీర్చుకున్నాకే వరస గురించి ఆలోచించాలి అన్న నా ఆలోచనకే మీరు అంతరాయం కలిగిస్తూ ప్రవర్తిస్తున్నారు. నిజానికి మీ అమ్మ విషయంలో నా తప్పేం లేదు. కావాలంటే ఆలోచించి, అడిగి చూడు"అన్నాడు అఖిల్. ఆ విధంగా అయినా ప్రీతి మనసులో జాలి, ప్రేమ సంపాదించి ఆమెను మార్చగలనని ఆశపడ్డా, కానీ అంతా విని " ఏ తప్పు జరిగినా మీ మగాళ్ల నుంచే జరుగుతుంది కానీ మీరు చాలా తెలివిగా అది సమర్థించుకుని మా ఆడాళ్ల మీదకే రుద్దేస్తారు. అంత సులభంగా అమ్మ మనసు గాయపడదు. గాయపడిందంటే అది చాలా పెద్ద నేరమే అయి ఉంటుంది. నేను వచ్చింది మిమ్మల్ని నాన్నగా అంగీకరించటానికి కాదు, మీ నుంచయినా అమ్మ బాధకి కారణం తెలుసుకుందామని, అది తెలుసుకోలేకపోయినా ఒకటిమాత్రం తెలుసుకున్నాను"

"ఏమిటది?"

"మీరు చాలా తెలివైన వారని" అంటూ కసిగా చూసి

"ఇంకెప్పుడు రాకండి. రావాలని ప్రయత్నించకండి. ఫోన్‌లో సంప్రదించాలని చూడకండి. అమ్మకీ, నాకూ మీరన్నా మీ మగాళ్లన్నా చాలా అసహ్యం! మీ మగపీడ పడకుండా మేము హాయిగా స్వేచ్ఛగా బ్రతుకుతున్నాం. మమ్మల్ని ఈ విధంగా అయినా మనశ్శాంతిగా, ప్రశాంతంగా బతకనిస్తే అదే మీరు మా పట్ల చూపించే జాలీ, దయ, కర్తవ్యంగా భావిస్తాం. మీ మగాళ్లకు ఓ నమస్కారం. మా ఆడవాళ్ల జీవితాలతో ఆట్లాడకండి" అంటూ ఇంక అతని మాట వినకుండా వెనక్కయినా చూడకుండా మళ్లీ తమ జోలికి రాకుండ పట్టుగా వార్నింగ్ ఇచ్చి మరీ రోడ్డు దాటింది.

అఖిల్ అలా ఆమెని చూస్తూ 'దర్లకి లోడు ఏమీ తీసిపోదు' అనుకుంటూ అఖిల్ కారెక్కి స్టార్ట్ చేసాడు కసిగా స్పీడుగా.

* * * * * * *

ప్రీతి హాస్టల్‌కి వచ్చి ఆలోచిస్తూ కూర్చుంది. అఖిల్‌తో మాట్లాడిన సంభాషణ ఆమెకి పదే పదే గుర్తుకు వస్తోంది. "ఛత్ తనకు కావలసిన ఏ విషయాలనీ రాబట్టుకోలేకపోయాను" అనుకుంది విరాగ్గా. మరి కాస్సేపు ఆలోచించి ఓ నిర్ణయానికి వచ్చి ఆయాకీ, సిస్టర్‌కీ, అమ్మమ్మని అప్పగించి అమె పడుకుంది. "జాగ్రత్తగా చూస్తుండండి, ఆమె పడుకుంది. ఉదయం వరకూ లేవదు. అవసరమనిపిస్తే ఫోన్ చెయ్యండి. అమ్మకానీ, నేను కానీ వస్తాము....నాకు కాస్త తలనొప్పిగా వుంది. ఇంటికి వెళ్తాము" అంటూ అప్పగింతల్లా అప్పగించి ప్రీతి బయలుదేరింది.

ఇంటికి వచ్చిన ప్రీతిని చూసి ప్రతిమ ఆశ్చర్యపోయింది.

"ఏం ప్రీతీ వచ్చేసావ్?"

"అమ్మమ్మ పడుకుందిలే. ఏం వర్రీలేదు! మిగతా పేషెంట్లనీ ఒకసారి చెక్ చేసి సిస్టర్‌కీ, ఆయాలకీ అప్పగించి మరీ వచ్చాను. కాస్త మనసు బాగోలేక......"అంది.

"ఏం మనసెందుకు బాగోలేదు? ఏం జరిగింది?"

"ఏంలేదు"

"లేదు ఏదో జరిగింది. లేకుంటే అలా మూడ్ డల్‌గా వుండవు. చెప్పమ్మా ఏం జరిగింది?"

"ఏం లేదన్నానా!"

"నా మీదొట్టే చెప్పకుంటే........"

"అబ్బ.....ఒట్లేసేయకు చెప్తాను......."

"చెప్పు మరి!"


ప్రీతి జరిగిందంతా అఖిల్ గురించి తల్లికి చెప్పింది.


ప్రతిమ ఆశ్చర్యపోయింది. అంతేకాదు! పైగా కోపం వచ్చింది. అయినా తనను తాను కంట్రోల్ చేసుకుని


"పద ముందు భోజనం చేద్దాం......."అంది.


ప్రీతికి బాగా ఆకలివేసించింది.

"సరే, పద నాకూ బాగా ఆకలేస్తోంది" అంది.






ఇద్దరూ ఎవరికి వారే ఆలోచనలో పడినా పైకి మాత్రం ఏం మాట్లాడుకోకుండా ముందు భోజనాలు కానిచ్చారు. ఆ తర్వాత బెడ్ రూమ్‌లోకి వెళ్ళి ఎవరి మంచాల మీద వాళ్ళు పడుకున్నారు. మరో గంట గడిచినా ఇద్దరికీ నిద్దర పట్టలేదు సరికదా అలా అటూ ఇటూ దొర్లుతూ కదులుతూనే ఉన్నారు. ఆఖరికి ప్రీతే అంది.

"అతని నీడ కూడా నా మీద పడకుండా జాగ్రత్తగా పెంచుకొచ్చి ఇంతటిదాన్ని చేశాను...... కానీ. ఈవాడు నీవేం చేశావు? చాటుగా కలుసుకున్నావు......అంటే అతనిని నీవు నాన్నగా అంగీకరిస్తున్నావా?"

"యెస్......"

"మరెందుకు ......మరెందుకు కలిశావు?.........."

"అసలేం జరిగిందో నీవు ఎలాగూ చెప్పవు. కనీసం అతని నోటిమీదయినా జరిగిన విషయం తెలుసుకోవాలని వెళ్ళానే కానీ తండ్రిగా అంగీకరించికాదు"

"ఏం తెలుసుకున్నావు? అతను నిజాలను నీ ముందు నిర్భయంగా చెప్తాడనుకున్నావా పాపం! అతను అంత తెలివితక్కువ వాడేం కాదు. పట్టి డబ్బు మనిషే కాదు గట్టి పిండం కూడా! అతనికి డబ్బు ముఖ్యం. డబ్బు ముందు వావీ వరసల సహితం లెక్క చేయడు. ఎందుకంటావా?

ఆ డబ్బు కోసమే నా వంచన చేశాడు. నానుంచి రాగానే మిగిలిన ఆస్తి అమ్మ పేరున ఉన్నది అమ్మనుంచి గుంజేయాలని అత్తగారి వరస కూడా మరిచి అమ్మ పక్కకు చేరాడు వలవేసి....."అంటూంటే.

"అమ్మా ఏమంటున్నావో. ఏం మాట్లాడుతున్నావో నీకేమయినా తెలుస్తోందా?" ప్రీతి ఆశ్చర్యంతో అంది తల్లిని.

"ఆ ...నీకు ఇక విషయం దాచటం అనవసరం అని తెలిసే దాచకూడదనే చెప్పేయదల్చుకున్నాను"

"ఏమిటది?"

"చెప్తాను గా అతనికి డబ్బు ముందు ఆస్తి బలాదూర్.వావీ వరసలు చూడడు. నాకన్నా అమ్మ అందంగా చిన్నదానిగా స్లిమ్‌గా ఉందని, వచ్చి చూసిన మొదటిరోజే అంటే కూడా నేను అంతగా సీరియస్‌గా తీసుకోలేదు. క్యాజువల్‌గా అన్నాడనుకున్నాను. కానీ. రహస్య సరసం అమ్మతో కూడా జరుపుతున్నాడని, నీవు పుట్టేవరకూ తెలుసుకోలేకపోయాను......"

"అమ్మా........"

"అవును........"

"నువ్వు చూశావా?"

"కళ్ళారా!"

"ఆ.........!"

"ఆశ్చర్యపోతున్నావా? అంతే ఇది ఆశ్చర్యపోయే విషయం కాదు. అసహ్యించుకునే విషయం. పశువులు కూడా ఇలా ప్రవర్తించవు. ఒకరోజు అమ్మ పక్కన అతన్ని చూశాను కళ్ళారా! అంతే ఆక్షణం నుంచి అమ్మన్నా, అతనన్నా అసహ్యం పుట్టి ఇంకొక్క క్షణం కూడా అక్కడ ఆగకుండా నిలవకుండా నిన్ను తీసుకుని వర్కింగ్‌హోమ్‌కి వచ్చేశాను. అప్పటినుంచి అమ్మనీ, అతన్నీ కూడా కట్ చేశాను నా జీవితం నుంచి వాళ్ళ నీడ నీ మీద కూడా పడకుండా జాగ్రత్త పడ్డాను చాలా కాలం వరకూ! అయితే అమ్మ మాత్రం తనకింక గత్యంతరం లేక నా దగ్గరకు వచ్చి కాళ్ళు పట్టుకున్నంత పని చేసింది. తనకింత చోటు, నీడ, అండ, ఆదరణ నా దగ్గర ఇవ్వమని........నా మనసు ఆక్రోశంతో రగిలిపోతున్నా మనసులో ఆ విషయాలే గుర్తుకు వస్తూ కుంచించుకుపోతున్నా, అసహ్యంతో ఊగిపోతున్నా అమ్మగా కాక ఓ అనాథగా ఓ దిక్కులేని రోగిష్టి శరణాగతురాలిగా అనుకుని, మరో టాపిక్ ఆమె దగ్గర ఎత్తకుండా "వచ్చి ఉండు"అన్నాను. అన్నానే కానీ ఆమెపై నా ఆదరణ లేదు. ప్రేమ లేదు. జాలిలేదు. అసహ్యం తప్ప! అందుకే అమ్మమ్మ విషయంలో నా ప్రవర్తన అలా ఉంటుంది! ఆమెకీ, ఆమె మాటకీ నేను విలువివ్వను. పురుగులా చూస్తాను. ఎందుకంటావా? నా కాపురంలో చిచ్చుపెట్టింది అయినా పడుతున్నాను ఎలాగంటావా? మగవాళ్ళ రాక్షస, కిరాతక, కీచక, కామక చర్యలకు ఆడది ఎంతటిదయినా వయసు వరస లేక బలికావాల్సిందే అలాంటిదేదో ఇక్కడా జరిగి ఉంటుందని, ఆ పశువుకి ఈ ఆడదీ బలై ఉంటుందని ఆలోచించాను" అంటూంటే అంతా వింటుండానే తల్లి మాటలకి ప్రీతి అడ్డువస్తూ

"అయితే వాళ్లను అందుకే నీవు నాతో సహా బయటకు వచ్చేశావు. నీకే విషయం రహస్యం, తెలిసిపోయిందని తెలుసా? నువ్వు చూసినట్లు వాళ్ళు చూశారా? అమ్మమ్మ మధ్యా నీ మధ్య ఈ టాపిక్ అమ్మమ్మ మళ్ళీ నా దగ్గరకు వచ్చాక వచ్చిందా? అమ్మమ్మ దానికేం సమాధానం చెప్పింది?" అడిగింది.

"నేను చూస్తుండగా అమ్మమ్మ నన్ను చూసింది కానీ అతను చూడలేదు. ఎందుకంటే అతని వీపు నా వైపుకు ఉంది. అందుకే నాకు అసలు రహస్యం విషయం తెలిసిపోయినట్లుగా అతనికి తెలీదు. బహుశ అమ్మమ్మ చెప్తే ఉండచ్చు. ఇకపోతే ఈ టాపిక్‌ని ఈ రోజువరకు అమ్మమ్మ దగ్గరా నేను ఎత్తలేదు. చర్చించలేదు. నాకు ఆమెని చూస్తే మరింత జుగుప్స అసహ్యం కలిగి నేనేం చేస్తానో ఆవేశంలో నాకే తెలీదు. అందుకని నేనే ఎత్తలేదు.. అమ్మనూ అడగలేదు ఏవిషయమునూ.....అలా కాలం గడుస్తోంది"

"అందుకా అమ్మమ్మ నీ ముందు నోరెత్తదు. పిల్లిలా తప్పు చేసిన దానిలా ఉంటుంది.....భయపడుతుంది.... నువ్వంటే......అదీ సంగతి. వెన్నలాంటి నీ మనసు ఇంతలా పాషాణంలా మారిందంటే విరిగిపోయిందంటే కటువుగా మారిందంటే , ఇంతగా జాగ్రత్త పడ్తోందంటే ఇంతటి నీచాతి నీచమైన కృత్యం జరిగించబట్టేనన్నమాట!"

— సశేషం

# ఆంధ్రజ్యోతి

2 అక్టోబర్, 1998

వెల: రూ.7/

సచిత్ర వారపత్రిక



సీరియల్

25వ వారం

# మగాడా! నీకో నమస్కారం!!



## జి. రామలక్ష్మి

ప్రీతి రౌండ్స్‌కొచ్చి పేషెంట్లని చూస్తోందే కానీ, ఆమె మనసు మనసులో లేదు. అమ్మదో రకం కథ, అమ్మమ్మదో రకం కథ, చిన్న గాక మొన్న వచ్చి వెళ్ళిన మాధవిదో రకం కథ- అఖరికి జయది కూడా ఒక రకం కథ!

ఇలాగ కథలు కథలుగా ఆడవాళ్ళ జీవితా లను మలర్చింది ఎవరు? ఈ మగాళ్ళేగా! ఆట వస్తువులుగా ఆడవాళ్ళని, ఆడుకునే వాళ్ళుగా మగ వాళ్ళనీ సృష్టించిన ఆ బ్రహ్మదేవుడు ఓ మగవాడే కదా! అందుకే ఈ పార్షియాలిటీ చూపిం చాడు. ఇక్కడ మమ్మల్నే కాదు, అక్కడ వాళ్ళనీ ఎలాంటి గోల్‌మాల్‌లు చేస్తిస్తూ ఆడుకుంటున్నాడో ఆ మహామహాపుడు? అనుకుంటూ కణతలు రుద్దుకుంటూ వచ్చి కుర్చీలో కూలబడింది ప్రీతి. ఇంకా నయం తనూ, తన జీవితం, అమ్మ హెచ్చరికతో, ఇతరుల అనుభవాలను చూడబట్టే సేఫ్ అయిపోయింది. ఈసారి కిరణ్ వస్తే గట్టిగా వార్నింగ్ ఇచ్చి మరీ పంపేస్తాను. లేదంటే వాటి ఓ కథగా మిగిలిపోగలదు అనుకున్నాక ఆమె మనసుకి శాంతి, ఆనందం, తృప్తి అనిపించాయి. చైర్లో వెనక్కి వాలి హాయిగా కళ్ళు మూసుకుంది ఈసారి.

* * *

ఆ రోజు ఆదివారం. సరసకి కట్లు విప్పదా నికి అన్ని విధాలా సన్నాహాలు జరుగుతున్నాయి. గోపాలరావు, అఖిల్, సౌందర్య, వినయ్ అక్కడే ఉన్నారు. లత సరసకి మాటిచ్చింది. ఎలాగయినా ఆ సమయానికల్లా కార్తీక్‌ని తీసుకొస్తానని. మాట ప్రకారం ఆమె అక్కడ ఏం తంటాలు పడిందో ఏమో కానీ కార్తీక్, సరోజ, ప్రసాదరావు, జానకీ లతో సహా వచ్చింది. సరస చాలా ఆనందించింది. వినయ్ కళ్ళతోనే ఆమెకు థాంక్స్ అభినందన అంద జేశాడు చిన్నగా నవ్వుతూ. ఆమె అతను పిలిపిగా కన్నుకొడుతూ నవ్వితే- సిగ్గుపడుతూ తలదించు కుంది. సరస అది గమనించి నవ్వుకుంది. కిరణ్ వచ్చి కట్లు విప్పుతుండగా వేణు-సుమలు వచ్చారు. వాళ్ళు చూస్తూనే అక్కడ ప్రసాదరావు తదితరులని చూసి, "అమ్మ, నాన్న, మీరు ఇక్కడ! మీకు వాళ్ళు తెలుసా? సరస తెలుసా?" అన్నారు. "మీకు వాళ్ళు తెలుసా?" ప్రసాదరావు అడిగాడు.

"ఆ..! గోపాలరావుగారు మా బాస్.... అలా తెలుసు!"

"అంటే అతని అల్లుడే మీ తమ్ముడని తెలీదా?" జానకి అడిగింది.

అఖిల్ ముఖం చిట్లిస్తున్నాడు.

"అంటే, మీరు పెదనాన్నగారు- పెద్ద మ్మానా? ఓ మైగాడ్... వెరీ సర్‌ప్రైజ్" సరస ఆనందంగా అరిచింది.

"అయితే మీకింతమంది బలగం ఉందన్నమాట" నానమ్మ, తాతయ్య, అత్తయ్య, బావ, పెదనాన్న, పెద్దమ్మ అబ్బ ఎంతటి నిజాన్ని దాచావు నాన్నా- హేట్సాఫ్ యూ... వినయ్ వెకిలిగా తండ్రిని చూస్తూ అన్నాడు. అఖిల్ అందరికీ దూరంగా నిల బడి కిటికీలోంచి బయటకు చూస్తూ "నా ఖర్మకి వీళ్ళంతా ఇక్కడ దాపురిస్తున్నారేమిటి" అనుకు న్నాడు కోపంతో పళ్ళు కొరుక్కుంటూ అందరూ ఎవరికి వారుగా మాట్లాడుకుంటూ విషయాలు చర్చించుకుంటున్నారు. సరస ఆనందానికి అంతే లేదు. అదే సమయంలో కిరణ్ చకచకా కట్లు ఊడదీసేశాడు. ఆమెను మెల్లగా లేపి అటూ ఇటూ నడిపిస్తున్న సమయంలో- శేఖర్, అరుణలు వచ్చారు! అందరూ అక్కడే ఉండటం చూసి ఆశ్చ ర్యపోయారు. అఖిల్‌కి వాళ్ళను చూడంగానే నోట మాట రాలేదు. "వీళ్ళు కూడా వచ్చారా? కనీసం వాళ్ళు రాలేదు ఇంకానయం అనుకున్నాను" అని అనుకుంటుండగానే వారి పలకరింపులు- వారి సంబోధనలు విన్న గోపాలరావు, సౌందర్య, సరస, వినయ్, కిరణ్‌లకు అఖిల్ మరో అన్నా వదినలే అరుణ-శేఖర్‌లు అని తెలిసిపోయింది. గోపాలరావు ప్రసాదరావుని అడిగాడు.

"ఇంతకీ ఎంతమందండీ మీకు పిల్లలు?" అను మానంగా

"ఏ.. ఎందుకు?" ఆశ్చర్యంగా

"ఆ..హా.. తెలుసుకుందామని!.., ఇంకా ఎవ రైనా జంటలుగా వస్తారా, వచ్చేదుందా అనీ!..." నవ్వాడు.

జరిగిన కథ : గోపాలరావు పేరున్న బిల్డర్. డబ్బు, హోదాకు ప్రాముఖ్యత ఇచ్చే అఖిల్ తన కెవరూ లేరంటూ గోపాలరావును నమ్మించి ఆయన ఏకైక కుమార్తె సౌందర్యను పెళ్లి చేసుకుంటాడు. సౌందర్య తండ్రికి పెరాలిసిస్ స్ట్రోక్ రావడంతో ట్రీట్ చేసేందుకు వచ్చిన డాక్టర్ ప్రతిమ తన చిన్ననాటి స్నేహితురాలు కావడంతో ఉప్పొంగిపోయి తన భర్తకు పరిచయం చేస్తుంది. సౌందర్య భర్త తన భర్తే అని తెలుసుకున్న డాక్టర్ ప్రతిమ ఆ విషయాన్ని ఆమెకు తెలియనివ్వదు. కూతురు డాక్టర్ ప్రీతికి కూడా ఈ విషయాన్ని తెలియనివ్వదు. తల్లీ, కూతురుతో ఉంటున్న డాక్టర్ ప్రతిమ ఓ మంచి డాక్టర్‌గా పేరు గడిస్తుంది. సౌందర్య కూతురు సరసకు యాక్సిడెంట్ అయి కాలు విరిగి ఆస్పత్రిలో చేరితే ఆమెను చూసేందుకు అఖిల్ స్వంత అక్క, బావలు రావడంతో అఖిల్ గుట్టు రట్టవుతుంది. దాంతో అతని పట్ల ఏహ్యత పెంచుకుంటుంది సౌందర్య. భర్త నుంచి ఎందుకు విడిపోయిందో తల్లీ, కూతురికి తెలియనివ్వదు ప్రతిమ. ఒంటరి జీవితాన్ని గడుపుతున్న ప్రతిమ మగాళ్లు నయవంచకులంటూ కూతురికి నూరిపోస్తుంది.



"నాకు ముగ్గురు కొడుకులు, ఒక కూతురు! అఖిల్ మూడవ వాడు- అలిగి పదేండ్ల, ఇంట్లోంచి బయటకు వచ్చేశాడు. అందుకే అందరికీ తన కంటూ ఎవరూ లేరని చెప్తే ఉండవచ్చు..."

"ఏది ఏమయితేనేం, తమ్ముడి కూతురే. తమ్ముడి కుటుంబమే అని తెలవకున్నా దైవ సంకల్పంగా అరుణ శేఖర్‌లే వరసని కాపాడారు! ఆప్యాయంగా వచ్చి వెళ్తూ సుమ-వేణులు చూస్తున్నారు! మేనత్త కొడుకునే వరస ప్రేమించడం, తద్వారా మీరు కలవడం అంతే, అఖిల్ దాచినా, యాంత్రికంగా దైవ సంకల్పంతో కలిశాము మనమంతా..." అంటూ ప్రసాదరావు చేతుల్ని తన చేతిలోకి తీసుకుంటూ అన్నాడు గోపాలరావు.

"ఇంకేం... పెళ్ళికి అడ్డంకులేం లేవుగా... త్వరలో దాని పెళ్ళి కానిచ్చేద్దాం..." వరసని జాగ్రత్తగా అటూ ఇటూ నడిపిస్తూ వినయ్ అన్నాడు.

అంతే- పెద్దపులిలా ఒక్క అరుపు అరుస్తూ విరుచుకుపడ్డాడు అఖిల్.

"అంతా మీ నిర్ణయాలేనా? మీరంతా, వరస కోట్లు చూసి వచ్చారు. అంతేకానీ, ప్రేమ ఉండి కాదు... నేనీపెళ్ళికి ఒప్పుకోను- ఈ పెళ్ళి జరగదు- నాకెవరూ లేరు- మీరంతా వట్టి బూటకం. డబ్బు కోసం వచ్చిన చుట్టాలు! ఐ హేట్ యూ ఆల్... ఎట్టి పరిస్థితిలోనూ ఈ పెళ్ళి జరగదు" అంటూ పిచ్చిపట్టిన వాడిలా అరుస్తూంటే, సౌందర్య నోరు విప్పింది.


"మిస్టర్ అఖిల్... మీకు నోరెత్తడానికి అవకాశం లేదు- యూ ఆర్ ఎ చీటర్, బ్లఫర్, మనీ మైండెడ్ పర్సన్... మీకు వాదించే, ఆజ్ఞాపించే అర్హత లేదు. డబ్బు కోసం ప్రతిమను వంచించారు. డబ్బు కోసం నా పంచన చేరారు. డబ్బు కోసం నా అన్నవాళ్లే లేరన్నారు. డబ్బు కోసం ఇప్పుడు పిల్ల పెళ్లి కాదన్నారు. మీకూ మీ మాటకు మేము విలువనివ్వము" అంటుంటే ప్రసాదరావు




ఆశ్చర్యపోయారు.

"అంటే, అఖిల్‌కి మరో భార్య, కూతురు, అత్తగారు ఉండన్న సంగతి వాళ్ళకీ తెలిసిపోయిందా..." అనుకున్నారు. అనుకోవడమేమిటి- అనుకునేంతలోనే సౌందర్యే వాళ్ళ సంగతి, వాళ్ళను ఇతను ఎలా వదిలిపెట్టిందీ, తను దగ్గర రహస్యం ఎలా దాచింది, అది ఎలా బయటపడిందీ అంతే చెప్పేసింది ఆవేశంగా. అంతేకాకుండా- "నాన్నగారి డబ్బు వలన వాళ్ళ సంగతి బయటికొచ్చింది. వరస యాక్సిడెంటు వలన మీరంతా కలిశారు. ఇలాంటి మనిషిని ఏం చేసినా పాపం లేదు" అంది కోపంగా. గోపాలరావు- ప్రసాదరావు, జానకిలతో "ఎట్టి పరిస్థితిలోనూ కార్తీక్-వరసల పెళ్ళి మేము దగ్గరుండి జరిపిస్తాము. ఇంక మీరు నిశ్చింతగా ఉండండి" అన్నారు. అదే అదనుగా వినయ్ "నాన్నా మీకూ, మీ హోదాకు, మీ డబ్బుకు, మరో షాకింగ్ న్యూస్! లత పేదింటి పిల్ల! అమెని నేను లవ్ చేశాను. నా పెళ్ళి జరిగి తీరుతుంది మీరు వద్దన్నా..." అన్నాడు. అఖిల్ అందర్నీ గుర్రుగా చూస్తూ- "మీరంతా నా ఇష్టానికి వ్యతిరేకంగా నడుస్తూంటే ఇంక నేను మీతో ఉండను- వాళ్ళలాగే మిమ్మల్నీ వదిలేస్తాను. లేరనుకుంటాను" అన్నాడు బెదిరించాలని! అదీ ఆ రోజు రమేష్ చెప్పిన మాటలు గుర్తుకువచ్చి! "వాళ్ళకు లొంగిపోకు, ఎదిరించు లేదా ఒంటరిగా అందర్నీ వదిలి బయటకు వచ్చేయి. అంతేకానీ కాదనుకున్న వారి సంబంధం లేని కుటుంబంతో పొత్తు మాత్రం ఒప్పుకోకు తలదించుకుని" అన్న మాటలు, సలహాలు గుర్తుకువచ్చి అందర్నీ బెదిరించాడు. అయినా అతన్ని ఎవరూ లెక్క చేయలేదు. తండ్రి మాత్రం-

"ఏరా, ఆ రోజు పాడు డబ్బు కోసం మా అందర్నీ వదిలి వచ్చేశావ్. అదే పాడు డబ్బు కోసం ప్రతిమా వాళ్ళను వదిలేశావ్. ఈనాడు అదే పాడు డబ్బు కోసం మళ్ళీ వాళ్ళనీ వదిలేయటానికి సిద్ధపడుతున్నావు... ఈ డబ్బు, కీర్తి, ధనదాహం తీరవా నీకు? ఇవే నీకు సర్వస్వమా? పోయేటప్పుడు ఏం కట్టుకుపోతావురా ఇందర్ని వదులుకుంటూ, ఇందర్ని ఉసురు పెడ్తూ- ఇందర్ని కాదంటూ? అసలు ఇంత సంపాదించినా జీవితంలో నీవు ఏం సాధించినట్టు? ఎవర్ని ఉద్ధరించినట్టు? నీ సంపాదన ఎవరి కోసం, ఏ ఒక్కరూ అక్కర్లేకుంటే... వాడు నీ అక్క కొడుకే కదా, నీకు పెళ్ళి చేయటానికి ఏమిటీ అభ్యంతరం? పిల్లల సుఖం కన్నా నీకు డబ్బు ప్రీతి?" అంటూంటే- తండ్రిని ఛీదరించుకుంటూ చూస్తూ "నాకు ఈ లోకంలో డబ్బు తప్ప మరేదీ ఎక్కువ కాదు! అంతెందుకూ? ఆ డబ్బు చూసే కదా మీరంతా ఈనాడు చుట్టరికం వంకతో. నా వరసకి గాలం వేసి, నా చుట్టూ తిరుగుతూంట!



...టికీ సూక్తులు పలకటం తప్ప డబ్బు సంపా ...ంచటం తెలీదు- ఏ సూక్తులు వాడగ్గరకాదు- ...ంది అవతలకి" అంటూంటే గోపాలరావు అతి ...ని మందలించాడు. అఖిల్ అందర్నీ ఎదిరించి "ఈ ...కా మంచి వాళెవరూ లేరు. నేను ఏకాకిని" ...అంటూ వెళ్ళిపోయాడు- వెనక్కయినా చూడ ...ండా కోపంగా అహంకారంగా.. ఏ ఒక్కరూ ...ఆప్తి అనలేదు. ఆపాలనుకోలేదు కూడా! తమ ...ములకు లైన్ క్లియర్ అయిందని ఆనందించారు ...గా.

గోపాలరావే అన్నాడు.

"ఆ.. ఆ కోపం ఎంతసేపు... ఈలోగా ఈ పెళ్ళిళ్ళు కానిచ్చేద్దాం... ఆ తర్వాత అతనే వచ్చి వస్తుకుంటాడు. ఇందర్నీ కాదని, వదిలి, అతను మాత్రం ఎక్కడ ఒంటరిగా, హాయిగా మనశ్శాంతిగా బ్రతకగలడు? ఏదో రోజు అతనే మనను మార్చు కుని వస్తాడు" అంటూంటే- జానకి- "వాడు అలాంటి మనసున్నవాడు కాదు అన్నయ్యగారూ, మహా మొండివాడు! ఇన్నేళ్ళుగా మాకు విధించిన శిక్ష చూశారుగా!..., అంతెందుకు? పెద్ద భార్యని, పిల్లనీ, అత్తగారినీ పట్టించుకున్నాడా... అలాగే- ఇక మీరూను..." అంది బాధగా.

"ఏది ఏమయితేనేం- ఆయన ఉండీ మన మంతా విడిపోవటం కన్నా, మనమంతా కలిసి ఉండీ ఆయన విడిగా వున్నా, మనకి వచ్చే నష్టమేం లేదు. కనీసం పిల్లలయినా వాళ్ళకు నచ్చిన సంబం ధాలు చేసుకుని సుఖంగా ఉంటారు. ఈ డబ్బు జబ్బు అంటించుకోకుండా" అంది సౌందర్య. కిరణ్ అందర్నీ చూసి ఆనందిస్తూ-

"పోనీలెండి- మా హాస్పిటల్- ఈ నరన యాక్సి డెంటు అందర్నీ ఒకచోటికి చేర్చి- అందర్నీ ఒకటిగా కలిపింది. రెండు జంటలు కలిశాయి. విడిపోయిన కుటుంబాలు కలిశాయి. నరనకి కాలువచ్చింది. మీ అందరూ ఆనందంగా ఉన్నారు! ఇళ్ళకు వెళ్తున్నారు! అయితే- నాదో విన్నపము, నన్నే డాక్టరుగా కాక, నన్నూ మీలో ఒకడిగా చూసుకోండి. మీ కుటుంబ సభ్యుల్లో నన్నూ ఒకడిగా నిలుపుకోండి" అన్నాడు.


దానికి వినయ్ అతని భుజం తట్టి- "నాకే కనక ఇంకో అక్కో, చెల్లెలో ఉంటే కనక నిన్నూ నా బావగారిలా చేసుకునే వాడినిరా... ప్చ్.. బ్యాడ్‌లక్... నాకు దేవుడు ఒక్క చెల్లెల్నే ఇచ్చాడు. అదీ ఈ బావ కొట్టేశాడు" అన్నాడు నవ్వుతూ. "వెధవ- ప్రీతిని ఇంకా తన అక్కగా ఒప్పుకోవడం లేదు. ఆ కుటుంబాన్ని, ఆ వ్యక్తుల్ని ఇంకా వేరు చేస్తూనే, ఎరగనట్టుగానే మాట్లాడుతున్నాడు" అనుకుంటూ తిట్టుకుంటూ గొణుక్కున్నాడు కిరణ్ వినయ్‌ని.

ఆ తర్వాత అందరూ వెళ్లిపోయారు. వెళ్ళే ముందు- ప్రసాదరావు గోపాలరావుతో "మరి పెళ్ళి ముహూర్తాల సంగతి?" అడిగాడు అనుమానంగా.

"ఎందుకూ? వెళ్ళంగానే రెండు పెళ్ళిళ్ళకూ ముహూర్తాలు పెట్టించేయను! లేదంటే ఆ రాహువు అడ్డువడవచ్చు..." అన్నాడు నవ్వుతూ.

మేంత్రానికి అందరూ ఆనందంగా కదిలారు- కిరణ్‌నీ, హాస్పిటల్‌నీ, ఒంటరిగా మిగిల్చి- సందడి తగ్గింది! కిరణ్ అక్కడే చాలాసేపు నిల్చున్నాడు- గేటు దగ్గర బాగా ఆలోచించాడు. ఓ నిర్ణయాని కొచ్చాడు. అంతే వెంటనే కారు ఎక్కి కూర్చుని స్టార్టు చేశాడు. కారు- ఆలోచన, మనను, అంతం కన్నా ఎక్కువగానే రోడ్డెక్కగానే స్పీడందుకుంది.

—సశేషం









# ఆంధ్రజ్యోతి

సచిత్ర వారపత్రిక

9 అక్టోబర్, 1998

వెల రూ.7



26 వారం



# మగాడా! నీకో నమస్కారం!!

జి. రామలక్ష్మి

కిరణ్ వెళ్లేసరికి ప్రతిమ, ప్రీతి, శారద రూములోనే ఉన్నారు. అతను గబాల్న లోపలికి వెళ్లిపోలేదు. దూరం నుంచే కిటికీ గుండా కనిపిస్తున్నారు వాళ్లు. అందుకే, రాక స్పీడుగా ఉన్నా, నడక మెల్లగా సాగించి గది వద్దకు వచ్చాడు. అక్కడ మాటలు వినపడ్తూంటే అతను శ్రద్ధగా బయటే నించుని వింటున్నాడు.

"జయా..........నీకు విడాకులు దగ్గరుండి ఇప్పించినందుకు నా మీద కోపంగా ఉందా?" అడిగింది ప్రతిమ.

"లేదమ్మా! నా కెందుకు కోపం? వాడి పీడ వదిల్చారు అందుకు మాత్రం చాలా ఆనందంగా ఉంది. లేదంటే క్షణం క్షణం వాడి రాకతో, పోకతో బాధతో నలిగిపోయేదాన్ని..............ఇప్పుడు హాయిగా ఊపిరి పీల్చుకుంటున్నాను. ఇంక నాకు దూ్యటీ తప్ప ఏ ఆలోచనలూ లేవూ, రావు.........." అంది నవ్వుతూ.

"ఏమోలే, నా జీవితంతో పాటు అందరి జీవితాలు పాడు చేస్తున్నానేమో. అని ఒక్కోసారి ఆలోచిస్తూంటాను....... అసలు నామీద అమ్మ ఉద్దేశ్యం కూడా అదే......." అంది తల్లిని చూస్తూ.


ప్రీతి మాత్రం " అమ్మా! నాకు నీ మీద నమ్మకమే కానీ, మరే భావనా లేదు...........ఎందుకంటావా? అనుభవంతోనే మా అందరికీ చెప్తున్నావు, మగాళ్లకి దూరంగా ఉండి, హాయిగా బ్రతకమని.......ఎందరి జీవితాలో వారి వల్ల నాశనం అవటం ఆహుతి కావడం బజారున పడటం చూడటం లేదూ మనం......అందుకే కదా! ఏ కొందరిలోనయినా కనీసం అవగాహన, మార్పు చేయాలని, ఏ కొందరి కయినా నీవందుగా సహాయం అందించాలని తాపత్రయపడుతున్నావు.......... నీవు మగాళ్ల విషయంలో ఎవరికి ఏ హితవు చెప్పినా మంచికోసం, క్షేమంకోసమే కదా!...... అమ్మనన్ను జీవితం దారిలోబెట్టలేని, నేచుకోని జీవితం. నీది దారి ఉన్నా లక్ష్యం లేని జీవితం – అలా వారి కాకూడదనే కదా! నన్ను జాగ్రత్త పరుస్తూంట..........అదే విధంగా, జయ మనాదినే సరాయి మగవాడి పక్కలోకి నెట్టబడిన స్త్రీ........ఆమెని అతని బారి నుంచి రక్షించి ఆశ్రయమిచ్చావు. ఇందులో ఆమె కోపగించుకోవటం, బాధపడటం, ఎందుకు చేస్తుంది? సహజంగా జీవించటం రావాలి. లేదా, ఎవరైనా చెబితే అనుసరించగలగాలి.............అదే కదా జరిగింది మా అందరి విషయంలో.........." అంటూ ఇంకా ఏదో అనబోతోంటే, కిరణ్ " ఇక లాభంలేదు – పెద్ద స్పీచ్‌లు ఇంతటితో ఆపరు" అనుకుంటూ లోపలికి వచ్చాడు. వస్తూనే ప్రతిమకి విష్ చేస్తూ శారదని పలకరించాడు. ప్రీతి ముఖం తిప్పకుని అటు వైపుకి తిరిగి కూర్చుంది.

కిరణ్ తన హాస్టల్‌లో జరిగిన తంతు, వాళ్ల పెళ్ళిళ్ళు కుదిరిన సంగతి, అఖిల్‌కి ఎంత పెద్ద ఫ్యామిలీ ఉందో, అంతా ఎలా బయటపడిందో, అన్నీ చెప్తూ వచ్చాడు. ఏం చోద్యమో ప్రతిమ విసుక్కోకుండా, ఖండించకుండా, అంతా ఆశ్చర్యంగా వింది. కిరణ్ మొత్తం జరిగిందంతా చెప్పాడు. ఆఖరికి అందరి ఛీత్కారాలు అఖిల్ పట్ల, అయినా అఖిల్ డబ్బుకే దాసోహం అంటూ అందర్నీ ఎలా వదిలి వెళ్లిపోయాడో అందర్నీ ఏవిధంగా ఎలా దుయ్యబట్టాడో అన్నీ చకచకా చెప్పాడు. అంతా విని ప్రతిమ నిట్టూర్చింది. ప్రీతి వినీ విననట్లు కూర్చున్నా, ఆఖరికి అంతా పూర్తయ్యాక –

"ఇంతకీ తమరు డాక్టరు వృత్తి చేపట్టారా? రాయబార వృత్తి అవలంభించారా?"

"ఏదనుకుంటే అదే.........."

జరిగిన కథ : గోపాలరావు పేరున్న బిల్డర్. డబ్బు, హోదాకు ప్రాముఖ్యత ఇచ్చే అఖిల్ తన కెవరూ లేరంటూ గోపాలరావును నమ్మించి ఆయన ఏకైక కుమార్తె సౌందర్యను పెళ్లి చేసుకుంటాడు. సౌందర్య తండ్రికి పెరాలిసిస్ స్ట్రోక్ రావడంతో ట్రీట్ చేసేందుకు వచ్చిన డాక్టర్ ప్రతిమ తన చిన్ననాటి స్నేహితురాలు కావడంతో ఉప్పొంగిపోయి తన భర్తకు పరిచయం చేస్తుంది. సౌందర్య భర్త తన భర్తే అని తెలుసుకున్న డాక్టర్ ప్రతిమ ఆ విషయాన్ని ఆమెకు తెలియనివ్వదు. కూతురు డాక్టర్ ప్రీతికి కూడా ఈ విషయాన్ని తెలియనివ్వదు. తల్లి, కూతురుతో ఉంటున్న డాక్టర్ ప్రతిమ ఓ మంచి డాక్టర్‌గా పేరు గడిస్తుంది. సౌందర్య కూతురు సరసకు యాక్సిడెంట్ అయి కాలు విరిగి ఆస్పత్రిలో చేరితే ఆమెను చూసేందుకు అఖిల్ స్వంత అక్క, బావలు రావడంతో అఖిల్ గుట్టు రట్టవుతుంది. దాంతో అతని పట్ల ఏహ్యత పెంచుకుంటుంది సౌందర్య. భర్త నుంచి ఎందుకు విడిపోయిందో తల్లి, కూతురికి తెలియనివ్వదు ప్రతిమ. ఒంటరి జీవితాన్ని గడుపుతున్న ప్రతిమ మగాళ్లు నయవంచకులంటూ కూతురికి నూరిపోస్తుంది.



"దీని వల్ల ప్రయోజనం?"

"ప్రతిమగారూ, వల్లకొచ్చి ముంత దాచుటమెందుకు? మీరంతా ఒకేచోట ఇక్కడ ఉంటారని తెలిసే వచ్చాను. అందుకే అవసరమో, అనవసరమో నాకు తెలీదుకానీ, ఆ వ్యక్తితో మీకు సంబంధముందని మాత్రం తెలిసే – అన్ని విషయాలు మీకు తెలియాలనే మీ అనుమతి లేకున్నా అన్నీ జరిగినవి జరిగినట్లు చెప్తాను. నేను ప్రీతిని ప్రేమిస్తున్నాను. పెళ్లి చేసుకుంటాను మీరనుమతి ఇవ్వాలి........."అంటూ ఇంకా ఏదో చెప్తబోతూంటే

"నాన్సెన్స్ ప్రేమ, పెళ్లి ఇవి నాకు వంటబట్టవు అని మీకు నేను ఏనాడో చెప్పాను.....అయినా ఇలా పదే పదే వచ్చి అడగటానికి మీకు సిగ్గుగా లేదూ?" ఆవేశంగా అంది ప్రీతి.

శారద మాత్రం " అమ్మా ప్రతిమా! నేను ఏనాడూ ఏ విషయంలో జోక్యం చేసుకోలేదు, శాసించలేదు, ఏదీ అడగలేదు. అందుకేనేమో నీ జీవితం పట్టుదలకు పణంగా పెట్టి నాశనం చేసుకున్నావు......... అనుమానాలకు తావచ్చావు. ఆవేశాలకు, పంతాలకు లోనయ్యావు. కనీసం నేను చచ్చిపోయేలోగా దాని పెళ్లయినా నాకళ్లారా చూడనివ్వు.......అది హాయిగా అతనితో కాపురం చేస్తుంటే చూసి ఆనందంగా కళ్లు మూస్తాను" అంటూ సాగదీస్తూ మరి చెప్తూంటే ప్రతిమ చురుకు చూసి, కోపంగా " అమ్మా! ప్రేమల గురించి, పెళ్లిళ్ల గురించి, సంసారాల గురించి నీకేం తెలియదు. ఒక్కమాటలో చెప్పాలంటే అసలు ఈ మగవాళ్ల చరిత్రల గురించే నీకేం తెలియదు. ఎందుకు, ఎలా, అంటావా? ఓ వ్యక్తి నిన్ను నమ్మించి తాళి కట్టకుండా తల్లిని చేసి, పెళ్లాంగా కాక ఉంచుకున్నాడు. అందువల్ల నువ్వు నీతో పాటు నేనూ ఎన్నో అవమానాలు, కష్టాలు, ఛీత్కారాలు పొందాము!

మరి నా విషయమో – తాళి కట్టినా నన్ను భర్తగా అతను ఏనాడూ ఏలుకోలేదు. ఓ డబ్బు మనిషిగా ఛీటర్‌గా నా పంచన చేరాడు. కావల్సినవి దోచుకుని, చల్లగా, ఇంకో ఆడదాని డబ్బు నీడ, పొందుకోసం జారుకున్నాడు. తాళిలేని నువ్వు తాళి వున్న నేనూ ఇద్దరం సుఖపడలేదు. అలాంటప్పుడు ఆ తాళి అచ్చిరాని మనం మన మూడో తరానికయినా జాగ్రత్తలు చెప్పాలి కదా! నేను అదే చేసాను. అంతేకానీ, దాని జీవితం నేనేం నాశనం చెయ్యలేదు, చెయ్యను కూడా! ఇక పోతే, ప్రేమ, పెళ్లి, జీవితం దాని ఇష్టం. దాని ఇష్టం మీద అవి ఆధారపడి ఉంటాయి. ఇక నీవు చచ్చే లోపల దాని పెళ్లి చూడాలి అన్న చాదస్తపు కోరికలు ఈ నాటివికావు. ఆ నాటివి! పాత కాలపు అమ్మమ్మలు, బామ్మలు, తాతల కోరికల పుణ్యమా అనే ఎన్నో బాల్య వివాహాలు జరిగి ఆడపిల్లలకు అన్యాయాలు ఆ నాటినుంచే జరగటం ఒక ఆచారంగా మారిపోయింది. కానీ. ఇప్పుడా కోరికలు తీర్చడాలు పద్ధతులు లేవు! ఎవరిష్టం, ఎవరి నిర్ణయం వారిది! ఎవరి జీవితం వారిది..........." అంది అతి ఆవేశంగా లెక్చర్ ఇస్తున్నట్లే మాట్లాడుతూ, శారద మరేం మాట్లాడలేదు, ప్రీతి వంక చూసింది జాలిగా.....నీవయినా నా మాటలు మన్నించు అన్నట్లుగా, కిరణ్ ప్రతిమ భావం, మాటలు విని సగం అర్థం చేసుకున్నా నిర్ణయం ప్రీతిదే కాబట్టి మెల్లగా ఆమె దగ్గరకు చేరి ఆమె ముఖంలోకి ముఖం పెట్టి చూస్తూ" చెప్పు ప్రీతీ, నీ ఉద్దేశ్యం ఏమిటి? అందరు మగాళ్లు ఒకేలా ఉంటారా? నేను అలాంటి వాడినేనా? నిన్ను ప్రాణంగా చూసుకుంటాను. కష్టపెట్టను. అయినా మనం ప్రొఫెషనల్స్‌ము. ఎవరిని ఎవరు శాసించు కోలేం.........కలిసి జీవిస్తామే కానీ, శాసించుకునే టైమ్‌లు మనకెక్కడుంటాయి చెప్పు? చాలా ఏళ్లుగా నన్ను చూస్తున్నావు. కలిసి చదువుకున్నాము. కలిసి ప్రాక్టీసులో ఆలోచన అనుమానం ఎందుకు? నీతో నేను ఇంతకాలం ఓ మంచి ఆప్తునిగా, స్నేహితునిగా లేనా? ఏనాడయినా ఏ విషయంలో అయినా నిన్ను నేను బాధించానా? లేదే! మనం మంచి స్నేహితులం కాదా?.........'' అంటూంటే శారద అందుకుని " అమ్మాయి ప్రీతీ అబ్బాయి చాలా మంచివాడు, బాగా ఆలోచించి చూడు! ఓ. అను కానీ, నో అనకు!" అంటూంటే




రచయిత్రి చిరునామా:
జి.రామలక్ష్మి
ఫ్లాట్ నం. 306
ఇంటినం.2-2-1144/27/1
విజయ అపార్ట్‌మెంట్స్
న్యూ నల్లకుంట
హైదరాబాద్ – 44
ఫోన్ – 4656168


"అమ్మమ్మా! నువ్వు నోరు మూసుకో.......నాకంతా తెలుసు. నేనేం చిన్న పిల్లని కాను" అని ఆమెని మందలించి కిరణ్ వంక చూసి

"చూడు మిస్టర్ కిరణ్, మీరు ఎంతో ఆశతో మీ ప్రేమ, పెళ్లి,మనసు విషయం అమ్మ, అమ్మమ్మల ముందు పెట్టగక్కి, నాచేత ఓ.కే. అనిపించుకోవాలని ఆశతో వచ్చారు తమరు అవునా?"

"ప్రీతీ.........."

"అవును కిరణ్, నువ్వే అన్నావు, మనం ఎంతో మంచి మిత్రులమని! స్నేహానికీ, ప్రేమకీ కుదరదు వారధి! ప్రేమకీ పెళ్లికీ కుదరదు వంతెన! ఎందుకంటావా? స్నేహం అనేది ఏ కల్మషం, ఆశ, స్వార్థం లేనిది! ప్రేమ అనేది పవిత్రమైనది! అది పెళ్లితో ముడిపడంగానే అపవిత్రంగా మారి అధికారం చెలాయిస్తుంది. అందుకని ప్రేమ ఎలాగూ పవిత్రంగా మనకు దక్కదు కాబట్టి,అధికారయుతమైన పెళ్లికి నేను విరుద్ధురాలిని కనక, స్నేహంగా ఏ కల్మషాలు, స్వార్థాలు, ఆశలు,కోరికలు లేకుండా జీవితకాలం మనసులతోనే అభిమతాలు, అభిప్రాయాలు ఏకం చేసి స్నేహితులుగా కలిసి ఉందాము.......మీలో నేను ఓ మంచి స్నేహితుడిని చూడగలనేమో కానీ, ప్రేమికుడిని, భర్తనీ చూడలేను. చూడాలన్న ఆశా, కోరికా లేవు. మీకు అభ్యంతరం లేకపోతే నాతో మీరు ఓ మంచి స్నేహితునిగా కలిసి మెలిసి ఓ ప్రొఫెషనల్స్‌గా ఉండవచ్చు! లేదూ, మీలో అలాంటి ప్రేమ, పెళ్లి అన్న ఆలోచనలే నన్ను చూస్తే మెదులుతాయి అన్న పక్షంలో ఇక మీరు నన్ను కలవనవసరం లేదు.ఇదే నా తుది నిర్ణయం, దయ వుంచి మరోసారి ఈ టాపిక్ ఎత్తకండి! ప్లీజ్! నాకు పెళ్లంటూ, ప్రేమంటూ వెంటపడే మగవాళ్లంటే అలర్జీ. ఇంతకన్నా ఏం చెప్పలేను. మరోసారి పెళ్లి టాపిక్ నా ముందర ఎత్తకండి. నా జీవితం హాస్పటల్, రోగులు, సేవలు వీటికే అంకితం. అదే నాకు తృప్తి, ఆనందం" అంది.

అంతా విని కిరణ్ "సరే, నేను నీకో మంచి మిత్రుడిగా మిగిలినా, జీవితకాలం బ్రహ్మచారిగా రోగుల సేవలకే నా జీవితం అంకితం చేస్తూ ఏ నాటికయినా నీ నోట నుంచి మార్పు వచ్చి నా జీవితంలోకి ప్రవేశిస్తానన్న మాటకోసం ఎదురు చూస్తూ నీ స్నేహం చెరుపుకోకుండా కాలం గడుపుతా అని మాటిస్తున్నా............" అని ఆమె చేతిలో చెయ్యేసి మాటిచ్చి అక్కడి నుంచి కదిలిపోయాడు కిరణ్.

ప్రతిమ కూతురి పట్ల గర్వంగా చూసింది. తొలిసారిగా తృప్తిగా, సంతోషంగా, హాయిగా గాలి పీల్చుకుంది. 'దట్ ఈజ్ మై బేబీ" అనుకుంది, గర్వంగా.

— సమాప్తం.